# ప్రతిదిన పరలోకమన్నా



మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును.

మత్తయి 4:4

## విశ్వాస గృహమునకు చేరిన వారి కోరకు

# ప్రతిదిన పరలోకమన్నా

మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును,
సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును,
ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని,
భక్తియందు సహోదరప్రేమను, సహోదరప్రేమయందు
దయను అమర్చుకొనుడి. ఇవి మీకు కలిగి విస్తరించిన
యెడల మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అనుభవ
జ్ఞానవిషయములో మిమ్మును సోమరులైనను
నిష్ఫలులైనను కాకుండ చేయును.

2 పేతురు 1:5-8

**తెలుగు బైబిల్ విద్యార్థులు**

## ఆదివారము

## 1 కొరింథీయులకు 13

మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేనివాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును.

ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగిన వాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసముగల వాడనైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను.

బీదలపోషణకొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను. ప్రేమ లేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు. ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు.

ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు.

అమర్యాదగా నడువదు; స్వప్రయొజనమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకొనదు.

దుర్ణీతి విషయమై సంతోషపడక సత్యమందు సంతోషించును.
అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును.

ప్రేమ శాశ్వతకాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును, భాషలైనను నిలిచిపోవును, జ్ఞానమైనను నిరర్థకమగును.

మనము కొంతమట్టుకు ఎరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించు చున్నాము గాని పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును.

నేను పిల్లవానివలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని. ఇప్పుడు పెద్దవడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని.

ఇప్పుడు అద్దములో చూచినట్టు సూచనగా చూచుచున్నాము, అప్పుడు ముఖా ముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే యెరిగియున్నాను, అప్పుడు నేను పూర్తిగా ఎరుగుదును.

కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును, వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే.

**R2205:6, R2234:5, R2240:1**

<u>**సోమవారము**</u>

## ప్రభువుకు ఒక ప్రతిజ్ఞ

పరలోకమందున్న మా తండ్రి నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక. నీ నామము నా హృదయములోనికి మరీ ఎక్కువగా వచ్చునుగాక మరియు అనిత్యమైన నా శరీరములో నీ చిత్తము నెరవేరునుగాక. అవసరమగు ప్రతిసారి సహాయము కొరకు వాగ్ధానము చేసిన కృప యొక్క సహకారంముపై విశ్వసించుచు, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా ఈ ప్రతిజ్ఞను నేను నమోదు చేయుదును.

ప్రతిదినము కోతపని యొక్క సామాన్యమైన ప్రయోజనముల కొరకు, ప్రత్యేకముగా నాకు నేనుగా ఆ పనిలో పాల్గొని గొప్ప భాగ్యముగా ఎంచి, సంతోషించెదను. సర్వత్ర ఉన్న ప్రియమైన సహపనివారితో పరలోక కృపాసనము వద్ద నేను జ్ఞాపకము చేసుకుందును.

సాధ్యమైతే ఇంకను చాలా జాగ్రత్తగా నిన్ను మరియు నీ ప్రియమైన మందను సేవించు ఉద్ధేశము కొరకు మేలైన సమర్ధునిగా నేను ఉండునట్లు నా ఆలోచనలు, మాటలు మరియు క్రియలును పశోధించుటకు నేను ప్రతిజ్ఞ చేయుదును.

జ్యోతిషములకు, మంత్ర తంత్రకార్యములకు సంబంధముగల ప్రతి విషయము నెదిరించుటకు నేను మెలకువగా నుందునని నీకు ప్రతిజ్ఞ చేయుదును. తండ్రియైన దేవుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే నాకు యజమానులుగా నున్నారని జ్ఞాపకముంచుకొనుచు అపవాది నుండి వచ్చి యున్నవన్నీ ఈ చిక్కులన్నీ తెలివిగల రితిలో నేను తప్పక ఎదిరించెదను.

నేను అన్నిసమయములందును మరియు అన్ని స్థలములలోను స్త్రీ పురుష జాతుల యెడల అందరిలో అనగా ప్రభువు యొక్క ప్రజలు సమాజము యొక్క సమక్షములో ఎట్లు నడుచు కొందునో అదే విధముగా ఏకాంతమందును నడుచుకొందునని ఇంకను ప్రతిజ్ఞ చేయుదును.

రక్త సంబంధమైన సోదర సోదరిమణులు, భర్త, భార్య, తల్లి, తండ్రి, బిడ్డలు తప్ప మరి ఇతర స్త్రీ పురుషులతో ఏకాంతముగా గది యొక్క తలుపు పూర్తిగా తెరువ బడియుండనిచో సాధ్యమైనంత వరకు ఒంటరిగా ఒకే గదిలో ఉండుటకు నేను మాను కొందును. **R4191:5,6**; **R4263:6**; **R4382:3**; **R4383:1**

## మంగళవారము

## నీ కన్నులను మూయుము

మనమందరము కన్నులు మూసుకొని ఈ అంశమును ధ్యానము చేయుదము. పాపముమూలముగా ఇంకను సంభవించు కష్టము, దుఃఖము, నీచత్వము మరియు విచారము అనే దృశ్యములకు ఒక్క క్షణము మన కన్నులను మూసికొని మన మనోదృశ్యము ఎదుట పరిపూర్ణమైన భూమియొక్క మహిమను చిత్రీకరించుకొందము. పాపపు మరక ఒక్కటి కూడా పరిపూర్ణమైన సమాజము యొక్క శాంతిని స్నేహమును చెరపదు. ఒక్క చేదైన తలంపు ఒక్క ప్రేమలేని చూపు లేక మాట కూడా చెరపదు. ప్రతి హృదయమునుండి ఊరు ప్రేమ ప్రతి ఇతర హృదయమునుండి అదే విధమైన జవాబును పొందును. ప్రతి క్రియలోను కనికరము కనబడును. అక్కడ ఇంక వ్యాధి ఉండదు. ఒక్క నొప్పి లేక బాధ లేక ఏ విధమైన కుళ్ళిపోవుట అనునది ఉండదు. అటువంటి వాటి భయము కూడా ఉండదు. మీరు ఇంతవరకు చూచిన (పోల్చలేని) ఆరోగ్యకరమైన, అందమైన మానవ రూపమును ఆకారమును గూర్చి ఆలోచించి మరియు తెలుసుకొనుడి. పరిపూర్ణమైన మానవత్వము ఇంకను అపరిమితమైన సౌందర్యము కలిగియుండును లోపల ఉండు పరిశుద్ధత మానశికమైన నైతికమైన పరిపూర్ణత ప్రతికాంతివంతమైన ముఖమును ముద్రవేసి మహిమ పరచును. భూమిపైని సమాజము ఈ విధముగా నుండును. బంధువులను లేక స్నేహితులను పోగొట్టుకొని విలపించుచున్నవారు పునరుర్థాన కార్యము పూర్తియైనదని తెలిసికొనినప్పుడు వారి ప్రతి బాష్పబిందువు తుడిచివేయబడును. **(ప్రకటన. 1:4)**

**A191; R612:6**





## కీర్తనలు 23

యెహోవ నా కాపరి నాకు లేమి కలుగదు.

పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు.

నా ప్రాణమునకు ఆయన సేద తీర్చుచున్నాడు తన నామమునుబట్టి నీతిమార్గములలో నన్ను నడిపించుచున్నాడు.

గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడై యుందువు నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను అదరించును.

నా శత్రువులయెదుట నీవు నాకు భోజనము సిద్ధ పరచుదువు నూనెతో నా తల అంటియున్నావు నా గిన్నె నిండి పొర్లుచున్నది.

నేను బ్రదుకు దినములన్నియు కృపా క్షేమములే నా వెంట వచ్చును చిరకాలము యెహోవ మందిరములో నేను నివాసము చేసెదను.

**R5653**

## గురువారము

## నా ఉదయకాల తీర్మానము

నా ఉదయకాల తలంపులు, కోరిక ఏమనగా యెహోవ నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును? రక్షణపాత్రను చేతపుచ్చుకొని యెహోవ నామమున ప్రార్థన చేసెదను, యెహోవాకు నా మ్రొక్కుబళ్ళు చెల్లించెదను ఆయన ప్రజలందరి యెదుటనే చెల్లింతును. **కీర్తన. 116:12-14**

బల్యర్పణ చేత నాతో నిబంధన చేసుకొనిన నా భక్తులను నా యెద్దకు సమకూర్చుడి **(కీర్తన. 50:5)** అను దైవిక పిలుపును జ్ఞాపకము చేసుకొని నేను తీసుకొనిన తీర్మానమేమనగా, నన్ను నడిపించుచున్న దేవుని కృపద్వారా పరిశుద్ధుడనైన నేను నా మ్రొక్కుబళ్ళను నెరవేర్చి పరలోక రక్షణను నా రక్షకునితో స్వతంత్రించుకొనుటకు శరీరమును, శరీరేచ్ఛలను త్యాగము చేసెదనియు, నేను అందరితో వినయముగాను, యధార్థముగాను వుండుటకు ప్రయత్నించెద ననియు, నేను నా స్వంత కోరికలను, ఘనతను వెదకక దేవుని చిత్తమును నెరవేర్చుచు, ఆయనకు ఘనత చెల్లింతును.

నేను దేవుని నా పెదవులతో జాగ్రత్తగా ఘనపరచెదననియు, నా మాటలు అందరికి తైలముగాను, ఆశీర్వాదముగాను వుండునట్లు ప్రయత్నించెదను. నేను దేవునికి, సత్యమునకు, సహోదరులందరికి గొప్పకార్యములు మాత్రమే కాక చిన్న కార్యముల యందు కూడా నమ్మకముగా వుండులాగున ప్రయత్నించెదను. దేవుని కాపుదలలో నాయొక్క గొప్ప మేలుల కొరకు అన్ని ఆశలను, ఇచ్ఛలను తొలగించే దైవిక కృపయందు నమ్మకముంచెదను.

నేను పవిత్ర హృదయము గలవానిగా మాత్రమే నడచుకొనక, మనోవిచారము, అసంతృప్తి, సొమ్మసిల్లుట మొదలగునవి పూర్తిగా ద్వేషించెదను, నా జీవితములో దేవుని దైవిక కృప వలన అనుమతించబడిన వాటినిమిత్తము సణుగను, నిరుత్సాహపడను.

ఎందుకనగా...ఏమి జరిగినా దేవుని యందు దృఢమైన విశ్వాసమును, నిరీక్షణ నాకున్నది.

**R5165:3,6; R5727:6**

## <u>శుక్రవారము</u>

## మత్తయి 5:1-16

ఆయన ఆ జనసమూహములను చూచి కొండయెక్కి కూర్చుండగా ఆయన శిష్యు లాయనయెద్దకు వచ్చిరి.

అప్పుడాయన నోరుతెరచి ఇలాగ బోధింపసాగెను.

ఆత్మవిషయమై దీనిలైనవారు ధన్యులు,పరలోకరాజ్యము వారిది.

ధుఃఖపడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు.

సాత్వికులు ధన్యులుబీ వారు భూలోకమును స్వతంత్రించుకొందురు.

నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు.

కనికరము గలవారు ధన్యులు, వారు కనికరము పొందుదురు.

హృదయశుద్ధిగలవారు ధన్యులు, వారు దేవుని చూచెదరు.

సమాధాన పరచువారు ధన్యులు, వారు దేవుని కుమారులనబడుదురు.

నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు, పరలోక రాజ్యము వారిది.

నా నిమిత్తము జనులు మిమ్మును నింధించి హింసించి మీమీద అపద్దముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు.

సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలము అధికమగును ఇలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.

మీరు లోకమునకు ఉప్పైయున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారముపొందును? అది బయట పారవేయబడి మనుష్యుల చేత త్రొక్కబడుటకే గాని దేనికి పనికిరాదు.

మీరు లోకమునకు వెలుగైయున్నారు, కొండమీదనుండు పట్టణము మరుగైయుండనేరదు.

మనష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభముమీదనే పెట్టుదురు.

మనుష్యులు మీ సత్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనీయ్యుడి.

**R2205:6 , R2234:5 , R2240:1**

## శనివారము

## యెహోవ మన దేవుడు

కీర్తనకారుడు ఇలా చెబుతున్నాడు..."యెహోవ అందరికి ఉపకారి అయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి." **కీర్తన. 145:9**

అన్నిటిని గూర్చి చెప్పబడిన యీ వివరణ భౌతిక ప్రపంచము యొక్క పరిపూర్ణమైన సరిహద్దులను మరియు అతి నమ్రతిగల, అత్యంత గణమైన, చైతన్యము గల ప్రాణిని కూడా గ్రహించును. శృష్టి మొత్తము ఆయన కాపుదలతో ఉన్నది. మన దేవుడైన యెహోవా జగత్తు అంతటికిని గొప్ప చక్రవర్తి. ఆయన జ్ఞానము, శక్తి, మంచితనము, దయాలత్వము, అత్యున్నతమైన స్థానములోని బాధ్యతలన్నిటికి సమృద్ధిగా సమమైనవి. ఎవరికైతే అట్టి బాధ్యతను వహించుటకు, భరించుటకు సామర్థ్యము గలదో ఆ వ్యక్తి యొక్క మానశిక ఆధారములను గ్రహించుటకు మానవ మనస్సు దాని ప్రయత్నములందు తడబడును. ఎన్నడును తప్పిపోని జ్ఞాపక శక్తిని గూర్చి ఒక క్షణము అలోచింము. ఎన్నడును న్యాయము తప్పని తీర్పుగురించి, ఓటమి సంభవము గాకుండా నిత్యత్వము కొరకు యోచించు జ్ఞానమును గురించి, మరియు ఆ సమయములు రాబోవు యుగముల కొరకు నిర్ధోషమైన, కచ్చితమైన, ఆ ప్రణాళిక గూర్చి ఒక క్షణము ఆలోచించుము. ప్రతి వ్యతీరేకతకు ఆధారమగు వాటిని ఏది అదుపులో ఉంచగలదో, ఆ శక్తిని మరియు నైపుణ్యమును గూర్చి, చైతన్య మైనదైనను, చైతన్యము కానిదైనను ఆయన యొక్క అద్భుత ఉద్దేశముల సఫల్యము కొరకు అన్నియు కలిసి పనిచేయునట్లు చేయుట గూర్చి ఆలోచించుము. ఎన్నడును నిలిచిపోని, అలసటలేని, జాగరుకతగూర్చి, లేక సర్వసామాన్యమైన రాజ్యముయొక్క అవసరమైన చింతలనుండి విశ్రమము కోరుట గూర్చి కూడా అలోచించుము. ఎవరు ఎప్పుడు కునుకరో, ఎవ్వరి చెవ్వులు ఎల్లప్పుడు తెరవబడియుండునో, అన్ని అవసరములు ఎల్లప్పుడు ఎవనికితెలియునో, మరియు విశాలమైన అధికారము యొక్క అన్ని ప్రయోజనములయందు చురుకుగా నున్నారో వారిని గూర్చి ఆలోచించుచుము.

**R1560:2**

## జనవరి - 1

**"జనములారా, మా దేవుని సన్నుతించుడి. గొప్ప స్వరముతో ఆయన కీర్తి వినిపించుడి. జీవప్రాప్తులనుగా మమ్మును కలుగుజేయువాడు ఆయనే ఆయన మా పాదములు కదలనియ్యడు." (కీర్తనలు. 66:8,9)**

దేవుని కృప ఇంతవరకు మనలను బద్రపరచి, "పడిపోకుండా రక్షించి" మరొక సంవత్సరంలో ప్రవేశింపజేసినందుకు దేవునికి కృతజ్ఞతలు. ఇంకను మనలో అనేకులు ఆయన వాక్యమును మరియు దానియొక్క సేవ విషయంలో ఒక్క హృదయము మరియు ఏక మనస్సు గలవారై యున్నందున దేవునికి కృతజ్ఞతలు. నిజమైన దేవుని ప్రజలు కాని వారిని జల్లించుటకు వారిపై "మోసమును" పంపునట్లు అపవాదియగు సాతానుకి దేవుడు అనుమతి ఇచ్చిన సంగతిని మనము జ్ఞాపకము చేసుకొనినప్పుడు **(2 థెస్స. 2:10-12)**, మరొక సంవత్సర ఆరంభంలో ఇంకను సత్యములో నిలద్రొక్కుకొని వుండుటకు సహాయంచేసిన దేవునికి మన కృతజ్ఞతలు చెల్లించవలెను. మనలను పడిపోకుండా ఆయన కాపాడుచున్న దైవీక నియమములన్నిటితోను పూర్తిగా సామరస్యముకలిగి సత్యమును ప్రశంసించునట్లు చేయుచున్న ఆయనను స్తుతించెదము. **(కీర్తన. 116:2; 2 కొరింథీ. 2:14) R3125:2**

## జనవరి - 2

**మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. (1 కొరింథీ. 6:19,20)**

ఈ నూతన సంవత్సర ప్రారంభములో మనము మన సొంతము కాదు, కాని వేరొకరి సొత్తు అను ఈ పాఠము కంటే మనకు అధిక ముఖ్యమైన పాఠము ఏమున్నది. కాబట్టి మనము మనలను సంతోషపెట్టుకొనక, ఆయనను మాత్రమే సంతోషపెట్టుటకు కోరవలెను. మనలను మనమే సేవింపక, ఆయనను సేవించుటకు కోరవలెను. మన స్వీయ చిత్తానికి లోబడక, దానికి వ్యతిరేకముగా ఆయన చిత్తాన్ని నెరవేర్చుటకు కోరవలెను. వాక్య ప్రకారముగా దీని అర్థము, అధిక సంపూర్ణమైన పరిశుద్ధత కలిగియుండాలి. (పాపం నుండి వేరై నీతిమంతులుగా నుండుటయే గాక, స్వయమును కూడా విడిచి క్రీస్తు నందు దేవుని చిత్తమును

నెరవేర్చవలెను). **(1 కొరింథి. 7:22-24; 1 పేతురు. 1:18-19; ఎఫెసీ. 6:6-8) R2099:4**

## జనవరి - 3

**"ఎడతెగక ప్రార్థన చేయుడి." (1 థెస్స. 5:15)**

నిశ్చయత కలిగి పట్టువిడువకుండా ప్రార్థించుటకు సంబంధించి మన సహజమైన అభిరుచి ఏదైనప్పటికి, లేఖనాల నుండి మాత్రమే ఆదేశాలను తీసుకొని ప్రార్థన విధానమును నేర్చుకొనవలెను. మన సహజమైన అభిరుచి లేదా భావనలను జయించుచు, మనము చిన్నబిడ్డలవలే మరియు ప్రియమైన బిడ్డలవలే, పై నుండి వచ్చు సూచనలకు అనుగుణముగా మన యొక్క తలంపులు, ప్రవర్తన ఉండులాగున తప్పక నడుచుకొనవలెను. కాబట్టి మనమందరం "మీ సంతోషము పరిపూర్ణమగునట్లు (నా నామమున) అడుగుడి, మీకు దొరుకును" అను వచనములను గుర్తుచేసుకొనెదము **(యోహాను 16:24)** పరలోకపు తండ్రి విస్తారమైన కృపలను ఆశీర్వాదములను, మరియు దైవ సహాయమును నిల్వచేసియున్నాడు, అయితే ఏ బిడ్డలైతే ఆయనకు విధేయులై, నమ్మకమైనవారిగా వుండి ఆయన కృపలను అడుగుదురో వారి కొరకు వాటన్నింటిని నిల్వచేసియున్నాడు. **(లూకా. 18:1-8) R2005:5**

## జనవరి - 4

**"యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము యెహోవకొరకు కనిపెట్టుకొని యుండుము." (కీర్తన. 27:13,14)**

దేవుని ప్రణాళికలన్నింటిలోను సమయము చాలా ముఖ్యమైన అంశము. కాబట్టి సహనమునకు పరీక్ష పెట్టబడినప్పుడు, మనము కోరుకున్న దీవెనలు పొందుటలో ఆలస్యమైనప్పటికి, మనము ఏ మాత్రము నిరుత్సాహపడరాదు. దేవుడు ఈ లోకమును సృష్టించి, దానిని మానవునికి నివాసయోగ్యముగా మార్చుటకు కొంత సమయము తీసుకొనెను, ఈ లోకమునకు ఆవశ్యకమైన దుష్ట

అనుభవములను ఇచ్చుటకు కొంత సమయము తీసుకొనెను, లోకవిమోచకునిగా క్రీస్తు రాకడను సిద్ధపరచుటకు కొంత సమయము తీసుకొనెను, ఆయన మహిమకరమైన పరిపాలనలో పాలుపొందుటకు సంఘమును సిద్ధపరచుటకు కొంత సమయము తీసుకొనెను. అలాగే, ఆయన ప్రజల యొక్క వ్యక్తిగత వ్యవహారములను సరిచేసి, రూపకల్పన చేయుటకును కొంత సమయము తప్పక అనుమతించబడవలెను. మన ప్రార్థనలకు జవాబులు ఆలస్యమైనట్లు కనిపించినను, దేవుడు వాటిని మరచిపోలేదు. దేవుడు రాలిపోవు ప్రతీ పిచుకను మరియు రాలిపోవు ప్రతి వెంట్రుకను కూడా లక్ష్యపెట్టుచున్న మన దేవుడు వినయముగల తన బిడ్డల యొక్క ప్రతి చిన్న అవసరతను మరియు మెల్లని పిలుపును కూడా నిర్లక్ష్యము చేయడు. **(విలాప. 3:25-26) R1760:1**

## <u>జనవరి - 5</u>

**"నిన్ను నిందించువారి నిందలు నామీద పడెను." (రోమా. 15:3)**

క్రీస్తు ఏ రీతిగా తనపై వేయబడిన నిందలు భరించెనో అలాగే మనమును మనపై వచ్చు నిందలను భరించునట్లు చూచుకొనెదము. ఒకవేళ దేవుడు తప్పు చేయువారికి, అతి దుర్మార్గమైన వారికి పశ్చాత్తాపము కలుగునట్లు అనుగ్రహించవచ్చును గనుక మనము వారికొరకు కనికరముతో ప్రార్థనలు చేయవలెను. వినయము గలిగి మంచి సైనికుల వలే ఆయన సేవలో కష్టమును ఓర్చుకొనుట ద్వారా ప్రభువునకు మన భక్తిని నిరూపించుటకు ఇది ఒక గొప్ప భాగ్యమని ఎంచవలెను. మనిషి దుర్నీతిని ప్రదర్శించినను ప్రభువు ఆశ్చర్యపడలేదు, ఎందుకనగా ఆయనకు పాపముతో నిండిన మరియు చీకటి యుగ సంబంధమైన రాజగు (సాతాను) యొక్క విస్తారమైన పరిపాలనలో వున్న స్నేహరహితమైన లోకములో వున్నాడని ఆయనకు తెలిసేయుండెను. కాబట్టి నిందలు, ఎత్తిపొడుపు మాటలు, హింసలన్నియు ఆయన ఎదురుచూసినవే, వాటినన్నిటిని ఓర్పుతో సహించెను, అప్పుడు ఆయన యొక్క గొప్ప ప్రేమగల హృదయము, ఆయన తన సొంత బాధను దాదాపుగా లక్ష్యపెట్టక ఇతరుల కొరకు కనికరముతో మరియు ప్రేమపూర్వకమైన చింతతో నిండియుండెను. **(కీర్తన. 69:6-13; ఫిలిప్పు. 2:3-5) R1964:5**

## జనవరి - 6

**“మాకు జ్ఞానహృదయము కలుగునట్లుగా చేయుము. మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము.” (కీర్తన. 90:12)**

క్రైస్తవుడు తన దినములు లెక్కించుటలో నెమ్మది గలిగి గంభీరతతో లెక్కించినను, వ్యసనముతో లేదా దుఃఖముతో తన దినములను లెక్కించడు. క్రైస్తవుడు దినములు గడిచినకొలదీ అనేకమైన ఆశీర్వాదములు, మేలులు, ఇంకా “చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలిచినవాని గుణాతిసయ ములను ప్రచురము చేయునిమిత్తమును **(1 పేతురు 2:9)**” మరియు పుణ్యస్థలములకు పోవు యాత్రములో ఇతరులకు సహాయము చేయుటకు దొరికిన అనేకమైన అవకాశములుగా తన దినములను లెక్కపెట్టును. మరియు దేవుని దృష్టికి ప్రియమైన స్వభావమును అత్యధికముగా తనలోతాను అభివృద్ధి చేసుకొనుటకు అనగా దేవుని యొక్క ప్రియ కుమారుని పోలికలో అత్యధికముగా మారుటకును దయచేసిన గొప్ప అవకాశములుగా తన దినములను లెక్కపెట్టును. **(కీర్తన. 39:4) R2896:6**

## జనవరి - 7

**“ఎవనిని దూషింపక.” (తీతు 3:2)**

దూషణ మరియు చెడుమాటలు, ఇతరుల యొక్క స్వభావమును హత్యచేసినట్లే మరియు అపనింద ఇతరుల యొక్క మంచి పేరును దొంగిలించినట్లే అను సరియైన ఆలోచనను సిలువ యొక్క సైనికులు ఒక్కసారి పొందుకొనినట్లైతే ప్రభువు దృష్టిలో కనబడువిధముగానే వారు కూడా ఈ విషయమును దాని యొక్క నిజమైన మరియు భయంకరమైన వెలుగులో త్వరగా చూచెదరు, మరియు ఈ విషయమును నిజమైన, దైవిక దృష్టి నుండి చూచినప్పుడు, అది వెంటనే ఇట్టి మాంసిక మరియు దుష్ట క్రియలను గొప్ప ఉత్సాహముతో సాధ్యమైనంతమేరకు జయించుటకు నూతన సృష్టిని మేలుకొల్పును. ప్రతీఒక్కరు ప్రభువు పోలిక కలిగి, హృదయశుద్ధి గలవారగునట్లు పాత పులిసిన పిండియగు కోపము, అసూయ, కలహము, కపటము, చెడుగా మాట్లాడుటను తీసి బయటకు వేయుటకు

కోరుకొనెదరు. **(1 తీమోతి. 3:3-4; ఎఫెస్సి. 4:31; 2 తీమోతి. 2:24) R3275:5**

## <u>జనవరి - 8</u>

**"ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడిబీ మీరు ఒకని యెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి." (1 థెస్స. 5:15)**

ఆత్మీయ ప్రమాణం లేదా సూత్రం ప్రకారము క్రీస్తు సంఘముగా ఎన్నుకోబడినవారు, లోకములోని ప్రజలందరికంటెను అధిక సభ్యత, సంస్కారము, మర్యాద, ఔదార్యము మరియు దయను కలిగియుండవలెను. ఇవన్నీ లోకములో సహజముగా గుణమగు బాహ్యమునకు కనబడునట్లుగా చూపు కనికరము, సాధుత్వము మొదలగునవి కాదు గానీ మన:పూర్వకముగా కనుపరచవలసిన గుణములు. అయితే ఈ కనికరము, దయ, సాధుత్వము మొదలగునవి హృదయములో నుండి వచ్చినదై, మరియు ప్రభువు ఆత్మ, సత్య ఆత్మ, ప్రేమాత్మ మరియు న్యాయపు ఆత్మను గ్రహించి, అంగీకరించి, వాటిని ప్రశంసించుట యందు కలిగిన గుణములై యుండవలెను. **(మత్తయి. 5:39; రోమా. 2:17; 1 పేతురు. 3:9-11) R2879:3**

## <u>జనవరి - 9</u>

**"నీకు ఆధిక్యము కలుగజేయువాడెవడు? నీకు కలిగిన వాటిలో పరునివలన నీవు పొందనిది ఏది?" (1 కొరింధి. 4:7)**

ప్రభువు యొక్క సమర్పణ చేసుకొనిన ప్రజలందరును వారు వారి సొంత జ్ఞానమువలననో లేక ఇతరులయొక్క జ్ఞానమువలననో కాదు గానీ ప్రభువు యొక్క కృప, జ్ఞానము ద్వారానే ప్రస్తుత సత్యము మరియు కృపను పొందుకొనియున్నారని గ్రహించవలెను. ఏ విభాగములోనైనను ఏవిధముగానైనను సేవకులుగా, దూతలుగా నుండి దేవుని యొక్క సంఘమునకు సేవ చేయుదురో, వారందరును ఇదే తలంపును కలిగియుండవలెను మరియు వారందరును విశ్వాస

కుటుంబములో వారు కలిగిన స్థానమునకు మరియు ప్రభువు యొక్క నోరుగా నుండి సేవ చేయుటకు వారికి దొరికిన అవకాశములను గూర్చి బాధ్యత కలిగి ప్రభువునకు లెక్క అప్పగించవలసినవారై యున్నారు, వీరు ఈ విషయమును గ్రహించి ఒప్పుకొనవలెను. కాని అట్లు ఒప్పుకొనకపోయినట్లైతే దేవుని కృపను సరియైనవిధముగా గ్రహించి ప్రశంసించుటకు విఫలమయ్యారని అర్థము. **(యోహాను 3:27; యాకో. 1:17) R3278:2**

## జనవరి - 10

**"నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి." (యాకోబు 5:10)**

స్వీయ-తిరస్కరణ, స్వీయ-తగ్గింపుతో కూడిన దీనత్వము మరియు వినయ మార్గమగు ఇరుకుమార్గమే యింకను సరైన మార్గము మరియు గత సంవత్సరములో నడిచినట్లుగా ఈ సంవత్సరములో కూడా నడచిపోవుటకు లేదా అంతకంటే ఎక్కువగా ఇరుకుమార్గమున నడుచుటకు అధిక కృషి, కృప అవసరమైయున్నది. ఎందుకనగా మనము దైవిక కృప, జ్ఞానమందు పెరిగేకొలదీ డంభముగా, ఉప్పొంగుటకును, గర్వపడుటకు, మొండితనము మరియు తలబిరుసుతనముగా ప్రవర్తించునట్లుగా చేయుటకు తీవ్రమైన శోధనలు కలుగును; విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ మరియు ప్రభువు యొక్క సేవా కార్యక్రమములలో మన మెంతమేరకు ఎదుగుదుమో అంతగా గొప్ప విరోధియగు సాతాను బలముతో మన అభివృద్ధిని అడ్డగించును మరియు సాతాను యొక్క అనుచరులు అధికముగా అపనిందపాలు చేసి, మన పేరు చెరుపుదురు మరియు సహజముగానే మనకు హానిచేయుటకు కోరుదురు. **(మత్తయి 5:12) R1757:3**

## జనవరి - 11

**"వాక్యము నా హృదయములో అగ్నివలె మండుచు నా యెముకలలోనే మూయబడియున్నట్లున్నది; నేను ఓర్చి యోర్చి విసికియున్నాను, చెప్పక మానలేదు." (యిర్మీయా 20:9)**

ఇంతవరకు మనలో ఎవరు దేవుని కృప, ఆశీర్వాదము మరియు జ్ఞానవృద్ధి యందు నిలిచియున్నారో, అట్టివారు ప్రభువును మహిమపరచవలెను. అపొస్తలుడైన యోహాను యొక్క ప్రేమించు స్వభావము, బలము, మరియు ఉత్సాహము మనలో కూడా బయలుపడునట్లు చూచుకుందాం; కొంతకాలము అతని సహోదరుడగు బోయనెర్గెసు (Boanerges(ఉరుము కుమారుడు అని అర్థము)) తోపాటు ఆయన యొక్క సాహసమైన ఉత్సాహము, ఆయన నడుచుకొనిన విధానమువలన కూడా యోహాను ప్రేమ గల శిష్యునిగా పిలువబడ్డాడని జ్ఞాపకముంచుకొనవలెను. మనము కూడా యోహాను వలే, ప్రేమ పురుగొల్పునట్టి సంపూర్ణ త్యాగములతో, నిండు బలముతో ప్రభువునకు సొంతమైన మన శరీరములు మరియు ఆత్మలతో ఆయనను మహిమపరచవలెను. **(కీర్తన. 39:1-3) R2808:5**

## జనవరి - 12

**"సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనినయెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచి దారికి తీసుకొని రావలెను." (గలతి. 6:1)**

మనము ఇతరులను ఖండించునపుడు జాగ్రత్తగా వారుచేసిన తప్పిదమును ప్రత్యక్షముగా ఎత్తి చూపరాదు కాని చాలా మృదువుగా, నిదానముగా, దయతో సూచించవలెను అను ఈ పాఠమును నేర్చుకొనవలెను, వారు వారి పాత హృదయ స్థితిని బట్టి తప్పు చేసారని మనకు తెలుసు గనుక వారి పాత హృదయ స్థితి విషయమై కాదు కాని ప్రస్తుత హృదయ స్థితిని బట్టి వారిని విచారించవలెను. తప్పు చేయుటవలన కలుగు శిక్షను గురించి మనము మరింతగా జాగ్రత్తపడవలసిన అవసరము లేదు, కాని ఆ తప్పు మార్గము నుండి అతనిని మళ్లించుటకు ఎక్కువగా జాగ్రత్తవహించవలెను. చేసిన పొరపాట్లను బట్టి మనము ఒకొరినొకరము న్యాయము తీర్చుటకు మరియు శిక్షించుటకు ప్రయత్నించరాదు, కాని దీనికి బదులుగా ఇదంతయు ప్రభువు చేతిలో నున్నదని గుర్తుంచుకొనవలెను, మనము మాటలద్వారా ఏ విధముగాను చెడుకార్యముల నిమిత్తము మనకు మనమే శిక్షించుకొనుటకు లేదా ఇతరులను శిక్షించుటకు

ప్రయత్నించకూడదు. **(2 తీమోతి. 2:24,26) R2807:6**

## జనవరి - 13

**"నా చిన్నపిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసినయెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు." (1 యోహాను 2:1)**

విశ్వాసకొరత లేదా శారీరక బలహీనతల వలన దేవుని చిత్తానికి, మన ఆత్మీయ ప్రయోజనములకు విరుద్ధముగా మనం ఒక తప్పటడుగు తీసుకొనుచున్నట్లు కనుగొనినయెడల, వచ్చిన త్రోవను మళ్లీ తిరిగి వెనుకకు పోవుటకు మరియు ప్రభువు సహాయం కొరకు వేడుకొనుటకు సమయము వృదా చేయకుండా త్వరపడవలెను. అబ్రహాము దృష్టాంతముగా జంతువుల బలి ద్వారా అర్పించిన రక్తం కంటే, అన్నీవిధములుగా ఎంతో విలువైన గొప్పదైన, క్రీస్తు యేసు యొక్క అమూల్యమైన రక్తము ద్వారా సమర్పణచేసిన బలిపీఠము మనకున్నది. దీనినే గూర్చియే అపొస్తలుడైన పౌలు "గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృపపొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము" అని ప్రేరేపించుచున్నాడు. **(హెబ్రీ 4:16). R2848:3**

## జనవరి - 14

**"కాబట్టి నేను గురి చూడనివానివలె పరుగెత్తువాడను కాను, గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదు." (1 కొరింథీ 9:26)**

పడిపోయిన స్వభావముయొక్క బలహీనతలు కలిగినవారు విచక్షణతో వారి స్వచిత్తాన్ని సంపూర్ణముగా సమర్పించుకొనుటకు, మరియు ఆ జాబితాలో మానసిక మరియు శారీరకమైన ప్రతీ సామర్థ్యము మరియు తలాంతులను కూడా సంపూర్ణముగా సమర్పించుకొనుటకు ఈ వాక్యము ద్వారా గొప్ప సహాయమును పొందుకుంటారు. ఎవరైతే ప్రభువుతో తన సమర్పణను మరియు ప్రభువు యొక్క సైన్యములో చేర్చబడుటను సరియైన విధముగా అర్థము చేసుకొనునో, అట్టివాడు అంతకంటే దేవునికి ఇచ్చుటకు తనయొద్ద ఏమియు లేదని గ్రహిస్తాడు. కాబట్టి,

**(యెహోషువ 24:15)** ప్రకారము "మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" అని చివరికి అతడు నిర్ణయించుకొనినప్పుడే అట్టివాని యొక్క సంకల్పమునకు ఎన్ని శ్రమలున్నను అవన్నియు ముగిసెను. కాబట్టి జాబితాలో చేర్చబడిన ప్రతి షరత్తును మరణము వరకు నెరవేర్చవలెను అని మరియు విశ్వాసపు మంచి పోరాటమును ఒక గంట సేపు అయినను నిలిపివేయుటకు మరియు ఆ పోరాటము నుండి విరమించుకొనుటకైనను, అట్టి ఆలోచనకైనను స్థలము లేదని సైనికులందరును గ్రహించుట ఎంతో ముఖ్యమైయున్నది. **(హెబ్రీ. 12:1; 1 కొరింథి. 9:24) R3273:4**

## <u>జనవరి - 15</u>

**న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సుకలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు. (మీకా. 6:8)**

ఇవన్నియు అందరును అంగీకరించు యుక్తమైన అవసరతలు. ఈ మూడు గుణములను ప్రవక్త ద్వారా దేవుడు నిర్దేశించి తెలుపుట ద్వారా, భవిష్యత్తులో లోకమునకు తీర్పుతీర్చుటకు ఆయన ఎవరికైతే శిక్షణ యిచ్చుచున్నాడో, వారివద్ద నుండి ఇంత కంటే తక్కువకోరుటలేదని రుజువు చేయబడియున్నది, అయినను ప్రేమ అనే ఒక్క మాట ఈ మూడు గుణములను కలిగియున్నది. ప్రేమ మన పొరుగువారితో, సహోదరులతో, మన కుటుంబములతో, మన విషయములోను న్యాయముగా ప్రవర్తించమని కోరుచున్నది. అనగా ఇతరుల యొక్క మానసిక, నైతిక, శారీరక హక్కులను వారి స్వాతంత్ర్యమును అభినందించు గుణమును మనం అభివృద్ధి చేసుకొన కోరవలెను. మనము ఇలా అభినందించుట ద్వారా, ఏవిధమైన మాటలద్వారాను వారిని నిరాకరించుటకు లేదా నిర్బంధించుటకు ప్రయత్నించము. **(యాకోబు 4:10 ; 1 కొరింథీ. 13:1-7) R3020:6**

## <u>జనవరి - 16</u>

**"ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి." (రోమా. 12:12)**

ప్రభువుయొక్క ప్రియమైన తోటిశిష్యులారా, ప్రార్థన యందు నిలిచియుండుట అనగా ఏ స్థలములోనైనను, ఏ సమయములోనైనను మన మనస్సు మరియు హృదయములను దేవుని వైపుకు ఎత్తుటకు ఎల్లప్పుడు ప్రార్థించుట మన హక్కు, మరియు ప్రతిదినము ప్రతి గంట తండ్రి మరియు మన ప్రియమైన యేసుప్రభువును ఎడతెగక మనతో నిలిచియున్నారని గ్రహించుట మన హక్కు. ఎటువంటి ఒక ఆశీర్వాదకరమైన విశేష అధికారము! మనకు మాత్రమే సొంతమైన విశేషాధికారం. తరువాత ఆయన దృష్టి, పర్యవేక్షణలో ఆయా దినము యొక్క కర్తవ్యములను ఉత్సాహముగా చేయునప్పుడు లేదా ఏ సమయములో నైనను మన ఆత్మ దాని యొక్క అవసరతలను గ్రహించినప్పుడు, వెంటనే ప్రత్యేకమైన గదిలోనికి ప్రవేశించి రహస్యముగా దేవునితో ఏకాంతములో మన హృదయ భారములను తీసివేయుటకు మనకు ఇవ్వబడిన ఈ ప్రత్యేక హక్కు ఎంతో విలువైనది. **(సామెత. 28:9; 1 పేతురు 3:12) R1866:1**

## <u>జనవరి - 17</u>

**"దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి." (యూదా 21)**

మనము నీతి సూత్రముల కొరకైన ప్రేమలో ఎదుగుచు మరియు వాటికి విధేయత చూపుట ద్వారా ప్రతిదినము, ప్రతి గంటయు ప్రభువు ప్రేమలో మనల్ని కాచుకొనవచ్చును. మనము జీవితములోని ప్రతి అనుభవములలో అనగా జీవితములోని ఆనందకరమైన విషయాలలో సంతోషించుట కంటే ఎక్కువగా దాని యొక్క శోధనలు, ఇబ్బందులు, కష్టములు, దుఃఖములు, ఆశాభంగముల యందు సంతోషించవలెను. ఎందుకనగా వీటిలో ఏదో ఒకటి లేదా వీటన్నిటి మూలముగా మనకు ఆజ్ఞాపించుచున్నాడు మరియు ఆయన మన సొంత లోపములను గ్రహించుటకు స్పష్టమగు అంతర్గత దృష్టినిచ్చును. ఆయన ఏర్పాటు చేసిన సంపూర్ణ స్వతంత్ర నియమమును, ప్రేమ నియమమును గూర్చి గ్రహించుటకు స్పష్టమగు అంతర్గత దృష్టినిచ్చును. మరియు దీనికొరకై మనకు ఆయనకు మన సంపూర్ణమైన, యదార్థ హృదయ సమర్పణ చేయవలసియున్నది. **(రోమా. 8:39; 2 థెస్స. 3:5; 1 యోహాను 5:3) R3021:6**

## జనవరి - 18

**"ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రత గలవారై, ప్రభువును సేవించుడి." (రోమా. 12:11)**

ఎవరు జయము పొందులాగున పందెములో పరుగెడుదురో వారందరును ప్రభువు పనిలో వారి యొక్క ఆసక్తి మరియు చురుకుదనమును సరిచూసుకొనవలెను. ఒకవేళ మనకున్న ఒకటి లేదా అనేకమైన తలాంతులను ఉపయోగించకుండ లోక సంబంధమైన ఆశలు లేదా చిక్కుల క్రింద పాతిపెట్టినట్లైతే, మనము అట్టి క్రియలను విసర్జించాలి లేదా దూరపరచాలి. ఒకవేళ మన కొరకు లేదా మన కుటుంబము కొరకైన లోకప్రకారమైన ఆశలు క్రిందను వాటిని పాతిపెట్టినయెడల మరియు ఒకవేళ ఇంకా విజ్ఞానము, తత్వశాస్త్రము, సంగీతము లేదా కళ మొదలగువాటిపై లేదా వ్యాపారము, రాజకీయము లేదా వినోదము లేదా ఎక్కువగా ప్రగల్బములు పలుకుట లేదా ఆశల కొరకు తలాంతులను లోకాశల క్రింద పాతిపెట్టినయెడల అపనమ్మకస్థులైన దాసుల వలె త్వరలో లేదా తర్వాతనో కటిక చీకటిలోనికి త్రోయబడుదుము. **(అపోస్త. 18:24-25; ప్రకటన 3:15-16) R1282:5**

## జనవరి - 19

**"నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగానున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను." (కీర్తన. 119:97)**

ప్రభువు మాటలను ధ్యానించుట క్రైస్తవుల విశేష అధికారము. అయినను చాలా భాగము ఒక ఉద్దేశము లేకుండా వృధాగా చదువబడుచున్నది. ఎందుకంటే ఆచరణలో పెట్టని చదువు, సమయము వృధా చేయుటకంటే ధారుణమైనది. ప్రభువు ప్రజలు దైవిక ప్రణాళికలోని జ్ఞానమును గ్రహించుట కొరకు, త్యాగముచేయు మేరకు దొరికిన ప్రతి యుక్తమైన అవకాశమును వినియోగించు కొనవలెను. అయితే దేవుని బిడ్డ ప్రత్యేకముగా వారి సొంత సౌకర్యములు, అవకాశములను మాత్రమే త్యాగము చేయుచున్నారా అని చూసుకొనవలెను

మరియు ముఖ్యముగా ఇతరుల యొక్క అవకాశములు, సౌకర్యములను వారు ఆటంకపరచకూడదు. ఇతరులను కొరకు చేయు బైబిలు ధ్యానము స్వార్థమునకు ఒక చిహ్నమేగానీ దేవుని ఆత్మ సమృద్ధిగా మనలో నివసించుట కొరకైన సూచనలు కాదు. **(కీర్తన. 119:113,163,165) R2488:3**

## జనవరి - 20

**"శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు. దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు?" (హెబ్రీ. 12:7)**

పరిక్ష లేకుండా మంచి గుణములను వృద్ధి చేసుకొనలేము. ఇది ఒక మొక్క వంటిది. మొదట ఇది చాలా లేతగానుండును, దీనికి దేవుని ప్రేమ అనే సూర్యకాంతి సమృద్ధిగా కావాలి. దేవుని కృప అనే నీరు తరచుగా కుమ్మరించబడాలి. విధేయతకు ప్రేరణయు మరియు విశ్వాసమునకు మంచి పునాదిగా ఆయన స్వభావమును గూర్చిన జ్ఞానమును ఉపయోగించి, జీవితములో అన్వయించుట ద్వారా మంచి గుణమును అధికముగా అభివృద్ధి చేయవలెను. అప్పుడే అనుకూలముగా నుండు ఈ పరిస్థితులలో అభివృద్ధిచెందును మరియు శిష్యులుగా అక్కరలేనివాటిని కత్తిరించుటకు సిద్ధముగా నుండును, అప్పుడే కొంత కఠినత్వమును సహించుటకు కూడా సమర్థత కలుగును. కొద్ది కొద్దిగా మంచి గుణము బలపడుతున్నప్పుడు, దాని మీద ప్రయోగించిన పరీక్షలు అధిక బలమును, కృపను మరియు సౌందర్యమును అభివృద్ధిపరచుటకు సహాయపడును, ఇది శ్రమల ద్వారా తుదకు దృఢత్వమును, అభివృద్ధిని, పరిపూర్ణతను పొందువరకు కొనసాగును. **(యాకోబు 1:12; ప్రకటన 3:19) R1807:4**

## జనవరి - 21

**"ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువ నెత్తుకొని, నన్ను వెంబడింపవలెను." (మత్తయి 16:24)**

సిలువ మోయుట అనునది స్వీయ-తిరస్కరణకు చాలా దగ్గరి

సంబంధము కలిగియున్నను చాలావరకు వాటి మధ్య గల తేడాను గుర్తించవచ్చును. మరీ ప్రత్యేకముగా స్వీయ–తిరస్కరణ అనునది ప్రభువు నిమిత్తము విధేయతను మరియు ఓర్పును కలిగియుండుటకు సంబంధించినది. సిలువ మోయుట అనునది ప్రభువు సేవ కార్యక్రమములలో ప్రత్యేకముగా అధికముగా పని చేయుట అగును. ఇది మన సొంత సహజమైన ఇష్టతలకు వ్యతిరేకముగా నుండునట్లు మనము కనుగొనేటువంటి ఒక విషయం. తన్నుతాను ఉపేక్షించుకొనుట యందు విశ్వసించుట అనగా ధైర్యము, ఆసక్తి; సిలువ మోయుట అనగా విజయము, అధిగమించుట. మన స్వీయ–తిరస్కరణలు అనగా మన సొంత హృదయములో సాధించు విజయములై యుండవచ్చును, అయితే దానిని గూర్చి ఇతరులు తెలుసుకొనలేకపోవచ్చును, మనము నిజముగా దేవుని యొక్క సంపూర్ణమైన ఆశీర్వాదమును మాత్రము కోరినయెడల, అట్టి సంగతులు ఇతరులు తెలుసుకొన నవసరము లేదు. మనము సిలువ మోయుట మనతో సన్నిహిత సంబంధము గలవారికి కొంతవరకైనా కనబడును మరియు ప్రత్యేకముగా మనవలే అదే ఇరుకు మార్గములో నడుచుచున్న సహోదరులకు సిలువ మోయుట కొంతవరకు తెలియరావచ్చును. **(మత్తయి 10:37-39) R2616:2**

## <u>జనవరి - 22</u>

**"యెహోవా కొరకు కనిపెట్టువారలారా, మీరందరు మనస్సున ధైర్యము వహించి నిబ్బరముగా నుండుడి." (కీర్తన 31:24)**

కొన్ని సార్లు త్యాగమను ఇరుకు మార్గమునకు చెందిన శోధనలు, కష్టములు ఎలాగైనను మన యొక్క ప్రతి సమర్పణ నిష్ఫలమైనవని, సమర్పణను విడిచిపెట్టునట్లును కూడా సాతాను మనలను ఆలోచింపజేయుట ద్వారా మనలను నిరుత్సాహ పరచుటకు ప్రయత్నించునట్లు అనిపించును.. అట్టి సమయముల యందు మనము ఏమార్గమును అనుసరించవలెను? మన ప్రభువు యొక్క మాదిరిని అనుసరించి మరియు తండ్రి సన్నిధిని కోరవలెను, మన యొక్క ఇష్టములన్నియు దేవునికి సరైనదా లేదా అని తెలుసుకొనుటకు ఆతురముగా వుండవలెను; లోకము మనలను ద్వేషించవచ్చును, అబద్ధముగా మనకు

వ్యతిరేకముగా అన్ని విధములైన చెడును చెప్పవచ్చును, అయినను మనమైతే ఆయన యొక్క అంగీకారమును కలిగియుందుము, ఆయన యొక్క అంగీకారమును కలిగియుండు కొన్ని భరోసాల కొరకు ఆతురత కలిగియుండవలెనుబీ దేవుడు మనకు నిత్యజీవమును గూర్చిన శ్రేష్టమగు పునరుత్థానము నందు ఒక భాగమును అనుగ్రహించును అను కొన్ని నూతన హామీల కొరకు ఆతురత కలిగియుండవలెను. ఇది మనకు మంచిదే. **(కీర్తన 27:14 ,33:18-22) R2774:6**

## జనవరి - 23

**"సహోదరులారా, ప్రతి మనుష్యుడును ఏస్థితిలో పిలువబడునో ఆ స్థితిలోనే దేవునితో సహవాసము కలిగి ఉండవలెను." (1 కొరింథీ. 7:24)**

అప్పుడప్పుడు చేయవలసిన విధులు, పోరాటముగా అనిపించవచ్చును, కాని నిజముగా అవి ఆవిధముగా చేయవు. ఒక క్రైస్తవుడు తన సమస్తవిషయములందు అతని సృష్టికర్తయగు ప్రభువును హృదయపూర్వకముగా అంగీకరించుటయే మొట్టమొదటి కర్తవ్యము. అతడు ఒక భర్త మరియు తండ్రి అయినచో, అతని భార్య మరియు బిడ్డల యెడల తన బాధ్యతను నెరవేర్చుట రెండవ కర్తవ్యము. లేదా ఒకవేళ ఆమె భార్య మరియు తల్లియైన యెడల, ఆమె భర్త మరియు పిల్లల యెడల తన బాధ్యతను నెరవేర్చుట రెండవ కర్తవ్యము. దైవ ఏర్పాటు ద్వారా వివాహ ఒప్పందము ప్రతి భర్త, ప్రతి భార్య యొక్క సమయమును కుదువపెట్టునట్లు వారిపై వచ్చును. ఇట్టి కుదువలోని ప్రతి అవసరమును, బయటి వ్యక్తులకు ఏదైనను చేయుటకంటె ముందుగా యుక్తముగా చేసియుండవలెను. **(1 పేతురు. 3:9; గలతి. 5:13-14) R2488:3**

## జనవరి - 24

**"దయను సత్యమును ఎన్నడును నిన్ను విడిచిపోనియ్యకుము. వాటిని కంఠభూషణముగా ధరించుకొనుము. నీ హృదయమను పలకమీద వాటిని వ్రాసికొనుము." (సామెతలు 3:3)**

ప్రేమా నియమము యొక్క మొదటి లక్షణముగా నీతి యుండగా, ఇది

దాని యొక్క అవసరతలలో చివరిది కాదు. కావలసినదేమనగా, ఖచ్చితమైన నీతిని మించిపోవునప్పుడు, మన ప్రేమా గుణము దయ, క్షమా గుణమును అభ్యసింపజేయును. కావున దయను అభ్యసించుట యందు, మనము మరలా దైవీక ప్రేమను అనుకరించుచున్నాము. కాబట్టి ఇతరులతో జరుపు వ్యవహారములన్నిటిలోను మన వలే పడిపోయిన మరియు అపరిపూర్ణ స్థితిలో నున్నవారితో, యింకను కృతజ్ఞతలేనివారిపట్లను న్యాయముగా వ్యవహరించుటయే గాక, దయ, ఉదారత, కనికరము కలిగి నడుచుకొనవలెను, తద్వారా మనము పరలోకమందున్న మన తండ్రికి బిడ్డలుగా నుందుము. **(2 కొరింథి. 3:2-3) R3020:6**

## <u>జనవరి - 25</u>

**"రేపటిని గూర్చి చింతింపకుడి, రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును." (మత్తయి 6:34)**

మన హృదయముల ముఖ్య తలంపు, ప్రభువు యొక్క సేవ, నీతిని పెంపొందించుట మరియు దేవుడు ఆయనను ప్రేమించువారికి వాగ్దానము చేసిన రాజ్యమును పొందుకొనుట అయినట్లైతే అప్పుడు భవిష్యత్తును గురించి ఆతురతతో భద్రతలను తీసుకొననవసరము లేదని మన ప్రభువు మనకు నిశ్చయముగా హామీ ఇచ్చుచున్నాడు. ఆయన శిష్యులుగా మనము దిన దినము చాలిన శోధనలు, కష్టములను కలిగియుందుము మరియు ఇవి మనము ఇరుకు మార్గమున నడచుటకు కోరుకొనునట్లుగా ప్రతీరోజు పెండ్లికుమారుని బాహువుపై ఆనుకొనుటకు అవసరమై యున్నవి. ఏనాటికీడు ఆనాటికి చాలును మరియు ప్రతీదినము ఆయన కృప మనకు చాలును అను వాగ్దానమును మనకిచ్చినందుకు దేవునికి కృతజ్ఞతలు. **(మత్తయి 6:8) R2260:4**

## <u>జనవరి - 26</u>

**"మీరు ఉపవాసము చేయునప్పుడు, వేషదారులవలె దుఃఖముఖులై యుండకుడి." (మత్తయి 6:16)**

ప్రభువు యొక్క ప్రజలు తాము ఆత్మీయత కోల్పోవుచున్నట్లును

కనుగొనినప్పుడు, మరియు మాంసము, సాతాను, లోకము నుండి వచ్చు కఠినమైన ఆకర్షణలు, శోధనలను గురియైనట్లు కనుగొనిన సమయములో ఉపవాసము చేయుమని ప్రత్యేకముగా సూచించబడియున్నది. ఎందుకనగా, శారీరక శక్తిని మరియు ప్రాణ ధారిత్వము (ముఖ్యమైన శక్తి)ని క్షీణింపజేయుట ద్వారా, అది ప్రతి విధమునను మనల్ని మనము అదుపులో పెట్టుటకు కావల్సిన రక్తపుష్టి మానసిక ప్రేరణనిచ్చి మనకు సహాయపడును. అనేక క్రైస్తవులకు తగిన సమయములో చేయు ఉపవాసము ఉపయోగకరముగా వుండునని మేము నమ్ముచున్నాము, దానిని పట్టుదలతో పూర్తిగా ఆహారము ఏమియు తీసుకొనకుండా మనము ఉండకపోయినను, తగిన సమయమందు సాధారణమైన అల్ప ఆహారమును తీసుకొనవచ్చును. అయితే ఉపవాసము మనుష్యులకు కనబడు లేదా తెలియపరచువిధముగా లేదా మనవైపుగ మనము భక్తిగల వారమని మన మనస్సులో మనమే మనలను మాయచేసుకున్నయెడల, అది మనలను గాయపరచడమే కాకుండా ఆత్మీయ గర్వమునకు, వేషమునకు కొనిపోవును. మరియు ఆత్మనిగ్రహము కొరకు స్వయముగా మనము పోవు ఈ మార్గములో వచ్చు ప్రయోజనములు చాలా మట్టుకు విలువలేనిదగును.
**(యెషయా. 58:5-7)      R2260:5**

## జనవరి - 27

**"నీ హృదయమునుండి జీవధారలు బయలుదేరును. కాబట్టి అన్నిటికంటె నీ హృదయము భద్రముగా కాపాడుకొనుము." (సామెతలు 4:23)**

వివిధ రకాల పాపమును చేయుట చెడు అనే సత్యాన్ని అంగీకరించినంత మాత్రానా సరిపోదు, దేవుడు దానిని నిషేధించినందువలన, మనము దానిని ఎదిరించుటకు కృషి చేయాలని తీర్మానించుకొనినంత మాత్రము సరిపోదు. దీనితోపాటు ప్రభువు అంగీకరించని ప్రతి దానిపై ఆశను, మరియు ప్రతి కోరికను మన హృదయములోనుండి వేరులతో సహా పెల్లగించవలెను. ఓ! క్రీస్తు నామమును పెట్టుకున్న అనేకులయొక్క హృదయములో, జీవితములలో, మరీ ప్రత్యేకముగా వారి తలంపులలో ఇది ఎంత గొప్ప శుభ్రత కలిగించును. చాలామంది ఈ సంగతిని గ్రహించకపోవుటచేత ఎడతెగక శోధనలో పడుటను

కనుగొందురు, ఎందుకనగా, దుర్నీతిని బాహ్యముగా విసర్జించుచునే, నిషేధించబడిన వాటి కొరకు సానుభూతితో రహస్యముగా హృదయములో వుంచుకొని ఆరాధించెదరు. అయితే నిషిద్ధముకాని విషయములను మాత్రమే పొంద గోరవలెను. **(యిర్మీయా 17:9–10) R2480:5**

## జనవరి – 28

**"జయించువాడు అలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును జీవగ్రంథములో నుండి అతని పేరెంత మాత్రమును తుడుపు పెట్టక, నా తండ్రి యెదుటను, ఆయన దూతల యెదుటను, అతని పేరు ఒప్పుకొందును." (ప్రకటన 3:5)**

విశ్వాసపాత్రులుగా వుండి జయించువారు, లోకమునుండి తమను కాచుకొనుచు, వారి వస్త్రములను మరక పడకుండా చూచుకొందురు... **"వారు తమ వస్త్రములను అపవిత్రపరచుకొనలేదు" (ప్రకటన 3:4) "వారు ఇహలోక మాలిన్యము తనకంటకుండా తనను తాను కాపాడుకొందురు." (యాకోబు 1:27)** వారు ఎంతమాత్రము తమను మురికిచేయుటకు మరియు ప్రభువునుండి తమను వేరుచేయుటకు పాపమును అనుమతించుటకు ఇష్టపడరు, కాని వెంటనే ప్రతి మరకను అమూల్యమైన రక్తముతో తుడిచివేయుమని విజ్ఞాపన చేయుదురు, వారు హృదయపూర్వకముగా పాపమును ఎదిరించి, దుష్టుడు వారిని పట్టుకొనలేడు అను ప్రకారముగా వారిపై విరోధి గట్టిప్రభావం కలిగియుడకుండునట్లు, అధిక చిత్తశుద్ధితో తమవస్త్రములను మురికి లేనిదిగా కాపాడుకొందురు. ఇదంతా క్రీస్తు చిత్తమునకు వారి సంపూర్ణ సమర్పణను సూచించుచున్నది. వారు ఆయనతో మరణించినందువలన పాపమును ఇష్టపూర్వకముగా అభ్యసించలేరు. **(ప్రకటన 13:8) R2161:1**

## జనవరి – 29

**యెహోవా యందలి భయము జ్ఞానమునకు మూలము. (కీర్తన. 111:10)**

మన వునికికి కారకుడు, మరియు విశ్వాసమంతటికి ప్రభువును

రక్షకుడనగు సృష్టికర్త యెడల ఇటువంటి సరైన వైకరిని కలిగియుండవలెను ఆయన మాట్లాడినప్పుడెల్లా మన చెవి భక్తిశ్రద్ధలతో ఆయన స్వరము వినవలెను. ఆయన యొక్క ఆజ్ఞలను ఆచరించుటకు శక్తి అంతటిని జాగ్రత్తగా ఉపయోగించాలి. మన యొక్క క్షేమము, సంతోషము మరియు ప్రేమించి, కృతజ్ఞత చూపగలిగే ఉన్నతమైన గుణము మరియు ఆలస్యము చేయకుండా విజ్ఞాపనముతో ఆజ్ఞాపించిన జాగ్రత్తగా శ్రద్ధ కలిగి వినుట మరియు విజ్ఞాన తెలివితో ముందుకుసాగుట ఇవన్నియు ప్రధానముగా దేవుని పట్ల కలిగిన భక్తిపై ఆధారపడియున్నది. కావున తన నామమునకు చెందవలసిన తన బిడ్డల యొక్క భక్తిని ప్రోత్సాహించుచు మరియు వృద్ధిచేయును. **(యెషయా 11:3; 33:6బీ కీర్తన. 19:9) R2002:3**

## <u>జనవరి - 30</u>

**"వారు విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెనుటకు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను." (లూకా 18:1)**

మనము దేవుని యొద్దకు వచ్చినప్పుడు, ఆయన అధిక ప్రాముఖ్యతగల ఇతర కార్యములలో తీరికలేక యున్నాడని లేదా ముఖ్యత్వము లేని సంగతులను మరలా మరలా ఆయన యొద్దకు తీసుకొని పోవునప్పుడు విసుగు పుట్టించునని భయపడనవసరము లేదు. ఈ విషయమును మనకు నిశ్చయముగా చెప్పుటకు మన ప్రభువు తరచుగా బ్రతిమాలుచు అడిగిన ఒక విదవరాలి యొక్క ఉపమానము చెప్పెను, ఆమె తొందరపెట్టుట వలన ఆమె చెప్పినది విని ఆమెకు బదులు ఇవ్వబడెను. కాబట్టి ఆలాగు చేయుట ద్వారా మన ప్రార్థనలకు జవాబు ఇవ్వబడును విశ్వాసమును, మరియు మన కోరిక యొక్క ఆవశ్యకతను మనము కనబరచెదము, దేవుని అన్ని కార్యములయందు కాలము ఒక ముఖ్యమైన మూలవిషయము గనుక మన ప్రార్థనలకు దేవుని జవాబు ఆలస్యమైనప్పుడు, ఉత్సాహము లేదా విశ్వాసము కొరత వలన మనము సొమ్మసిల్లకుండునట్లు, ఇది తరచుగా ఆవశ్యకమైయున్నది. **(యోబు 33:26; యాకోబు 5:13-15) R1865:4**

## జనవరి - 31

**"న్యాయవిధులను బట్టి ఆయన దీనులను నడిపించును. తన మార్గమును దీనులకు నేర్పును." (కీర్తన. 25:9)**

పైనుండి వచ్చు జ్ఞానము స్వీకరించువారికి అట్టి స్వభావము ఆవశ్యకము. వారి యొక్క జ్ఞాన కొరతను మరియు సొంత లోపములను వినయముతో ఒప్పుకొనవలెను. అట్లుకానియెడల ప్రస్తుతకాలములో దానిని స్వీకరించగల మనస్తత్వము వున్నవారికి మాత్రమే దేవుడు ఇష్టపూర్వకముగా దయచేయు జ్ఞానమును, వారు దారాళముగా, మనఃపూర్వకముగా స్వీకరించలేరు. మరియు ఇటువంటి బుద్ధి శాశ్వతముగల ఆత్మను పొందుటకు మూలమైన వినయముగల బుద్ధి అవసరమని చూచుచున్నాము. మొదటిగా వినయబుద్ధి గల వారందరిని మినహాయించి, సరైన స్థితిలో వుండి న్యాయముగా, బుద్ధిపూర్వకముగా, పక్షపాతము లేకుండా ఆలోచించు వారెవ్వరున్నారు? కాబట్టి క్రీస్తు మనసు కావాలంటే అణకువ ప్రధాన లక్షణమని మనము ఒప్పుకొనవలెను. **(1 పేతురు 3:4,15; గలతి. 5:22-23; 2 తీమోతి. 2:25-26) R2585:5**

## ఫిబ్రవరి - 1

**"మీరు కుడితట్టయైనను, ఎడమతట్టయైనను తిరిగినను ఇదే త్రోవ దినిలో నడువుడి అని మీవెనుకనుండి ఒక శబ్ధము నీ చెవులకు వినబడును." (యెషయా 30:21)**

ఒకవేళ మనము ప్రయాణము పోవు మార్గములో ముండ్లు వుండిన యెడల, అనగా మన అనుభవములో కొన్ని కొన్ని క్లిష్టపరిస్థితులు వున్నప్పుడు, ప్రయణములో కుడివైపునకు తిరగాలో లేక యెడమ వైపునకు తిరగాలో తెలియనప్పుడు...వెంటనే మన ప్రయాణమును కొంతసేపు నిలిపి దేవుని స్వరమును శ్రద్ధగావినవలెను. లేదా, ఆయన వాక్యము ఎటు వెల్ల సూచించుచున్నదో అటు తిరగవలెను. దేవుని వాక్యము లోని ఉపదేశములు, సూత్రములు మరియు జటిలమైన విషయముపై దేవుని వివరణముల ద్వారా దేవుని చిత్తమును తెలుసుకొనుటకు కోరవలెను. ఆయన నడిపింపు కొరకై కూడా అడుగవలెను. మన మనస్సును ప్రేమించగల, వినయము గల మరియు నమ్మకముగలదిగా మార్చుటకు ప్రయత్నించవలెను. **(యిర్మీయా 6:16; సామెతలు 16:9-17; కీర్తనలు 25:9) R1753:2**

## ఫిబ్రవరి - 2

**"మీరు శరీరాను సారముగా ప్రవర్తించిన యెడల చావవలసిన వారై యుందురు." (రోమా. 8:13)**

శరీరానుసారముగా ప్రవర్తించుట అనగా ఏమి.? ఇది పడిపోయిన మానవ స్వభావము యొక్క కోరికలు, ఆశలను సంతోషపెడుతూ, తృప్తిపరస్తూ, తదనుగుణంగా జీవించడమని మేము జవాబిస్తున్నాము మరియు దీనిని చేయడం చాలా సులభమైన విషయం. మొత్తం మీద మనము చేయవలసినదేమిటంటే మన ప్రస్తుతపు పాత స్వభావములన్నిటి యందు ఆసక్తి చూపక, వాటినన్నింటిని విడిచిపెట్టవలెను మరియు దానికి వ్యతిరేకముగా పోరాడవలెను. మనము దీనిని ఎంత త్వరగా చేస్తామో, వెంటనే మనము ప్రవాహములో తెప్పతేలి క్రిందికి పోయెడు అనుభవము ఆరంభమగును, మరియు నెమ్మది, నెమ్మదిగా ప్రవాహ

వేగము క్రమేనా ఎక్కువగుటను మరియు ఎదిరించుట మరింత కష్టతరమగును. **(2 పేతురు 2:9-10; గలతి. 5:16-17) R1748:3**

## ఫిబ్రవరి - 3

**"నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము. నా వాక్యములకు నీ చెవి యొగ్గుము. దొరికిన వారికి అవి జీవమును వారి సర్వశరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును." (సామెతలు 4:20,22)**

శరీరముపై మనస్సు యొక్క ప్రభావమును కొద్దిమంది మాత్రమే గుర్తించుదురు. దేవుడు మన జీవితములోని ప్రతి వ్యవహారములను ఎంతచక్కగా క్రమబద్ధీకరించి యున్నాడంటే, మనయొక్క స్వచ్ఛమైన, ఉన్నతమైన, పరిశుద్ధమైన తలంపులు మానసికముగాను నైతికముగాను వృద్ధిచేయు, ఉత్తేజపరిచే ప్రభావమును సహజముగానే కలిగియున్నది, అంతమాత్రమే కాదు, శారీరక వ్యవస్థపై శక్తి కలుగజేయునట్టి ప్రభావమును కూడా కలిగియున్నది. దీనికి విరుద్ధముగా, ప్రతి అశుభ్రమైన, నీచమైన, జారత్వముగల, అపవిత్రమైన ఆలోచనలును మరియు క్రియలును నైతికముగా మానసికంగా క్షీణింపజేయుచూ, వీటిపై ప్రత్యక్ష ప్రభావమును కలిగియుండటమే కాకుండా, పడిపోయిన మానవ జాతి యొక్క వ్యవస్థలో, ఇదివరకే వున్న వ్యాధి యొక్క విత్తనమును మొలకెత్తులాగున చేయును. **(కీర్తనలు 119:49-50; 107:19-20) R2014:6**

## ఫిబ్రవరి - 4

**"నా ప్రజలారా, మీరు దాని పాపములో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్ళలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును, దానిని విడిచి రండి." (ప్రకటన 18:4)**

"నా ప్రజలారా" అను నామమునకు అర్హులైనవారెవరో, వారు ప్రభువు స్వరమును విని లోబడెదరు, బబులోను నుండి బయటకు వచ్చెదరు మరియు ఆమెకు రాబోవు (బబులోనునకు) తెగుళ్ళలో ఏదియు వారికి ప్రాప్తింపదు, ఎందుకనగా బబులోను యొక్క నిజమైన స్థితిని వారు చూచిన వెంటనే, ఆమెను

విడిచి పారిపోవుటకు వారు చూపు విధేయత, వారు ఎన్నటికిని ఆమె పాపములతో అసలైన ఒప్పందం లేదా అంగీకారమును కలిగియుండలేదని నిరూపించు చున్నది. ఎవరైతే ప్రస్తుతము ప్రకాశించు వెలుగులో బబులోనును మరియు దాని యొక్క దైవదూషణ సిద్ధాంతములను గూర్చి చూసిన తరువాత కూడా అందులోనే నిలిచియుండువారు, ఆ దైవదూషణను సమర్థించువారిగా ఎంచబడుదురు మరియు గొప్ప వెలుగును చూచినందున బబులోనీయులకంటే ఎంతో ఎక్కువగా "తెగుళ్లకు" అర్హులుగా పరిగణించబడతారు. **(కొలొస్సి. 1:12-13; మత్తయి. 4:15; 2 కొరింథీ. 6:4) R2553:3**

## <u>ఫిబ్రవరి - 5</u>

**"మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము" (1 థెస్స. 4:3)**

దేవుని చిత్తమును కనుగొనుటకు లేఖనాల యొద్దకు వచ్చినపుడు, దేవుడు మనలను చేయమని అడుగు గొప్ప పని ఏమనగా, ఇతరుల కొరకు కాదు కాని, మన కొరకు మనలను పనిచేయమని చెప్పుచున్నాడు, అనగా స్వయమును లోబరచుకొని జయించి, పాలించమని అడుగుచున్నాడు, కాబట్టి ఇతర విషయములన్నిటిలో, అనగా విశ్వాసకుటుబమునకు మనము చేయు సేవ, స్వదేశములో, విదేశములో మనుష్యులందరి కొరకు మనము మంచి చేయుట మొదలగునవన్ని అతి ముఖ్యమైన లోలోపలి పనికి సహాయపడును. కావున అపోస్తలులు ప్రేరణతో ప్రకటించుచున్న దేమనగా, ఇతరులకు గొప్ప వాగ్ధాటితో సువార్త ప్రకటించినను, మన ఆస్థి అంతయు బీదల పోషణ కొరకు ఇచ్చినను, లేక మంచిపని కొరకు రక్తసాక్షులుగా మన శరీరమిచ్చినను ప్రేమ లేనివారమైతే అనగా ఇది వరకు మన జీవితమును నడిపించుచు ముఖ్య సూత్రముగా మనలో అభివృద్ధి చెందిన క్రీస్తు ఆత్మను మరియు తండ్రి ఆత్మ మనలో లేనియెడల దైవీక ధృక్పథము నందు మనము వ్యర్థులము. **(1 కొరింథీ. 13:1-7; 1 థెస్స. 5:14-18) R2412:1**

## ఫిబ్రవరి - 6

**"తూర్పునుండియైనను పడమటినుండియైనను అరణ్యమునుండియైనను హెచ్చుకలుగదు. దేవుడే తీర్పు తీర్చువాడు, ఆయన ఒకని తగ్గించును ఒకని హెచ్చించును." (కీర్తనలు 75:6,7)**

మనకు ఉపయోగకరమైన కోర్కెలు మరియు అభిలాషలు వుండవచ్చును, కాని అవి ఎన్నటికిని తృప్తినివ్వవు. మనము కోరు అంత గొప్ప స్థితిని, ఘనతను భరించలేమని దేవుడు చూచినయెడల, వాటిని నేరవేర్చడు. ఎందుకనగా, మనకు ఏది మంచిదో మనకంటే ఆయనకే బాగుగా తెలియును. కాబట్టి బద్ధకముగా కాదు శ్రద్ధతో, అజాగ్రత్తతో కాదు కాని జాగ్రత్తతో మరియు అలక్ష్యముగా కాదు కాని పూర్తిగా మహాచిత్తశుద్ధితో దేవుని చిత్తమును నెరవేర్చు కోరికతో, దేవ సహాయమునందు తృప్తి కలిగియున్నప్పుడు ఆయన విశ్రాంతిని కలుగజేయును. ప్రభువు ఆయన స్వయముగా ఎన్నుకున్న సమయములో, ఆయన కృపయొక్క ఉద్దేశము నెరవేర్చుటకు మనలను ముందుకు నడిపించును అని వేచియుండి నిలిచియుండువారికి మాత్రమే వారు కూడా సేవ చేయుదురని గుర్తుంచుకొనుచూ నిర్బంధించబడినపుడు ఓర్పుతో ఉండి తృప్తిని అశ్రద్ధ చేసి మరచిపోవలెను. **(సామెతలు 3:35; హెబ్రీ. 10:30-31) R1756:5**

## ఫిబ్రవరి - 7

**"ప్రేమ పొరుగువానికి కీడుచేయదు గనుక ప్రేమ కలిగియుండుట ధర్మశాస్త్రమును నేరవేర్చుటయే." (రోమా 13:10)**

ప్రేమ, కరుణ, కనికరము, సాధుత్వము, మంచితనము అను నూతన నిబంధన ఆజ్ఞలకు, వారి హృదయము అనుగుణంగా లేదని ఎవరు కనుగొందురో, అట్టివారు ఏవిధముగానైనను క్రీస్తు వారసులుగా మరియు దేవుని కుమారుడిగా అంగీకరించబడియున్నారనుటకు సాక్ష్యము లేక ఆధారము లేకున్నది. ఒక వేళ మన హృదయములో సహోదరులపట్ల ప్రేమలేనిచో మరియు మనుష్యులందరి పట్ల, క్రూరమైన సృష్టిపట్ల దయ, సాధుత్వము గల ప్రేమలేని యెడల, ప్రస్తుత పరిస్థితులలో అవసరమైన త్యాగములను చేయుటకు మనలను తీసుకొని పోవునట్టి ఆత్మ మనలో లేనట్లే. ఇది బలి అర్పించు మార్గములో వారిని

గర్వము లేదా వ్యర్థమైన మహిమ యొక్క శక్తి వారిని పట్టుకొనిన యెడల, కోపముతో మాటలాడుదుము మరియు స్వార్థము వారిని పూర్తిగా స్వాధీనములోనికి తీసుకొనును, తద్వారా ఇటువంటి సమయమందు ఇది ఒక ప్రశ్నగా మాత్రమే ఉండును. **(1 యోహాను 2:15-16; 1 కొరింథీ. 13:4-7) R2330:2**

## <u>ఫిబ్రవరి - 8</u>

**"అల్పవిశ్వాసీ, ఎందుకు సందేహపడితివి.?" (మత్తయి 14:31)**

విశ్వాస కొరతను అధిగమించడానికి మరియు విశ్వాసము పెరుగుటకు ఏమి చేయవలెను? అందుకు మా జవాబు, పాతకాలపు అపోస్తలులవలే "ప్రభువా, మా విశ్వాసము వృద్ధిపొందించుము" **(లూకా.17:5)** అని దేవునికి ప్రార్థన చేయవలెను, ఆ తరువాత ఈ ప్రార్థనకు అనుగుణముగా నడుచుకుంటూ, ప్రతి ఒక్కరు తమ హృదయములో విశ్వాసము వృద్ధిచేసుకొనవలెను: (అ) తండ్రి వాక్యములలోని దైవీక వాగ్దానములను బాగుగా తెలుసుకొని, వాటితో ఆయన జ్ఞాపకములను ఎడతెగక నవీకరించుట ద్వారా విశ్వాసమును వృద్ధి చేసుకొనెదరు, (ఆ) అల్పవిశ్వాసి, ప్రభువుతో తాను నిబంధన చేసుకొనియున్నందున, ఈ వాగ్ధానములు తన సొంతమని అధికముగా జ్ఞాపకము చేసుకొనుటకు వెదకవలెను, హృదయమునందు ఆ వాగ్ధానములు తన సొంతమని ప్రభువు యెదుట కృతజ్ఞతలతో ప్రార్థనయందు తన పెదవులతో చెప్పవలెను. అతడు తన తలంపులలో మరియు తోటి సహోదరులతో పరిశుద్ధ కార్యముల కొరకు సమావేశమైనప్పుడు దైవ వాగ్దానములు తన హక్కుగా చెప్పవలెను. **(1 పేతురు 1:5-7; హెబ్రీ. 11:6) R2642:6**

## <u>ఫిబ్రవరి - 9</u>

**"నా ప్రాణమా, యెహొవా నీకు క్షేమము విస్తరింపజేసియున్నాడు తిరిగి నీ విశ్రాంతిలో ప్రవేశింపుము." (కీర్తనలు 116:7)**

క్రైస్తవుని యొక్క "చింతించు శైలి" చాలా మట్టుకు ఆత్మీయ పురోగతి లేదా

తిరోగమనముతో చాలా దగ్గరి సంబంధం కలిగియుంది, ఎందుకంటే, ఇది అతని యొక్క ఆత్మీయ స్థితికి ఒక సూచనగా కూడా ఉన్నది. మంచి ఆలోచనా అలవాట్లను జాగ్రత్తగా అభివృద్ధి చేసుకోవడం అవసరం. మంచి ఆలోచనా విధానముల వలన మానసిక తీరిక సమయములలో మనస్సు తరచుగ తిరుగు సాధారణమైన స్థితికి తిరిగి వస్తుందని సూచించుచున్నాము. జీవితములోని చురుకైన విధులలో నిమగ్నమైయుండగా మన చేతిలోని పనికి తగినట్లుగా తప్పక మన మానసిక బలమును వంచాలి, ఎందుకనగా మనము ఏ పనినైనను కేవలము (అనాలోచితముగా) యాంత్రికముగా మరియు దానిపై మనస్సు కేంద్రీకరించకుండా చేసినచో దానిని మనము బాగా చేయలేము. ఇక్కడ క్రైస్తవ సూత్రము అయినప్పటికీ అది స్వభావములో బాగా పాతుకునిపోయియుంటేనే ఆ సూత్రములు తెలియకుండానే మనలను నడిపించును. కాని శ్రమల వలన అలసట మరియు వ్యసనములు ఎక్కువగునప్పుడు స్థిరపరచిన మన ఆలోచనా విధానము, దిక్కులను తెలుపు ఐస్కాంతము గల సాధనములోని (కంపాస్) సూది ఎల్లప్పుడు ఎలా ఉత్తర దిక్కునే చూపించునో అలాగే మనము కూడా దేవునిలో విశ్రాంతి పొందుటకు వెనువెంటనే తిరిగి యధాస్థితికి రావలెను. **(కీర్తనలు 4:8; 119:165) R1885:5**

## <u>ఫిబ్రవరి - 10</u>

**"మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము." (1 తిమోతి 4:12)**

ప్రతి క్రైస్తవుడు అనుకరణకు యోగ్యమైన నమూనాగా ఉండటానికి ప్రయత్నించాలి అనగా అతని అనుదిన జీవితములో క్రీస్తుని పోలి నడుచుటకు నమ్మకముగా ప్రయత్నించు నమూనాగా మరియు నిజాయితీ గలిగిన ఒక నమూనాగా మరియు ఆయన సేవలో చురుకైన ఉత్సాహం గలిగిన ఒక నమూనాగా ఉండుటకు ప్రయత్నించాలి. సంపూర్ణత యొక్క నమూనా, తుది నైతిక మహిమ, పరిశుద్ధ సౌందర్యము యొక్క నమూనాను ప్రస్తుత జీవితములో మనము ఎదురుచూడలేము. అయితే మన ప్రభువైన యేసుక్రీస్తులో మాత్రమే ఇట్టి నమూనాను మనం చూడగలము. నన్ను వెంబడించండి లేదా మమ్మల్ని

వెంబడించండి అనే అర్థములో పౌలు ఎన్నడు చెప్పలేదు, కానీ “నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి” **(1 కొరింథీ. 11:1)**. పరిపూర్ణత పొందుటకు పట్టుదలతో శ్రమపడుటకు అపోస్తలుడైన పౌలు గొప్ప ఉదాహరణ, కానీ క్రీస్తులో మాత్రమే చూడగల అంతిమ పరిపూర్ణతకు ఉదాహరణ కాదుబీ ఇది క్రీస్తుని పోలి నడుచుటకుగాను అనగా చిత్తమును నెరవేర్చుటకు పౌలు కలిగిన ఉత్సాహము, తీవ్రమైన పట్టుదల. దీనినె మనం అనుకరించాలి. **(మత్తయి 5:16) R1886:1**

## ఫిబ్రవరి - 11

**“నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి” (మత్తయి 5:11,12)**

దేవుని సేవలో వ్యతిరేకతలు, శ్రమలు తప్పనిసరిగా కూడ ఉండెడు ఉత్సాహ కార్యములు, మరియు వాటిని వివేకముతోను, నిష్కాపట్యముతోను ఎదుర్కొనవలెను. మరియు వీటి ఉద్దేశము నెరవేరనప్పుడు, అట్టి మార్గము అనుసరించుట వలన ప్రమాదమని హెచ్చరించబడి, ఇష్టపూర్వకముగా వ్యతిరేకించువారు, వారి సొంత మార్గమును అనుసరించుటకు వదిలివేయబడాలి, అప్పుడు మనము ఇతరుల వైపు తిరిగి రక్షణ సువార్తను చెప్పవలెను. మన ప్రభువుకు వ్యతిరేకతలు ఎదురైనప్పుడు, ఆయన ఆ వ్యతిరేకతలను ఏవిధముగా ఎదుర్కొనెనో గమనించినప్పుడు ఆయనవలె అదేవిధముగా పరీక్షించబడువారి కందరికి ఎంతో విలువైన పాఠములున్నవి. **(రోమా. 5:3-4; హెబ్రీ 10:35-36) R1736:6**

## ఫిబ్రవరి - 12

**“మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు, ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.” (యాకోబు 1:4)**

ఓర్పు అను ఈ కృపను అభ్యాసము చేయకుండా అభివృద్ధివైపు ఒక్క అడుగు ముందుకు పడదు మరియు కృపలలో ఒక్కటైనను క్రైస్తవ స్వభావమును ఎక్కువ సుందరముగా అలంకరించదు లేదా ప్రపంచ వివేకము ముందు అంగీకారమును జయించలేదు లేదా ఎవరి సత్యమైతే కృపను ప్రేరేపించునో ఆ కృపాసమృద్ధి గల దేవుని మహిమపరచలేవు. మానవ బలహీనత మరియు అసంపూర్ణత యొక్క పెరుగుదలను నిలిపివేయుటకు దీర్ఘకాలము శ్రమతో, సాత్వికముతో పట్టుదలతో పోరాడవలెను. దైవిక పోలిక తిరిగి పొందుటకు శ్రమలలో శ్రద్ధగా ప్రయత్నించవలెను, ఇది కోపించుటలో నిదానము మరియు కనికరము చూపుటలో పుష్కలము. ఇది నీతి, సత్యము యొక్క మార్గము గ్రహించుటలో మరియు అందులో నడుచుటకు పురికొల్పుటలో చురుకుగా నుండును. ఇది దాని అసంపూర్ణతను లక్ష్యము చేయుచు, ఇతరుల యొక్క అసంపూర్ణత యందు, కొరతల యందు జాలిపడును. **(రోమా. 5:3-4; హెబ్రీ. 10:35-36) R3090:2**

## <u>ఫిబ్రవరి - 13</u>

### "ప్రేమ అమర్యాదగా నడువదు" (1 కొరింథీ. 13:5)

"చెడు ఊహలు" అను పదముల వెంబడి ప్రభువు ఆజ్ఞలను ఎవరు అశ్రద్ధ చేయుదురో, వారు స్వయముగా వారికివారే చిక్కుకొనునట్లు సాలెగూడు నేస్తారు, అయినప్పటికీ వారు ఇతర విషయములకు సంబంధించి "హెచ్చరికతో" ఉండవచ్చును. తోటిమానవులపట్ల అనుమానముతో తన హృదయము నిండియున్నందువలన దేవుని సందేహించుటకు ఎక్కువపాల్లు సిద్ధపడెదరు. చిరాకైన మరియు చేదైన ఆత్మ, ప్రేమగల దేవుని ఆత్మతో యుద్ధము చేయును. రెండింటిలో ఏదో ఒకటి గెలుచును. తప్పుడు ఆత్మ నుండి తప్పక తప్పించుకొనవలెను, లేదా అది నూతనసృష్టిని అపవిత్రము చేయును మరియు అతనిని దేవునికి "దూరము" చేయును. దానికి వ్యతిరేకముగా, నూతన సృష్టి "జయించువానిగ " విజయము పొందినయెడల, తప్పుడు ఆత్మ దూరమగును. చెడు ఊహలను జయించిన యెడల ప్రస్తుతమున్న కష్టములు మరియు ఎడతెగక విసిగించు సమస్యల మీద సగము యుద్ధము గెలిచినట్లే. **(1 కొరింథీ. 13:1-7; రోమా. 13:10) R3594:2**

## ఫిబ్రవరి - 14

**"నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు. నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు." (మత్తయి.12:37)**

మన నోటనుండి బయటికి వచ్చు మాటలన్ని మన హృదయములోనిదని ప్రభువు పరిగణిస్తాడు(**మత్తయి 15:18**). ఒకవేళ మన మాటలు తిరుగుబాటు తనముగా నున్న లేదా అవిశ్వాసముగా నున్న, అవివేకమైనదిగా నున్న, అలక్ష్యముగానున్న, నిర్ధయగానున్న, లేదా కృతజ్ఞత లేకున్నా లేదా అపవిత్రముగా నున్న, లేదా కల్మషమైనవిగా నున్నయెడల **"హృదయమందు నిండియుండు దానిని బట్టి యొకని నోరు మాట్లాడును"(లూకా.6:45)** అను సూత్రము మీద మన హృదయము తీర్పు తీర్చబడును. మనము అపరిపూర్ణులు గనుక, ఎల్లప్పుడు మన మాటలు నిర్దోషమైనవిగా ఉండకపోచ్చును. మన శక్తికొలది ప్రయత్నించి నప్పటికిని, కొన్నిసార్లు మాటలోను, క్రియలోను పొరపాటు జరుగును. అయినను మన మాటలు మరియు క్రియలు కొరతలేకుండా ప్రావీణ్యమును పొందుటకు జాగ్రత్తతోను, విశ్వాసముతోను ప్రయటత్నిస్తుండాలి. **(కీర్తనలు 17:3-5; 19:14) R1938:1**

## ఫిబ్రవరి - 15

**"ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణ మాయెను." (1 యోహాను 2:5)**

ఇప్పుడు మనకు ఉన్న పరిక్ష విధేయత. ఎన్ని పాళ్ళలో మన ప్రభువు వాక్యము మన హృదయములో దాచుకొందుమో అన్ని పాళ్ళలోనే దేవుని ప్రేమ మనలో పరిపూర్ణమగును. ఒకవేళ మనము క్రీస్తు మనస్సును, పరిశుద్ధాత్మను, దేవుని ఆత్మను పొందుకున్న యెడల, దాని ప్రభావం మన సామర్థ్యము కొలది ఆయనకు సంతోషము కలిగించు మంచి కార్యములను మరియు ఆయన చిత్తమును చేయుటకు కారణమగును. ఈ సామర్థ్యము యెడతెగక సంవత్సరము వెంబడి సంవత్సరము అభివృద్ధి చెందవలెను. అయినను మనము "మార్పు చెంది", పునరుత్థానపు నూతన శరీరమును పొందునంతవరకు పరిపూర్ణతను

సాధించగలమని ఆశించకపోయినపటికిని, ప్రభువుతో మన మనస్సు నిరంతరము సహవాసము కలిగియుండుటకు ఎడతెగక ఆయనతో సన్నిహితంగా ఉండవలెను. **(సామెతలు 4:4-6; కీర్తనలు 51:10) R2236:5**

## <u>ఫిబ్రవరి - 16</u>

**"ఘనతా ఘనతల వలనను, సుకీర్తి దుష్కీర్తుల వలనను, దేవుని పరిచారకులమై యుండి అన్ని స్థితులలో మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను అభ్యంతర మేమియు కలుగజేయక..." (2 కొరింథీ. 6:8,3,4)**

మన సామర్థ్యముకొలది విధినిర్వర్తించేటప్పుడు, మరియు గుర్తించదగిన స్థాయిలో మనపై మరియు మనయొక్క వ్యవహారములపై ప్రభువు యొక్క ఆశీర్వాదము, అనుగ్రహం స్పష్టముగా ఉన్నప్పుడు, హఠాత్తుగా శ్రమలు సంభవించవచ్చును, విపత్తులు రావచ్చును, అంధకార శక్తులు జయఘోషము చేయుచున్నట్లు అనిపించవచ్చు, మరియు క్షణమాత్రము మన తోటి వారికి మనము అపరాధులమని అభిప్రాయపడవచ్చును మరియు మనలను దైవకృప విడిచిపెట్టవచ్చును. తరచుగా అటువంటి అనుభవములు మనకు ఎంతైనా అవసరమైయున్నది. అందుకే మనము క్రింది కీర్తనతో స్తుతించెదము;

**"నేను వెలుగులో ఒంటరిగా వెళ్ళుటకంటెను,**
**దేవునితో అంధకారములో నడువగోరుదును"**

ఈ కీర్తన మనకు ఉత్సాహము ఇచ్చినప్పటికిని, ఇది ఉత్త బడాయి మాటలు కాని యెడల మనము కఠినమైన అనుభవములగుండా ఉంచబడినప్పుడు మాత్రమే ప్రభువు యొక్క చేతులను పట్టుకొనెటువంటి విశ్వాసము, నమ్మకము, మరియు చీకటి సమయములలో దైవిక నడుపుదలపై నమ్మకము వికసించును. **(రోమా. 14:12-13; 1 కొరింథి. 10:32-33) R2886:3**

## <u>ఫిబ్రవరి - 17</u>

**మీమీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి...ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి. (మత్తయి. 11:29,30)**

ఎవరైతే ప్రభువు కాడిని ఎత్తుకొందురో వారికి అన్ని విషయములు సమేతముగా పనిచేసి మంచి చేయునని దైవవాక్కు నమ్మిక ఇచ్చుచున్నది. వారిమీద జతచేయబడిన భారము ఎంత అధికముగా నుండునో పారితోషికం మరియు ఆశీర్వాదము కూడా క్రమముగా అంతే అధికమగును. ప్రస్తుత కాలములలో వారి అనుభవములు ఎంత కఠినముగా వుండునో వారు పొందుబోవు మహిమ, గుణము అంతే ప్రకాశమానముగా ఉంటుంది, మరియు వారు పరలోక రాజ్యము యొక్క నిశ్చయతకొరకు అధికముగా మెరుగుచేయబడి అనుకూలంగా అమర్చబడుదురు. ఈ దృక్పథము నుండి చూసినట్లయితే ప్రతిభారము తేలికైనదే, ఎందుకనగా మన కాడి ప్రశంసించబడినది మరియు అది చాలా సులభమైనది, న్యాయమైనది. మరియు ఈ కాడి ఎత్తుకొనినప్పుడు మన ప్రభువు మనతో వున్నందువలన చాలా తేలికగా యున్నది. **(2 కొరింథీ. 6:14; గలతి. 5:1; 2 యోహాను 5:3) R2625:5**

## <u>ఫిబ్రవరి - 18</u>

**"మీరు మీ దేవుడైన యెహోవాను మీ పూర్ణ హృదయముతోను, పూర్ణఆత్మతోను ప్రేమించుచున్నారో లేదో తెలిసికొనుటకు మీ దేవుడైన యెహోవా మిమ్మును పరీక్షించుచున్నాడు." (ద్వితియోప. 13:3)**

దేవుని కృపవలన ఎవరి హృదయము యేసుప్రభువు పోలికలో మారునో, అట్టివారి కొరకే దేవుని రాజ్యము నిశ్చయింపబడినది. దాని ద్వారా వారు ప్రభువును పూర్ణహృదయముతోను, పూర్ణాత్మతోను ప్రేమించుదురు, మరియు **"ఓ ప్రభువా! నా ఇష్టము కాదు నీ చిత్తమే సిద్ధించుగాక" (లూకా. 22:42)** అని వారు చెప్పగలుగుతారు. ప్రభువుపై మన పూర్తి సమర్పణ తప్ప వేరే ఏ షరతు మనలను రాజ్యానికి ఆమోదయోగ్యంగా చేయలేవు. ఎందుకనగా దేవుని యందు మన పూర్తి విధేయతను, పూర్తి ప్రేమను తెలియజేయుటకు ఇది తప్ప వేరే షరతు ఏ లేదు. పరలోకపు విషయములన్నియు **"కంటికి కనబడలేదు, చెవికివినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు" (1 కొరింథి. 2:9)** అని మనం మర్చిపోకూడదు, దేవుడు తనను అత్యున్నతముగా ప్రేమించువారికొరకు దానిని ప్రత్యేకించి యుంచియున్నడు. **(మత్తయి. 22:37-40; 1 కొరింథీ. 2:9-10)**

**R2258:2**

## ఫిబ్రవరి - 19

**"పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును, అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనదికాదు. వారి మనస్సును వారి మనసాక్షియు అపవిత్ర పరచబడియున్నవి. దేవుని యెరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును, అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునై యుండి తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు." (తీతు 1:15,16)**

ఇది ఒక భయంకరమైన పరిస్థితి, ప్రభువు ప్రజలు పవిత్ర హృదయమును, పవిత్ర మనస్సును కలిగియుండుటయే కాక, వారి మనసాక్షిని కూడా బహుమృదువుగా నుంచుకొనుచు, ప్రభువు మాటలకు అనుగుణముగా దానిని హత్తుకొని యుండుటకు, జాగరూకులై యుండవలెను. దేవుడు మనకిచ్చిన, ప్రేమ అను నియమమును బట్టి, మనలను మనమే కఠినంగాను మరియు తరచుగాను తీర్పు తీర్చు కొనుట ద్వారా మాత్రమే ఈ స్థితిని కొనసాగించగలము.

"అస్థిరమైన నా కోరికలను పట్టుకొనుటకు మరియు జ్వలించు అగ్నిని అణచుటకు, గర్వము లేదా ప్రత్యేకమైన కోరికలను గూర్చి అనుభూతి పొందుటకు మొదటి విధానాన్ని కొరుకుంటున్నాను." **(యాకోబు 2:19-20, 24-26)**
**R2516:6**

## ఫిబ్రవరి - 20

**"ఎవడైనను నోటికి కళ్లెము పెట్టుకొనక తన హృదయమును మోసపరచుకొనుచు భక్తిగలవాడనని అనుకొనిన యెడల వాని భక్తి వ్యర్థమే." (యాకోబు 1:26)**

నాలుక హృదయమునకు సూచకముగా వున్నది. ఎందుకనగా **"హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా" (మత్తయి 12:34)**. కాబట్టి కళ్లెము లేని నాలుక స్వార్థపూరితంగా, అసూయగా, చేదుగా, డంబముగా, ధూషించు విధముగా మాట్లాడుతుంది, ఇది హృదయము దేనిద్వారా

నింపబడియున్నదో అలాగు ఉప్పొంగునని ఋజువు చేయుచున్నది. అనగా అది అపవిత్రముతో, అపరిశుద్ధముతో నిండియున్న మరియు క్రీస్తు ఆత్మయందు తీవ్రముగా లోపించిన హృదయముగా ఉన్నది. కాబట్టి హృదయము రక్షింపబడనందువలన లేదా రక్షించదగిన స్థితిలో లేనందువలన ఏంత భక్తిగలవాడిగా ఉండినను వ్యర్థమే. కాని మంచి వైద్యుడగు మన దేవుడు విషపూరితమైన ఆత్మకు విరుగుడు మందును సూచించెను. మనకు ఆదేశించిన దాని ప్రకారము ఆ మందులను సరియైన విధముగా తీసుకొనినయెడల చేదైన హృదయమును మధురముగా మార్చబడును. **(యాకోబు 5:8; యాకోబు 3:5-8) R2517:2**

## ఫిబ్రవరి - 21

**"నా కొండ నా కోట నీవే, నీ నామమునుబట్టి త్రోవచూపి నన్ను నడిపించుము. " (కీర్తన.31:3)**

ప్రభువు మనకు కొన్ని పాఠాలు, అనుభవములు ఇచ్చిన తరువాత, అందులో కొన్ని మనము శాంతముగా విశ్రాంతి స్థితిలో వున్నప్పుడు వస్తాయి. వీటి వరుస క్రమాన్ని మార్చవచ్చును, ప్రభువు నడుపుదల యొక్క ఆనవాలు కొన్ని అనుకూల మరియు అననుకూలమైన పరిస్థితులను తారు మారు చేయుటకు దారితీయవచ్చు - అవి కొత్త స్థితిగతులకు దారితీస్తుంది. నిజమైన ఆత్మీక ఇశ్రాయేలీయులు సణుగకుండా, అసంతృప్తి వెల్లడించకా లేదా ఇష్టమైన దానిని వ్యక్తపరచకా ప్రభువు యొక్క నడుపుదల యందు దృష్టిపెట్టవలెను. అరణ్యములో జలశూన్య ప్రదేశములో ఉనప్పటికిని దైవిక నడుపుదలను వివేచించి తెలుసుకొనవలెను. మరియు ఇంతకు ముందు అతడున్న దానికంటే అవాంఛనీయమైన పరిస్థితులలో ఉన్నప్పుడు కూడ ప్రభువు నడుపుదల యందు నిస్సందేహముతోను, నమ్మకముతోను, విశ్వాసపు పాటలను పడుచు వెంబడిచవలెను. **(కీర్తనలు 61:1-3; 5:8) R3060:6**

## ఫిబ్రవరి - 22

**"ధనాపేక్ష లేనివారై మీకు కలిగినవాటితో తృప్తి పొందియుండుడి."(హెబ్రీ. 13:5)**

స్వార్థపరమైన ప్రార్థనలు చాలా నిష్ఫలమైనది. కొందరు ఐశ్వర్యమును పొంది సత్యమును అందులోని సేవను పోగొట్టుకొందురు. కొందరు మంచి ఆరోగ్యమును పొందుదురు, దాని ద్వారా కఠినముగా లేని ఇతర శోధనలు పొందియున్నారని కనుగొందురు. కొందరు ప్రాణ అపాయ స్థితిలో యున్న తమ ప్రియమైన వారిని కాపాడుకొందురు, తరువాత కోరినవన్ని జరుగనియెడల దేవుడు తమ ప్రార్థనలకు సమాధానం ఇయ్యలేదని అభిప్రాయపడుదురు. ఇంకా సరిగ్గా చెప్పాలంటే, ఆత్మీయ ఇశ్రాయేలీయులు దేవుని జ్ఞానమును అంగీకరించుటకై, దైవుని నడుపుదల యందు నమ్మకము కొరకు, దేవునిలో తృప్తి కొరకు, అభ్యంతరములేని హృదయము కొరకు ప్రార్థించవలెను. వారు తమ పరిధిలో ఉన్న వాటిని వివేకముతో సద్వినియోగపరచుకొనవలెను. అన్నింటిని దేవుని బహుమానములని కృతజ్ఞతా పూర్వకముగా అంగీకరించాలి. కాని వారి విజ్ఞాపనలు ఆత్మీయ ఫలముల కొరకు, ఓర్పుగా సహించుటకు మరియు ఆత్మ తృప్తి కొరకై ఉండవలెను. **(మత్తయి 6:7-8; ఫిలిప్పు. 4:6-7) R3061:3**

## <u>ఫిబ్రవరి - 23</u>

**"నీకు ఉపదేశము చేసెదను నీవు నడవవలసిన మార్గమును నీకు భోధించెదను. నీ మీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను." (కీర్తనలు 32:8)**

ఆత్మీయమైన ఇశ్రాయేలీయులు నేర్చుకొనవలసిన అతిముఖ్యమైన ఒక పాఠము ఏమనగా, వారి ప్రతి జీవన వ్యవహారములలో దేవుని నడుపుదల కొరకు జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండవలెను, ఎన్నటికి దేవుని చిత్తము వెదకి గుర్తించకుండా లౌకిక మరియు ఆత్మీయ కార్యములను చేయుటకు ప్రయత్నించవద్దు. మనము కానాను వైపునకు క్రమముగా అడుగువేయు చున్నాము. రాబోవు ఇతర అనుభవములను సహించునప్పుడే దేవుని వాగ్దానములను వారసత్వముగా పొందగలము. ఈ పాఠం మనలను ఉత్సాహపరచును, మరియు సణుగకుండా సంతోషముతో దేవుని నడుపుదల యందు విధేయత కలిగి ఉండుటకు సహాయము చేయును. ఎవరైతే పూర్వము ఇవ్వబడిన విశ్వాసపు పాఠములతో పాటు, ప్రభువు యొక్క శక్తిపై నమ్మకము, మంచితనము కలిగించే పాఠలను కూడ చక్కగా నేర్చుకున్న వారినుండి మాత్రమే

పై చేప్పబడిన దానిని ఎదురుచూడగలము. **(కీర్తనలు 73:23-24; 143:10) R3062:1; 3061:1**

## ఫిబ్రవరి - 24

**"శరీరము ననుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని పాప పరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను." (రోమా. 8:3-4)**

నమ్మకమును కలిగించు, ఈ మాటల యందు గొప్ప సౌఖ్యము మరియు ఓదార్పు ఉన్నది. నిజముగా ఇది జీవమునిచ్చు అద్భుతమైన మాటలు. అవి మనకు నిరీక్షణయందు స్ఫూర్తినిస్తాయి. దేవుడు మాంసము యొక్క పరిపూర్ణత్వమునకు బదులుగా హృదయ ఉద్దేశములయందు పరిపూర్ణతను అంగీకరించిన యెడల, అప్పుడు నిజముగా మన కొరకు ఆయన నిర్దేశించిన ప్రమాణాన్ని సాధించాలనే నిరీక్షణ మనకు ఉండును. అదియే పరిపూర్ణత్వమునకు ప్రమాణము. మన శరీరము అస్థిరమైనప్పటికిని ఆత్మ అనుసారముగా నడువగలము. మనము ఆత్మీయ అవసరములకు తగినట్లు ఉండకపోయినను, మనము ఆత్మనుసారమైన ఆలోచనలతో నడువగలము. మన ఉద్ధేశములు సంపూర్ణముగా నుండగలవు మరియు ఉద్దేశముల యందు పరిపూర్ణతను మన పరలోకపు తండ్రి మనలో వెదుకుచున్నాడు. **(హెబ్రీ. 7:19; అపోస్తలు 13:38-39) R3060:1**

## ఫిబ్రవరి - 25

**"మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించును." (మత్తయి 4:4)**

మనిషి జీవించుటకు పదార్థములు సమృద్ధిగా ఉండక పోయినను, వానికి ఆహారము, వస్త్రములు కలిగియుండినను చాలు. అయితే వాడు సంపూర్ణముగా, ఘనముగా ఉన్నతముగా నుండు ఉద్ధేశములతో జీవించుటకు దైవ చిత్తముపై పూర్తి విధేయత యందు ఆధారపడియున్నదను పాఠమును మనము

నేర్చుకొనవలెను. దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాటకు వాని జాగ్రత్తగల శ్రద్ధపై కూడా ఆధారపడియున్నది. దేవుని రాజ్యములో కుమారునితోటి వారసులుగా నిత్యజీవము పొందుటకు దేవుడు ఎవరినైతే పిలుచుచున్నాడో, వారి అభివృద్ధి కొరకు ప్రతి భోధన, ప్రతి ప్రోత్సాహము, ప్రతి వాగ్దానము అవసరము. కాబట్టి మనము, ప్రభువైన యేసు శిష్యులుగా విధ్యార్థులుగా దేవుని గ్రంథములో ప్రతీ మాట యొక్క సూచనలను జ్ఞాపకముంచుకొని, ఆ ప్రకారము ప్రవర్తించవలెను. **(ద్వితి. 8:1-3) R3058:5; 3060:4**

## <u>ఫిబ్రవరి - 26</u>

**"ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించుడి, మనరలా చెప్పుదును ఆనందించుడి." (ఫిలిప్పి. 4:4)**

ఒకవేళ ప్రభువులో సంతోషించినయెడల, మనము అధికముగా సంతోషించే క్రైస్తవులను కలిగియుండలేము లేదా ఎక్కువగా సంతోషించే క్రైస్తవులు వుండరు. ఆ సంతోషము గోలపెట్టువిధముగా వుండనవసరము లేదు. గోల పెట్టేవిధముగా కూడా వుండరాదు. అది ఆత్మ యొక్క ప్రశాంతమును సంతోషమును, సమాధానమును, ఇష్టమును సూచించుచున్నది. అయినప్పటికిని కొందరు తప్పుగా ఆలోచించునట్లుగా పెద్ద శబ్ధముతో సంతోషమును చూపుట అవసరమని కాదు. ఎవరు ఎల్లవేళలా సంతోషముగా వున్నారో అట్టి వారు ప్రభువునకు సమీపముగా జీవించుదురు మరియు వారు ఎల్లవేళలా ఆయనయందు ఏకీభావము కలిగియున్నట్లు తెలిసికొందురు. ఆయన కాపుదల, శ్రద్ధ వారి మీద నుండును. నూతన సృష్టిగా వున్నవారి అత్యంత ఉన్నత క్షేమము కొరకు అన్ని విషయములు సమేతముగా నిశ్చయముగా పనిచేయును అని ఆయన వాగ్ధానమిచ్చియున్నాడు. **(1 పేతురు. 4:12-14-16) R3128:2**

## <u>ఫిబ్రవరి - 27</u>

**"మీ సహనము సకల జనులకు తెలియబడనియ్యుడి." (ఫిలిప్పి. 4:5)**

ఇక్కడ గ్రీకు భాషలో నుండి అనువధించిన పదము "సహనము",

న్యాయమైన తలంపును సూచిస్తున్నట్లు తోచుచున్నది. మన హక్కులయెడల కఠినముగా ఉండనక్కరలేదు. అభిషక్తుని శరీర అవయవములుగా నుండు వారందరికి దయ మరియు మృధుత్వము అను లక్షణములు తప్పక అవసరమైయున్నది. ఇతరుల వద్ద నుండి న్యాయము యొక్క అన్ని అవసరతలకు సంబంధించి దయగలవారిగా ఉండుటయే మన నియమము. కాబట్టి పరలోకమందున్న మన తండ్రికి మనము బిడ్డలుగా వుందుము, ఎందుకనగా ఆయన కృతజ్ఞత లేనివారియెడల ఆయన దయ, జాలి కలిగియున్నాడు. **(తీతు. 3:1-5; యకోబు. 3:16-18) R3128:2**

## <u>ఫిబ్రవరి - 28</u>

**"దేనిని గూర్చియు చింతపడకుడి. గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పుర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియజేయుడి." (ఫిలిప్పీ. 4:6)**

మనము ఆయనకు విజ్ఞాపన చేయకముందు మరియు ఆయన వాగ్దానములను మన హక్కులుగా చెప్పకముందు, దేవుడు మనకు అవసరమైన విషయములను కనుగొని మనకెందుకు ఇవ్వుటలేదు? అనే ప్రశ్న ఉద్భవించవచ్చును. నిస్సందేహముగా ఎందుకనగా, ఆయన అనుగ్రహము పొందుకొని, దాని ఫలము పొందుటకు ముందు మన హృదయము సరియైన దృక్పధమునకు వచ్చుట అవసరం. అది అలా వున్నప్పటికిని, ఇంతవరకు మరియు ఇప్పుడు మనపై అనుగ్రహించిన దైవిక పరమారికను బట్టి నిశ్చయముగా సరిపడునంతలో ప్రశంసించలేము. మనము ప్రార్థన మరియు కృతజ్ఞతను తెలుపు దృక్పధములో ఉన్నప్పటికిని మనము సగము కూడా కృతజ్ఞత చెల్లించుటకు గల కారణము గ్రహించము. మనము తెలుసుకున్న దాని కంటె ఇంకను ఎక్కువగా తెలుసుకొనినప్పుడు, వాటిని మనము తరచుగా చూడవచ్చును. **(మత్తయి 6:25-34) R 3128:6**

## <u>ఫిబ్రవరి - 29</u>

**"దేవుడు ప్రేమాస్వరూపియైయున్నాడు; ప్రేమయందు నిలిచి యుండు**

**వాడు దేవునియందు నిలిచియున్నాడు. దేవుడు వానియందు నిలిచియున్నాడు.” (1 యోహాను. 4:16)**

న్యాయము కొలిచే సాధనమును నిండుగా నింపును, గాని ప్రేమ దానిని కదిలించును, క్రిందికి అణచును, పైకి కుప్ప వేయును మరియు న్యాయమును పొర్లిపారజేయును. కాబట్టి ఇది అడిగి పొందు విషయము కాదు. దీని కొరత వలన అసంతృప్తి వెల్లడించరాదు. కాని ఈ అనుగ్రహం కొరకు కృతజ్ఞతతో ప్రశంసించవలెను. సహజముగా అది పరస్పరము ఇచ్చిపుచ్చుకొనునది. దాని కొరకు వేడుకొను ప్రతి ఒక్కరు ఉన్నతమైన జ్ఞానముతో వేడుకొనవలెను. ఉన్నతమైన జ్ఞానమనగా మెచ్చుకొను మర్యాదగల భావము. కాని ఇట్టి ప్రేమ చాలా విలువైనది, దానిని పొందుటకు ఒక్కటే మార్గము. **(ఏవరైతే నిజముగా గొప్పవారో వారి నుండి గుణము). (యోహాను. 4:18-21; 2:15-16) R3071:1**

## మార్చి - 1

**"అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును." (ఫిలిప్పి. 4:7)**

ఇక్కడ సూచించబడినది మన సొంత సమాధానము కాదు, గానీ ఇది దేవుని సమాధానము–దేవుని శక్తిని మంచితనమును, ఆయన బిడ్డల వలే, ఆయన కుడిచేతి ద్వారా మనలను పట్టుకొనుటకు ఇష్టత తెలుసుకొనుట ద్వారా మనకు సమాధానము వచ్చును. ఇక్కడున్న ఆలోచన ఏదనగా, ప్రతి విరోధిని తొందరపెట్టే ఆలోచనను లేదా భయమును సవాలుచేయుటకు ఈ సమాధానము ఎడతెగక కావలివాని వలే స్థిరముగా వుండి సంరక్షించును. ప్రతి క్రైస్తవ మనసును సంరక్షించుట ద్వారా వాని హృదయము ప్రభువు నందు, సహవాసము నందు, ఐక్యత యందు సమాధానముతో వుండును. అది వాని బుద్ధిని కూడా సంరక్షించును. దైవీక శక్తి, జ్ఞానము, ప్రేమ సంబంధించి వివేకముగల సమర్ధత వానికి ఉపదేశించుచు, నమ్మకముంచును. **(యోహాను. 14:27; కొలొస్సి. 3:14,15) R3128:6**

## మార్చి - 2

**"ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో..., వాటి మీద ధ్యానముంచుకొనుడి." (ఫిలిప్పి. 4:8)**

ఎవరైతే తప్పుడు విషయములతోను, లేనిదానిని వున్నవాటిగా అతిశయోక్తుల యెడల సానుభూతి చూపుదురో, అట్టివారు కొద్దోగొప్పో తనను తాను అపవిత్రపరచుకొనుచున్నాడు. ఎవరైతే తమను శుద్ధిచేసుకొనుచు. అతిసయోక్తి మొదలగు వాటిని తప్పించుకొనునో, వాడు వాని మనసును, గుణమంతటిని క్రమముగా శుద్ధి చేసుకొనుచున్నాడు. మనకు నిశ్చయత గల సత్యవిషయములో సరిపోవునా? ఇంకా మనము వాటిని పరీక్షించవలెను. అప్పుడే అవి ఎంతమట్టుకు ఘనమైనవో, విశిష్టమైనవో తెలుకొనగగలము. మన గుణములోని తుచ్ఛమైన లక్షణములను ప్రభువు కప్పివేసినప్పటికిని, మన సొంత పాత్ర ద్వారా దానిని చివరివరకు మనలను కప్పివేయమని ప్రభువు

సూచించుచున్నాడు. అయినప్పటికిని మన పడిపోయిన స్థితియందు కనికరము చూపరాదు. కాని దానికి విరుద్ధముగా నిజమైన ఘనతను మరియు దేవునితోను, మన తోటి వారితోను మన అన్ని వ్యవహారములలో మన హృదయములోను తలంపులలోను, అత్యంత ఉన్నత ప్రమాణమును కోరవలెను. **(యోహాను 8:29; 1 థెస్స. 5:21,22) R3129:2**

## <u>మార్చి - 3</u>

**"ఏవి న్యాయమైనవో... వాటి మీద ధ్యానముంచుకొనుడి." (ఫిలిప్పి. 4:8)**

ఏది అన్యాయమైనదో, దాని వైపు మన మనసును పరుగెత్తనీయరాదు. మన యొక్క ప్రతి మాట, క్రియ, ఆలోచనలయందు న్యాయ పరిక్షను ప్రయోగించుటకు నేర్చుకొనవలెను. అలా నేర్చుకొనుచున్నప్పుడే ఇతరుల యొక్క గుణమును వేరొక దృక్పథము నుండి గమనించవలెను. ఇది వరకు కృప, క్షమాపణ, దయా, సహాయకరమగు దృక్పథమునుండి జ్ఞానము అనుమతి ఉంచుచున్నది అయితే మనము పరిపక్వమునకు తెచ్చు ప్రణాళికయందు, తలపెట్టు ప్రతి ఆలోచనయందు మనము ఎలా విమర్శించుచున్నామని జాగ్రత్తపడలేము. ఆవిధముగా మనము న్యాయ దృష్టిలో నుండి అవి జ్ఞానములేని మాటలుగా ఎంచి, హృదయపూర్వకముగా అతిక్రమించుచున్నాము. **(మత్తయి 13:43; జెపన్యా 2:3) R3129:2**

## <u>మార్చి - 4</u>

**"ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి క్యాతిగలవో...వాటిమీద ధ్యానముంచుకొనుడి." (ఫిలిప్పి.4:8)**

మనము పరిశుద్ధమైనవాటిని విస్తారముగా ప్రేమించి, వృద్ధిచేసుకొనవలెను. అపవిత్రమైనది మనకు బాధాకరముగాను ఉండును. అపవిత్రమైన దానిని జ్ఞాపకము నుండి తుడిచివేయుటకు కోరుదము. పరిశుద్ధమైన వాటిని గురించి ఎడతెగక ఆలోచించుట ద్వారా అపవిత్రమైన ఆలోచనలను పుట్టించు విషయముల నుండి తప్పించుకొనుట ద్వారా అపవిత్రమైన దానిని మన జ్ఞాపకము నుండి

తుడిచివేయగలము. మనము నిజముగా సౌందర్యమైన వాటిని ఘనముగా ఎంచి గుర్తించవలెను. మనము అతిపరిశుద్ధ విషయములను గూర్చి ఆలోచించుచున్నప్పుడు, మన మానసిక దృష్టి సాధ్యమైనంత వున్నతముగా ఎత్తుట అవసరము. మన దేవుని యొక్క ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పరిపూర్ణమైన గుణమును సాధ్యమైనంత దగ్గరలోనుండి తెలుసుకొనగలము. అలాగే ఎవరైతే యేసు అడుగుజాడల యందు సమీపముగా నడిచెదరో, వారిలో కూడా ఈ సౌందర్యము స్పష్టపరచబడియున్నది. **(1 కొరింథి. 13:4-7; రోమా. 13:10) R3129:3**

## <u>మార్చి - 5</u>

**"ఏవి ఖ్యాతిగలవో, ఏవి మెప్పైనను ఉండినయెడల వాటిమీద ధ్యానముంచుకొనుడి." (ఫిలిప్పీ. 4:8)**

ఖ్యాతి లేదా విలువగల విషయములు, మెచ్చదగిన అంశముగల విషయములు ఏవనగా, గొప్ప మాటలు లేదా గొప్ప కార్యములు లేదా ఎవరైనా గొప్ప మనోభావములు, వాటిని సురక్షితముగా ధ్యానించవచ్చును మరియు దాని ఫలితముగా పై చెప్పబడిన ఆదర్శవంతమైన వాటి యందు అభివృద్ధి పొందెదము, మన నూతన మనసు, నూతన స్వభావము ఆ మంచి భావముల ద్వారా పోషింపబడును. మన మనసులను నూతనపరచుకొనుట వలన మనము మరింత అధికముగా రూపాంతరము చెందుదము మరియు మన బోధకుడు, ప్రభువు దివ్యమైన పోలికలో వుండుటకు చాలా దగ్గరకు సమీపించుదము. ప్రస్తుత జీవిత సమయములో మహిమ నుండి అధిక మహిమకు కొద్దికొద్దిగా మార్పుచెందుదము. మన ఆలోచనలు ఇటువంటి దృక్పథములో వున్నప్పుడు ప్రభువుతో మన సంయోగము కొనసాగించబడును. మనకు మొదటి పునరుత్థానములో పాలుండును. ఇది మనలను ప్రభువు సారుప్యములోనికి శాశ్వతముగా పరిపూర్ణులుగా చేయును. **(1 తిమోతి. 4:13) R3129:3**

## <u>మార్చి - 6</u>

**"నేనే స్థితిలో వున్నానో ఆస్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొనియున్నాను. దీన**

**స్థితిలో ఉండనెరుగుదును, సంపన్నస్థితిలో ఉండనెరుగుదును.” (ఫిలిప్పి. 4:11,12)**

జీవితములో మన అనుభవములు చాలా చిత్రవిచిత్రమైనవిగా మనము కనుగొనినట్లైతే, సౌభాగ్యం యొక్క ఉన్నతిని మరియు అగాధమును మనకు అవసరమని ప్రభువు చూచుచున్నాడని నిశ్చయించుకోవాలి. భవిష్యత్తులో మన కొరకు దేవుడు ఉద్దేశించిన స్థానమునకు అర్హతపొందుట కొరకు మనలను రూపకల్పన చేయుచున్నాడు, వ్యతిరేకతల ద్వారా మనకు ఉపదేశించుచున్నాడు. అటుతరువాత, మన సమర్పణ యొక్క సంకల్పము నుండి మనలను దారి తప్పేలా చేయు భూసంబంధమగు మంచి విషయముల సమృద్ధిని అనుమతించక నిండుగా వుండుటకు నేర్చుకొందాము. ఎట్లు అవసరతలలో వుండవలెనో మరియు ప్రభువు జ్ఞానము, నడుపుదల యందు శ్రేష్టమైన దానిని ఇచ్చి – తృప్తిగా వుండుటకు మించి దేనిని కోరుకొనక వుండుటను నేర్చుకొందుము. **(1 తీమోతి. 1:6–11, 17–19) R3129:6**

## <u>మార్చి – 7</u>

**“మన మొకని నొకడు ప్రేమించినయెడల దేవుడు మనయందు నిలిచియుండును.” (యోహాను. 4:12)**

దేవుని ఆలోచనలో నేను పొంతన లేదా శూన్యమా అనునది ఆయన కొరకు, ఆయన సహోదరుల కొరకు, ఆయన కారణములకొరకు, సామాన్య లోకముకొరకు, నా శత్రువులకొరకైన నా ప్రేమ ద్వారా కొలవబడుతున్నది గాని నా జ్ఞానము లేదా కీర్తి లేదా వాగ్ధాటి ద్వారా కొలవబడుట లేదు.

కాబట్టి గుణమును కొలుచుట యందు మన ప్రేమను మొదట ఉంచవలెను. మరియు ప్రభువు ద్వారా అంగీకరించబడుటకు, సమీపించుటకు ఇది మనకు ప్రధానమైన పరిక్షగా ఎంచవలెను.

పరిశుద్ధాత్మ శక్తిని పొందుకున్నవారందరు తప్పక మంచి స్వభావము గలవారై యుండవలెను. మనలను చీకటిలోనుండి తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలిచిన ఆయనకు **(1 పేతురు. 2:9)** ప్రతిదిన జీవన

వ్యవహారములలో ఆత్మీయమైన ప్రేమను కనుపరచుటకంటే, మరి ఏ ఇతర విధముగాను చక్కగా ఆయనకు స్తుతులు చెల్లించలేము. **(1 కొరింథి. 13:1-3) R3150:3,6; R3151:2**

## మార్చి - 8

**"అయితే దేవుడు అవయవములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను." (1 కొరిథి. 12:18)**

క్రీస్తు శరీరంలోని సభ్యుడు మరియొక సభ్యునితో నీవు అవసరములేదు అని చెప్పరాదు. శరీరము యొక్క సేవయందు తాను చేయగలిదినది ఏదైనా సరే చేయలేనని అనరాదు. మహిమ గల శిరస్సుక్రింద నడిపించబడు ప్రతి సభ్యుడు ఆయన ఆత్మతో నింపబడి ఆయనను సేవించుటకు కోరిక గలవారు పైన చెప్పబడినట్లుగా చెయ్యాలి. పారితోషికం పొందు సమయము వచ్చినప్పుడు వినయముగల కొందరికి, పౌలు అపొల్లో ఎంత ఉపయోగకరముగా వున్నారని ఎవరికి తెలుసు. అలాగు అకుల ప్రిస్కిల, అనేక విధములుగా పరిచర్యచేయుచు, ప్రభువు కార్యములలో సామర్థ్యముగల సహోదరులను ప్రోత్సహించి బలపరచిరి. **(1 కొరింథి. 12:12-18) R3152:2**

## మార్చి - 9

**"మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారముచేసి ఇంకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడుకాడు." (హెబ్రీ. 6:10)**

ఏ దేవుని బిడ్డలు ప్రస్తుతపు కోతకాలములో వారియొక్క ప్రతిదినములోని విలువైన మంచి అవకాశమును వినియోగించవలెను మరియు ప్రతిదినము మనకు మనమే దేవుని యొక్క జండాను గొప్పచేసి సహాయముచేయగోరవలెను, వారి దినములను, అలాగు ఉపయోగించని యెడల, ఏ దేవుని బిడ్డయు తృప్తి పొందరాదు. మరియు చీకటి నుండి ఆయన వెలుగులోనికి పిలిచిన ప్రభువునకు బాహటముగా స్తుతులు అర్పించవలెను. సమస్త ప్రజల సేవ నిమిత్తము ఎవరినైతే

ప్రభువు ఆయన నడుపుదలలో చాలా ప్రయోజనకరమైన స్థానములో వుంచియున్నాడో వారికి సహకరించకుండా తృప్తి చెందరాదు. **(మత్తయి.10:42; రోమా. 15:25) R3152:3**

## మార్చి - 10

**"పాపము వలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచబడ కుండునట్లు నేడు అనబడు సమయముండగానే, ప్రతిదినమును ఒకనినొకడు బుద్ధిచెప్పుకొనుడి." (హెబ్రీ. 3:14)**

ఆత్మీయ సోమరితనము ఏమాత్రమున్నను అది మెల్లగా మనకు తెలియకుండానే మన ఆత్మీయ ఇంద్రియములను మొద్దుబారజేయునని మనము గ్రహించినట్లైతే, అది మనమీద సత్యము ప్రోత్సహించు శక్తిని కోల్పోవునట్లు చేయును. అప్పుడు మన మొదటి కర్తవ్యము ఏదనగా మనకు మనమే ప్రార్థనలో, దేవుని సహవాసములో ఆశ్రయము పొందాలి. ఆయన మాటలయందు పవిత్రపరిచే శక్తిని గ్రహించగలము. R3149:2 మొదట నుండి మనకున్న దృఢమైన విశ్వాసమును అంతము మట్టుకు గట్టిగా చేపట్టిన యెడల క్రీస్తులో పాలివారైయుందుము. **(హెబ్రీ. 3:14; 10:24-25) R3149:2**

## మార్చి - 11

**"ఇంతగొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించి యున్నందున మనము కూడా ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము." (హెబ్రీ.12:1,2)**

ప్రభువు యొక్క ఉన్నతమైన పిలుపు యొక్క బహుమానము గురించి తెలుసుకొనిన నీవు మరియు గురివద్దకు చేరుటకు తగిన కృషి ఎవరు చేయుచున్నారో అట్టివారు "మీ మనసు అను నడుము కట్టుకొని" **(1 పేతురు.1:13)** మీ ప్రయోజనములను, ప్రయత్నములను బలపరచి

దృఢపరచవలెను, మీ నిశ్చయములను నూతనపరచుకొనుడి. మీ శ్రద్ధను తిరిగి రెట్టింపు చేసుకొనుడి. అనవసరమగు లోక తాపత్రయ భారములను విసిరివేయుడి. మీ ఉత్సాహమును అధికము చేసుకొనుము. అపోస్తలుడైన పౌలు ప్రేరేపించుచున్నట్లుగా, మీ ముందుంచబడిన పరుగుపందెములో ఓపికతో పరుగెత్తుడి. గురిచూడనివానివలే పరుగెత్తక, తన హృదయములో ఒక స్థిరమైన ఉద్ధేశమును ఉంచుకొని పరుగెత్తువానివలే పరుగెత్తవలెను. వారి నిశ్చయత యందు అసాధ్యమైన పట్టుదలగలవారు, తన పిలుపును, తన ఎన్నికను నిశ్చయము చేసుకొనుచున్నాడు. **(1 కొరింథి. 9:24-27) R3149:3**

## మార్చి - 12

**"ఉపదేశసారమేదనగా, పవిత్ర హృదయమునుండియు, మంచి మనస్సాక్షినుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే." (1 తిమోతి. 1:5)**

మనతో మరియు మనకొరకు ఉన్న దైవిక వ్యవహారములు అన్నిటియందు, తుది లక్ష్యములోని నిజాన్ని మన మనసుల యెదుట స్పష్టముగా వుంచుకొనవలెను. మనకొరకు చేయబడిన వాగ్ధానముల తుది బావము ప్రేమ అభివృద్ధి, అదియే దేవుని పోలిక, ఎందుకనగా దేవుడు ప్రేమయైయున్నాడు. ప్రభువు ఉద్ధేసించిన స్థాయికి. ఈ ప్రేమ మనలో అభివృద్ధి పొందవలెనంటే ప్రభువుతో మరియు ఆయన ప్రేమ నియమముతో పొందిక కలిగి, పవిత్ర హృయము నుండి వచ్చుట అవసరమైయున్నది. విరోధి మరియు స్వార్ధమనే నియమమునకు పూర్తిగా వ్యతిరేకముగా వుండును. **(రోమా. 13:10) R2735:1**

## మార్చి - 13

**"కాబట్టి మనలో సంపూర్ణులమైన వారమందరము ఈ తాత్పర్యమే కలిగియుందము. అప్పుడు దేనిగూర్చియైనను మీకు వేరు తాత్పర్యము కలిగియున్నయెడల, అదియు దేవుడు మీకు బయలుపరచును. అయినను ఇప్పటివరకు మనకు లభించిన దానిని బట్టియే క్రమముగా నడుచుకొందుము."**

**(ఫిలిప్పి. 3:15,16)**

ఎవరైతే సంపూర్ణ ప్రేమ అను లక్ష్యము వద్దకు చేరుకున్నారో, అట్టివారు ఉత్సాహముగా దేవుని సేవలో పాల్గొనుటయు, తోటి సహోదరుల కొరకు ప్రాణం పెట్టుటయు అత్యవసరము. అట్టివారు దేవుని ప్రతినిధులుగా మాత్రమే గాక, నీతి సూత్రముల కొరకు ప్రభువు నందు బలవంతులుగా వున్నవారికి ప్రతినిధులుగా ఆయన సామర్థ్యము, శక్తిలో ఆయన మాటల యందు విశ్వాసములో నిలిచియుండవలెను. మన వలే లక్ష్యమును చేరుకొనుటకు పరుగుపందెములో పరుగెత్తుచున్న ఇతరులను ప్రోత్సాహించుటకు సిద్ధముగా ఇష్టముగా సమర్థవంతముగా వుండవలెను. **(ఫిలిప్పి. 2:1-5) R2755:5**

## మార్చి - 14

**"పరాక్రమశాలికంటే దీర్ఘశాంతము గలవాడు శ్రేష్టుడు, పట్టణము పట్టుకొనువానికంటే తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్టుడు." (సామెతలు. 16:32)**

ఎవరైతే దేవుని ప్రియమైన కుమారుని యొక్క ప్రతి రూపముగా వుండుటకు కోరుకొనుచున్నారో, వారందరు కోప స్వభావంలో ఉండు ద్వేషము, దుష్ట స్వభావము, జగడము, అసూయలను తప్పక విడిచిపెట్టవలెను. నీతి భావములతో గల కోపము, వివిధ రూపములలో గల పాపములు, దుష్ట కార్యములకు విరుద్ధముగా సరియైన కోపము అయినను, అట్టి కోపము ప్రేమ ద్వారా సహాయము పొందినదై, గొప్ప మితముగా ప్రయోగింపబడవలెను. కొన్ని పరిస్థితులలో నీతిగల కోపము కలిగియుండకపోవుట, దానిని ఉపయోగించ కపోవుటయు తప్పిదమగును. **(సామెత.16:32; యాకోబు. 5: 7,8) R2068:5**

## మార్చి - 15

**"నీతిమంతుడైనవాడు విశ్వాసమూలముగా జీవించును." (హెబ్రీ. 10:38)**

మనము విశ్వాసము ద్వారా జీవితములో మొదటి ప్రేరేపణ స్వీకరించుట సరిపోదు. అయితే పై చెప్పబడిన విశ్వాసము ద్వారా మరణము నుండి జీవమునకు

దాటియున్నాము, మనము అభివృద్ధి పొందుట కొరకు అనుగుణమైన ఆత్మీయ పోషణను ఎడతెగక స్వీకరించవలెను. సత్య వాక్యము ద్వారా పరిశుద్ధాత్మ శక్తి యొక్క నడిపింపును అనుసరించుచు, మనము విశ్వాసమూలముగా నడువవలెను. విశ్వాస జీవితము వ్యక్తిగతమైనది మరియు అది హృదయమువలె శిరస్సుకు సంబంధించినది. ఇది అంగీకరించిన సిద్ధాంతములకు ఎంతో దూరముగా ఉన్నది, అది ధర్మశాస్త్ర సిద్ధమైనది గనుక సత్యమని తలంచుచున్నాము. పై వాటిని కలుపుకోవడం ద్వారా అది సత్యమని రుజువుపరచాము, కావున దాని సూత్రములు మన సూత్రములు, దాని వాగ్ధానములు మన స్ఫూర్తి. **(యాకోబు 2:23,24) R1798:3 , R1799:4**

## <u>మార్చి - 16</u>

**"మనము సహోదరులను ప్రేమించుచున్నాము కనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము.. మనము కూడా సహోదరులనిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము." (1 యోహాను. 3:14-16)**

సహోదరుల పట్ల ప్రేమ చూపుటయే మనకు ఉన్న చివరి మరియు మిక్కిలి సూక్ష్మమైన పరీక్ష. ఒకప్పుడు వెలిగింపబడి సర్వాంగ కవచము ధరించుకొనినవారు "సహోదర ప్రేమ" యందు చాలా మంది పడిపోవు చున్నారు. ఈ విషయములలోనే అనేకులు తప్పిపోవుచున్నారు. కాబట్టి ఈ కారణమువలననే దేవుని రాజ్యములో ప్రవేశము పొందుటకు అనర్హులుగా ఎంచబడుచున్నారు.

ఎవరైనా ప్రత్యేకముగా బలహీనముగా మరియు పడిపోవు స్థితిలో నున్నచో నిజమైన సిలువసైనికుడు అట్టి వారిని తక్కువగా చూడరాదు. హీనముగా దూషించరాదు, కారణము మన పెద్ద సహోదరులును నాయకుడైన మన యేసు ప్రభువే అలా చేయలేదు. దానికి విరుద్ధముగా సిలువసైనికుడు దేవునిలో బలమైన వారి సమూహములో సంతోషముగా వున్నప్పటికి, బలహీనులయందు అధిక జాగ్రత్తతో సహాయము చేయుదురు. **(మత్తయి. 5:22-24) R2453:4, 5**

## మార్చి - 17

**"ఆ తలాంతును వానియొద్దనుండి తీసివేసి, పదితలాంతులు గలవాని కియ్యుడి. కలిగిన ప్రతివాడికి ఇయ్యబడును అతనికి సమృద్ధి కలుగును, లేనివాని యొద్దనుండి వానికి కలిగినదియు తీసివేయబడును." (మత్తయి. 25:28,29)**

ఒక తలాంతున్న మనిషి తలాంతును పూడ్చిపెట్టు వానికి ఉదాహరణగా ఎందుకు ఎంచుకొనబడెను? రవ్వంత తలాంతు ఉన్నప్పటికి వారికి కూడా బాధ్యత కలదని చూపుటకే ప్రభువు ఈ ఉదాహరణను ఎన్నుకొనెను. ప్రభువుతో సమర్పణ చేసుకొనినవారు కలిగియుండు తలాంతుల గురించి రవ్వంతైనను తెలుసుకొనిన యెడల వాటిని ఉపయోగించవలెనని ఆయన ఆశించుచున్నాడు. తలాంతులను ఉపయోగించుటకు ఎవరు అశ్రద్ధ చేయుదురో, వారికంటెను ప్రభువునకు, ఆయన సహోదరులకు, ఆయన సత్యమునకు సేవచేయగల అతిస్వల్పమైన సామర్థ్యములున్నవారు కూడా నిర్దోషులుగా ఎంచబడుదురు. **(మత్తయి 13:12; మార్కు 4:25) R2765:1**

## మార్చి - 18

**"కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృపవిషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి." (1 పేతురు. 1:13)**

దీర్ఘకాలపు నిలకడైన, నిశ్చయతగల ప్రయత్నముకొరకు మీ మనసు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యుండుడి. ఉద్రేకమునకు లోనవ్వకుండునట్లు మనకు మనవే నిరోధించవలెను. ఉద్రేకము ఉసిగొల్పబడినప్పుడు బహు స్వల్పకాలములో నీ ఆత్మీయ శక్తినంతటిని ఖాళీ చేయును. అటు తరువాత ఉదాసీనత లేదా నిరుత్సాహకరమైన స్థితికి తిరిగి వచ్చి కష్టపడెదము. అయితే శిష్యులందరి యొక్క దీర్ఘకాలపు ఓర్పుగల సహనము కొరకు ఆలోచనతో స్థిరపడవలెను. జయించువాడిగా నిరూపించుటకు ఓర్పు మరియు విశ్వాసమునకు పరీక్ష అవసరము. దైవ కృప కలిగినవారిలో ఉత్తమమైన వారగు "జయించువానికి" **(ప్రకటన 3:7)** వాగ్ధానము చేయబడిన ప్రకారముగా

బహుమానము ఇవ్వబడును. మనముందుంచబడిన పరుగు క్షణమునకొక విధముగా పరుగెత్తుతున్నది కాదు కానీ సత్క్రియలను ఓపికగా చేయుచూ కొనసాగునది. **(1 పేతురు 5:8-10) R3149:3**

## <u>మార్చి - 19</u>

**"కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి." (1 పేతురు 1:15,16)**

కొంతమంది క్రైస్తవులకు దేవునియెడల తప్పుడు అభిప్రాయము కలదు అదేమనగా, రూపనిర్మాణమంతయు దేవుడు చేయుననియు మరియు ఆయన బిడ్డలు కేవలము ఆయన చేతిలో ఏమియు చేయకుండా మందముగా నుండవలెనను అభిప్రాయమే. కానీ పేతురు ఆవిధముగా తెలియజేయుట లేదు. దైవ ఉపదేశానుసారముగా మనలను మనము రూపొందించుకొనవలెనని మనలను పేతురు హెచ్చరించుచున్నాడు. మనలోను మరియు మనచుట్టు పనిచేయవలసియున్నది. లేచి పనిచేయకుండా మందముగా కుర్చొని ప్రభువు వారి పక్షమున అద్భుతములు చేయువలెనని ఎదురుచూచువారు బహుగా మోసపోవుచున్నారు, అట్టివారు విరోధి వారిమీద గొప్ప లాభము పొందునట్లు అవకాశమునిచ్చుచున్నారు. చురుకుగా వారికివారే తమ సొంత రక్షణను భయముతో వణుకుతోను పని పూర్తిచేయనియెడల, విరోధి ఈ అవకాశమును ఉపయోగించుకొని వారిని కాళ్ళు చేతులు కట్టి వెలుపలి చీకటిలోనికి త్రోసివేయును. **(1 కొరింథీ. 4:3-8) R3150:1**

## <u>మార్చి - 20</u>

**"మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును." (యోహాను. 8:31,32)**

దేవుడు నియమించిన మార్గములలో తప్ప మరి ఎక్కడను, దైవ సత్యమును

కనుగొనలేము. ఆ దైవిక మార్గములేవనగా ప్రభువు, అపోస్తలులు మరియు ప్రవక్తలు. ఉత్తేజపరచువారియొక్క లేఖనములలో వుంచబడిన సిద్ధాంతముల యందు కొనసాగుటకు, వాటిని చదివి ధ్యానించవలెను. దేవుని వాక్యమందు కొనసాగించుట అనగా, ఆయన మాటలను నిష్కాపట్యముగా నమ్మకముంచడం మరియు మన ప్రవర్తనను వాటి ప్రకారము విశ్వాసముతో లోపరచుకొనడం. మనము ఈ ప్రకారము వాక్యము నందు నిజాయితీ కలిగిన యదార్థమైన శిష్యుల వలే నిలిచియుండినయెడల ''సత్యమును గ్రహించుదుము'' మనము "విశ్వాసములో స్థిరులుగా నుందుము" మరియు "మనలోనున్న నిరీక్షణకు కారణము చెప్పగలుగుదుము" మరియు "అప్పుడు పరిశుద్ధులకు అప్పగించబడిన బోధ నిమిత్తము మనఃపూర్వకముగా పోరాడుదుము "మంచి పోరాటము పోరాడగలుగుదము" "మంచి ఒప్పుకోలు సాక్ష్యము ఇవ్వగలుగుదుము" పరుగు ముగింపు వరకు స్థిరముగా "క్రీస్తు యొక్క మంచి సైనికులవలే శ్రమను అనుభవించగలుగుదుము." **(రోమా. 6:16-22) R3153:5**

## <u>మార్చి - 21</u>

**"నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి." (మత్తయి 2:44)**

పై వాక్యములో చెప్పబడిన వారిపట్ల ఈ సొంత హృదయము యొక్క నిజమైన స్వభావమును పరీక్షించుకొనుటకు ఇక్కడ ఒక మార్గము కలదు. నీవు ఉత్సాహముతో వారిపై కనికరము చూపగలవా, వారి తప్పుడు మార్గమును కనుపరచి, దానిని జయించుటకు నీ సామర్థ్యమును విస్తారముచేసి వారికి సహాయము చేయగలవా? వారి కొరకు దయతో ప్రార్థన చేయగలవా? వారి బలహీనతలను, అజ్ఞానమును, అభివృద్ధిలేని స్థితిని ఓర్పుగా సహించగలవా? గొప్ప ఉదాహరణ ద్వారా అత్యున్నతమైన మార్గమును వారికి చూపగలవా? అలాగైనట్లైతే పాపమును అసహ్యించుకొందువు, కానీ పాపిని అసహ్యించుకొనవు. పాపమును ద్వేషించవలెను. కానీ పాపిని ఎన్నడును ద్వేషించకూడదు. తప్పులేని దేవుని న్యాయము పాపమును పాపిని వేరుపరచుటకు అసాధ్యమని

ప్రకటించువరకు ప్రేమ సహోదరుని మీద దాని పట్టు వదలిపెట్టనివ్వుడి. **(ఆపో. 7:59-60; 1 పేతురు. 2:20-23) R1330:8**

## మార్చి - 22

**"అయితే మనలను మనమే విమర్శించుకొనినయెడల తీర్పు పొందక పోదుము. మనము తీర్పు పొందినయెడల లోకముతోపాటు మనకు శిక్షావిధి కలుగకుండునట్లు ప్రభువు చేత శిక్షింపబడుచున్నాము." (1 కొరింథీ. 11:31,32)**

నూతన సృష్టి పొందే లాభనష్టములను నిర్ధారించుట మరియు ఇవి లోకముతోను, శరీరముతోను, సాతానుతోను ఎడతెగని పోరాటములో ఎప్పుడు, ఎలా, ఎక్కడ ఇవి మనకు సంభవించినవో నిర్ధారించునపుడు ప్రభువును సంతోష పెట్టుటకు ఎవరైతే ఏక దృష్టితో లెక్కపెట్టుదురో వారికి తప్పక లాభకరముగా వుండును. ఆత్మీయమైన ఇశ్రాయేలీయులు ప్రతిదినము, ప్రతీ గంటయు ప్రధానయాజకుడికి సమీపముగా జీవించవలెను. మనఃసాక్షికి కలుగు అతిచిన్న అపవిత్రతను కడిగివేయుట కొరకు మన ప్రియమైన విమోచకుని రక్తము కొరకు నిరంతరము ప్రార్థించవలెను. ఎందువలన అనగా ప్రభువు మనలను నీతిమంతులుగా ఎంచి ఇచ్చిన పెండ్లి వస్త్రము మురికి అయిపోకుండునట్లు ఈ వస్త్రమునకు కలుగు అతి చిన్న మరక కూడా తీసివేయుబడునట్లు "కళంకమైనను, ముడతయైనను, అట్టిది మరి ఏదైనను లేనిదానిగా" మనము దానిని కలిగియుండునట్లు ఇట్లు చేయవలెను. **(హెబ్రీ. 12:5-8) R3125:4**

## మార్చి - 23

**"అయితే మీరు వెలిగింపబడిన మీదట, శ్రమలతోకూడిన గొప్ప పోరాటము సహించిన పుర్వపుదినములు జ్ఞాపకము తెచ్చుకొనుడి. మీరు నిందలను బాధలను అనుభవించుట చేత వాటి ననుభవించిన వారితో పాలివారలైతిరి." (హెబ్రీ. 10:32,33)**

అధిక బలము గల సహోదరులకు కూడా ఇతరుల సహాయము, ప్రోత్సాహము అవసరము. పూర్తిగా మనకు మనమే స్వయం సమృద్ధి కలిగి

ఉండకుండునట్లు ప్రభువు ఈ విధముగా ఏర్పాటు చేసెను. మనము సరియైన రీతిలో ప్రభువు మీద ఆనుకొనుటకు కూడా ద్రాక్షతోటలోని తోటి పనివారి సహకారము, ప్రోత్సాహము, కనికరము మరియు ప్రేమ అవసరమైయున్నది. సువార్త సేవలో ఎవరైతే కష్టపడి బాధను ఏమాత్రమైనను సహించినవారు, ఈ అభిప్రాయము పట్ల సానుభూతి చూపరాదు. అయితే ఇక్కడ, అనేక దేవుని బిడ్డలకు ఒక మార్గము కలదు, ఎవరికి అధిక మొత్తములో సామర్థ్యము లేకున్నను లేదా దేవుని సేవ చేయుటకు అవకాశము లేకున్నను, అట్టివారు ఈ సువార్త సేవలో తోటి పనివారిగా, సహాయకులుగా ఉండవచ్చును. **(2 యోహాను 8; 1 థెస్సలో.2:14) R3144:1**

## మార్చి - 24

**"నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను." (హెబ్రీ.13:5)**

అట్లైతే, మనుష్యుడు మనలను ఏమైనా చేయునని మనము ఎందుకు భయపడాలి? లేదా దేవుని పనిలో సాతాను గాని ఇతర దుష్ట శక్తియైనను గాని ఎదిరించి జయించునని మనము ఎందుకు దుఃఖపడాలి? అయినప్పటికిని మన ఉత్సాహముతో మాత్రమే కాదు గాని వివేకముతో కూడా మన భక్తి కనపరచవలెను. అందువలన మొత్తము భారము, బాధ్యత ప్రభువు దగ్గర ఉంచబడినవని మన హృదయములో గుర్తెరుగవలెను.

చాలా కాలము క్రిందట ఒకరు ఈలాగున అన్నారు. " నా పని పూర్తియగు వరకు నేను అమరుడను". ప్రభువు సేవలో నిమగ్నమైన వారి పట్ల ఇది చాలా వరకు నిజమని మనము దీని మీద నమ్మకము పెట్టవచ్చు. "యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువగలది **(కీర్తన.116:15)**." **(మత్తయి 6:25,26; ఫిలిప్పీ. 4:6,7) R3144:5**

## మార్చి- 25

**"ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొనియున్నారు గనుక మీరు నీతివిరోధుల తప్పుబోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండా కాచుకొనియుండుడి. మన ప్రభువును**

**రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందు జ్ఞానమందును అభివృద్ధిపొందుడి." (2 పేతురు. 3:17,18)**

దేవుని వాగ్దానములను మనము గుర్తించుకొని విశ్వాసము ద్వారా వాటిని మనకు మనమే అన్వయించుకొని మరియు మన జీవితములలో ఆ వాగ్ధానములు నెరవేరుటకు కోరిన యెడల జ్ఞానమందు అభివృద్ధి పొందెదము. జ్ఞానము యొక్క ప్రతి అంశము మంచి నిజాయితీ గల హృదయములో స్వీకరించబడినప్పుడే ఏక కాలమందు కృపలో పెరుగుదుము. అది దాని గుణము విధేయతను నీతిని కృప వెలుపలికి తెచ్చును. లేని యెడల, జ్ఞానములో మెట్టుకు వెళ్ళుటకు మనము సిద్ధముగా ఉండలేము, మరియు అక్కడే ఆగిపోయి వెనుదిరగవచ్చును. జ్ఞానము నష్టపోవడం అనగా ఎక్కువ మొత్తములో కృపను నష్టపోవడం. అలాగుననే, కృపను నష్టపోవడం అనగా అదే రీతిగా జ్ఞానమును నష్టపోవడం చీకటిలోనికి వెళ్ళిపోవడం. ప్రభువు వాక్యములోని వాగ్ధానములు మరి మరి కాంతి లోపించి చీకటి కమ్మినప్పుడు, అదే పరిమాణములో మన మంచితనము లేదా కృప ఇహలోకములో కానీ లేదా పాపములోకానీ నష్టపోవును. **(హెబ్రీ. 4:14-16) R3156:4**

## <u>మార్చి - 26</u>

**"మీరందరు వెలుగు సంబంధులును పగటి సంబంధులునైయున్నారుబీ మనము రాత్రివారము కాము, చీకటి వారము కాము. కావున ఇతరులవలే నిద్రపోక మెళకువగా ఉండి మత్తులముకాక యుందము." (1 థెస్సలో. 5:5,6)**

యేసుప్రభువు గారి శిష్యుడిగా మరియు క్రీస్తు పాఠశాలలోని ఒక విధ్యార్థిగా క్రైస్తవుడు మెస్సియా గారి రాజ్యములో, దాని మహిమలో, ఘనతలో మరియు అక్షతలో పాలు పొందు నిమిత్తము అయన రాజ్యములో ఒక స్థానము కొరకు తగినట్లుగా సిద్ధపరచబడుచున్నాడు. కావున ప్రభువు పిల్లలు మెలకువగా ఉండవలెననుటకు లేఖనములో తరచుగా హితబోధల ఆవశ్యకమును మనము చూచుచున్నాము; నిద్రపోవువారివలే ఉండరాదు, సోమరివలే ఉండక, ప్రస్తుత జీవితములో ఐహిక విచారములతో నిడియుండకూడదు గాని ఆత్మలో వేడి గలిగియుండి. ప్రభువుని సేవించుచుండవలెను ప్రభువు పట్ల వారి సేవలో

ప్రధమముగా సాధ్యమైనంత వరకు తమ్మును తాము ప్రభువు చిత్తముతో దగ్గరి పొందిక లోనికి తీసుకొని రావలెను. మరియు రెండవదిగా వారు ఆజ్ఞ మరియు ఉదహరణ ద్వారా అదే ఇరుకు మార్గములోని పిలువబడిన ఇతరులకి సహాయము చేయవలెను. **(రోమా. 13:11-14) R3156:5**

## మార్చి - 27

**"నేను వారికొరకు ప్రార్థన చేయుచున్నాను;....వారును మనయందు ఏకమైయుండవలెనని...వారియందు నేనును నాయందు నీవును ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి...నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడా ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు వారి కొరకును ప్రార్థించు చున్నాను." (యోహను 17:9, 20-23)**

ఇది ఎట్లు సాధ్యమగునని ఆశ్చర్యముతో ప్రశ్నించుదుము. మన ప్రభువగు యేసు తండ్రితో ఎల్లప్పుడు సంపూర్ణ ఐక్యమత్యము కలిగియుండెను - తండ్రి యొక్క స్వరూపమును ఘనముగా ప్రతిఫలింపజేసిన కుమారుడు యేసుప్రభువే. కానీ మనతో ఆ విధముగా కాదు. మనము పాపులము, ప్రేమకు యోగ్యత లేనివారముగా ఉంటిమి. అవును, అయితే మనము కడుగబడ్డాము మరియు శుభ్రపరచబడ్డాము. ఇంకను, మన భూసంబంధమైన శరీరములు ఎంత సంపూర్ణముగా ఉన్నను, హృదయమును గ్రహించగల దేవుని దృష్టిలో మన హృదయములు సంపూర్ణమైనవిగా ఉన్నవి మరియు ఆయన మనల్ని పరిపూర్ణ హృదయముతో, ఒక పూర్ణమైన సంకల్పము మరియు ఉద్ధేశముతో చూస్తున్నాడు గనుక, మన అపరిపూర్ణమైన మాంసము యొక్క బలహీనతలను మరియు అసమర్థతలను అధిగమించుటకు గట్టిగా ప్రయత్నించాలి మరియు అది బాధతో కూడినదైనప్పటికి, నిర్ణయించుకున్న కృషితో ఆయన చిత్తమును చేయవలెను మరియు పడిపోయిన స్థితి నుండి మన విమోచన కొరకు ఆయన చేసిన ఏర్పాటును దీనమనస్సు లేదా వినయ మనస్సుతో నమ్మవలెను. మనలో ఆయన ప్రేమకు అర్హమైనదేదో దానిని దేవుడు గుర్తించును. **(1 యోహాను.2:5-7, 16-17) R3161:6**

## మార్చి - 28

**"క్రీస్తు యేసు యొక్క మంచి సైనికునివలే నాతో కూడ శ్రమను అనుభవించుము." (2 తీమోతి. 2:3)**

నిజమైన సైనికుడు అతని హేతువు నిమిత్తము వాదించరాదు. ఆయన కార్యముల కొరకు ఉపయోగించుటకు అక్కరతో పూనుకొను మునుపే దాని యొక్క నీతి న్యాయముల పై స్థిరపరచెనని సరియైన రీతిలో ఊహించవచ్చును. ఆ తరువాత అతడు దానిని ఒప్పుకొనును, వితండ వాదమును ఎదిరించును, దాని రక్షణ కొరకు కలిగిన అంతటిని వినియోగించుటకు సిద్ధముగా నుండి, అంతయు వినియోగించెను.

పూర్ణ భక్తితో, నిజయితీగా, క్రీస్తును సేవించుట మహిమగలదిగా ఉండును. కుడిపార్శ్వమున ఉండుటలో వర్ణింపశక్యముకాని సంతోషమున్నది. రక్త భూమి **(మత్తయి. 27:8)** మరియు గాఢాందకారపు లోయలను **(కీర్తన. 23:4)** నుంచి తెలుసుకొనునప్పుడు, అది జయించిన రాజులకు రాజు యొక్క సంతోష సమాధానములలోనికి సమృద్ధిగా ప్రవేశము కలిగించును. ఆ నిరీక్షణ కొరకు కష్టమైన పోరాటము నుండి ఎవడును వెనుదిరగడు. శత్రువు ఉగ్రతముందు భీతిచెందరు మరియు ఆకలి, దాహము, దిగంబరత్వము, గాయములు లేక మరణముల నిశ్చయతల ఎదుట ఎవరును వణకరు. **(2 తీమోతి. 4:5,7,8) R3162:6 , R3163:1**

## మార్చి - 29

**"మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారుబీ ఇది మీ వలన కలిగినదికాదు, దేవుని వరమే."** (ఎఫెస్సి. 2:8)

మనము పడిపోయిన మానవజాతిలోని సభ్యులము గనుక, మన పరిశుద్ధ దేవుడు అంగీకరించగలిగే ఏ పనియైనా చేయ అసమర్థులము. ఇప్పుడు నూతన సృష్టిగా నిలుబడగలిగామంటే అది పాతసృష్టి చేసిన దాని ఫలము కాదు లేదా అది మనము చేయగలిగినది కూడా కాదు. ఇది మనము కాదు కానీ, దేవుని బహుమానము. ఈ పాఠమును గూర్చి మనము సంపూర్ణముగా తెలుసుకొన వలెను, లేనియెడల మనము మరలా పడిపోయే ప్రమాదమున్నది. ఇప్పటివరకు,

మనము పాతసృష్టినుండి నూతన సృష్టిగా పరిణామం చెందమను ఆలోచనతో, అపోస్తలుడు మనకు అర్థమగునట్లుగా చెప్పునదేమనగా, ఇది నూతనమైనది మరియు లోకమునకు వేరైన సృష్టి. మనము యేసులో సృష్టింపబడినవారము. మన మంచి పనులవలన కాదు గాని దేవుని పనితనము కొరకు మనము మంచి పనికి సిద్ధపరచబడుచున్నాము. **(ఎఫెస్సి.2:1-5) R3166:4**

## మార్చి - 30

**"ఇవన్నియు ఇట్లు లయమైపోవును గనుక, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను." (2 పేతురు 3:11,12)**

హానికరమైన వృధా మాటలు, అపరిశుద్ధమైన సంభాషణలు మరియు అవిశ్వాసపు లేదా తిరుగుబడెడు మాటలు, వీటిలో ఏదైనను నిశ్చయముగా దేవుని పోలికలోనిది కావు. క్రీస్తు నామమును పెట్టుకొని సత్ప్రవర్తనను అనుసరిస్తున్న నిజమైన క్రైస్తవులు ఎవరైనను పై చెప్పబడిన విషయములన్నింటికి దూరముగా ఉండవలెను. ప్రతిదినము మనము మాట్లాడిన వ్యర్థమైన మాటలు, తప్పిదముల కొరకు పశ్చాతాపపడి లెక్క ఇచ్చుకొనుటకు జ్ఞాపకముంచుకొందాము. పశ్చాతాపపడని మరియు దయలేని గుణము దీనికి విరుద్ధముగ వుండవచ్చును. ఈలాగు ప్రతిదినము దేవుని చేత లెక్కలప్పగించి అపవిత్రతను వదిలి వేయుట ద్వారా, దేవుని కృపను కోరుచు రానున్న దినములలో అధిక జయించు శక్తి మనకు లభించును. అలాగు దేవుని దృష్టిలో నిర్ధోషిగా ఉండవచ్చును, క్రీస్తు ద్వారా దేవుని యెదుట వుండుటకు అనుమతి లభించును. మరియు మన ఆత్మ దేవునికి ప్రియమైనది మరియు అంగీకరింపదగినదని పరిశుద్ధాత్మ శక్తి సాక్ష్యమిచ్చును. **(1 పేతురు.1:13-15) R1938:5**

## మార్చి - 31

**"విశ్వాస సంబంధమైన మంచిపోరాటము పోరాడుము, నిత్యజీవమును చేపట్టుము, దానిపొందుటకు నీవు పిలువబడి అనేక సాక్షులయెదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి." (1 తీమోతి. 6:12)**

నీ పోరాటము బహిరంగమైనదైనను, లేదా పూర్తిగ వ్యక్తిగతమైనదైనను తప్పక పోరాటమనెడిది వుండవలెను. దానికంటె ఎక్కువగా, అందులో అభివృద్ధి మరియు విజయము ఉండవలెను. లేకుంటే మన ప్రభువు ద్వారా జయించువారిగ అంగీకరింపబడము. మనమందరికి మరొక తలంపు మన మనస్సులో పుట్టవలెను. మనలను ప్రేరేపించుటకు గల ఆత్మీయ జ్ఞానమును ప్రభువు లెక్కించును, పై దాని కంటె మన యొక్క ప్రయత్నములు ఫలితమును భద్రము చేసెను. ఈ ఉద్దేశములో మన చేతులు కనుగొను పనులను మన పూర్తి బలముతో చేయుటయే కాక ప్రభువుకు మన ప్రతీ త్యాగము, బహుమానము, ప్రేమ పూర్వకమైన ఆయన కార్యములు, మరియు ప్రభువుపై భక్తి నిశ్చయముగా అంగీకరించబడును. వ్యర్థమైన ఘనతకు కాదు, ఆయన ప్రేమ మరియు ఆయన పై మన ప్రేమ కొరకు ఈ కార్యములు చేయాలి. **(2 తీమోతి 4:7,8) R3166:3**

## ఏప్రిల్ - 1

**"మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా నుండి ప్రార్థన చేయుడి." (మార్కు 14:38)**

దురాకర్షణ యొక్క స్వభావము ఏలాగైనా వుండవచ్చు అవి మనమీదకు వచ్చు వరకు మనము వాటిని గూర్చి స్పష్టముగా తెలుసుకొనలేము, ఎందుకనగా దాని గురించి ముందుగానే మనకు పూర్తిగా తెలిసి ఉంటే ఆ దురాకర్షణలు స్వల్పమైనవిగా ఉండును. ఒకే క్షేమమైన మార్గములో సిద్ధపడి ఉండుటకు ఎల్లవేళలా మెలకువకలిగి ప్రార్థించుము. నీ విరోధి అపవాది **"ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు". (1 పేతురు 5:8)** నీ బలహీనతలు వానికి తెలియును, ఆ బలహీనతల యందు నిన్ను ఆధారం చేసుకొనుటకు సిద్ధముగా ఉన్నాడు. మనలో ప్రతిఒక్కరికి హృదయములో ఆత్మ అనుగ్రహము అవసరము. " మనం అధిగమించినట్లైతే అదేవిధంగా దేవుని కృప తగిన సమయమందు సమాయం చేయును," "పదివేలమంది విరోధులు లేచినను, పాపముల సేన కఠినముగా అణచివేయుచున్నను, బహుమానము పొందకుండా నన్ను లాగినను, నా ఆత్మ నీ కాపుదలలో వుండనిమ్ము." **(1 పేతురు 5:8-10; 1 కొరింథీ. 16:13) R3179:1**

## ఏప్రిల్ - 2

**"కాబట్టి మనకు సమయముదొరికిన కొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరినవారియెడలను మేలు చేయుదము." (గలతి. 6:10)**

క్రైస్తవుడు మంచిచేయుట కొరకు, మనుష్యులందరి సౌఖ్యముకొరకు తన సొంత సమయమును వినియోగించుటకు సిద్ధముగా ఉండవలెను. అయితే అతడు సహోదరుల కొరకు అతని ప్రాణము పెట్టుటకు సిద్ధముగా ఉండవలెను. సత్యము యొక్క సంభాషణకు లేదా ఏవిధముగా నైనను ప్రభువు సహోదరులకు సహాయము చేయుటకు, దేవుని సర్వాంగకవచమును ధరించుకొనుటకు మరియు ధుష్టదినములలో నిలబడుటకు ప్రతి దినము తన ప్రాణము పెట్టుచు ఉండుటకొరకు అవకాశములను వెదకవలెను. **(1 థెస్సలో. 5:14,15)**

**R3180:3**

## ఏప్రిల్ - 3

**"రాత్రి చాలా గడచి పగలు సమీపముగా ఉన్నది గనుక మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరనములు ధరించు కొందుము." (రోమా.13:12)**

అంధకారక్రియలు, ఏక్రియలైనను, పూర్తి పరిశోధనలకు నిలువలేవు. నూతన యుగములోనికి ప్రవేశించినప్పటికిని, దాని వెలుగులో చీకటి క్రియలు అంగీకారమునకు నిలువలేవు. మనము పాతలోకమునకు కాదుకాని నూతనలోకమునకు సంబంధించిన వారమని జ్ఞాపకముంచు కొందము. మన వెలుగు రాజునకు అనుగుణముగా మన జీవితములో మన యొక్క పౌరసత్వముతోను మరియు మన బాధ్యతలతోను అంధకార రాజునకు అతని క్రియలకు, మార్గములకు వ్యతిరేకముగా జీవించాలి. **(1 థెస్సలో. 5:4-8) R3181:1**

## ఏప్రిల్ - 4

**"పగటియందు నడుచుకొనునట్లు మర్యాదగా నడుచుకొందుము." (రోమా. 13:13)**

ప్రతిఒక్కడు డబ్బువిషయములో మాత్రమే గాక ఇతర విషయముల యందు కూడా నిజాయితి గలవాడిగా వుండుటకు చూచుకొనవలెను. తన పొరుగువారితో, తన సహోదరులతో వ్యవహరించునప్పుడు నిజాయితి గలవాడిగా వుండవలెను. దీనికంటే ఎక్కువగా దేవునికి తన విశ్వాసమునకు సంబంధించిన తన తప్పులను ఒప్పుకొనుటలో నిజాయితి గలవాడిగా వుండవలెను. ఈ క్రింది క్రమములో పరీక్షింపబడుచున్నాము, దేవుని అనుగ్రహము కంటే మనుష్యుల దయను ప్రేమించువారు, నిజాయితి లేకుండా అబద్ధముగా క్షమాబీక్ష అర్థించేవారు మరియు బహాటముగా అబద్ధమును చెప్పుకొనుటకు ఇష్టపడువారికి, వారి అబద్ధానికి తగినంతగా ఇవ్వబడును, శాశ్వతత్వముపై వారికి గల ఆశలను తుడిచివేయబడుటకు అనుమతించబడును.

దేవుని రాజ్యమునకు అనర్హులని వారికివారే ఋజువుచేసుకొనుచున్నారు. మరేదైనప్పటికి వారు చివరికి వారికి సరిపోయేవిధముగా మారుదురు. (ఎఫెస్సి. 5:8-13) R3181:3

## ఏప్రిల్ - 5

**"నా నోరు నిన్నుగురించి గానము చేయుచున్నది. నా మంచము మీద నిన్ను జ్ఞాపకము చేసుకొని రాత్రిజాములయందు నిన్ను ధ్యానించునపుడు." (కీర్తన 63:4,5)**

ప్రార్థన అనునది ఒక భాగ్యము మాత్రమే కాదు, గానీ అత్యవసరమైనదిగా కూడా ఉన్నది. మన క్రైస్తవ జీవిత అభివృద్ధికి ఆవశ్యకమైన ఆజ్ఞయైయున్నది. ఎవరైతే దయామయుడైన తండ్రికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు, ఆరాధించుటకు మరియు ఆయనతో సహవాసము చేయుటకు కోరరో అట్టివారు నిశ్చయముగా ఆయనకు కుమారులుగా వుండే హక్కును కోల్పోవుచున్నారు. అప్పుడు లోకము, శరీరము లేదా సాతను యొక్క అడ్డు తక్షణమే తొలగించుటకు కోరవలెను. ప్రభువులో మన నమ్మకమును అధికముచేయు ప్రతి ఋజువు ఆయనయొక్క ప్రణాళికను, స్వభావమును మనకు బయలుపరచును. ఇదివరకు మన ఆరాధన మరియు ప్రార్థనలు తగ్గిపోవుట వలన పై వాటిని అధికము చేయును. మన హృదయము మంచి నేలగా వున్నయెడల అది అధిక ఆత్మ ఫలములను తెచ్చును. **(కీర్తన 42:8-11) R2004:6**

## ఏప్రిల్ - 6

**"ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడక, ఆ పేరునుబట్టియే దేవుని మహిమ పరచవలెను." (1 పేతురు 4:16)**

సత్యసేవలో ఏవిధమైన అనారోగ్యం, అసౌఖ్యము మనము అనుభవించిన యెడల అవి మన ప్రేమకు, మన భక్తిశ్రద్ధలకు మన తండ్రి చేత అనుమతించబడిన రుజువులైయున్నవి. ఎందుకనగా మనము అలాంటి శ్రమలకు లోనుకాకున్నచో లేదా ఒక అద్భుతము ద్వారా ఆ శ్రమలు మననుండి తీసివేయబడినచో దేవుని సేవయందు మనమేమి త్యాగముగా చెల్లించలేము. మరియు సత్యముకొరకు

సహించుటలో మన అంగీకారమునకు తగిన పరీక్ష లేకుండాపోవును. ఇది ఇలాగుండగా, సత్యపు మాట కొరకు ప్రతి నొప్పి లేదా బాధ లేదా మనిషియొక్క గాయము లేదా మన చింతన, సాంఘీకముగా కాని లేక యధార్థముగానే శిరచ్ఛేదించబడడం అను విషయములు మన విశ్వాసమునకు పరీక్షయై, ఆత్మ యొక్క సాక్ష్యములగును, మన ప్రభువు మరియు అపోస్తలుడైన పేతురు చెప్పినట్లు "ఇట్టి శ్రమలలో మనము ఎక్కువగా సంతోషించవలెను". **(2 కొరింథి. 11:23–28) R2007:5**

## <u>ఏప్రిల్ – 7</u>

**"కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును". (ఫిలిప్పి. 4:19)**

గొప్ప సంతోషకరమైన సువార్తమానము గూర్చి ప్రకటించుటకు నీకు హృదయములో మండుచున్న ఉత్సాహము లేనియెడల, దాని కొరకు మనఃపూర్వకముగా, విశ్వాసముతో, పట్టువిడవకుండా ప్రార్థించి, దాని గూర్చి ప్రయత్నించినప్పుడు తప్పక పొందుకొందువు. సువార్త కొరకు ప్రేమ, ఉత్సాహము ఉండి దానిని ప్రకటించుటకు సామర్థ్యము లేనియెడల నీకు కలిగియున్న దానిని సంపూర్ణముగా వినియోగించుచునే సామర్థ్యము గురించి ప్రార్థించవలెను. నీకు ఉత్సాహము, సామర్థ్యము వుండి అవకాశము లేనియెడల నీవు కలిగియున్న అవకాశములన్నింటిని విశ్వాసముతో ప్రయోగించుచున్నావని ప్రభువుతో చెప్పుచూ నీకు వీలైనంత త్వరగా ఇంకా అట్టి అవకాశములు ఎక్కువగా రావాలని ప్రార్థించ వలెను, అటు తరువాత అవకాశముల కొరకు కనిపెట్టుచు నీ చేతులు మందముగా వుండక అవకాశములు చాలా తక్కువయైనను ఎంత చిన్నదైన నీ అందుబాటులో నున్న వాటిని ఉపయోగించుకొనవలెను. **(2 కొరింథి. 9:7–10) R2006:3**

## <u>ఏప్రిల్ – 8</u>

**"నీతిమంతుడైనవాడు విశ్వాసమూలముగా జీవించునుగాని అతడు వెనుకక తీసినయెడల అతని యందున్న ఆత్మకు సంతోషము ఉండదు." (హెబ్రీ. 10:38)**

త్యాగము అను ఇరుకు మార్గమునుండి కొద్దిగా వేరైననూ అదియే వెనుదిరుగుటకు ప్రారంభమగును. ఒక వేళ వెనుకవున్న విషయములను గూర్చి చిన్న నిట్టూర్పుతో వెనుకకు చూడడం వలన మన ముందుంచబడిన పరుగుపందెములో కొద్దిగా వేగము తగ్గినట్లు అగును. తరువాత పడిపోయిన స్వభావపు కొద్దిపాటి ప్రవర్తన వలన సత్యానుగ్రహములో క్రమముగా రాజీపడుదుము. వంచించువాని కుయుక్తులకు ఒక మార్గము సిద్ధపరచబడి యున్నది. వాడు మనలో నున్న బలహీనత వెంటనే గమనించి మన స్థితికి తగినట్లు ఉత్తమమైన రీతిలో దానిని ఆసరాగా తీసుకొనును. న్యాయతీర్పుకు విరోధముగా సూక్ష్మమైన పొరపాట్లు అన్నియు భరించుటకు తేబడెను. సంతోషకరమైన ప్రలోభము నీతితో కనుపరచినను అది మాంసిక మనసుకు సమర్పించబడినది. మొత్తము మీద అస్పష్టముగా మనకు కనబడని రీతిగా ఆత్మ ప్రభువు కొరకైన "మొదటి ప్రేమను" మరచిపోవును. ఆయన సేవ చేయాలని మొదట వుండిన ఆసక్తి నెమ్మదిగా మరచుదురు. సత్యం నుంచి మరియు దాని ఆత్మ నుంచి ఉద్ధేశాలు తొలగిపోవును. ఇక ఎన్నటికిని దేవుని పరిశుద్ధాత్మ శక్తితో నడిపించబడరు. **(2 పేతురు. 2:19-22) R1799:1**

## <u>ఏప్రిల్ - 9</u>

**"పందెపు రంగమందు పరుగెత్తువారందరు పరుగెత్తుదురు కాని ఒక్కడే బహుమానము పొందునని మీకు తెలియదా? మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి." (1 కొరింథి. 9:24)**

జయము పొందుటకు మనము దేవుని సర్వాంగ కవచమును ధరించుకొనుట మాత్రమే గాక మనము తప్పక పోరాటమునందు వీరులుగా ఉండవలెను. నీతి, పరిశుద్ధత యొక్క శత్రువులందరిపై మరియు నేత్రాశ, శరీరాశ, జీవపుడంబములపై దాడిచేసి యుద్ధము చేయవలెను. "ప్రేమ" %--% ప్రభువు కొరకు, సత్యముకొరకు నీతికొరకైన ప్రేమ మనలను తప్పక ప్రేరేపించవలెను. లేనట్లైతే మనము ఎన్నడును జయించువారము కాలేము. మరణమువరకు ప్రేమ మాత్రమే మనలను విశ్వాసము గలవారిగా చేసి తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు సహాయము చేయును. **(కొలొస్సి. 1:12)** ఎక్కడ

హృదయమున మనఃపూర్వకమైన ప్రేమ నిండియుండునో ఆ హృదయము పూర్తిగా ప్రభువుకు సమర్పించబడినదని అర్థము. దానిని బట్టి పోరాటము దాదాపు పూర్తిగా ఇదివరకే పదిలో తొమ్మిదో భాగము గెలువబడినదని భావము. కానీ ఇంకను అపోస్తలుడైన యూదా చెప్పినట్లు దేవుని యొక్క ప్రేమను, ప్రార్థనను, ఉత్సాహమును తప్పక కలిగినవారమై కనిపెట్టుకొనియుండవలెను, ప్రేమ విస్తరించినచోట కృపయు విస్తరించును. **(యుదా 20,21) R1799:4**

## ఏప్రిల్ - 10

**"దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించినట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీన మనస్కులై యుండుడి. " (1 పేతురు. 5:6)**

నిజముగా మానవ కోరికలను ఎడతెగక నిరోదించుచు, బలీపీఠము మీద బలి అర్పణను పూర్తిగ దహించబడునంతవరకు ఉంచుట, అను వినయమునకు చెందిన మార్గములో నడచుట సులువైన విషయము కాదు కాని ఆ విధముగ దానిని భయముతోను, వణకుతోను ఉన్నత పిలుపునకు చెందిన మన సొంత రక్షణను మనమే సాధన చేయవలెను. అటుకానిచో, విశ్వాసులై జయించువారికి అనగా మనకన్నా ముందు పరుగెత్తి ఆశీర్వదంచబడినవారి యొక్క అడుగుజాడల్లో మరింత సన్నిహితముగా నడుచువారికి, సాత్వికమైన అణకువ గలిగిన హృదయము గలవారి ఉన్నత పిలుపుకైన వాగ్దానము యొక్క బహుమానముల కొరకైన అర్హతకు మనము త్వరగా రావలెను. ఆవిధముగా మనము వినయము, విశ్వాసము కలిగి ఉన్నప్పుడు ఇతరుల కొరకు మనము ఆయన నామమును భరించుటకు ఎన్నుకొనబడిన పాత్రగా ప్రభువు మనలను చేయును. ఆవిధముగా స్వార్థమును పూర్తిగా పారద్రోలి, ఆయన మనలను తన ఆత్మతోను, సత్యముతోను నింపగలడు. మనము సైన్యములకధిపతియగు యెహోవాలో బలవంతులుగ ముందుకు పోవుదము. ఆయన బ్రంహాండమైన శక్తియందు, క్రీస్తు సైనికులముగా నిర్భయుడైన వారముగా సేవ చేయుదము. **(కీర్తన. 37:3-6) R1487:5**

## ఏప్రిల్ - 11

**"అల్లరితోకూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామవిలాసములైనను**

**పోకిరిచేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడుచుకొందము." (రోమా 13:13)**

కొందరు ఐశ్వర్యము, డబ్బు కొరకు మత్తు కలిగియుందురు. కొందరు వ్యాపారము కొరకు, ఇతరులు వస్త్రాలపై, వేరొకరు సంగీతము కొరకు, మరొకరు కళ కొరకు మత్తు కలిగి ఉంటారు. కాని ప్రభువు పిల్లలు నూతన దినము యొక్క దర్శనమును పొందుకొన్నవారు మరియు ఆ నూతన దినమున నెరవేరవలసిన దేవుని యొక్క గొప్ప కార్యాలను కలిగియుందురు. ఇట్టి విషయాలతో దేవుని కార్యమునందు మన హృదయములు ఎక్కువగా నిమగ్నమై యుండవలెను. అదియే ఇతరులలో అనగా ప్రపంచ ప్రజలలో సరియైనది, యుక్తమైనవని తలంచబడినవి, ఎందుకనగా వారు మనవలే మేలుకొల్పబడలేదు కాబట్టి, మనము చూచునట్లు భవిష్యత్తును వారు చూడరు గనుక వారు తప్పక మన తలంపు నుండి మరియు మార్గము నుండి దూరముగా నున్నారు. **(1 థెస్సలో. 5:5-8) R3181:4**

## <u>ఏప్రిల్ - 12</u>

**"మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తురక్తములో పాలు పుచ్చుకొనుటయే గదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయే గదా? ...అనేకులమైన మనము ఒక్క శరీరమైయున్నాము. (1 కొరింథి. 10:16,17)**

చాలా ద్రాక్షపండ్లలో నుండి తీసిన ద్రాక్షారసమైనను, అది ఒకే గిన్నెలో ఉన్నది. చాలా గోధుమ గింజల నుండి చేసినను అది ఒక్కటే రొట్టె. ఇతరులకు ఆహారముగా అవ్వాలి అంటే, గింజలు వాటి వ్యక్తిగతను కాపాడుకోలేవు మరియు సొంత జీవితమునుగాని కొనసాగించలేవు. ద్రాక్షలు జీవము నిచ్చు ఆత్మగా నిర్మించబడునప్పుడు ద్రాక్ష పండ్లు కూడా ద్రాక్షపండ్లుగా ఉండలేవు. మనము ఆవిధముగ అపొస్తలులు చెప్పిన విషయములోని గొప్పతనమును చూడగలము. ప్రభువు యొక్క ప్రజలు ఒక రొట్టెలో మరియు ఒక గిన్నెలో పాలుపొందుదురు. నూతన స్వభావము పొందాలంటే అతని గిన్నెలోనిది త్రాగుటకును మరియు ఒకే రొట్టెలోని సభ్యులుగా అతనిలో విరువబడుటకును మరియు అతని మరణములోనికి బాప్తిస్మములో అతనిలో పాతిపెట్టబడుటకు ప్రభువు యొక్క

ఆహ్వానమును అంగీకరించుట తప్ప వేరే మార్గము లేదు. కావున మనం అతనితోపాటు పునరుత్థానమును, మహిమను, ఘనతను మరియు అక్షయతను పంచుకొనెదము. **(ఏఫెస్సి.4:16) R2772:6**

## ఏప్రిల్ - 13

**"మీరు మనుష్యకుమారుని శరీరము తిని ఆయన రక్తము తాగితేనే కాని, మీలో మీరు జీవము గలవారుకారు." (యోహాను. 6:53)**

ప్రియ ప్రభువా!మా కొరకు మమ్ములను విమోచించుట కొరకు పరిశుద్ధమైన మీ స్వభావమును త్యాగము చేసి యున్నారు,అందులోని పుణ్యము ద్వారా మేము సంతొషముగా తినుచున్నాము(ఆవసరతలకు అనుగుణ్యమైన వాటిని) మీతో కూడా శ్రామను అనుభవించుట గొప్ప భాగ్యమని తగిన సమయము వచ్చినప్పుడు (యుక్తకాలమందు) మీతో కూడా మేమును పరిపాలించేదమని గ్రహించి,మీ శ్రమల పాత్రలో కూడా సంతోషముగా పాలు పొందుదము.రాబోవు నిత్యత్వములో మీతో కూడా జీవించునట్లు మీ పెండ్లి కుమార్తెగా మీ ప్రేమలొ మహిమలో పాలు పొందునట్లు.ఇప్పుడు మేము మీతో కూడా చనిపోవుదము.అయ్యో!ఈ సంకేతమును నెరవేర్చుటయె గాక వాస్తవముగ విశ్వాసము గలవరిగా ఉన్నాము.ప్రియ ప్రభువా నేను త్రాగుచున్న గిన్నెలోనిది మీరు త్రాగుదురు :నేను పొందచున్న బాప్తీస్మము మీరు పొందుదురు (మార్కు-10:39) అను మీ మాటలను వినెదము. ప్రభువా,మా మట్టుకు మేము అట్లు త్యాగము చేయుటలో సమర్ధమైన వారము కాము.కాని మీ కృప మాకు చాలును.ఎందుకనగా మేము ఇప్పుడును,ఎల్లప్పుడును ,సంపూర్ణముగ మీవారము. **(1 కొరింథి. 11:23-29) R2436:45**

## ఏప్రిల్ - 14

**"అతడు తన ప్రాణమును దారబోసెను అతిక్రమము చేయువారిలో ఎంచబడిన వాడాయెను." (యెషయా 53:12)**

మన యజమానియొక్క అడుగుజాడల యందు వెంబడించువారందరికి కొంత గెత్సేమనే అనుభవము తప్పనిసరిగా ఉండవలెను. ప్రతిఒక్కరము మన

యజమానుడు పొందిన అనుభవములలో కొంచెమైనను రుచిచూచి యుండవలెను. క్రీస్తు శరీర సభ్యులు "చిన్నమంద" సహోదరులకు సేవ చేయుటలో అవకాశము కొరకు ఎదురు చూడవలెనని మనము జ్ఞాపకముంచుకొనవలెను. గొఱ్ఱెపిల్లను వెంబడించు వారందరి మీద వచ్చు నిందలకు, మనము కూడా దానిని ఎక్కువ చేయకుండునట్లు మనమందరము బహు జాగ్రత్త పడవలెను. దానికి వ్యతిరేకముగా దయగల మాటలను అందించవలెను. మార్గములోని కష్టములు, పరీక్షలలో ఒకరి సిలువను మరొకరు భరించి సహాయము చేసికొనవలెను. ఆయన కల్వరికి వెళ్ళు మార్గములో ఆయన యొక్క సిలువను భరించుటలో మనకు సహాయము చేయుటకు దొరికిన అవకాశము నిమిత్తము మనము ఎలా ప్రశంసించుచున్నామో మన ప్రభువు శిరస్సుకు గొప్పగ కనుపరచవలెను. **(రోమా. 8:34-39) R2473:3**

## ఏప్రిల్ - 15

**"తండ్రి, నీచేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను." (లూకా 23:46)**

మన ప్రియమైన విమోచకుడు పూర్తి నమ్మకముతో కన్నులెత్తి తండ్రిపై చూచెను.మరియు పూర్తి విశ్వాసముతొ తన జీవితమంతయు సమర్పణను మరియు తండ్రి యొక్క ప్రేమ,తండ్రి యొక్క శక్తి కొరకు భవిష్యత్తులోని కార్యముల కొరకు తన నిరీక్షణ అంతటిని తెలియజేసెను,అవి తండ్రి యొక్క ప్రణాళికకు,మాటలకు పొందిక కలిగియుండవలెను.మన భోధకునియొక్క అడుగుజాడలలో విశ్వాసముతో ఆయన వలె మనము ఆయనను వెంబడించుచూ, ముందుకు సాగవలెను. మన విమోచకునిగా ఆయన కుమారుని బహుకరించుట యందే గాక, మన ప్రయాణమంతటిలో మన కొరకు తన ప్రేమను ప్రత్యక్షపరచిన వానికి, మన ఇష్టతలను అప్పగించవలెను. దైవకృతమైన రక్షణలో, అతిశయమైన మరియు అమూల్యమైన వాగ్దానములను మనకు ముందుగా ఉంచి మనకు బలమును, ఆదరణ హామీనిచ్చును. **(కీర్తన. 31:1-6) R2475:4**

## ఏప్రిల్ - 16

**"నేను నియమింపబోవు దినము రాగా వారు నా వారై నా స్వకీయ**

**సంపాద్యమైయుందురు, తండ్రి తనను సేవించు కుమారుని కనికరించునట్లు నేను వారిని కనికరింతునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు." (మలాకి 3:17)**

పెండ్లి కుమార్తెను వెదుకుటకు మన ప్రభువు మనలను ముందుగా పంపెను, ఆయన అయోగ్యులను నిరాకరించిన కొందరిని మనము పోగు చేసి యున్నాము, ఎందుకనగా మనము, హృదయములు చదువటలో అసమర్ధులము ఈ తలంపు మనలను, దీన మనసు కలవారిగాను, సాత్వీకులునుగాను, అందరియెడల మృధువుగాను ప్రవర్తించునట్లు చేయును మరియు మనలను దేవునికి విశ్వాసపాత్రులుగా చేయును, మరియు ఆయన సేవకులవలే మనం కష్టపడిచేయు కార్యముల నిమిత్తము అధికముగా ఆధారపడి, ఆయన నడిపింపుకొరకు చూడవలెను, దావీదును అబిషేకించుటలో, సమూయేలు, దేవుని నడిపింపుకొరకు చూసినట్లుగా మనము చూడవలెను. **(నిర్గమ. 19:5) R3227:1**

## <u>ఏప్రిల్ - 17</u>

**"ఆయన వలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది." (1 యోహాను. 2:27)**

ఏవిధముగా దావీదు అబిషేకమును దేవుని ఆశీర్వాదము మరియు శక్తి అనుసరించినది మనం గ్రహించలేకపోయినప్పటికిని, దావీదు ఏ కార్యార్ధమై అభిషేకించబడెనో, ఆ విధులను సరిగ్గా నిర్వర్తించుటకు అతనిని సిద్ధపరచుచు, జ్ఞానము మొదలగువాటియందు అబివృద్ధి చెందునట్లు, దేవుని ఆశీర్వాదము, శక్తి అతనికి సామర్థ్యము నిచ్చినవి, ప్రభువును సంఘము అంగీకరించిన సమయము నుంచి సంఘముపై వచ్చు అబిషేకము దావీదు అబిషేకమునకు దృష్టాంతముగా మనము పరిగణించవచ్చునా? మనది శారీరక అభిషేకము కాదు లేదా తాత్కాలిక స్వభావమును ప్రసాదించు ఆశీర్వాదముకాదు, కాని నూతన శృష్టిగా కృప, జ్ఞానము మరియు ప్రేమయందు మనము వృద్ధిచెందుదము, మొదటి పునరుత్థానములో క్రమేనా నూతన సృష్టిగా మనము పరిపూర్ణమగుదుము, మనకు శిరస్సగు మన ప్రభువుతో సింహాసనమునకు వచ్చెదము. **(యోహాను 14:16,17)**

**R3227:4**

## <u>ఏప్రిల్ - 18</u>

**"ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగుచున్న అగ్నివంటి మహా శ్రమను గూర్చి మీకేదో ఒక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలుపరచబడినప్పుడు మీరు మహా ఆనందముతో సంతోషించు నిమిత్తము, క్రీస్తు శ్రమలలో మీరు పాలివారైయున్నంతగా సంతోషించుడి." (1 పేతురు. 4:12,13)**

స్నేహరహిత ఈ లోకములో మనము మనబోధకుని యొక్క ధూషణలు లేక నిందలను మాత్రమే పొందుటకు, ఎదురుచూడగలము, ఎందుచేతననగా దాసుడు యజమానుని కంటే అధికుడు కాడు, **(మత్తయి 10:24)** లోకము, శరీరము, సాతాను మన మార్గమును అడ్డగించును. అప్పుడు అంతర్గతముగా పోరాటములు, బాహాటముగా భయములు వున్నవి. మరియు నీతిమంతులపై చాలా భాణములు అగ్నివంటి ఈటెలు గురిపెట్టబడియున్నవి, అయితే భాధలు మరియు కఠినమైన పరిక్షలయందు ఆత్మయొక్క భద్రమైన వైకరి ఏవిధముగా యున్నది? తరచుగా చిక్కులపెట్టు ఇట్టి అంశములలో మనమే సొంత నిర్ణయం తీసుకొనక ముందుగా ఆయన నడిపింపును, ఆయన చిత్తమును పరీశీలించుటకు కనిపెట్టుచు ఎదురుచూడవలెను. కానీ దేవుని యెదుట నిశబ్ధముగా వుండుట ఎంతో మంచిది కాదా? అందుచేతనే కీర్తన కారుడు ఈ విధముగా సూచించెను. "నేను ఏమియు మాట్లాడక మౌనినైతిని, క్షేమమును గూర్చినైనను పలుకక నేను మౌనముగా నుంటిని. **(కీర్తన. 39:2)** నా సొంత ఆలోచనయందు మంచిదని తోచినది పలుకుటకు లేక చేయుటకు కూడా నేను మౌనముగా నుంటిని. **(1 పేతురు 1:5-7) R1937:4**

## <u>ఏప్రిల్ - 19</u>

**"హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరుమాటలాడును గదా. సజ్జనుడు తన మంచి ధననిధిలో నుండి సద్విషయములను తెచ్చును, దుర్జనుడు తన చెడ్డ ధననిధిలో నుండి దుర్విషయములను తెచ్చును." (మత్తయి 12:34,35)**

మనము హృదయము కొరకు, మొదట అక్కరగలిగి యుండవలెను. అనగా హృదయము యొక్క ఆప్యాయతలు, మరియు స్వభావములు పూర్తిగా దైవ కృప స్వాధీనములో నుండుటకు అక్కర లేదా గురి కలిగి వుండవలెను. ఇందులో నీతి మరియు సత్యసూత్రములు సింహాసనము అధిష్టించి యుండవలెను. న్యాయము, దయ, ధర్మ గుణము, సహోదరుల యెడల ప్రేమ, విశ్వాసము, సాత్వికము, ఆత్మ నిగ్రహము, దేవుని కొరకు అత్యున్నతమైన భక్తి, గౌరవములు కలిగియుండుట, మరియు క్రీస్తునందు అట్టి భక్తి గౌరవములు కలిగియుండి మరియు మంచి ఉత్సాహవంతమైన ప్రేమ, పరిశుద్ధత యొక్క మధురత యెడల ప్రేమ కలిగియుండుట మన జీవితమును ఏలు ముఖ్య సూత్రములుగా, మన హృదయములో నింపి యుంచుకొనవలెను. ఈ సూత్రములు మన హృదయములో స్థిరపరచి, కాచుకొనినయెడల, మంచి విషయములు హృదయములో కూడబెట్టుట వలన, నోరు సత్యమును గూర్చిన మాటలు ప్రశాంతమైన మాటలు, జ్ఞానమును, మరియు కృపను గూర్చిన మాటలే పలుకును. **(కీర్తన. 101:1-4) R1937:2**

## <u>ఏప్రిల్ - 20</u>

**"మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును." (లూకా 16:10)**

స్వగృహములో లేక పనిచేయు స్థలములలో తరచుగా చేయు వాడుకైన కార్యములలోను మరియు "నా కార్యములను దేవుడు అధికముగా కోరదగిన వేరొక రూపములో దేవునికి ఒకవేళ నేను సమర్పించినయెడల, దేవుడు నా పనులను అంగీకరించును" అని తమలో తామే ఉచ్చరించుకొని దేవుని పిల్లలు తృప్తి కలిగి యుండవలెనని ఈ వాక్యము ఉపదేశించుట లేదు. దేవునిలోని ప్రతి ఒక్కరు దిన దినము వారియొక్క లోక సంబంధమైన విధులను జాగ్రత్తగా పరిశోధించుకొనవలెను. మరియు వారియొక్క బాధ్యతలను నిర్వహించునపుడు అవి న్యాయమైన రీతిలో ఉండుటకు చూసుకోవలెను, లోక సంబంధమైన కార్యములను మరియు అభిరుచులను ఆత్మీయమైన విషయముల కొరకు వారి యొక్క విషయములైనను, సమయములైనను లేక రోజులైనను సందర్భమునకు తగినట్లు కత్తరించి విడిచివేయవలెను. దేవుని కార్యమునకు వినియోగపడునట్టి

హృదయముగలవారు, తమను తామే సమర్పణ చేయగోరు యాజకులు మాత్రమే తండ్రియొక్క కార్యములలో సాధ్యమైనంతవరకు, వారిని వారు ఉపయోగించుకుంటూ వేగముగా ఎగురుతూ వారి సమయములను అభివృద్ధి చేయుచు ముందుకు పోగలరు. **(మత్తయి 25:20-29) R3266:2**

## <u>ఏప్రిల్ - 21</u>

**"మన ప్రధానయాజకుడు మన బలహీనయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. గనుక, మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము." (హెబ్రీ. 4:15,16)**

శోధన సమయంలో మన హృదయము దానికి అదే గొప్ప యజమాని వైపు సంపూర్ణ నమ్మకం గల విశ్వాసంలో అతని ప్రేమను మరియు అతని జ్ఞానమును గుర్తించినవారమై మరియు అతడు మనకు సహాయం చేయగల సమర్థుడని అతని వైపు చూడవలెను. ఆయనను ప్రేమించు వారికందరికి మేలు జరుగుటకై సమస్తము సమకూర్చి జరిగించుటకు అతను ఆశ కలిగియున్నాడని గ్రహించవలెను. ఆట్టి అవసరమైన సమయములలో దేవుని సహాయము కొరకు అడిగినచో తప్పక ప్రభువు ఆయన ఆలోచన ఇచ్చి సహాయము చేసి నీతిని, సత్యమును, పవిత్రత మరియు ప్రేమ పొందుటకు కావలసిన బలమునిచ్చును, ఆవిధంగా మనము గంట గంటకి, దిన దినానికి విజయము పొందినవారమై చివరికి విజయవంతులమగుదుము. **(హెబ్రీ. 2:13-18) R2249:5**

## <u>ఏప్రిల్ - 22</u>

**"నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటనుగూర్చియు విమర్శదినమున లెక్కచెప్పవలసియుండును." (మత్తయి 12:36)**

ప్రతి క్రైస్తవునికి విధిగా వున్నటువంటిది, ప్రతిదినము మన మార్గములను

పరిశీలించుకొనుటలో ప్రభువును ఘనహీనపరచునటువంటి మాటలను ఏదైనా ఒక విషయములో మనం కనుగొనిన యెడల, మనం గుర్తించు కోవల్సినదేమనగా మన న్యాయవాధి యొక్క నామములో కృపాసనము నొద్దకు చేరవలెను. మన యొక్క తప్పిదములను, గుర్తించి అతని నామమును ఘనపరచుట యందు విఫలం అయినందుకు గల మన అధిక సంతాపమునకు మన పరలోకపు తండ్రికి విన్నపించుకొనవలెను. పరిశుద్ధ నడక ప్రవర్తన ద్వారా, సంభాషణ మరియు దీన మనస్సుతో మన పాపములకు తగిన శిక్ష మనపై మోపకుండునట్లు బ్రతిమాలుకొనుట ద్వారా ఇది జరుగును కానీ, క్రీస్తు ద్వారా మనలను శుద్ధీకరించుటకు అతని కృప గల అనుగ్రహం ద్వారా అవన్నియు తుడిచివేయబడెను. అతని అమూల్యమైన రక్తము ద్వారా దీనమనస్సుతో అడుగుటయే మన పూర్తి నిరీక్షణ మరియు నమ్మకమైయున్నది, కావున మన ప్రతి వ్యర్ధ మాటల లెక్కింపు లేకుండా చూచుకొనవలెను. మన పశ్చాత్తాపపు మాటలు ద్వారా క్రీస్తు యొక్క యోగ్యత ద్వారా సమకూర్చబడి అనువర్తింపబడెను అను విశ్వాసం ద్వారా మనము కూడా నిర్దోషులగుదుము. **(యాకోబు 2:5-8; కీర్తనలు 19:12-14) R1938:3**

## <u>ఏప్రిల్ - 23</u>

**"మంచి నేల నుండు వారెవరనగా యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంభించి ఓపికతో ఫలించువారు." (లూకా 8:15)**

బలియర్పణ చేయు ప్రతి ఒక్కరూ తప్పక సాత్వీకముగాను, దీనమనస్సుతోనూ, భోధింపతగినవారుగా వుండడం అవసరం లేకుంటే అతి త్వరలో మార్గమునుంచి తొలగిపోవుదురు. అతడు ఓర్పుతో కూడా కృపలను అభివృద్ధి చేసుకొనుటకు నేర్చుకోవాలి. ఎందుకనగా అది మనలను మనం ఉపేక్షించుకొనుటకు ఓర్పు ప్రత్యేకముగా అవసరమైయున్నది మరియు దేవుని యొక్క కార్యఫలితాలలో లేక అతని ప్రజలలో కొంత మందికి హానిచేయకుండా విడిచి పెట్టుటకు సరియైన కారణం లేనిచోట, అన్యాయం మనకు కొన్ని సార్లు అప్పగించునప్పుడు ఓర్పు అవసరమై యున్నది. ఇది సహోదరుల దయాళుత్వమును సాగు చేయుటకు కూడా తోడ్పడును మరియు వాక్యమందును,

మన హృదయములో మరియు జీవితంలో దేవుని యొక్క పూర్తి చిత్తమును అభివృద్ధిపరచుకొనుటయందును తోడ్పడును అవి, ప్రేమ, అధిక మొత్తంలో మరియు అధిక కొలతను తప్పక చేరుకోవలసినదై యున్నది దానికన్నా ముందు మన భూలోకపు పనియైన బలియర్పణను చేసి ముగించవలెను. **(యాకోబు 5:7–9, హెబ్రీ. 10:35–39). R3267:1**

## <u>ఏప్రిల్ - 24</u>

**"తన పొరుగువానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను." (రోమా. 15:2)**

రాజరీక యాజకుల ప్రతియొక్క సభ్యునికి పాఠము ఏమనగా వారి పని యందు, ఉద్యోగము నందు ఒక ప్రత్యేకమైన కార్యము కోసం ఏర్పాటైన బృందముగా నుండుట, ప్రస్తుత కాల పిలుపు కూడా బలియర్పించుటకే. రాజరీక యాజకుల ద్వారా తరచూ తెలుసుకోలేని సేవ యొక్క మరి యొక విధానము ఏమనగా మన సొంత మార్గాలను లేక ఆలోచనలను విడిచిపెట్టే అవకాశము శాంతి పొందుకొనుటయందు గల ఆసక్తి ఇతరుల యొక్క ప్రాముఖ్యతల, ఆలోచనలకు బదులుగా మన సొంత విధానాలకు లేక అవకాశములకు ప్రాధాన్యతను కల్గియుండడం. ఇది కేవలం వ్యక్తిగత అవకాశమైన ఒక సంగతియై యున్నది, మరియొకరి వలె ఒకే మార్గము అను సంగతిని కల్గియుండుటకు మనస్సు కల్గి యుండవలెను అను ప్రభువుని చిత్తంపై మనం ఎక్కడ నమ్మకం కల్గియున్నాం, అట్టి శిక్షణ ద్వారా కొంత మేలు పొందుకోగలం అని మనం చూచినట్లయితే మనం కూడా ఇతరుల యొక్క కోరికానుసారంగా మన అవకాశములను శాంతి బలియర్పణకు ఆసక్తి కల్గియుండవలెను. **(1 కొరింథి. 10:31–33; మత్తయి. 5:9) R3265:3 , 3266:5**

## <u>ఏప్రిల్ - 25</u>

**"విశ్వాసంలేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా." (హెబ్రీ. 11:6)**

యేసు చెప్పిన ప్రకారముగా " మీ నమ్మిక చొప్పున మీకు కలుగును గాక " అను ఆయన మటలు ఆయన శిష్యులైన వారందరితో మొదటనుండి చివరివరకు వారి యొక్క క్రైస్తవ నడత మరియు అనుభవములతో ప్రభువు యొక్క పని చేయు తీరు ఇదియని కనబడుచున్నది ఆయన మనలను గమనించలేదని తోచినపుడు మన ఆత్మీయ మరియు లౌకిక వ్యవహారములోని మన విషయములు క్షేమముగా ఉన్నదని తోచునప్పుడు విశ్వాసముగా ఉండవలెను ధుష్టుల చలామని మరియు సైన్యములన్ని ఆయనకు విరుద్ధముగా ఉన్నదని తోచినపుడు విశ్వాసముకూడా అంతే శక్తిగలదిగా నుండును.

**"లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" (1 యోహాను. 5:4)** ఆ విశ్వాసము అన్ని పరిస్థితులలోను ఆయన మంచితనము విశ్వాసమును సంపూర్ణ నమ్మకముతో ప్రభువును ఆకాంక్షించును. మరియు ఆయన వాగ్ధానము ప్రకారము మనము ఆయన ప్రజలము గనుక, చివరకు మన మంచికొరకు అన్ని విషయములు సమేతముగా పని చేయును. **(1 తీమోతి. 4:10) R2627:4**

## <u>ఏప్రిల్ - 26</u>

**"ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము, ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించినవాడు కూడా తన కార్యములను ముగించి విశ్రమించును." (హెబ్రీ. 4:10)**

ఏడు దినములలో ఒక దినము అడుగుటకు బదులుగా, నిజముగా, ప్రేమ యొక్క నియమము మన సమయమంతటిని క్రమబద్ధీకరించును, నియంత్రించును. వారములో ఏడుదినములు మన ప్రభువైన దేవునిని, మన పూర్ణ హృదయముతోను, పూర్ణఆత్మతోను, మరియు మన పూర్ణబలముతోను, మనం ప్రేమించవలసియున్నది వారంలో ఏడురోజులు మన పొరుగువానిని, మన వలే ప్రేమించవలెను వారంలో ఏడు దినములు మనం విశ్రాంతి కూడా తీసుకొనవలెను. ఇక్కడ విశ్రాంతి అనగా మన సొంత పనులనుండి విశ్రమించుట. ప్రభువు కార్యములను ముగించి విశ్వాసముతో విశ్రమించుట. దేవుని ప్రేయందు విశ్రాంతిపొందుట దేవుని సమాధానములో విశ్రమించుట అనగా మన హృదయములో ఎడతెగక ఏలుతున్నవాటిని తెలుసుకొనుటకు సహాయం

చేయును. **(కీర్తన. 119:97-104) R3039:1**

## ఏప్రిల్ - 27

**"క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి." (ఫిలిప్పీ. 2:5)**

నిజముగా యేసుక్రీస్తు కలిగియున్న మనస్సు పొందుటకు న్యాయమైన పోరాటం అవసరమైనది. అట్టి మనస్సు "గొప్పదైవిక ప్రణాళికను" తెలుపబడిన దేవుని చిత్త ప్రకారముగా దానిని అదే వినయముతోను, విశ్వాసముతో సమర్పించుకొనును. అది ఆయన చిత్తము నెరవేర్చుటకు అవసరమైన శక్తి అంతటిని సమర్పించును. ఎందుకనగా, ఆయన దృష్టిలో ఉన్నదంతయును సంబంధించిన జ్ఞానమును గూర్చి గ్రహింపు కలిగియున్నందుకు.

క్రీస్తు యేసునకు కలిగియున్న అదే మనసుతో నిండియున్నట్లైతే ఆయన వలే మనము కూడా ఈ చిక్కుల పెట్టు భూసంబంధమైన వ్యవహారములనుండి సాద్యమైనంతవరకు స్వేచ్ఛగావుండుటకు కోరుదుము. దేవుని సేవకు సాద్యమైనంత స్వేచ్ఛగా మన సమయమును వినియోగించెదము. అటుతరువాత మన శక్తినంతటిని సామర్థ్యమునంతటిని, ప్రయాసమంతటిని ఆయన సేవకొరకు సమర్పణ చేయగలము. **(1 పేతురు. 2:20-23; లూకా. 22:24-29) R3070:5**

## ఏప్రిల్ - 28

**"అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షనును, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది." (రోమా. 5:3-5)**

మనకు ఓర్పు అవసరమైయున్నది. ఆ ఓర్పును పరీక్షల ద్వారా పొందగలము. మనకు విశ్వాసము అవసరమైయున్నది, ఆ విశ్వాసము, మన అవసరమైన కార్యముల మూలముగా అభివృద్ధి పొందును మన భవిష్యత్ కార్యముల నిమిత్తము అనుభవములు అవసరమైయున్నది. మనకు

సంబంధించిన, పరీక్షలు వ్యతిరేకతలు, బలహీనతయొక్క భావములు మనపై అనుమతించబడినపుడు బవిష్యత్ కార్యములు నిమిత్తము అవసరమైన అనుభవములు పొందగలము. మనము సింహాసనము వద్దకు చేరినప్పుడు మనము ఎవరి సేవకులమో మరియు ఎవరికి ప్రతినిధులమో గ్రహింతుము. అప్పుడు మనకొరకు ప్రస్తుత అనుభవము వచ్చు పాఠములు, చెడుద్వారాగాక, మంచి ద్వారా దుష్టత్వమును తట్టుకొనగలము, ఎదిరించగలము. **(ఫిలిప్పీ. 1:20; 1 పేతురు 3:14-17; యాకోబు 1:3-12 ) R3228:6**

## <u>ఏప్రిల్ - 29</u>

**"అతడు నాకు మొరపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడై యుండెదను అతని విడిపించి అతని గొప్పచేసెదను." (కీర్తన. 91:15)**

ఎందుకనగా మన జీవితము ధుఃఖములనుండి, చేదును ఏ రీతిగా తీసి వేయవలెనో ఆయనకు తెలియును" ఆయన అనుభవముల ద్వారా దానిని చేసి చూపును లౌకిక విషయముల యొక్క మాయ, ఆత్మకు కావలసిన వాటిలో తృప్తిపరచుటలో అసమర్థతత లేదా గాయపరచబడిన ఆత్మ ఓదార్పు అను అనుభవముల ద్వారా ఆయన చేసి చూపును. మన అనుభవములను రెచ్చగొట్టినప్పటికి అవి త్వరగా ముగిసిపోవును, తలంపువచ్చును మనము అలాగ చేయ అనుమతించినప్పుడు నీతి యొక్క సమాధాన ఫలములను మాత్రమే అది తయారుచేయును. అది బలమైన మరియు అత్యున్నతమైన స్వభావమును మనలో పెంపొందించిన స్వీయ నియంత్రణ, వివేకముగల ఆలోచనలు, ఓర్పుతో బాధలను సహించుట ప్రేమపూర్వకమైన విశ్వాసపాత్రతో, మరియు దేవుని యందు నమ్మిక విశ్వాసము ద్వారా క్రమశిక్షణ కలుగును. **(1 పేతురు. 3:9-12) R1937:5**

## <u>ఏప్రిల్ - 30</u>

**"అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తైన ప్రజలునైయున్నారు." (1 పేతురు. 2:9)**

మనము వెలుగులోనికి పిలువబడుటకు గల ముఖ్య ఉద్దేశము మన దీపములు వెలుగుచుండవలెను. మన దీపములు వెలుగుచు, ప్రకాశింపకున్నచో ఆ కాంతిలో ఉండుటకు మనము అయోగ్యులము. మరియు ఆ గొప్ప నిధి మననుండి తీసివేయబడును మరియు మనము చీకటిలో విడువబడుదము. నిజముగా మనము యీ వెలుగును పొందుకున్న యెడల, మరియు మనము సంపూర్ణముగా దేవునికి సమర్పించుకున్నచో మనలను, మనమే, ఒక ప్రశ్న వేసుకొనవలెను నన్ను చీకటిలో నుండి వెలుగులోనికి పిలిచినవాడు నా నిత్తము స్తుతింపబడులాగునా నేను ఏమి చేయుచున్నాను నేను ఈ సంతోషవర్తమానము పట్టుకొని దగ్గరలోను, దూరములోను, గల నా పొరుగువారియొద్దకు వెళ్లుచున్నానా?

నేను ఇలా నా గురించి రూఢిగా చెప్పగలనా:–

"సకలము యేసుకొరకే, సకలము యేసుకొరకై నా జీవితంలోని విమోచనా శక్తులన్ని నా తలంపులన్ని, నా మాటలన్ని, నా క్రియలన్ని, నా గంటలన్ని, నా దినములన్ని." **(మత్తయి 5:16; అపోస్త. 26:18) R3199:6**

## మే - 1

**"మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకు వచ్చెను". (మత్తయి 20:28)**

సమర్పణ దేవునికి అయినచో, అప్పుడు నూతన సృష్టిగా మన తరపున మన న్యాయమైన హక్కులు మరియు స్వప్రయోజనముల ప్రతియాగము, భర్త లేక బిడ్డలు, తండ్రి లేక తల్లి, పొరుగువారు లేక స్నేహితులు, క్రీస్తునందు సహోదరుల తరపున చాలా ఎక్కువగా ఆయనకు చేయబడినట్టుగా దేవునికి చెందినదని ఎంచబడును. అట్లుండగ నిజమైన అవే పరిచర్యలు ఏ ఇతర స్థానమునుండి చేయబడినట్లైతే, అనగా దోషముగల ఒకనిచేత, దేవునికి సమర్పించబడక, దేవునికి యాగముగా కాకుండ మనుష్యులకు మాత్రమే చేసినచో, ఇట్టి కార్యములు యాజకులముగా, మన యాగములుగా మనకు లెక్కకు రావు. **(యోహాను 13:13-17) R3266:4**

## మే - 2

**"క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింస పొందుదురు". (2 తిమోతి 3:12)**

మనము ఎదురుచూచుచున్న ప్రతికూలము మరణములో మన గమనము పూర్తి చేయునంతవరకు నిస్సందేహముగా కొనసాగును. ఈ ప్రతికూలమునకు ఓర్పుగా లొంగిపోవుట, ప్రస్తుత జీవితము యొక్క సుఖములు మరియు స్నేహము కొరకు మన స్వంత సహజమైన మేళ్ళను వదులుకొనుటయే. కష్టము ఎటువంటి రూపములో రాగలదైనను, సత్యము కొరకు మంచి సైనికులవలె కష్టము సహించుట, ప్రభువు చిత్తము నెరవేర్చు మన ప్రయత్నములో మరియు ముందుకు సాగుచున్న ఆయన రాజ్యము యొక్క ప్రయోజనములు కొరకు కూడా ప్రస్తుత జీవితము యొక్క సుఖములను వదలుకొనుటయే. ప్రభువు సేవలో నిజముగా ఉండుటకు మొదట దేవుని ప్రణాళికను నిరంతరము జాగ్రత్తగా అభ్యసించుచూ, రెండవదిగా ఆ ప్రణాళిక యొక్క జీవమును గ్రహించుచూ, దారి చూపుచూ, మూడవదిగా ప్రణాళిక నెరవేర్చుట కొరకు ఉత్సాహముగల పట్టుదల కలుపుకొని ఉండును. ప్రణాళిక ఎంత వెల లేక ఎంత సమర్పణ కోరుకొనినను దాని

పరిచర్యలో సామర్థ్యము కొలది ఉత్సాహ కార్యము కలుపుకొని ఉండును. **(1 పేతురు 1:5-7బీ 2:19-21) %= 3199:2**

## <u>మే - 3</u>

**"వయస్సు వచ్చినవారు అభ్యాసముచేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు గనుక బలమైన ఆహారము వారికే తగును". (హెబ్రీ 5:14)**

ఎవరికైతే నిజమైన యదార్థమైన విశ్వాసము దేవునిలో కలిగి వుంటుందో అట్టివారు హృదయపూర్వకముగా ఆయన వాక్యమును అంగీకరింతురు. మరియు దీనితో మొదటి సిద్ధాంతము యొక్క సూత్రములు, చాలా కాలము క్రిందట ఏర్పాటు చేయబడెను. బంగారముతోను, వెండితోను, విలువైన రాళ్ళతోను, ఇంతకుముందే అద్భుతముగా నిలువబెట్టబడెను. మరియు దానికి సంబంధించిన ఏది నిదానముగా వృద్ధి పొందుచున్నది అట్టివారు సమర్థులు. ఎప్పుడు వారు యదార్థముగాను, సత్యముగాను దేవుని యెడల వున్నప్పుడు వారు సత్యమునకు తప్పునకు మధ్యలోనికి జారిపోరు. మనము ఏమి విశ్వసించుచున్నాము, ఎందుకు విశ్వసించుచున్నామో తప్పక తెలిసికొనవలెను. మరియు అప్పుడు దానిని ప్రకటించుటలో ధైర్యముగాను, లోకములో రాజీపడనివారముగ నుండవలెను. "ఒకవేళ బూరమ్రోత సరిగా లేనిచో, యుద్ధమునకు ఎవరు సిద్ధపడగలరు?" **(హెబ్రీ. 5:12-13) R3200:5**

## <u>మే - 4</u>

**"మనుష్యులు లక్ష్యపెట్టు వాటిని యెహోవా లక్ష్యపెట్టడు, మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు, గాని యెహోవా హృదయములను లక్ష్యపెట్టును". (1 సమూయేలు 16:7)**

దేవుడు మనలను మన హృదయ స్థితిని (బుద్ధిని) బట్టి ఎంచునను సంగతి మరచినట్లైతే, ఆయన మనలను శరీరమును బట్టి అంచనావేయునని మరియు మనలను శరీరానుసారముగా అంచనా వేసికొనడం మొదలుపెట్టిన యెడల,

దానికి తగినట్లుగా చీకటి, కలవరము మరియు నిరుత్సాహములోనికి ఖచ్చితముగా వెళ్ళిపోవుదుము. మరొకప్రక్క ఇది మనము మరువకూడదు. ఏమనగా మన ఆత్మ లేక ఇష్టము నీతి గలిగియున్నది గనుక, దేవునితో పొందికలో ఉన్నది కనుక, జీవముగలదిగా లెక్కించబడుచున్నది. కాబట్టి, మన ఇష్టము విషయములోగాని, మన జీవిత నడవడిని ఏలు ఉద్దేశము విషయములోగాని అలక్ష్యముగా ఉండకూడదు. కాని ఎటువంటి విధమైన అశ్రద్ధయైనను ఆత్మీయ జీవితములో తగిన నష్టము కలుగజేయునని గుర్తుంచుకొనవలెను. (సరియైన చిత్తము కలిగియుండడం) ఎప్పుడును మనకు సాధ్యమే. మరియు క్రీస్తులో, దేవునికి ఖచ్చితముగా నమ్మకమైన (చిత్తము) స్థితి కన్నా తక్కువైనదేది అంగీకృతము కాదు. **(1దిన. 28:9; కీర్తన 7:8-11) R3203:2**

## <u>మే - 5</u>

**"మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల చావవలసినవారై యుందురు, గాని ఆత్మచేత శరీర క్రియలను చంపినయెడల జీవించెదరు". (రోమా. 8:13)**

ప్రభువుతో సంబంధము షరతుల మీద కొనసాగించవచ్చును. మొదటి పునరుత్థానము అను మహిమలో మనము పాలి భాగస్థులము కావాలనే నిరీక్షణ కలదు. ఆవిధముగా శరీరమునకు సంబంధించిన అవమాన క్రియలను, శారీరక క్రియలను అడ్డగించుచు, వాటిని మరణింపచేసి వాటిని సిలువవేసిన తరువాత దేవుని కొరకు సేవ చేయవలెను. ఆ రీతిగా పోరాటము అనుదానిని గూర్చి అపొస్తలుడు మరొకచోట "పోరాటము" అని చెప్పుచున్నాడు. ఆయన పోరాటము అని చెప్పినప్పుడు, ఆయన ఇంకా ఈలాగు చెప్పుచున్నాడు. శరీరము, ఆత్మకు విరోధముగా పోరాడును. అలాగే ఆత్మ శరీరమునకు విరోధముగా పోరాడును. ఎందుకనగా అవి రెండును, ఒకదానికొకటి విరోధులు జీవితాంతము విరోధులుగా ఉందురు. మరియు ఆత్మ, దాని శక్తికొలదీ బలహీనతలతో పోరాడినచో, విమోచకుని యోగ్యత ద్వారా, విజయము పూర్తియైనది ప్రభువు లెక్కించును. **(గలతీ. 5:19-26) R3203:5**

## మే - 6

**"దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు". (రోమా. 8:14)**

మన నిజమైన పరిస్థితి ఏమో తెలిసికొనుటకు పై వాక్యము ఆధారమైయున్నది. ఇది వంశమునకు ప్రారంభములోనేగాక, దాని అంతము వరకు తెలిసికొనుటకు అవకాశమున్నది. ఉదాహరణకు దేవుని ఆత్మచేత మనము నడిపింపబడుచున్నచో ఆ ఆత్మ చూపిన మార్గములోనే మనము వెంబడించు చున్నచో ఒకవేళ దానినే మనము వెదకుచున్నయెడల అప్పుడు మనము దేవుని కుమారులు అనబడుదుము. క్రీస్తు ద్వారా ఆయన వద్దకు వచ్చువారిని, ఆయన వారిని తనవారినిగా చేసికొని, వారిని అంగీకరించును. మరియు ఎవరైతే పెండ్లి వస్త్రము యొక్క యోగ్యత యందు విశ్వాసము కలిగియుందురో మరియు ఎవరైతే ఇట్టి హృదయస్థితిలో ముందుకు కొనసాగుదురో వారు క్రీస్తు ద్వారా, దేవుడు అంగీకరించును. **(1 యోహాను 3:1-3; యోహాను 1:11-12) R3203:6**

## మే - 7

**"నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ". (1 కొరింథి. 9:16)**

మనము కలిగియున్న ఉత్తమమైన సువార్తను ఇతరులకు చెప్పుటలో శ్రద్ధ కలిగియుండవలెను. జీవితములో సంభవించే అనేక పరీక్షలలో మూల్గుచున్న సృష్టియెడల దయ కలిగి ప్రభువు యొక్క వాగ్ధానముల వైపు చూపునట్లు, మనలను నడుపవలెను. ఇవి రాబోవు రాజ్యమును గూర్చి మరియు అప్పుడు భూమిపైనున్న అన్ని కుటుంబములకు వచ్చు ఆశీర్వాదములను గూర్చి తెలియచేయును. అవకాశమున్నప్పటికి, ఆ రీతిగా, ప్రతి దినము, ఎవరు ప్రకటింపరో, వారికి రాజ్యమును గూర్చిన జ్ఞానము లేదని రుజువగుచున్నది. లేదా దేవుడు బయలుపరచిన విషయముపై విశ్వాసము లేదని తెలియును లేదా స్వార్థము వలన అని రుజువగుచున్నది. అట్టివారిని ప్రభువు అంగీకరింపడు. అట్లే మొండిగా కడకు ప్రభువు ఆ రాజ్యములో పాలిభాగస్థులు కాకుండా త్రోసివేయును. **(గలతీ. 1:15-17, 2:2; 2 తిమోతి 4:2) R3205:1**

## మే - 8

**“నిత్యజీవము అనుగ్రహింతుననునదియే ఆయన తానే మనకు చేసిన వాగ్దానము”. (1 యోహాను 2:25)**

మన యెడల దేవుని యొక్క కృపగల వాగ్దానములను గ్రహించుటలో మనము ఏదో ఒకటి చేయవలెనని మనమందరము తప్పక తెలుసుకొనవలెను. ప్రస్తుత జీవిత కార్యములకు సబంధించి మన ఆహారము, నీరు నిశ్చయముగా ఉండునని దేవుడు వాగ్దానము చేసెను. కాని వీటిని పొందుకొనుటలో యుక్తమగు అవకాశములను మనము నిర్లక్ష్యము చేయవచ్చునను భావము కాదు. నెమ్మదిగా దేవుని రాజ్యములో పాలుపంపులు కూడా ఆయన వాగ్ధానము చేసెను. కాని మన పిలుపును, ఏర్పాటును నిశ్చయము చేసుకొనుట మన బాధ్యత. దేవుడు పరిపూర్ణ శక్తిగలవాడు మరియు ప్రతి విషయమునకు సంబంధించిన ఆయన యొక్క భాగమునకు చెందినదంతయు చేయుటకు పూర్తిగా సమ్మతించును. అన్ని తెలివిగల పద్ధతులందు దేవునితో మనము మన సహకారము ద్వారా, మన క్రియల ద్వారా మన విశ్వాసమును కనుపరచుటకు ఆయన మన ప్రయోజనమునకు మనలను పిలుచును. **(యాకోబు 2:24-26) R3205:4**

## మే - 9

**“కావున మీరు ప్రభువైన క్రీస్తు యేసును అంగీకరించిన విధముగా ఆయన యందు వేరుపారినవారై, యింటివలె కట్టబడుచు మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించుచు, ఆయన యందుండి నడుచుకొనుడి”. (కొలొస్సయులకు 2:6,7)**

విశ్వాసమందు స్థిరపడియుండుట అవసరము లేదని, ఉచితము కాదని తలంచుచు అబద్ధ బోధలను ఉపదేశించువారియందు గల సాధారణ అభిప్రాయము ఏమనగా ఆలాగు స్థిరపడియుండుట మూర్ఖమైన పట్టుదల గలిగియుండుటయే. దృఢమైన జ్ఞానముచేత లేక బైబిల్ అధికారముచేత ఎన్నడును నిరూపించబడని, పట్టు విడువక అంగీకరించుటకు ఒకడు మనస్సులో ఎక్కువ పక్షపాతము కలిగి ఉన్నట్లైతే అది మూర్ఖమైన పట్టుదలగా ఉండును. కాని స్పష్టమైన విశ్వాసములో దేవుని అధికారముతో దేవుని వాక్కును ఎవరు అంగీకరించునో

అతడు వివేకములేని పక్షపాతి కాడు. అందుచేత మరియు ఆవిధముగా మాత్రమే, ఆలాగు చేయుటయే సత్యములో స్థిరపడుట. ఒకగట్టి స్థిరమైన క్రైస్తవునకు మరియు ఒక మూర్ఖునికి తేడా ఏమనగా ఒకడు సత్యములో స్థిరపడినవాడు, రెండవవాడు అసత్యములో స్థిరపడినవాడు. **(ఎఫేసి. 3:16-19) R3215:2**

## మే - 10

**"నూనెతో నా తల అంటియున్నావు. నా గిన్నె నిండి పొర్లుచున్నది". (కీర్తనలు 23:5)**

గిన్నె నిండి పొర్లుటకు రెండు అర్థములను సూచించుచున్నది. ఒకటి సంతోషము నిచ్చు గిన్నె మరొకటి విచారమునిచ్చు గిన్నె. మరియు పై రెండు విధములుగా గిన్నె నిండి పొర్లుచున్నది. దేవుని యొక్క సంతోషమనే గిన్నెలో పాలు పొందినవాడు, ఆయన శ్రమలు అనే గిన్నెలో కూడా పాలు పొందవలెను. మనము ఆయనతో కూడా తప్పక శ్రమపడవలెను. కాని యీ కాలమునాటి శ్రమలను లెక్కించినచో, అవి రాబోవు కాలములో మనము పొందబోవు మహిమతో పోల్చుకుంటే, యీ శ్రమలు ఎన్నికకు రావు. అసలు ఆ మహిమతో యీ శ్రమలు పోల్చదగినవి కావు. కాబట్టి మనము శ్రమలలో సంతోషించగలము. కాబట్టి ఆవిధముగానే మన శ్రమలు పొర్లిపారినచో, ఎంతగా శ్రమలలో సంతోషించెదమో అంతగా మన సంతోషము పొర్లిపారును. మనము అపోస్తలుడు చెప్పినట్లు మనము కూడా చెప్పగలము. ఏమనగా సంతోషించుడి, మరల చెప్పుచున్నాను సంతోషించుడి. **(కొల. 1:24; 2 కొరింథి. 1:4-7) R3270:4**

## మే - 11

**"నిన్నుబట్టి దినమెల్ల మేము వధింపబడుచున్నాము. వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడుచున్నాము". (కీర్తన. 44:22)**

మనలో ప్రతిఒక్కరికి ఒకే ఒక్క అర్పణము ఉన్నదని గుర్తించుకొనవలెను. మనకు వచ్చు ప్రతి అవకాశమును వృద్ధిచేయు నిమిత్తము, ఆయనకు, ఆయనకు చెందిన వారికి సేవచేయు నిమిత్తము, ఈ అర్పణమును దినదినము ప్రభువునకు చెల్లించవలసియున్నది. మనము ఇది గుర్తుంచుకొనవలెను. ఏమనగా, ఈ

అర్పణము అనేకమైన చిన్న త్యాగములు కలిగియుండినప్పటికిని వాటిలో కొన్ని చెప్పడానికిగాని ఆలోచించడానికిగాని అతిచిన్నవైనప్పటికిని మనము ఆయన కుటుంబములోనికి మొట్టమొదట ప్రవేశించినప్పుడు చేసిన ఆ ఒక అర్పణమును పూర్తిచేయుటకు, ఇటువంటి చిన్న త్యాగములన్నియు అవసరమైయున్నవి. మనము మన ఇష్టములను ఇచ్చినప్పుడు, మనకున్నదంతయు ఇచ్చితిమి. మరియు జీవితములోని ఏ చిన్న కార్యములో ఎటువంటి వెనుదీయడం గాని ప్రభువును సంతోషపెట్టు దేనినైన త్యాగము చేయుటకు ఇష్టపడకపోవడం అనునది ఆయనకు మనము సమర్పించిన దానిని వెనుక ఉంచివేసుకొనుటయే. **(రోమా. 8:35-39, 12:1) R3266:6**

## <u>మే - 12</u>

**"ప్రియులారా, మనకు యీ వాగ్ధానములు ఉన్నవి గనుక దేవుని భయముతో, పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు శరీరమునకును, ఆత్మకును కలిగిన సమస్త కల్మషమునుండి మనలను పవిత్రులనుగా చేసుకొందుము." (2 కొరింథి. 7:1)**

పరిశుద్ధ యాజకులుగా నుండాలని నిరీక్షించు, ఎంతమందిలో ఈ క్రింద చూపబడిన అపవిత్రతలు కనుగొనబడుచున్నవి. అవి కోపము, మోసము, వేషధారణ, అసూయ, చెడు మాట్లాడుట. న్యాయంగా చెప్పాలంటే ప్రతి ఒక్కరిలో కొన్ని ఉండును. ఒకవేళ అన్నిలేకపోయినా కొన్నైనను మన శరీరంలో ఉండును, వానితో పోరాడవలెను. మరీ ముఖ్యముగా, యాజకులుగా ఉండుటకు ప్రారంభ దశలో మరింతగా యీ అపవిత్రలతో పోరాడవలెను. ఎంతో జాగ్రత్తగా అందరు వీనిని దూరముగా పారద్రోలుటకు వెతకవలెను. ప్రతి ఒక్కరు, తమ జీవితములోని ప్రతి క్రియను, ప్రతిమాటను, ప్రతి తలంపును ఎంతగానో పరీక్షించుకొనవలెను. కానీ, దానికితోడు, అతని మాటలలోనున్న ఉద్ధేశమును, ఆలోచనలను, క్రియలను పరిక్షించుకొని, భూసంబంధమైన అపవిత్రతలనుండి దూరమగుటకు, అధికముగా ప్రభువు మనలను అంగీకరించునట్లు, మనము అత్యధికముగా పరిశుభ్రపరచుకొనవలెను. **(2 కొరింథి. 6:14-18; యెషయా 52:11) R3267:2**

## మే - 13

**"బలులు అర్పించుటకంటే ఆజ్ఞలు గైకొనుటయు పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుట కంటే, మాట వినుటయు శ్రేష్టము." (1 సముయే. 15:22)**

మన పరలోకపు తండ్రి, మనము ఆయనమాట బహుశ్రద్ధగా వినవలెనని కోరుచున్నారు. మరియు అందువలన మనము వృద్ధిలోనికి వచ్చెదమని తలంచరాదు. లేదా ఆ సమయములు, మరియు పరిస్థితులు, ఆయనకు విధేయులుగా మార్చుట న్యాయమని తలంచరాదు. మనము, ఆయన మాట విని, ఏమగునని భయపడకయే, ఆ మాటలకు విధేయులము కావలెను. కానీ మనలను కాపాడువాడు కునుకడు, నిద్రపోడని విశ్వాసము కలిగి ఉందాము. మరియు ఆయన అనంత జ్ఞాని కనుక పొరపాటు చేయడు. మరియి మనము ఆయన మాటాలకు విధేయులమై ఉన్నచో మనమీదకు అనుకొనని రీతిగా వచ్చు ఎట్టి పరిస్థితినైననూ మన మీదకు రాకుండా చేయును. **(కీర్తన. 40:3-8) R3224:2**

## మే - 14

**"ప్రేమ కలిగి సత్యము చెప్పుచు, క్రీస్తువలే నుండుటకు, మనమన్ని విషయములలో ఎరుగుదము." (ఎఫ్ఫెస్సి. 4:15)**

కృపలో పెరగాలంటే ఏమి కావలెను? మనము కృపలో ఎదగవలెనంటే, వ్యక్తిగతము, ఆయన సన్నిహిత సబంధము కలిగి, ఆత్మతో ఆయనతో సహవాసము చేయవలెను. ప్రభువుతో సన్నిహిత సంబంధము కలిగి, పరిపూర్ణ జ్ఞానము పొందుకొని, ఆయనతో సన్నిహిత సంబంధము కలిగియుండవలెనంటే, కృపలో ఆవిధముగా ఎదిగి, జ్ఞానములో ఎదుగుదల లేనిచో అసాధ్యము. దైవిక ప్రణాళికను మనము బహుసన్నిహితముగా ఆయనతో ఉండి తెలుసుకొనవలెనని మరియు మనలను "ఆయనతో జతపనివారుగా చేయవలెనని" ఆయన చిత్తము. మరియు ఆ ప్రణాళిక నెరవేర్పుకొరకు జతపనివారుగా చేయును. కాబట్టి మనము ప్రభువును ప్రేమించి, ఆయనకు విధేయులమై మరియు ఆయన కృపలో ఎదగవలెనన్నచో, ప్రతిదినము వ్రాయబడిన ఆయన వాక్యమును అధ్యయనము చేసి, ధ్యానించవలెను. మరియు మనము ఆ విధముగా జ్ఞానములో ఎదుగగలము. **(1 పేతురు 2:1-8; 2 పేతురు 3:18) R3215:3**

## మే - 15

**"అంజూరపు చెట్లు పూయకుండినను, ద్రాక్ష చెట్లు ఫలింపకపోయినను, ఒలీవ చెట్లు కాపు లేకయుండినను, చేనిలోని పైరు పంటకు రాకపోయినను, గొర్రెలు దొడ్డిలో లేకపోయినను, సాలలో పశువులు లేకపోయినను, నేను యెహోవాయందు ఆనందించెదను. నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను". (హబక్కూకు 3:17,18)**

చెడు క్రియలకు చెందిన సహజ ఫలములను గురించి లోకము కఠినమైన కొన్ని అనుభవములకు చెందిన పాఠములను నేర్చుకొనవచ్చునని దేవుడు కీడును అనుమతించినట్టు మనము గమనించుదుము. కాని భక్తుల విషయమై కూడా వారిని పరీక్షించు, మెరుగుపరచు మరియు నిర్మలపరచుట యందు కీడు యొక్క పరిచర్యను మనము చూచెదము. అది భక్తులను జయించువారుగా నిరూపించుచు, సిద్ధపరచును. విశ్వాసులకొరకు దేవుడు దాచియుంచిన అద్భుతమైన వాటిని వారసత్వముగా పొందుటకు కూడా సిద్ధపరచును. **(యాకోబు 5:7-11) R3168:2**

## మే - 16

**"యెహోవా నియమింపబోవు క్రొత్త పేరు నీకు పెట్టబడును. నీవు యెహోవా చేతిలో భూషణ కిరీటముగాను నీ దేవుని చేతిలో రాజకీయ మకుటముగాను ఉందువు". (యెషయా 62:2,3)**

నామమాత్రపు క్రైస్తవుల పెద్ద సమూహాము నుండి మనము ప్రత్యేకించబడిన విశేషమైన ప్రజలమని ఎన్నడు మరువరాదు. ఉన్నత నిరీక్షణలు, లక్ష్యములు మరియు ఉన్నత స్థితిని కోరుకొనుచు, దేవుని యొక్క లోతైన విషయములలో స్పష్టమైన జ్ఞానముతో అనుగ్రహించబడి, మన పూర్వపు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలువబడిన మనము ప్రత్యేకమైన ప్రజలమని ఎన్నడు మరచిపోకూడదు. ఈ లోకసంబంధమగు జీవితములో అధికముగా పాల్గొను క్రైస్తవుల నుండి మనలను ఎరుగనట్లు దాటిపోవుచూ లేక ఆటంకపరచుచూ మనతో ఐకమత్యము లేకుండా అందరిని మనము కనుగొనినచో ఎంతో ఆశ్చర్యము. **(2 దిన. 7:14-15) R3199:2**

## మే- 17

**"వారు మిమ్మును సమాజ మందిరములలో నుండి వెలివేయుదురు. మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవ చేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది." (యోహాను 16:2)**

ఇప్పటి శోధనలు ఇంతకు మునుపు కాలములో కంటే చాలా స్పష్టముగా కనిపించును. ప్రస్తుత కాలమందున్న విశ్వాసులు నిజముగా రాళ్ళతో కొట్టబడుట లేదు లేదా నిజమైన బాణములతో కొట్టబడుట లేదు లేదా నిజముగా శిరచ్ఛేదనము చేయబడుట లేదు, కాని దుష్టులు "చేదు మాటలు" అనే బాణములతో నీతిమంతులను కొట్టుదురు మరియు చాలా మంది విశ్వాసముగ ఉండుటను బట్టి నిందించబడెదరు మరియు దూషింపబడెదరు మరియు సహవాసము నుండి ఖండించబడెదరు – యేసుక్రీస్తు సాక్షులుగ ఉండుటను బట్టి శిరచ్ఛేదనము చేయబడెదరు. హతసాక్షియైన మొదటి క్రైస్తవుడైన స్తెఫనుతో అట్టివారందరు పోటీపడవలెను. వారి సాక్ష్యములు స్తెఫను వలె ప్రకాశమైన ముఖములతో ఇవ్వబడవలెను ఉన్నత దేవుని కుడి పార్శ్వముననున్న యేసును వారి తరపున న్యాయవాదిగ మరియు విమోచకునిగ వారి విశ్వాస నేత్రములతో కనుగొందురు. వారి మాటలు స్తెఫను యొక్క మాటల వలె శాంతముతో కూడినదిగా నుండవలెను. "దేవుని శక్తితోను, కృపతోను నిండుకొనినవాడై" మరియు "పరిశుద్ధాత్మ శక్తితో నిండుకొనియుండెను" అని స్తెఫనును గూర్చి వ్రాయబడిన విధముగా వారి పట్లను జరుగవలెను. **(అపో. 7:55-60, 8:1) R2109:6**

## మే - 18

**"విశ్వాసులమైన మనము ఆ విశ్రాంతిలో ప్రవేశించుచున్నాము." (హెబ్రీ. 4:3)**

ప్రభువు యందు మన విశ్వాసము ఎంత సంపూర్ణమై ఉండునో అంతగా ఆయన యందు మనకు విశ్రాంతి ఉండును. ఎవరైతే పూర్తిగా విశ్వసించుదురో, వారు పూర్తి విశ్రాంతి పొందుదురు. కాని ఎవరైతే కొద్దిగా విశ్వసించుదురో, వారు కొద్దిగానే విశ్రాంతి పొందుదురు. ఆత్మీయ ఇశ్రాయేలు యొక్క మానసిక స్థితి ఏదనగా – వారి ప్రస్తుత అనుభవములలో ఒక పరిపూర్ణమైన విశ్రాంతిని పొందుట, విశ్రాంతి దినమును పరిపూర్ణముగా ఆచరించుట, మరియు ఇంకొక

మరింత పరిపూర్ణమైన విశ్రాంతి కొరకు కనిపెట్టుట మరియు శ్రమించుట – ఇదే సంపూర్ణ స్థితి యొక్క నిజమైన విశ్రాంతియై ఉన్నది. ఈ విశ్రాంతి దేవుని ప్రజల కొరకు నిలిచియున్నది. "కాబట్టి అవిధేయత వలన వారు (అనగా మాంసిక ఇశ్రాయేలు) పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండ ఆ విశ్రాంతి (సబ్బాతు) లో ప్రవేశించుటకు శ్రమించుదము." **(హెబ్రీ. 4:9–11) R2534:5**

## మే - 19

**"కాగా బలవంతులమైన మనము మనలను మనమే సంతోషపరచుకొనక, బలహీనుల దౌర్భల్యములను భరించుటకు బద్ధులమైయున్నాము". (రోమా 15:1)**

నీతిసూత్రములను ఏ కారణముగాను విడిచిపెట్టకూడదు. దేవుని సంతోషపరచుట కొరకు, ఇతరుల కొరకు, మన స్వాతంత్ర్యమును, వ్యక్తిగత హక్కులను వదలుకొనవచ్చును. అపొస్తలుడైన పౌలు నీతి సూత్రముల కొరకు ఎంత దూరమైనను వెళ్ళుటకు సిద్ధముగానున్నాడు **(గలతి 2:5,11)**, కాని క్రీస్తు కొరకు, సంఘము కొరకు, ఆయన భూసంబంధమైన హక్కులను, ప్రత్యేకమైన ఆధిపత్యములను, స్వేచ్ఛలను త్యాగముచేయుటలో అపొస్తలుడు ప్రత్యక్ష్యముగా మన ప్రభువైన యేసుకు తరువాత వచ్చును, మరియు అపొస్తలుడు సంఘమంతటికి గొప్ప ఉదాహరణయై యున్నాడు. **(1 థెస్స. 5:14–15; గలతి. 6:1–3) R2119:2**

## మే - 20

**"సత్ క్రియలయందాసక్తిగల ప్రజలు." (తీతు 2:14)**

ఒక "విచిత్రమైన ప్రజలు" అనగా వస్త్రములు ధరించుటలో విచిత్రము కాదు, పద్ధతులలో కాదు, వారి భాషలో కాదు, తెలివి తక్కువలో కాదు, బుద్ధిహీనమైన వ్యవహారములలో కాదు మరియు నైజములలో విచిత్రమైనవారు కాదు; కాని అసాధారణమనగా లోకమునుండి, లోక ఆత్మ నుండి వేరుపరచబడియుండుట. వారు క్రీస్తు ఆత్మను కలిగియుందురు. అనగా లోకము

నుండి మరియు దాని యొక్క స్వార్థపూరితమైన ఉద్దేశములనుండి వేరుచేయబడి మరియు ప్రభువుకి పూర్తి సమర్పణ చేయు ఆత్మను కలిగియుందురు. దేవుని వాక్యము ఒక్కటే న్యాయమని గుర్తించి దానిని అనుసరించుటలో ప్రత్యేకతకలవారై యుందురు. దైవప్రకటనతో పోరాడెడు లోకానుసారమైన జ్ఞానమును నిరాకరించుటలో ప్రత్యేకత కలిగియుందురు. వారు లోకములో ఉందురు, కాని లోకానుసారముగ జీవించకుండుటలో ప్రత్యేకత కలిగియుందురు. వారు నిశ్చయింపబడిన విశ్వాసము కలిగియుండి మరియు దాని విశ్వాసమునకు అనుగుణ్యముగ మరియు ఉత్సాహముతో ప్రవర్తింతురు. వారు స్వీయ-త్యాగము చేయుచు మరియు వారి రాజు యొక్క చిత్తమునే కాని వేరే చిత్తమును ఎరుగకయుండుటలో ప్రత్యేకత కలిగియుందురు. వారు సత్యమును ఎరుగుటలో ప్రత్యేకత కలిగియుందురు మరియు వారి నిరీక్షణకు కారణమీయగలుగుచుండగ ఇతరులు ఊరకే ఆలోచించుచు ఆశ్చర్యపోవుదురు మరియు సందేహింతురు. **(1 పేతురు1:19-23) R2128:2**

## <u>మే - 21</u>

**"దైవజనుడు సన్నద్ధుడై, ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు, దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది." (2 తిమోతి 3:16,17)**

ఆత్మ యొక్క సమస్త కృపలు, మనమిదివరకే పొందియున్న దైవీక విషయములకు సంబంధించిన జ్ఞానములోని అన్ని వ్యవహారములు పరిశుద్ధతకు మరియు దేవునికి సమీపస్థులుగా చేయుటలో మనకు సహకరించి యుండవచ్చును అని మనమందరము గుర్తుంచుకొనుట మంచిదిగా ఉండును గనుక గుర్తుంచుకొనవలెను, అది మనకు పాత నిబంధన ద్వారా మరియు మన ప్రభువు మాటల ద్వారా మరియు ఆయన యొక్క ప్రోత్సాహితులైన అపొస్తలుల ద్వారా మనకు వచ్చును: వాగ్దానము చేయబడిన రక్షణ కొరకు మనలను సిద్ధపరచగలిగిన నిజమైన జ్ఞానము కొరకు ఎప్పటికి వేరే మార్గములకు వెళ్ళనవసరము లేదు. **(2 పేతురు 1:19-21; రోమీ. 15:4) R2166:2**

## మే - 22

**"దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమును గల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మనియ్య లేదు." (2 తిమోతి 1:7)**

ప్రభువు ఆత్మ ఆయన ప్రజలకు ఇవ్వబడెను, అది పిరికితనము గల ఆత్మ కాదు, కాని దానికి వ్యతిరేకముగా ప్రేమ చేత మేల్కొల్పబడిన ఉత్సాహముగల, బలముగల, శక్తిగల ఆత్మ – దేవుని యెడల ప్రేమపూర్వకమైన భక్తిని, ఆయనను సేవించుటకు మరియు సంతోషపరచుటకు కోరికనుబీ సత్యము నందు ప్రేమగల ఆసక్తిని, దేవుని ప్రజల పట్ల ప్రేమానురాగములను, పవిత్రమైన విషయములన్నిట లోను ఆయన ప్రజలను కట్టుటకు మరియు అవకాశము దొరకినకొలదీ అందరి యెడలను మేలు చేయుటకు కోరికను కలిగించెను.

"ఇంద్రియ నిగ్రహము" గల ఆత్మ– అనగా ప్రతి విషయమును గూర్చిన ప్రభువు వాక్యముచేత బలపరచబడిన మరియు దృఢపరచబడిన బుద్ధి, గనుక మనుష్యుని వలన భయము లేకుండ సమర్పించబడిన హృదయమందు అగ్నివలె మండుచుండు ప్రేమ యొక్క శక్తిని ఉపయోగించుట కొరకు తగిన కాలములు, సమయములు మరియు పద్ధతులు నిర్ణయించుటలో వివేకము కలిగియుందము. **(అపో. 9:27–29) R2166:1**

## మే - 23

**"మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే". (యోహాను 13:14)**

క్రీస్తు యొక్క శరీరములో సభ్యులుగ ఉండువారు ఒకరి క్షేమమును గూర్చి మరొకరు అన్యోన్యమైన శ్రద్ధగల జాగురూకతను కలిగియుండవలెనని మరియు ఒకరినొకరు పరిశుద్ధముగా, పవిత్రముగా, స్వచ్ఛముగా ఉంచుకొనుటకు మరియు ప్రస్తుత దుష్ట ప్రపంచము యొక్క నలువైపుల చుట్టుకొను విషయములు, శోధనలు మరియు శ్రమలను జయించుటలో, శోధనలు కలుగుటకు మూడు మూలాధారాలైన "లోకము, మాంసము మరియు సాతాను" నుండి కలుగు శ్రమలను, శోధనలను జయించుటలో ఒకరికొకరు సహాయము చేసుకొనవలెనని

ఈ వాక్యము తెలియజేయుచున్నది. సాత్వికము, ఓర్పు, సాధుత్వము, సహోదర కనికరము, ప్రేమ అను ఆత్మ యొక్క పలు కృపలను అభివృద్ధి చేయుట ద్వారానే, మాంసము మరియు లోకము యొక్క మాలిన్యములు అంటకుండా చేసుకొనుటలో, జీవితము యొక్క పవిత్రతలను ఉంచుటలో, మరియు వారి గుణ లక్షణాలను అలంకరించుకొనుటలో ప్రత్యేకముగా మనము ఇతరులకు సహాయకరముగా ఉండగలమని నిరీక్షించుదము. **(కొలస్సి. 3:12-14) R2202:4**

## <u>మే - 24</u>

### "ప్రేమ త్వరగా కోపపడదు." (1 కొరింథి 13:5)

కోపపు ఆత్మకు, మౌనశీలతకు, ముక్కోపమునకు సహజమైన మన చెడ్డ నడత, ఆనవాలు మరియు నరముల బలహీనత కారణమైనప్పటికిని ప్రభువు యొక్క ఆత్మతో నింపబడినవారందరు వారి మాంసములోని చెడుతనమునకు దారితీయు ఈ స్వభావమును వ్యతిరేకించవలెను మరియు దీనికి విరుద్ధముగ ఒక మంచి యుద్ధము పోరాడవలెను. "ఇది నా మార్గము" అని చెప్పరాదు, ఎందుకనగా పడిపోయిన స్వభావము గల వారందరి మార్గములు చెడుగా నుండును. ఈ విషయములో పాత స్వభావమును, అలాగే సాతాను మరియు మాంసము యొక్క ఇతర క్రియలను జయించుటయే నూతన స్వభావము యొక్క పనియైయున్నది: కొందరు వారి స్నేహితులకు, విశ్వాస గృహస్థులకి దీని కంటె ఎక్కువైన ప్రేమ గల కృప యొక్క శక్తిని చూపెదరు. ఈ కృప క్రమేణా పెరుగుచు దేవుని యొక్క ప్రతి బిడ్డను మృదువైన గుణము గలవారిగ చేయును. **(1 యోహా. 4:7-12) R2204:4**

## <u>మే - 25</u>

### "కీడు వలన జయింపబడకుము." (రోమా 12:21)

మనము ఎన్నడును చెడు మాటలుగాని లేదా చెడు పద్ధతులు లేదా ప్రవర్తనను గాని అనుసరించకూడదు, లేదా ఉపయోగించకూడదు. ఆలాగు

చేసినయెడల – తాత్కాలికముగా శత్రువుతో చేరినట్లే లేదా మనము ఏ నాయకునికి చెందుదుమో, అతని సాధనములు, పద్ధతుల కంటే శత్రువు యొక్క సాధనములు మరియు పద్ధతులు మేలైనవని ఒప్పుకొనుటయే. కోపమునకు కోపముతో జవాబు ఇచ్చుట, చెడు మాటకు చెడు మాట, చేదైన మాటలకు చేదైన మాటలతో, దూషణకు దూషణతో, హింసకు హింసతో, దెబ్బకు దెబ్బతో జవాబిచ్చుట లేదా పై వాటిలో ఏదైనను కీడుతో కీడును జయించుటకు ప్రయత్నించుటయే అగును. ఇది పడిపోయిన స్వభావముకల మన విషయములో సహజమే, మనము నూతన స్వభావమును చక్కగ పెంపొందించుకొను నిమిత్తము, కీడునకు కీడు చేయుట మానుటకు ఆజ్ఞాపింపబడియున్నాము. ఈ మార్గములలో ఏదైనను అతని పద్ధతులను ఉపయోగించుటకు అపవాదిచేత తప్పుదారి పట్టించబడుట అనునది కీడు వలన జయింపబడుటయే అగును. **(రోమీ. 7:15-21; 3 యోహా.11) R2215:1**

## <u>మే - 26</u>

**"జ్ఞానము ఉప్పొంగజేయును. గాని ప్రేమ క్షేమాభివృద్ధిని కలుగజేయును". (1 కొరింధి. 8:1)**

ఇతరులకు దేవుని ప్రణాళికను బోధించాలని కోరువారందరును విచిత్రమైన శోధనలకు గురియగుదురు. ప్రభువును మరియు ఆయన ప్రజలకు గౌరవపూర్వకముగ సేవచేయవలెననినచో వారికి తగినంత అధికమైన పరిశుద్ధాత్మ యొక్క కృపలు, జ్ఞానము కావలెను. కాబట్టి, ఎవరైతే ఇతరులకు బోధకుడుగా ఉందురో, ప్రభువు యొక్క నోటిబూరగా నుందురో, అట్టివారు పరిశుద్ధాత్మయొక్క వివిధమైన సమస్త కృపలతోపాటు సాత్వికము నందు అభివృద్ధి పొందవలెనుబీ వీటితోపాటు ప్రేమతో కూడిన జ్ఞానముతో అతడు తన్నుతాను కట్టుకొనుటయేకాక, తాను బోధించువారిని కూడ పెంపొందునట్లు చేయవచ్చును. **(కొలస్సీ. 3:12-17) R2219:6**

## <u>మే - 27</u>

**“వినయమైన మనసు గలవారై, యొకనినొకొడు తనకంటె యోగ్యుడని యెంచుకొనవలెను.” (ఫిలిప్పి 2:3)**

అందరు వినయము యొక్క కృపను అభివృద్ధి చేసుకొనవలెనని అపొస్తలుడైన పౌలు ప్రోత్సహిస్తున్నాడు. ప్రతి వ్యవహారములోను “పోట్లాడుట లేదా వ్యర్థమైన మహిమ ద్వారా ఏమియు చేయబడదు” అని ప్రతి ఒక్కరు జాగ్రత్తపడవలెను. శ్రేష్ఠత్వము కొరకు స్వయం స్తుతి మరియు గట్టి ప్రయత్నములు చేయుట ప్రభువు ఆత్మకు మరియు సంఘము యొక్క ఆశీర్వాదమునకు గొప్ప శత్రువులు గనుక అట్టివాటిని దూరముగా పారద్రోలవలెను. దానికి వ్యతిరేకముగా ప్రతి ఒక్కరు తన్నుతాను తగ్గించుకొను స్వభావము కలిగియుండవలెను, దానితో తోటి సభ్యులలోని మంచి గుణములను చూడగలరు మరియు ఆ గుణములలో కనీసము కొన్ని తనకున్న వాటి కంటె మేలైనవని అభినందించగలరు. అన్నితలాంతులు, అన్ని సామర్థ్యాలు ఏ ఒక్క సంఘములోని ఏ ఒక్క మనిషిలోనే వుండవలెనను అవసరము లేదు, అలా ఎప్పటికి ఎదురుచూడరాదు. కాబట్టి, అప్పుడు, ప్రతిఒక్కరు తగ్గింపు స్వభావముగల వారైనచో, ఇతరులలో మంచి గుణ లక్షణములు లేదా తన కంటె మేలైన కృపలను చూడగలరు మరియు ఇట్టి గుణములను గుర్తించుటలో మరియు ఆవిధముగా వారు కలిగియున్నవాటిని గౌరవించుటలో సంతోషపడవలెను. **(ఎఫె. 4:1-6; రోమీ. 12:9-18) R2228:1**

## <u>మే - 28</u>

**“గనుక ఈ దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని యెరిగియుండియు, ఎల్లప్పుడును ధైర్యము గలవారమై యున్నాము”. (2 కొరింథి 5:7)**

మనము దేవునికి దగ్గరగా నివసించుచున్న యెడల, “దేవునితో నడుచుచున్న యెడల”, ప్రస్తుత స్థితితో, పొందియున్నదానితో సంపూర్ణముగా తృప్తి పొందుతున్నట్లు భావించలేము, కాని మనము మరింత మేలైన విశ్రాంతి, మరింత మేలైన ఇంటి కొరకు వెదుకుచున్న యాత్రికులవలెను, పరదేశులవలె భావించుదము, “దేవుడు ఆయనను ప్రేమించు వారికొరకు దాచిపెట్టి యుంచినదాని” కొరకు వెదుకుచున్నవారివలె భావించుదుము. కాని ఈ

విషయము అపోస్తలుడు వివరించునట్లుగ వెలిచూపు వలన కాక, విశ్వాసముతో నడుచుకొనువారి పట్ల నిజమైయున్నది. “కాని మనము నమ్మకము కలిగియున్నాము (దేవుని యందు పూర్తి విశ్వాసము కలిగి, విశ్వాసముతో నడుచుటకు సంతోషించుచున్నాము), మరియు ఇంటి నుండి కొంతవరకు దూరముగా వుండుటకు సంతోషించుచున్నాము (భూమి మీద ఇల్లులేనివారు, యాత్రికులు మరియు పరదేశులు), మరియు మన సహవాసము యొక్క ఆత్మలో ప్రభువుతో ఇంటి యొద్ద ఉండుటకు సంతోషించుచున్నాము. **(2 కొరి. 5:1-6) R2231:4**

## <u>మే - 29</u>

**“శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను. నా శాంతినే మీకనుగ్రహించు చున్నాను, మీ హృదయములను కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి”. (యోహాను 14:27)**

మనము ఎంత ఎక్కువగా లోకమును, మాంసమును, సాతానును జయించుదుమో, అంత అధికముగా పరలోకమందున్న మన తండ్రి చిత్తము చేయుటకు వెదుకుదుము. మనము ఎంత ఎక్కువగా మన ప్రియ విమోచకుని యొక్క అన్యోన్య సంబంధము మరియు సహవాసము కొరకు వెదుకుదమో, ఎంత ఎక్కువగా ఆయన దృష్టికి రమ్యమైన విషయములను చేయ వెదకుదుమో, అంత ఎక్కువగా ఏ మనుష్యుడును మన నుండి తీసివేయజాలని ఆనందమును మరియు శాంతిని మనము పొందగలము, వాటిని శోధనలు, కష్టాలు మరియు హింసలు ఎక్కువ మధురముగ మరియు విలువైనవిగ చేయును. **(యోహాను 16:22)** “అటువలె మీరును ఇప్పుడు దుఃఖపడుచున్నారు గాని మిమ్మును మరల చూచెదను. అప్పుడు మీ హృదయము సంతోషించును, మీ సంతోషమును ఎవడును మీ యొద్ద నుండి తీసివేయడు.” **(యోహాను. 16:22; రోమీ. 5:1) R2232:5**

## <u>మే - 30</u>

**“నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై....**

**యుండుడి". (రోమా 12:12)**

ఈ వాక్యములో క్రైస్తవుని జీవితము యొక్క గొప్ప యుద్ధము నందలి ఒక ముఖ్యమైన భాగము ఉన్నది. అతడు పాత స్వభావము యొక్క సహజ వైఖరులతో తప్పక పోరాడవలెను మరియు ధైర్యముగా అతని రక్షణ యొక్క గొప్ప నాయకుని శక్తి నందు జయమును ముందుగా ఎదురుచూడవలెను. అభివృద్ధి యొక్క పొగడ్తలు మరియు మాయమైన ప్రభావములకు లొంగిపోకూడదు, ఆపదల యొక్క భారములతో సొమ్మసిల్లకూడదు. అతడు తన స్వభావమును గట్టి పరచుటకు మరియు చెడిపోజేయు, చిరచిరలాడెదువానిగ, ముక్కోపిగ, కఠినుడిగ, నిర్దయుడిగ చేయు జీవిత ప్రయత్నాలను అనుమతించరాదు. అతడు గర్వమును లేదా ఆడంబరమును లేదా తాను నీతిపరుడనను తలంపును ఎదుగుటకు మరియు ఒక గృహనిర్వాహకునిగా అతని విశ్వాసమును పరీక్షించుటకు ప్రభువు యొక్క పూర్వవివేకము అతనికి అనుగ్రహించిన లోక సంబంధమైన మంచి విషయములపై పోషించుటకు అనుమతించరాదు. **(1 పేతురు. 1:4-9) R1759:3**

## <u>మే - 31</u>

**"మాంసము తినుట గాని, ద్రాక్షారసము త్రాగుట గాని, నీ సహోదరుని కడ్డము కలుగజేయునది, మరేదియుగాని, మానివేయుట మంచిది". (రోమా 14:21)**

ఆయన సహోదరులలో ఒకని తొట్రుపడునట్లుగా చేయుట ప్రభువు యొక్క ఆజ్ఞకు మరియు ప్రేమ నియమమునకు వ్యతిరేకమైన చాలా తీవ్రమైన ఒక నేరము **(మత్తయి 18:6)**, కాని ప్రభువు దృష్టిలో ఇతరులను పడిపోవునట్లు చేయట-సహోదరులుగా వుండుట నుండి వారిని అడ్డగించుటయు నేరమె మరియు విశ్వాసగృహమువారి విషయములో చేసినను నేరమె. కావున, జ్ఞానము మన మనస్సాక్షికి సంబంధించిన అన్ని నిషేధములను మరియు మన స్వాతంత్ర్యము యొక్క అన్ని నిర్భంధములను తొలగించినప్పటికిని, ప్రేమ ముందుగ లోపలికి వచ్చినను మరియు దానిని మనము చేయకముందే స్వాతంత్ర్యమును నిర్ధారించవలెను. ప్రేమ బలమైన ఆజ్ఞను మనపై ఉంచుచున్నది,

ఇలా చెప్పుచున్నది – నీ పూర్ణ హృదయముతో నీ ప్రభువును ప్రేమింపవలెను, మరియు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను. కాబట్టి, జ్ఞానము కాదు, స్వాతంత్ర్యము కాదు, ప్రేమ చివరకు ప్రతి ప్రశ్నను నిర్ణయించవలెను. **(మత్త. 18:6; 2 తిమో. 2:14) R3145:6**

## జూన్ - 1

**"నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు, నన్ను ప్రేమించువాడు నా తండ్రి వలన ప్రేమింపబడును. నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందును." (యోహాను 14:21)**

క్రీస్తుతో ఈ సన్నిహితమైన ఐక్యమత్యము మరియు సహవాసము మనలో ప్రతివారికి ఆయన సొంత ఆత్మను అత్యధికముగా అనుగ్రహించును, కావున మనము యేసుతో ఉంటూ పొందిన జ్ఞానమును లోకము మన నుండి తీసుకొనవచ్చును, మరియు ప్రతి ఒక్కరి ప్రార్థన ఇట్లుండనియ్యుడి.

"ప్రభువైన యేసు, కనబడు భూసంబంధ ఏ వస్తువు కన్నను, మిమ్మును నాకు ఒక సజీవమైన ప్రకాశవంతమైన నిజస్వరూపముగా కనపరచుడి. విశ్వాసము యొక్క వాడియైన చూపునకు ఎక్కువ స్పష్టము కమ్ము అతి మధురమైన భూసంబంధ బంధము కన్న మీరు నాకు అతిప్రియము కమ్ము, అతిసన్నిహితముగా దగ్గరకమ్ము". **(యోహాను 8:50-51; 1 యోహాను; 5:2-4; 2 యోహాను 6) R1789:5**

## జూన్ - 2

**"నేను యేసుక్రీస్తును అనగా, సిలువ వేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరి దేనినీ మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని." (1 కొరింధి. 2:2)**

సమయమును మరియు మనస్సునంతా ఆకర్షించుకొనునట్లుగా "ఈ సువార్త" కాకుండా ప్రకటించుటకు ఇతర విషయములను అనుమతించి, సమర్పణా జీవితము జీవించువారిని గమనించినచో, అట్టివారికి ఇతరవాటిపై ఎంత ఆసక్తి వున్నను, ఇతర విషయములు అన్నింటిని విడిచిపెట్టి, మన కొరకు భవిష్యత్తు జీవితము కొరకు మరియు సువార్త సేవ కొరకు సమయమును మరియు తలాంతులను ఉపయోగించాలని, అప్పుడు సమస్త జ్ఞానము మనదైయుండును అని సలహా ఇవ్వవచ్చును. ఏదైన తప్పించుకొనదగిన కారణముగా ఎవరైనా ఈ నిజమైన మరియు ఏకైక సువార్త నుండి తప్పిపోయినట్లు మనము స్థిరముగ

గమనించినచో, వెంటనే వారు వారి మార్గములో నుండి అడ్డగించబడి "మన ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము" వైపుగ మళ్లింపబడవలెను. **(గల. 6:14) R1811:5**

## జూన్ - 3

**"ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధ చేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాష లేదు. మాటలు లేవు వాటి స్వరము వినబడదు. వాటి కొలనూలు భూమియందంతట వ్యాపించియున్నది. లోక దిగంతముల వరకు వాటి ప్రకటనలు బయలువెళ్లుచున్నవి." (కీర్తన 19:1-4)**

ఆకాశముల యొక్క దివ్యమైన ఆడంబరము రాత్రింబగళ్లు మన స్తుతి, ఆరాధనను రాబట్టుచున్నవి, మరియు మన హృదయములలో పరిశుద్ధత మరియు భక్తి గల ధ్యానమును కలుగజేయును. శబ్దములేని క్రియ, దైవీక నియమమునకు పరిపూర్ణమైన విధేయత మరియు పరలోక సేన యొక్క ఆశీర్వాదకరమైన ప్రకాశము, వాటి హితకరమైన ఉపదేశములను మనపై ముద్ర వేయనిద్దాము - కలహము మరియు అహంభావము లేకుండ పట్టుదలతో కూడిన క్రియ, అన్ని విషయములను బాగుగా చేయుచున్న ఆయన చిత్తమునకు పరిపూర్ణ విధేయత, ఆయన తప్పు చేయుటకు వీలులేనంత అనంతజ్ఞాని మరియు నిర్దయుడిగా ఉండలేనంత చాలా మంచివాడుబీ మరియు ప్రభువు యొక్క మహిమ మనలను ప్రకాశింపజేసెను, చూచు ప్రతివారికి ఆ వెలుగు మననుండి ప్రకాశించును. **(ఎఫె. 5:8; మత్త. 5:14-16) R1815:1**

## జూన్ - 4

**"నశించిపోవు సువర్ణము అగ్నపరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు, మీకు మెప్పును, మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును." (1 పేతురు 1:7)**

ప్రస్తుతము నీ విశ్వాసము పరీక్షింపబడుచున్నది. అనుగ్రహ సూర్యుడు నీపై ప్రకాశమానముగ ప్రకాశించుచున్నపుడు నీవు నెమ్మదిగ సత్యమనే జ్ఞానపు పునాది వేయుచుంటివి మరియు క్రైస్తవుని స్వభావము యొక్క పై కట్టడములను కట్టుచుంటివి. ఇప్పుడు నీవు నిరూపించుకొనుటకు కొలిమిలో నున్నావు. కాబట్టి నీ ధైర్యమునంతయు కూడగట్టుకొనుముబీ నీ సహనమును బలపరచుముబీ శ్రమ సహించుటకు నిన్ను నీవే దృఢపరచుముబీ నీవు నిరీక్షించిన దానిని గట్టిగా పట్టుకొనుము. ఇంకను నీవైయున్న వాగ్ధానములన్నియు జ్ఞాపకమునకు తెచ్చుకో. "నీకు గొప్ప బహుమానము, ప్రతిఫలమునిచ్చునీ విశ్వాసమును దూరము కానీయకుము." "మౌనముగా నుండి, నమ్మిక కలిగియుండుటయే నీ బలముగా నుండును". మరియు విశ్వాసము తన విజయమును పొందెను. **(1 కొరి. 3:11-14; యాకో. 1:2-4) R1823:4**

## జూన్ - 5

### "యెహోవా, నీ శరణు జొచ్చియున్నాను" (కీర్తన 31:1)

ఒక క్రైస్తవుని అతని శత్రువుల యెదుట తాత్కాలికముగానైనను విశ్వాసము యొక్క లంగరుపై అతని గట్టిపట్టు కోల్పోవునట్లు చేయుట కంటె గొప్పనష్టము కలిగించునది ఏదియు లేదు. అతనిని ఒక్క క్షణము ఆవిధముగా చేయుటకు అనుమతించుదము: అవసరమునుబట్టి చీకటి అతని చుట్టూ ఆవరించుట మొదలగును. అతడు అతని తండ్రి యొక్క ముఖ వెలుగును చూడలేడు, "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము". **(హెబ్రీ 11:6)**. అతడు మరలా విశ్వాసమనే లంగరు కొరకు పెనుగులాడు చుండగా, సాధారణముగా అతని మానవ లోపములపై ఆధారపడిన సందేహములు మరియు  భయములతో చీకటిశక్తులు భయంకరముగా అతని ముట్టడించును. అతడు ఎల్లప్పుడు మనసునందు ఉంచుకొనువాటిని క్రీస్తు యొక్క నీతి వస్త్రముచే కప్పబడును. మన హృదయములందు దేవుని సమాధానము యొక్క పరిపాలన కలిగి ఉండినట్లైతే, మన విశ్వాసమును మనము ఎన్నడును విడువరాదు, "సాతాను యొక్క అతిప్రాణాంతకమైన పోరాటము మన ధైర్యమును

ఓడించుట సహింపరాదు".

ఎల్లప్పుడు మన హృదయముల భాష "ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను." **(యోబు 13:15)** అనిఉండవలెను. **(కీర్త. 61:1-3; ఎఫె. 6:18-19) R1835:4**

## జూన్ - 6

**"మీ హృదయములు ఒకవేళ తిండి వలనను, మత్తు వలనను, ఐహిక విచారముల వలనను మందముగా ఉన్నందున ఆ దినము అకస్మాత్తుగా మీ మీదికి ఉరి వచ్చినట్టు రాకుండ, మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి." (లూకా 21:34)**

మనముందు ఉంచబడిన పని ఎట్టిదని గ్రహించవలెను, మరియు మత్తులము కాకుండ, జాగ్రత్తకలిగి, స్థిరగా ఉండుటకు గల అవసరతను గ్రహించవలెను. ఇది ఒక జీవితపు పని, మన మాంసములో దురాక్రమణ చేసియున్నబలమైన శత్రువుకు వ్యతిరేకముగా చేయు ఒక జీవితకాలపు పోరాటము. బయటనున్న శక్తులు నిజముగా బలమైనవై యుండును, కాని లోపలి పోరాటము చాలా భయంకరమైనదిగా ఉండును. ఒకవేళ మనము లోకాత్మతో మత్తులమైయుండినట్లైతే, తమనుతాము సంతోషపరచుకొనుటకు, సుఖమును ప్రేమించుటకు, లోకసంతోషములు, పాత స్వభావములైన అసూయ, ఓర్వలేనితనము, గర్వము, వ్యర్థ-మహిమ, తన్నుతాను డంబములు చెప్పుకొనుట, మొండితనము, నేనే గొప్ప అనుకొనుట, క్రోధము, పోట్లాటలు లేదా యిట్టివేవైనను, దీనిలో ఒక చిన్నదైనను, దాని ఇష్టానుసారమునకు మనము దారి ఇచ్చినట్లైతే కూడా, మనకు కలుగబోయే ఆపద ఎంతో గొప్పదిగా ఉండును. **(1 యోహా. 2:15-17) R1859:6**

## జూన్ - 7

**"తన నిత్య మహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, తానే మిమ్మును**

**పూర్ణులనుగా చేసి స్థిరపరచి బలపరచును." (1 పేతురు 5:10)**

క్రీస్తు యొక్క మంచి సైనికులుగ, కష్టమును సహించుట ద్వారా మాత్రమే యీ కోరదగిన స్థితిని పొందగలము. సంపూర్ణ ఆత్మనిగ్రహము మరియు చెడును ఎదిరించే సామర్థ్యము, నియమింపబడిన విశ్వాసము, ఓర్పు, మంచి గుణములు, సిద్ధపరచబడియుండుట, క్రీస్తులో పూర్తిగ నిలిచియుండుట, మరియు వాగ్ధానములనే ఆయన మాటల ద్వారా నిరీక్షణ. యజమానియొక్క సేవలో బాగా పెరిగినందున ఇది నిస్సందేహముగా అపొస్తలుని యొక్క స్వంత అనుభవమై యున్నది. కాబట్టి మన అనుభవము కూడ అట్టిదై యుండవచ్చును. ఒక్కొక్క సంవత్సరము గడచుకొలది మహిమకరమైన సంపూర్ణతకు సమీపించుట మనము చూచుచున్నాము. **(1 కొరి. 1:7,9) R1860:4**

## <u>జూన్ - 8</u>

**"పాపిని వాని తప్పు మార్గమునుండి మళ్లంచువాడు మరణము నుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొన వలెను." (యాకోబు 5:20 )**

ఇతరులు నడవకూడని మార్గములలో, ఆజ్ఞలను అతిక్రమించువారి మార్గములలో నడచుట చూచినప్పుడు, వారు బయటకు రావుటకు వారికి సహాయముచేయు నిమిత్తము వారిని వెంబడించకూడదు, కాని సరైన మార్గమును చూపుటకు, మనము ఆ మార్గములో ఉంటూనే వారికి పిలపునివ్వవలెను. కొంతమంది మనుష్యుల సిద్ధాంతములు మరయు బోధలతో తమ్ముతాము కలవరపరచుకొనుట వారిని బయటకు తీసికొని వచ్చుటకు ఆ సిద్ధాంతములవైపు మెల్లగా సాగిపోకూడదు. కాని పునాదితో చదరము లేదా సమత్వము కాని ఏ సిద్ధాంతమునైనను ధ్యానించుట మన సమర్పణ సమయమును దుర్వినియోగపరచుటయే కాక తప్పు అని తెలిసినా దానితో కాలాన్నివ్యర్థముగా గడుపుట సరికాదు మరియు అపాయకరము, ఎందుకనగా మనస్సాక్షిని మరియు నియమమును అతిక్రమించుట అంతయు ప్రమాదకరము. **(1 పేతు. 4:7-10) R1860:3**

## జూన్ - 9

**"లోకములో మీకు శ్రమ కలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాను." (యోహాను 16:33)**

ప్రభువు యొక్క విశ్వాస్యతకు భూసంబంధమైన వృద్ధి అనే బహుమానమేమి వుండదు. కాని దానికి విరుద్ధముగ శ్రమ వుండునని గ్రహించబడెను. మరణము దుఃఖముతో పరిచయమున్నవాడు, వారిని నిందించుచున్నారనగా, దేవుని నిందించుచున్నట్లే. ఆ నిందలన్నియు దేవునిమీద పడును. ఆయన భాగ్యవంతుడైనను, మనకొరకు పేదవాడాయెను. ఎంతో పేదవాడాయెనో యీరీతిగ చెప్పుచున్నాడు. "నక్కలకు బొరియలుండెను, ఆకాశ పక్షులకు గూళ్లుండెను. మనుష్య కుమారుడు తలవాల్చుకొనుటకు స్థలము లేదు." మరియు సేవకుడు యజమానికంటె గొప్పవాడు కాడు. వారు ఆయనను హింసించుచున్నారంటె, మనలను కూడ హింసించును. వారి నిందలు, ఆయనను నిందించుచున్నవనగా, అవి మన మీద కూడ పడును. క్రీస్తును వెంబడించువారికి కలుగు బహుమానము దేవునియొక్క హృదయపూర్వక ప్రేమ మరియు ఆయన అంగీకారమే. **(యోహా. 15:18-21; 14:27; 16:20-22) R4072:4**

## జూన్ - 10

**"ప్రభువా ప్రార్థన చేయుట మాకు నేర్పుమనెను." (లూకా 11:1)**

క్లుప్తముగ చెప్పాలంటే మన ప్రార్థనలు దేవునికి అంగీకారముగ నుండవలెను. మన ప్రార్థనలో దృఢమైన విశ్వాసము వ్యక్తపరచవలెను, గౌరవముతోకూడిన ప్రేమ, మరియు భక్తిశ్రద్ధలుండవలెను. దైవ ప్రణాళికయందు పూర్తి నమ్మిక మరియు ఆయన చిత్తమునకు పూర్తిగ లోబడవలెను. పసిబిడ్డవలె ఆయనమీద ఆధారపడవలెను. పాపములను హృదయపూర్వకముగా ఒప్పుకొనవలెను. లోపములను ఒప్పుకొని క్షమార్పణ కోరవలెను. దైవిక నడిపింపు కొరకు, కాపుదల కొరకు వేడుకొనవలెను. ఇవన్నీ ఎప్పుడూ మనము మాటలతో వ్యక్తపరచలేము. కాని మొత్తముమీద మనప్రార్థనలు కనీసము అట్టి దృక్పథము కలిగియుండవలెను. "ప్రార్థన మానవునియొక్క నిజమైన కోర్కె అయి

యుండవలెను. మనము నోటితో చెప్పినను చెప్పకపోయిన అట్లుండవలెను." **(ఎఫె. 6:18; ఫిలి. 4:4-7) R1865:1**

## జూన్ - 11

**"సహోదరులారా! నేనిదివరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను". (ఫిలిప్పి. 3:13)**

ఏ మానవుడైన తాను ఆత్మీయ స్థితిని తృప్తికరముగా పొందియున్నాను. అని తలంచినచో, ఆ క్షణము నుండే తాను ఆత్మీయముగా దిగజారిపోతున్నట్లుగా లెక్కించుకొనవలెను. ప్రస్తుతము మనము పొందే ఏస్థితి కూడా, క్రీస్తును నిజాయితీగా వెంబడించేవారు లెక్కించుకొని తృప్తిపడరాదు. వారు క్రీస్తుయొక్క సంపూర్ణస్థితిని వున్నదివున్నట్లుగ అనుసరించవలెను. ఇందుకు బలముగా కృషి చేయవలెను. ఎప్పుడైతే మన ఆత్మీయ నేత్రము క్రీస్తు నుండి దూరముగా తొలగిపోవునో, అప్పటినుండి ఆత్మసంతృప్తి మనలో పనిచేయుట జరుగును. మనము పూర్తిగా ఆయనతోనే సహవాసము చేసినచో మన లోపములేమిటో స్పష్టమగును. మరియు ఒకవేళ హృదయగర్వము చేత, క్రీస్తు దృష్టి మనలో నుండి తొలగిపోతే, ఆ లోపములు, ఇతరులకు మరింత స్పష్టముగ కనబడును. క్రైస్తవుడు ఇవన్నీ గ్రహించి, ఎప్పుడైతే ఎడతెగక, క్రీస్తువలె ఎదుగుచుండునో అప్పుడే నిజమైన తృప్తి కలుగును. **(1 తిమో. 4:7-8; 1 కొరి. 9:24-27) R1885:3**

## జూన్ - 12

**"అయితే ఒకటి చేయుచున్నాను." (ఫిలిప్పీయులకు 3:13)**

మనము అపొస్తలుడైన పౌలు యొక్క నిష్కపటమైన పనిని చూస్తాము. "అయితే ఒకటి చేయుచున్నాను." అతడు అనేక విషయములు చేయుటకు ప్రయత్నించలేదు. అతడు ప్రయత్నించి ఉండినట్లైతే తప్పక ఓడిపోయి ఉండెడివాడు. అతడు ఏ పని కొరకు పిలువబడెనో, ఆ ఒక్క పని కొరకే అతడు తన జీవితమును సమర్పించుకొనెను. ఆ గమ్యము కొరకే జీవితములో ఇతర లక్ష్యములను విడిచికొనిన విధానము కొంతనష్టము, లోపము, శ్రమ, చింత,

హింస ఎడతెగని నింద తెచ్చునను యధార్థ దృష్టితోకూడ అతడు ఇతర లక్ష్యములను విడిచిపెట్టును.

ఈ నిష్కపటమైన పనిలో పౌలు చాలా శోధనల నుండి ప్రస్తుత జీవితమునకు చెందిన కొన్ని మంచి విషయములు ఆనందించుటకు, ప్రక్కకు తొలగుటకు లేక భ్రమ కలిగించు వట్టిమాటలను అనుసరించుటకు అతడు ఉపశమనము పొందిన వాడయ్యెను. **(ఫిలి. 3:7-11; 2 కొరి.11:23-27) R1885:3**

## జూన్ - 13

**"నేను మేల్కొనునప్పుడు నీస్వరూపదర్శనముతో నాఆశను తీర్చుకొందును." (కీర్తన 17:15)**

ఊహలలో ఉన్న మన ఆలోచనలు ఇప్పుడు ఉన్నతమైనవిగా ఉండనియ్యుడి. కొలము యొక్క అల్పమగు సంరక్షణ నుండి అవి మేల్కొనును. భాగముగ చేయుచున్న తెరను వెనుకకు లాగి నిత్యమహిమలను చూడుము. దేవుడు మరియు క్రీస్తు గురించి ప్రస్తుత మరియు గడచినకాలపు యోగ్యులైన భక్తులయొక్క, పరలోక సంబంధమగు వారసత్వము యొక్క క్రీస్తుతో సహకారమందు భవిష్యత్కార్యమును గురించిన ఆశీర్వాదము యొక్క, దైవ ప్రణాళికకు చెందిన గొప్ప ధనము మరియు దయాళుత్వము యొక్క తలంపులు మన మనసులను నింపి మన హృదయములను ప్రేరేపించును.

ప్రస్తుత జీవితము యొక్క మన పని పూర్తియైనపుడు క్రీస్తును కలిసిన మన కూటమి గురించిన మహిమ మరియు ఆశీర్వాదముల యొక్క తలంపులు మన మనసులను నింపి మన హృదయములను ప్రేరేపించును.

ఈ ధ్యానములకు స్వకీయ ఐకమత్యము యొక్క అధికమైన సుఖము, ఆశీర్వాదములను కూడ గ్రహించుదము. ప్రార్థన ద్వారా దేవునితో సహవాసము, వాక్య పఠనము మరియు దేవుని ఆరాధనకు, స్తుతించుట కొరకు, మనము కలసి కూడుకొనుట కూడ స్వీకరించుదము. **(యోబు 19:23-27) R1885:6**

## జూన్ - 14

**“దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును” (1 పేతురు 5:5)**

అన్నిటికంటే ఎక్కువగా ప్రియుడా మన దీనత్వమును బాగుగా కాపాడుకొందాము. మన దృష్టిలో మనము చాలా తక్కువగా కనబడునపుడు మాత్రమే, దేవుడు మనకు క్షేమము కలుగునట్లుగ వాడుకొనగలదు. మరియు అయినప్పటికి ప్రతి పవిత్రతకొరకైన పరీక్షకు దేవుడు మనకు కవచము ధరింపచేయడు. కాబట్టి దేవుడు ఈ దినమున నీకు కొద్దిగ ఘనత ఇచ్చినచో ఆయన సేవలో కొంత విజయమనే ప్రోత్సాహము, దీనత్వము, సాత్వికముగ దానిని అందుకునే యోగ్యతలు అసంపూర్ణతను జ్ఞాపకమునకు తెచ్చుకొనుము. దేవుడు నీ ద్వారా పనిచేయుటకు ఇష్టపడుచున్నాడు. మరియు నీవు న్యాయముగా ఉండు సంసిద్ధముగా ఉండుము. రేపటి దీనత్వమును అందుకో. నీ క్రమశిక్షణకు నీ ప్రవర్తన సరిగ మార్పులేనిదిగ చేయుటకే నిన్నటి జయము ఈనాటి దీనత్వము క్రింద నీవు కోపపడునట్లు చేసినచో జాగ్రత్త. నీవుండవలసిన రీతిలో నీవు ఆత్మీయంగ పూర్తిగ అభివృద్ధి కాలేదు. **(1 పేతు. 5:6-10; ఎఫె. 4:1-3) R1920:5**

## జూన్ - 15

**“నేను మీతో నిత్యనింబంధన చేసెదను. దావీదునకు చూపిన శాశ్వత కృపను మీకు చూపుదును.” (యెషయా 55:3)**

నీతికొరకు ఆకలిదప్పులు కలవారందరు, దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు ఎవరి ప్రాణములైతే దేవునికొరకు తృష్ణగొనుచున్నవో, మరియు ఆయనను కనుగొని, వారిని వారు ఆయనకు సమర్పించుకొని పరిశుద్ధాత్మ అభిషేకమును పొందుకొని వారి ఆత్మతో దేవుని కుమారులని సాక్ష్యమిత్తురో, అభిషేకించబడిన కుమారులుగా, నిజాయితీ, విశ్వాస్యత, ఉత్సాహము, శక్తి, ధైర్యము, విచక్షణాజ్ఞానములను నిజమైన కుమారులను ఉండవలసిన యోగ్యమైన లక్షణములను వారిలో వారు కనుగొనగలరో - ఇటువంటి వారితో ఏర్పడిన

తరగతితోనే ప్రభువు నిత్య నిబంధన చేసెను. వారికే "దావీదునకు చూపిన శాశ్వత కృప" చెందును. **(అపో. 13:33-39) R1936:3**

## జూన్ - 16

**"ప్రస్తుతమందు సమస్త శిక్షయు, దుఃఖకరముగా కనబడునే గాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును." (హెబ్రీ. 12:11)**

ఒకడు పై వాక్యములో చేప్పబడిన క్రమశిక్షణలో ఉన్నప్పుడు వాని ఆత్మ ప్రేమపూర్వక సమర్పణకు మృదువుగా అగును, అప్పుడు అది మెల్లని స్వరముతో నన్ను బలపరిచే క్రీస్తు ద్వారా నేను అన్నింటిని చేయగలను, అన్నిటిని భరించగలని చేప్పును. బంగారములోని మస్టుపోయినప్పుడు బంగారము మరింత శ్రేష్ఠముగా అయినట్లు, పాత స్వభావములోని చేడుని క్రమేణా తిసేసినప్పుడు, ఇట్టి విలువైన ఆత్మలు ప్రేమగల ప్రభువునకు ఎల్లప్పుడు ప్రియమైనవిగా ఉండును. వారు ఆయనకు ఎంత ప్రియులగుదురంటే, ప్రతి కష్టములోను వారు ఆయన కృపలో నిలచి ఉండుటకు ఆయన వారి సమీపముగా ఉన్నడు. ఆయన సన్నిధి వారిని సంతోషపరచును. ప్రతి విచారములోని లోతైన ఛాయలు జ్ఞాపకాల యొక్క అత్యంత పవిత్రమైన విశ్రాంతి స్థలముగా ఉండును, అనగా అది వేకువచుక్క ప్రకాశమానముగా మెరిసె స్థలము. **(1 పేతు. 1:5-9) R1944:4**

## జూన్ - 17

**"అయితే ఆయన వచ్చు దినమును ఎవరు సహింపగలరు? ఆయన అగుపడగా ఎవరు ఓర్వగలరు? ఆయన కంసాలి అగ్ని వంటివాడు. చాకలివాని సబ్బు వంటివాడు. వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్లు కూర్చుని యుండును." (మలాకీ 3:2,3)**

మన స్వభావమనే విలువైన లోహములో ఆయన ప్రతిబింబము, ప్రతిబింబించుచున్న విధమును మన గొప్ప కంసాలి పరిశీలించుచున్నాడు. లేదా

సామాన్య భాషలో చెప్పాలంటే, ఏ ప్రభావము, మన క్రియలను అదుపులో పెట్టుచున్నదని, ఆయన కనిపెట్టి చూచుచుండును. అవి ప్రస్తుత మేలుల యొక్క ప్రభావమా లేదా భూసంబంధమైనదా, లేదా వ్యక్తిగత స్నేహము వల్లనా, లేదా భార్య లేక భర్త లేదా బిడ్డలు, లేదా సుఖము మీద ప్రేమ లేదా ఏవిధమైన సమాధానము వంటి భూసంబంధమైన ప్రేమలా, లేదా మరొక రీతిగ చూస్తే నగ్నసత్యము, నీతివలన మనము అదుపులో పెట్టబడుచున్నామా, ఈ సూత్రములను మనము ఆసక్తతో, బలము, ఎంత శ్రమయైనా వాటిని ఎదిరించుచున్నామా? మరణము వరకు విశ్వాసముతో పోరాడవలెను. **(1 కొరి. 10:12-13; 4:11-13) R1944:5**

## జూన్ - 18

**"నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు. నీ కుడిచేతిలో నిత్యము సుఖములు కలవు." (కీర్తన 16:11)**

మనమెక్కడ వున్నను దేవుని సన్నిధిలో వుంటే సంపూర్ణ సంతోషము కలదు. ప్రభువు యొక్క పరిచయము ఎక్కువగునట్లు, మనము ఎంతో పెంపొదించుకుందాము. ప్రార్థన ద్వారా ఆయనకు సమీపముగా వుందాము. ఆయన విలువైన మాటలను అధ్యయనము చేయుదము. ఆయన మంచితనమును గురించి ధ్యానిద్దాము. ఆయన కృప, మన వ్యక్తిగత స్వంత అనుభవములో పొందిన కృపను ధ్యానిద్దాము. మరియు క్రీస్తు యేసులో అవును, ఆమెన్ అనునట్లుగనున్న ఆయన వాగ్దానములను ధ్యానిద్దాము. "దేవుని యొద్దకు రండి, అప్పుడు ఆయన మీవద్దకు వచ్చును." **(యాకోబు 4:8)**. ఆయన సన్నిధి నీకు కనుపరచి, నీతో నివసించును. దేవుని ఉద్దేశ్యమేమనగా, ఆయన బిడ్డలందరూ, ఆయనలో నంతోషముగా వుండవలెనని వారెల్లప్పుడు ఆనందించుచుండవలెను. మరియు ఎవరైన యీ ఆశీర్వాదమును లేకుండ వున్నారంటే, ఆయన కృపలో జీవించుచున్నట్లు లెక్కకాదు. **(యాకో. 4:5-8; లేవీ. 20:7-8) R1949:5**

## జూన్ - 19

**"నీతిమంతుల కొరకు వెలుగును యథార్థ హృదయుల కొరకు ఆనందమును విత్తబడియున్నవి." (కీర్తన 97:11)**

దేవుని నిజమైన బిడ్డలు సత్యమును ప్రేమించెదరు. ఏలయనగా సత్యముతో వారికి సంబంధము ఉన్నది. వారు దానిని కనుగొనినప్పుడు, వారు దాని విలువ గుర్తించెదరు. దాని విలువ నిశ్చయించి దానిని గూర్చి ధ్యానించెదరు. సత్యము దేవునివలెనే ఉన్నదిబీ అది ఆయన యొక్క మహిమగల మంచితనముకు చెందిన స్పష్టత అని, ఆయన యొక్క ప్రేమపూర్వకమైన, దయగల, జ్ఞానము మరియు న్యాయమగు శీలము యొక్క ప్రతిరూపమని వారు చెప్పెదరు. అందువలన వారు సత్యమును మరియు దానిని అనుగ్రహించిన దేవునిని ప్రేమించెదరు. వారు దానిని వారి హృదయములలో భద్రము చేసికొని మరల, మరల వల్లె వేయుదురు.

వారు సత్యమును పరిశోధించుచూ, దాని సౌందర్యమును, అమరికను ప్రశంసించుచుండగా, అదే సౌందర్య క్రమమునకు వారి స్వంత గుణములను అనుసరింపజేయుటకు వారు చాలా ఎక్కువగా శ్రమ పడెదరు. వారు కూడ సత్యము చేత ఆశీర్వదింపబడవచ్చునని ఇతరులకు మాట ద్వారా, ప్రవర్తన ద్వారా దానిని స్తుతించుటకు ప్రయత్నించెదరు. **(కీర్త. 112:1-4; 119:97-105) R1950:1**

## జూన్ - 20

**"ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు." (1 యోహాను 2:15)**

దేవునితో సహవాసమునకు, దాని విధానములను అనుసరించుటకు దాని అభిప్రాయములతో ఏకమై లోకము ప్రవర్తింపలెను. ఇట్టి భావములో మనము దానిని ప్రేమించలేక పోవచ్చు. అయితే దానికి విరోధముగా మరియు దాని నుండి విడిగా ఉండవలెను. ఈవిధముగా మనకు చూపించబడిన మార్గము కనీసము

కొన్ని విషయములందు ఒక కష్టమైన, ఏకాంతమైన మార్గము. కాని ఆ ఒక్క మార్గమే శాంతి, సంతోషము కలిగియున్న మార్గము.

లోకము దానియొక్క దురాశతో వడిగా సాగిపోవుచున్నది. లోకము బూటకమైనది మరియు అసంతృప్తికరమైనది. తుదకు అది ఆపద, నాశనమునకు నడిపించును. కాని దేవుని మార్గమందు సంతోషించువారు ఆయనతో సహవాసము మరియు ఆశీర్వదించబడిన ఐకమత్యము కలిగి ఉందురు.

లోకము, గ్రహించలేని మూలాధారమునుండి ఆనందము వచ్చును. వారు ఉన్నత తలములో నివసించెదరు. ఎక్కువ స్వచ్ఛమైన గాలి పీల్చెదరు. లోకము ఎన్నటికి ఇవ్వలేని ఎక్కువ తియ్యని, చాలా పవిత్రమైన స్నేహమును వారు ఆనందించెదరు. **(1 యోహా. 2:16-17) R1956:4**

## <u>జూన్ - 21</u>

**"నేను సాత్వికుడను, దీనమనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తుకొని, నా యొద్ద నేర్చుకొనుడి." (మత్తయి 11:29)**

నిజముగా సాత్వికమైన మరియు దీనమైన ఆత్మయందే విశ్రాంతి రహస్యమున్నది. సాత్వికముగ నుండుట అనగా సహనమనే కృపను పెంపొందించుకొనుటయే. ప్రేమతో దేవుని చిత్తానికి లోబడునట్లు చేయును. ఆయన ప్రేమలో నిలిచియుండుట ఆయన జ్ఞానమైన నడిపింపులో వుందుము. మరియు మనలను పరిపాలించుచున్న దైవ కటాక్షమును పొందుదుము. పట్టుదలతో యీ పద్ధతిని చెడుద్వారా, మంచి నివేదికద్వారా, లేదా అనుకూలమైన లేదా అనుకూలస్థితుల ద్వారా నిలిచియుండు విశ్వాసమును పొందుట.

దేవుని ప్రియమైన బిడ్డలు, క్రీస్తు యొక్క సాత్వికమును, దీనమనస్సును అనుసరించ కోరుదము. దేవుని కటాక్షమును అంగీకరించి, ఆయన నడిపింపునకు లోబడి, ఆయన మాత్రమే ఈయగలిగిన బలముతో నింపబడి, వారి కాడినెత్తుకొని ఆయన యొద్ద నేర్చుకొనవలెను. **(కొల. 3:12-17; 1 తిమో. 6:11-12) R1962:1**

**జూన్ - 22**

**"గృహ నిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైనవాడై యుండుట అవశ్యము. ఎవని సామర్థ్యము చొప్పున వారికిచ్చి" (1 కొరింథి 4:2, మత్తయి 25:15)**

"పౌను" అందరికి ఒకటే. ఇది దైవ కృప యొక్క ఆశీర్వాదమును సూచించుచున్నది. ఇది దేవుని ప్రజలందరికి సామాన్యమైనది, న్యాయమైనది. ఇతర దానములు పరిమాణములో తేడాగ నుండును. మన స్వతసిద్ధమైన అవకాశములనుబట్టి యుండును. మరియు సాధారణముగా తండ్రియైయుండును. ఉదాహరణకు, దేవుని మాట మరియు ఆయన ఆత్మశక్తియైయున్నది. తండ్రి ద్వారా ఏర్పాటు చేయబడిన ప్రణాళిక న్యాయముగా మనకు యేసునుండి వరము. ఎందుకనగాఆయనతనవెలువైనస్వంతరక్తమునుదానికొరకుచెల్లించెను. ఆ ఒక "పౌను"ను, ప్రతి ఒక్కరు సామాన్యముగ అంగీకరింపబడిన సేవకులుగ యీాయబడి, వారి ఉత్సాహము వారి త్యాగముల ద్వారా చూపునట్లు అనుమతింపబడిరి. కాని "తలాంతులు" ప్రతిఒక్కరి యొక్క సామర్థ్యమును బట్టి పంచిపెట్టబడెను. మనము కలిగియున్న సామర్థ్యములను బట్టి దేవుని సేవ చేయుటకు అవకాశమును వినియోగించుకొనవలెను. అవి చదువునకు సంబంధించిన తలాంతులు అవ్వవచ్చు. లేదా ధనము, లేదా పలుకుబడి లేదా మంచి ఆరోగ్యము లేదా సమయము లేదా కార్యనిర్వాహక కౌశలము లేదా జ్ఞానియై యుండవచ్చు, వాటన్నిటి అవకాశములతో దేవుని సేవలో వినియోగించవచ్చును. **(1 కొరి. 12:4-11) R1972:6; R3948:6; R3869:3**

**జూన్ - 23**

**"మంచి నేలను విత్తబడినవాడు వాక్యము విని గ్రహించువాడు. అట్టివారు సఫలులై యొకడు నూరంతలుగాను, ఒకడు అరువదంతలుగాను, ఒకడు ముప్పదంతలుగాను ఫలించును." (మత్తయి 13:23)**

వివిధ రకములైన ఫలాలు అనగా ముప్పదియంతులు, అరవదంతలు మరియు నూరంతలు, లేదా పది పౌనులు మరియు ఐదు పౌనులు అడ్డంకులు మొదలగునవి జయించుటలో తేడా సూచించబడుచున్నది. దేవుని కృపను ఉపయోగించుకొనుటలో అవిశ్వాసులుగ నుండరాదు. మరికొందరు చాలా కాలము పని చేసినా, ఫలము కొద్దిగ నుండును. అదే విషయము మరికొందరిలో చాలా గొప్పగా కొనసాగించి, గొప్ప విషయములను సాధించుదురు. మరికొందరు జారిపోయి, వెనుకకు పడిపోవుట వలన, వారి దాని నుండి కోలుకొనలేక, సమయమును పోగొట్టుకొని అవకాశమును పోగొట్టుకొని తిరిగి కోలుకొనలేరు. దేవుని కృప వలన వారు క్షమింపబడి, ఉదారముగ తిరిగి చేర్చుకొన్నను కోలుకొనలేరు. మరియు ఇకమీదట బహు జాగ్రత్తతోను, ఓర్పుతోను చివరివరకు పరుగెత్తవలెను. **(కొల. 1:6,22,23) R1973:3**

## జూన్ - 24

**"మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము, క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు, ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము." (రోమా 8:17)**

దేవుని యొక్క ప్రణాళిక మనంతట మనము చదివినప్పుడు ఆయన చిత్తమేమో తెలియును. మన యజమానియైన యేసుప్రభువుతో ఏ రీతిగా తండ్రియైన దేవుడు వ్యవహరించారో ఆ దృష్టిలో మనము పరిశీలిస్తే, ఉదాహరణతో ఆయన చిత్తము బయలుపడిన అది చదివినచో, ఆయన మనలను బాధలనుండి, పరీక్షలనుండి, శ్రమల నుండి దూరముగా మనలనుంచి, చాలా విజయవంతముగా మహిమకు, మనలను పూల పాన్పుపై తేలికగ తీసికెళ్ళాలని ఆయన చిత్తము కాదు అని వెంటనే గ్రహించగలము. అయితే మనము చిన్న మంద అనగా శిరసైయున్న క్రీస్తు శరీరముగ వుండాలంటే, దానికి పూర్తిగ విరుద్ధమైన మార్గములో నడువవలెను. అదే క్రీస్తు అడుగుజాడలలో ఆయనను వెంబడించవలెను. అనగా క్రీస్తు ప్రపంచములోని అందరి పాపముల కొరకు మరణించి దేవుని తృప్తిపరచుటయే కాక చిన్న మందలో వుండుటకు

సిద్ధపడువారికి మాదిరగ జీవించెను. దేవుని యొక్క ప్రణాళిక నుండి మనము నేర్చుకొనగలిగినది. ఆయన మనకు బోధించునదేమనగా మనము మహిమకు మార్గము తెలిసికోవాలంటే, మనము మనకు కలిగిన బాధలనుండి, శ్రమలనుండి విడిపించమని ప్రార్థన చేయరాదు. **(2 కొరి. 1:3-7) R2000:2**

## జూన్ - 25

**"ప్రార్థన యందు నిలుకడగా ఉండి, కృతజ్ఞత గలవారై దానియందు మెలకువగా ఉండుడి."    (కొలస్సీ 4:2)**

వాగ్ధానములను నమ్మి సాగిపోయెడివారికి, విశ్వాసముగను, ఓర్పుగను కొనసాగించుటకు ప్రార్థన ఎంతో అవకాశము నిచ్చుచున్నది. క్షమాపణ కొరకు, దైవ ఆశీర్వాదము కొరకు, విజయము పొందుటకు ప్రయత్నములో తప్పిపోయినచో, ప్రార్థించుటకు మంచి అవకాశము. మన స్వంత బలహీనత విషయములో పొందు పాఠములు, మనమీద లోతుగ ముద్రవేయును. కాబట్టి తరువాత అదేవిధమైన పరీక్షలు వచ్చునప్పుడు, "నా కృప నీకు సహాయమనే" వాగ్దానము ప్రకారము ప్రార్థంచెదము. మన మీద మనమే జయము పొందుటకు, ప్రార్థన మంచి అవకాశము. మనము చాలా గొప్పవారమనే తలంపు, ఉప్పొంగిపోవుట అనేవి తీసివేయమని ప్రార్థించాలి. కాని దీనమనస్సుతో, సాతాను నుండి వచ్చే ఎదిరింపును ఎదిరించుటకు, మెళకువ కలిగి కనిపెట్టవలెను. సత్యము కొరకు సేవ చేయుటకు దేవుడిచ్చిన అవకాశము కొరకు గొప్ప రాజుకు వందనములు చెల్లించుచు ప్రార్థంచుటకు మంచి అవకాశము. ఆయన కొరకు శ్రమపడవలసి వచ్చినను, ఇంకను అట్టి అవకాశములు, దేవుని సేవ చేయుటకు, అనేకములు దయచేయమని, ఆ అవకాశములను తెలివితో వినియోగించునట్లు చేయమని ప్రార్థంచవలెను. **(ఎఫె. 6:10-20) R2006:1**

## జూన్ - 26

**"హోఇందువలన, పరలోకసంబంధమైన పిలుపులో పాలు పొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును**

**ప్రధానయాజకుడునైన యేసు మీద లక్ష్యముంచుడి". (హెబ్రీయులకు 3:1)**

క్రీస్తు శరీరభాగములు, లోకము యొక్క బలహీనతలు, వాటి భావములు, అనుభవములోనికి వచ్చి ఉండవలెనని, ఇది దేవుని యొక్క చిత్తమైయున్నది. ఎందుకనగా ఎప్పుడైతే వారు రాజ్యమునకు ఉన్నతి స్థితి చేర్చబడినపుడు, వారు చాలా మృధువుగా ఉండవచ్చు. జాలిగ, మరియు ఔదార్యముగ నుండవచ్చు. వారు రాజయాజకులుగ, వారు లోకమునకు తీర్పు తీర్చెదరు. మన ప్రభువును, బోధకుడునైనవాడు, పడిపోయిన జాతివారి వలె అసంపూర్ణముగ నుండక, పరిశుద్ధుడు, నిర్దోషి, పాపులలో చేరక, ప్రత్యేకముగనుండు వాడు, మనుష్యులనుండి, అస్వస్థత, బలహీనతలు, తీసివేయు అవసరత కలదు. ఎందుకనగా, ఆయన మన బలహీనతలను, తాకిన అనుభవము పొందినవాడై, మరియు ఒక విశ్వాస సహిత, ప్రధానయాజకుడైయున్నాడు. ఇది పూర్తిగ ఊహించుటకు, విరుద్ధమైనది. కాబట్టి పాదము అవసరమైయున్నది. ఎందుకనగా, ప్రధానయాజకుడు, ఆయన కార్యాలయమును సిద్ధపరచుకొనవలసియున్నది. వారు ఆయనతో శ్రమపడుటకును, మరియు ఆయనతో పరిపాలించుటకు పిలువబడిరి. **(హెబ్రీ. 4:14-16; 2:17-18) R2029:5**

## <u>జూన్ - 27</u>

**"మీతో కూడ క్రీస్తు నందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. ఆయన మనకు ముద్రవేసెను" (2 కొరింథి 1:21,22)**

మనము క్రీస్తు ఆత్మను కలిగియుండుట నూతన సృష్టియొక్క ముద్ర లేక గుర్తుగా ఉన్నది. ఈ పరిశుద్ధాత్మ ప్రత్యక్షతలు మూడు విధములుగా ఉన్నవి.

1. మొదటగా బాధ అనుభవించుచున్నప్పటికిని, ఆయన కార్యము నిమిత్తము ఆనందముతో కూడిన భక్తి దేవుని యందు అత్యంత శ్రేష్ఠమగు ప్రేమ.

2. రెండవదిగా, సహోదరుల గురించి పవిత్రమైన, ఔదార్యమైన, నిస్వార్థమైన ప్రేమ, ఎల్లప్పుడు వారికి మంచి చేయుటకు మెలకువగా ఉండి, వారి శ్రేయస్సు కొరకైన కోరిక.

3. మూడవదిగా, లోకము కొరకు కనికరముతో కూడిన ప్రేమ, అవకాశము కలుగజేయబడినప్పుడు మంచి పనులను పురికొల్పుచు, మనుష్యులందరితో ఎల్లప్పుడు ప్రశాంతముగా నివసించుటకు కోరిక మరియు ప్రయత్నము %--% స్థిరపరచును. **(రోమీ. 12:13-18) R2032:3**

## <u>జూన్ - 28</u>

**"నేను జ్ఞానిని గదా అని నీవనుకొనవద్దు. యెహోవాయందు భయ భక్తులు గలిగి చెడుతనమును విడిచిపెట్టుమా." (సామెత. 3:7)**

దేవుని బిడ్డకు స్వంత అహంకారమనెడి దానికంటె మరేదియు ప్రమాదకరమైనది లేదు. ఇది నిజమైన అభివృద్ధికి హృదయమార్పుకు అడ్డుబండ మరియు ఇతరుల ఉపయోగార్థము వుండకుండ అడ్డుపడును. మరియు ముఖ్యముగా దేవునియొక్క సేవలో ఉపయోగముగ నుండదు. అందుకే ఆయన వాక్యమీలాగున ప్రకటించుచున్నది. "దేవుడు అహంకారులను ఎదిరించి, దీనులకు కృప అనుగ్రహించును". మనమీద మనకు విశ్వాసమునకు బదులుగా, జ్ఞానము, మనమీద మనకు అపనమ్మకము కలిగించునట్లు, ఆజ్ఞాపించి, దాని బలహీనతలను, అసంపూర్ణతను గుర్తు చేయును. దానికి తగినట్లుగా దేవునియందు భయభక్తులు కలిగించును. ఆయన మీద ఆనుకొనునట్లు చేయును. అది మనలను ఆత్మీయముగా బలపరచునంతగా మరేదియు మనలను బలపరచలేదు మరియు అది పడిపోవు దుష్టస్థితి నుండి మనలను వేరుచేయును. **(రోమీ. 1:19-23) R2060:6**

## <u>జూన్ - 29</u>

**"హృదయ శుద్ధి గలవారు ధన్యులు, వారు దేవుని చూచెదరు." (మత్తయి 5:8)**

"హృదయశుద్ధి" అను తలంపుయొక్క భావము - ప్రవర్తనలో కాని మాటలోకాని, తలంపులో కాని పరిపూర్ణత చెందుట కాదు, గాని పైచెప్పబడిన వాటికి అనగా ప్రవర్తన, మాట, తలంపులకు సంబంధించిన వాటి ఉద్దేశములో

పరిపూర్ణాత చెందుట. తలంపులో, మాటలో మరియు క్రియలో పరిపూర్ణత పొందవలెనని మన కోరిక మరియు ప్రయత్నము ఉండవలెను. మన ముందుంచబడిన ప్రమాణము దైవ ప్రమాణము. దీనికి మన హృదయములు మన కోరికలు అంగీకారము తెలుపవలెను. "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు." **(మత్తయి 5:48)**. ఈ పూర్ణ సంపూర్ణత కంటె దేవుడు మరి ఏ తక్కువైన ప్రమాణము పెట్టలేదు. కాని ఆయన అడుగుజాడల యందు నడచినట్లైతే, దేవుడు క్రీస్తు ద్వారా కృప, కనికరము మరియు సమాధానము మనకు అనుగ్రహించును. ఈ హృదయశుద్ధి అనునది ఇరుకు మార్గములో నడచుటకు ఆవశ్యకమైన అభీవృద్ధి. **(యోహా. 3:2-3బీ హెబ్రీ. 12:14) R2587:5**

## జూన్ - 30

**"కోత కాలమందు గోధుమలను నాకొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను." (మత్తయి 13:30)**

సమయము చాలా తక్కువ. కోత పని ఎక్కువ. పనివారు కొందరే. మన సమయము సమర్పణ చేయబడినది. పగలుండగనె మనము పనిచేయవలెను. రాత్రి వస్తే ఏమనుష్యుడు పనిచేయలేడని తెలిసికొనవలెను. మన జీవితమును ఎంతవరకు మరణము వరకు సమర్పణ చేసికొనియున్నము. ఈ గొప్ప ప్రభువు యొక్క కోతలోని నిజమైన "గోధమలను" వెదుకమని, మనకు ఆజ్ఞాపింపబడెను. ఆ గోధములను ఆయన కొట్టులోనికి సమకూర్చవలెను. మనకు అల్పమైన విషయములకు, లోక విషయములకు మనకు సమయమెక్కడిది? లేదా లోక మర్యాదలకు సమయమెక్కడిది? యీపై విషయములకు స్వల్పమైన సమయమీయవలెను. ఇందులో ముందుకుపోవుచు, మనకీయబడిన పనిలో హృదయపూర్వకముగా మునిగి పనిచేయవలెను. అట్లు చేసినచో, మనమాయన అంగీకారమును పొందిన యెడల, మన యజమానుడైన యేసు యీలాగున అంటారు. "భళా నమ్మకమైన మంచి దాసుడ **(మత్తయి 25:23)**". **(మత్తయి. 13:38-43) R2675:2**

## జూలై - 1

**"ప్రభువున కేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించుచు వెలుగు సంబంధుల వలె నడుచుకొనుడి". (ఎఫెసీ. 5:10)**

సత్యము వలన దేవునికి మనము పరిశుద్ధుల మైనచో మన ఇష్టములు చచ్చిపోయినచో మరియు ప్రభువు యొక్క చిత్తము పూర్తిగా మనదిగ అంగీకరించినచో, అది తలంపు, మాట, క్రియలో మనము దేవుని యొక్క చిత్తమును పొందుకొని మరియు జయించు వారముగ బహుమానము పొందుదుము. అవకాశములు మనలను నిరాకరించినప్పటికి మనము బోధ చేయము. పేదలకు ఏమి ఈయము మరియు సత్యము కొరకు వీరుని వలె శ్రమపడుము. మనమందరము బాగుగా ఈ అభిప్రాయమును గమనిద్దాము. నీ పరిశుద్ధత అయినప్పటికి ఇది దేవుని చిత్తమైయున్నది మబ్బు లేదా చీకటి ఈ సత్యమును కమ్మకుండ లేదా ఇతర సత్యములు లేదా తప్పులు. దేవుని యొక్క చిత్తము మన చిత్తమైనచో అది మన జీవిత గమనమును ఏలనిద్దాము. అప్పుడు మనకు స్పష్టముగ గుర్తించబడిన మనముందుండును. ఇది చాలా ప్రాముఖ్యమైనది. "గనుక ప్రభువున కేది ప్రీతికరమైనదో దానిని పరీక్షించుచు, వెలుగు సంబంధుల వలె నడుచుకొనుడి". **(ఎఫె. 2:10-13; రోమీ. 12:2) R2412:2**

## జూలై - 2

**"నిందింపబడియు దీవించుచున్నాము. హింసిపబడియు ఓర్చు కొనుచున్నాము" (1 కొరింథి 4:12)**

నీవు క్రీస్తు పాఠశాలలో విశ్వాసివైన విద్యార్థివి అయినచో నీవు చూచువరకు ఇది ఎక్కువ పొడవు కాదు. కారణము స్వాతంత్ర్యము యొక్క పరిపూర్ణశాసనము క్రీస్తు యొక్క శాసనము హృదయము యొక్క తలంపులు, ఉద్దేశములు తెలిసికొనువాడు మరియు నివు సమస్తమైన పాపమును అసహ్యించుకొనవలెను. నీపు ఏపాపిని అసహ్యించుకొనరాదు. అయినప్పటికి దేవునియొక్క పరిపూర్ణ ప్రేమ నీహృదయములో కలిగి ఉండవలెను. మనలను నిందించు వారిపట్ల అపకారము చేయువారిపట్ల నీకు విరోధముగా చేదు

అనుభవము కలిగిప్పటికి పోరాడి, దానిమీద నీకు జయము పొందాలి. మన గొప్ప బోధకుని యొక్క ఉపదేశములను గైకొనాలి. నీ శత్రువులను ప్రేమించు నీ పట్ల ద్వేషము కలిగినను వారి గురించి ప్రార్థించి నీకు కలిగించినను ఆశీర్వదించు ఏ హాని చేయవద్దు. **(2 కొరి. 4:7-10; 6:5-10) R2412:5**

## జూలై - 3

**"సదా కాలము యెహోవా యందు నాగురి నిలుపుచున్నాను. ఆయన నా కుడి పార్శ్వమందు ఉన్నాడు గనుక నేను కదల్చబడను?" (కీర్తన. 16:8)**

దేవుని చిత్తమందు తనస్వంత ఇష్టమును పూర్తిగా అప్పగించుకొనిన ఏమనుష్యుడును ఆశాభంగము నెరుగక ఉండగలడు. కాని అతని జీవితము యొక్క ప్రతి పనిలో దైవనిర్ణయమును విశ్వాసము ద్వారా గమనించుట ద్వారా అతని జీవితము యొక్క అన్ని పనులలో దేవుని వాక్కు అతని నమ్మించుచూ ఈ విధముగా చెప్పుటను జ్ఞాపకము చేసికొనును. (రోమా 8:28) "దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పునపిలువ బడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము". మన హృదయములో గొప్ప ఎదుగుదల పొందుకొనిన దానికి ఇది ఒక ఆదారంగా వున్నది. ఈ యుగ సంబందమైన దేవతను, వాని లోకపు మార్గమును మరియు మనస్వంత శరీరముల యొక్క వ్యతిరేకతలను సహనముతో అధిగమించి, మన హృదయములో అభివృద్ధి కలిగి, మూలుగుట లేకుండ ఆనందముగా స్వీకరించగలిగినపుడు, మన అత్యంత ప్రేమగల, అత్యంత జ్ఞానముగల దేవుని చేత మనకు పంచి యిచ్చిన క్రమశిక్షణగల అనుభవములో రావడానికి ఒక సాక్ష్యంగా ఉండును. **(కీర్తనలు 119:26-32; 59-61) R2412:6**

## జూలై - 4

**"మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను? యెహోవా బాహువు ఎవనికి బయలు పరచబడెను?" (యెషయా 53:1)**

ప్రస్తుత కాలమందు సంఘముయొక్క పిలుపు, వెలుగు ప్రకాశించుటకు అనుమతించు మరియు హింసను ఆకర్షించుటయునైయున్నది. నీతికొరకు

హింసను సహించుట, ఓర్పునందు దానిచే సరిగా ఉపయోగాంపబడుట, సహోదరప్రేమ, జాలి, మనుష్యులందరి యెడల, హింసించు వారి యెడల ప్రేమయునై యున్నది. అప్పుడు ఎవరు బహుమానము చూచెదరో, మన ప్రభువైన యేసుక్రీస్తు ముఖమునందు, దేవుని యొక్క మహిమ ప్రకాశించువెలుగును ఎవరు చూచెదరో, వారందరు తండ్రి నియములకు, పిలుపునకు, సేవకు విశ్వాసము కలిగిఉందురు. అట్టి వారందరు మనము పొందివ ఈ పరిచర్యకు శ్రద్ధచూపించెదరు. మనుష్యులు వినినను లేక మానుకొనినను మనలను గూర్చి వారు చెడుగా తలంచినను, చెడుగా మాట్లాడినను అధైర్యపడము, నిరుత్సాహపడము. ఆయన తన స్వకీయ సంపాద్యమును తయారు చేసుకొనునప్పుడు పరీక్ష ముగింపునందు మన సాక్ష్యము ప్రభువునకే ఇచ్చి వేయబడునని మనము జ్ఞాపకముంచుకొనవలెను. **(యోహా. 12:35-38; రోమీ. 10:16-20) R2415:3, 6**

## జూలై - 5

**"మాయుద్దోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలము కలవైయున్నవి. మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి ప్రతిఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి." (2 కొరింధీ. 10:4,5)**

దేవుని మాటలకు సద్భక్తిగల విధేయత కలిగి ఉండుటయే, ఆయనకు అంగీకారమగు మొదటి నిబంధన, ఇదే ఆయన యందు ప్రేమ మరియు విశ్వాసమున్నదనుటకు ఋజువైయున్నది. మరి రెండవ నిబంధన సహోదర ప్రేమ, అదేదనగా నిజముగా నిబంధన చేసుకొనిన దేవుని పిల్లల కొరకు మరియు క్రీస్తు మార్గమును వెంబడిచుటకు ప్రయత్నిస్తున్న వారి కొరకు ఏమి చేయుటకైనను సంసిద్ధతను, శ్రమపడుటను, ప్రాణ త్యాగం చేయుటకు ఇష్టపడుటను దేవుడు మనలో చూస్తున్నడు. (ఆయన సత్యపు మాటలను ప్రేమ కలిగి అంగీకరించినవారు నిజమైన దేవునిని బయలుపరచి, వివిధములగు తప్పుడు బోధలను వీరు తొలగించునట్లు చేయు వాక్యమే గొప్ప ఆయుధం) **(ఎఫె. 6:10-18) R2415:6**

## జూలై - 6

**"యెహోవాయందు భయభక్తులు గలవాడెవడో వాడు కోరు కొనవలసిన మార్గమును ఆయన వానికి బోధించును." (కీర్తన 25:12)**

మనలను చుట్టుకొనే శోధనలను, కష్టములను తనిఖీ చేయడం మన పనికాదు. మనము చేయవలసినది ఏమనగా %--% మనలను మనము ప్రభువునకు సంపూర్ణ సమర్పణ చేసికొనిన తర్వాత మనకు రావలసిన ఆ శోధనలు ఒత్తిడిలు ఎంత పెద్దవిగా వచ్చినను, దేవుని యొక్క నడిపింపు కొరకు వేచియుండేవారముగా ఉండాలి. ఆయన నడిపింపును బట్టి మనము చేయవలసిన త్యాగములు ఎంత పెద్దవిగా ఉండవలెనో అను నిర్ణయము ఆయనకే వదలివేయవలెను. కొంతమందికి ఇతరులకంటే ప్రత్యేకమైన శోధనలు అవసరము అని ప్రభువు చూడవచ్చు. మరి కొందరికి ఇట్టి శోధనలు, వాటితోపాటుండు త్యాగములు పెద్దవిగా ఉండును. ఇవే శోధనలు మరియు త్యాగములు మరికొందరికి ప్రభువు నిమిత్తము ఆయన సేవ నిమిత్తము ఎక్కువ ప్రేమ మరియు ఎక్కువ ఉత్సాహము ఉండుటను బట్టి అపొస్తలుడు తన స్వంత త్యాగమును గూర్చి "క్షణమాత్రముండు మాచులకని శ్రమ మీ కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది" (2 కొరి 4:18) అని వ్యక్తపరచినట్లుగా ఉండును. **(1 థెస్స. 3:2-4; 1 కొరి. 10:13; 2 కొరి. 4:17) R2416:5**

## జూలై - 7

**"ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల." (యోహాను 1:36)**

ప్రభువు యొక్క సేవకులందరు వారికొరకు వారు జాగ్రత్త పడుట కాదు. ప్రభువు కొరకే జీవించి యుండవలెను. ప్రజలను దేవుని గొర్రెపిల్ల వైపు చూపుటకు మనలో ఒకొక్కరము మన బలమును ఉపయోగిద్దాము అంతేగాని మన గురించి మన కృషివద్దు. నమ్రత ఒకమాణిక్యము వంటిది. ఆత్మయొక్క కృపలలో ప్రభువుకు సమర్పించుకున్న వారందరు, ఎక్కడ ఉన్నను, ఎక్కువగ ఆభివృద్ధి పొందుటకు బాగుగా మెరుగు పెట్టుటకు వెదకవలెను.

యేసును వెంబడించుట ఆయన ఏమిచేస్తున్నాడో అది మనము చేయగలునుటకు ప్రయత్నించవలెనని, మనము జ్ఞాపకము చేసికొనవలెను. ఆయన వ్యక్తిగతముగ ఏమి చెప్పాడో వాటినుండి మనము పాఠములు తీసికొనవలెను. మరియు ఆయన మనకొరకు వదలిన ఆదేశములనుండి అపొస్తులుల ద్వారా ఆయన శ్రమలలో సహవాస మార్గమును గౌరవించుట మహిమకు మార్గము మరయు ఆయన రాజ్యములో సహ–వారసయ్వమును గౌరవించవలెను. **(ఫిలి. 2:3–12; 2 తిమో. 2:11–13; హెబ్రీ. 3:1) R2418:1**

## <u>జూలై – 8</u>

**"ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది." (1 తిమో. 3:15)**

రాజుల ఐక్యత (ఎక్లెసెయా), శరీరము లేదా సంఘము అనే నామములు ఒక్క దేవుని సంఘమునకు మాత్రమే సరిగ్గా వర్తిస్తుంది. ఇది లోకపు దృక్కోణములో అల్పమైనది, అసహ్యకరమైనది, గుర్తించదగినది కాదు, మరియు లోక ఐశ్వర్యముతో పోల్చి చూచిన చాలా పేదదై యున్నది. డంబము లేనిది గుర్తించబడలేదు. గుర్తించదగినది కూడ కాదు. ఇది మానవుడు నిర్మించినది కాదు. అయితే పరలోకములో వీరి పేర్లు వ్రాయబడినవి. పరలోక మందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకు వారి మహోత్సవమునకు అందరి న్యాయాధి పతియైన దేవుని యొద్దకును సంపూర్ణ సిద్ధిపొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకు నుండును. హెబ్రీ. 12:23లో దీని శిరస్సు, గురువు ప్రభువై యున్నాడు. ఆయన మాటే దీని శాసనము. ఇది ఒకే ప్రభువు, ఒకే విశ్వాసము ఒకే బాప్తిస్మము కలిగియున్నది. ఇది పరిశుద్ధ అపొస్తులులు ప్రవక్తల సాక్ష్యములపై పట్టబడినది. యేసు దీని మూలరాయియై యున్నాడు. **(హెబ్రీ. 3:3–6; ఎఫె. 2:19–22) R2429:1**

## <u>జూలై – 9</u>

**"అతడు తన సొంతగొర్రెల సన్నిధిని నడిపించునపుడెల్ల వాటికి ముందుగా నడుచును, గొర్రెలు అతని స్వరమెరుగును. గనుక అవి అతనిని వెంబడించును."**

**(యోహాను 10:4)**

మంచికాపరి స్వరము ఒక విధముగ వివిధ శబ్దములతో కలిసియుండును. ఆ స్వరములో వేరేస్వరము మిళితమవదు. ఆయన స్వరము న్యాయముతోపాటు ప్రేమతో మిళితమైన శ్రుతి వినబడును. మిళితమవదు. మొత్తము జ్ఞానముతోను, శక్తితోను, ఉదాత్తస్వరముగ నుండును. ఇతర మనుష్య ఊహాలు, ప్రణాళికలు మరియు దయ్యాలవి. అట్టి పొందిక గల స్వారము ఉండదు. ఇది గొప్ప కాపరి ఆయన కుమారుని ద్వారా పంపిన వర్తమానము. అంతేకాకుండ నిజమైన గొర్రెలు మంచికాపరి యొక్క స్వరము. విన్నప్పుడు వేరేది చేయునంతగ, ఆస్వరము వారి కోర్కెను తృప్తి పరచును వారే వేరే శబ్దముల వలన ఆకర్షింపబడి అపాయములో పడకుండ ఇతర ప్రణాళికలు ఊహాలు కాక ఇట్లు సమాధానమిచ్చును. **"యేసు తృప్తిపరచెను, యేసు నావాడు" (యోహా. 10:8-15) R2672:5**

## <u>జూలై - 10</u>

**"అప్పుడందరును ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచు, ఆయన నోటనుండి వచ్చిన దయగల మాటల కాశ్చర్యపడి." (లూకా 4:22)**

యేసు అడుగు జాడలలో నడుచు వారందరిచే సాధ్యమైనంతవరకు ఇది నిజమై ఉండవలెను. వారి మాటలు దయతో, శాంతముతో ఉండవలెను. ఎవరు సత్యమును ప్రేమించి దానిని వెదకుదురో, వారి హృదయములు సత్యము కొరకు ప్రేమ పూర్వకమగు కనికరముతో పూర్తిగా పొర్లి ప్రవహించు మాటలు కలిగిఉండవలెను. వారి మాటలు ఎల్లప్పుడు వివేకము మరియు నీతియొక్క హద్దులలో మంచివై యుండవలెను. మరియు దేవుని వాక్కునకు స్థిరముగా, ఖచ్చితముగా ఉండవలెను. సజీవ పత్రికలుగా వారి విధానము, ప్రవర్తన, వీటితో సరిపడునమై, వారి శత్రువులు కూడ ఆశ్చర్యపడి, వారు యేసుతో ఉండి ఆయన నుండి నేర్చుకొనిరని వారు గ్రహించునట్లు ఉండవలెను. **(కొల. 4:5-6; 1 పేతు. 2:12) R2437:6**

## జూలై - 11

**“దేవుని మూలముగా పుట్టియున్న వాడెవడును పాపము చేయడని యెరుగుదుము. దేవుని మూలముగా పుట్టిన వాడు తన్ను భద్రము చేసికొనును గనుక దుష్టుడు వానిని ముట్టడు.” (1 యోహాను 5:18)**

హృదయము (మనసు, కోరిక) నీతి మరియు దేవునితో ఐక్యత యందు పవిత్రముగా ఉన్నంతకాలము అనగా మన పుట్టుకయొక్క మూలము, పవిత్ర ఆత్మ మనలో కొనసాగునంతకాలము  నూతన మనసు పాపమును అంగీకరించక దానికి విరోధిగా తప్పక ఉండును. పోరాడిన అనేక పోరాటములు మనయొక్క పడిపోయిన బలహీనమైన మానవస్వభావము, వాటియొక్క ఆశలు కోరికలతో పోరాడినవైనను, మనము నూతన సృష్టిగా శరీరమునుండి ప్రత్యేకముగా, విభిన్నమైన వారమైయున్నాము. శరీరము యొక్క బలహీనతలు, దోషములు క్రీస్తు యేసునందు నూతన సృష్టికి ఆరోపించబడలేదు. కాని మన ప్రభువుయొక్క విమోచన కలిగించెడు బలియాగపు యోగ్యత క్రింద మరుగుపరచబడి, మూయబడినట్టు యెంచబడినవి. **(హెబ్రీ. 6:4-6; 1 యోహా. 3:7-10; 2 పేతు. 2:20-21) R2440:4**

## జూలై - 12

**“కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు.” (యోహాను 8:36)**

నిజమైన శిష్యులు గోప్ప బోధకుని యొక్క మాటలు విందురు. మరియు అన్ని విషయములలో ఆయన విద్యార్థులుగ ఉండుటకు కొనసాగుదము. మనము మూఢ నమ్మకములనుండి మూర్ఖత్వము నుండి స్వతంత్రులుగ చేయుటయే గాక పాపపు సేవనుండి స్వాతంత్ర్యమిచ్చెను. మరియు వారి సహజమైన స్వంత బలహీనతలు, పొరపాట్లు, మరియు దైవమనస్సు సరిగ గ్రహించుటకు బదులు- సత్యము వానికి ఫలితముగ హాని చేయుటకు బదులుగ వారి స్వాతంత్ర్యము వారిని ఆశీర్వదించును. ఇది గర్వమునకు బదులు దీనత్వము డంబముగా మాట్లాడుట కోపమునకు బదులు సహనుము తెచ్చును. ద్వేషము, సామర్థ్యమునకు బదులు

దయ ఔదార్యము తెచ్చును. అసంతృప్తి, చెదు ఆత్మకు బదులు, సంతోషము, సమాధానము తెచ్చును. నిజముగా కుమారుడు ఒక్కడే మనలను స్వతంత్రులనుగ చేయును **(యోహా. 20:31). (గలతి. 3:26-29; కొల. 3:11-15) R2440:2**

## జూలై - 13

**"..సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొను చున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప పంగతి కాదు." (2 కోరింథీ 11: 14,15)**

సాతాను మంచి పని చేయుటలో ఎట్లు ఆశక్తి కలిగియుండునని అడిగిన ఎడల - దానికి మేమిచ్చు సమాధానము ఏదనగా - విరోధి వెలుగు మరియు కనికరముగల దూతవేషము వేసికొనేది - లోకమునకు వెలుగైయున్న వాని యొద్దకు నడుపుటకు కాదు - క్రీస్తు సిలువ యొద్దకు నడిపించుటకు కాదు - దేవుని వాక్యము యొద్దకు నడపించుటకు కాదు కాని వీటినుండి దూరముగా వేరొక రక్షణ యొద్దకు, వేరొక బోధకుని దగ్గరకు నడిపించుటకు, సాధ్యమైతే ఏర్పర్చబడినవారికి సహితము మోసపరచుటకై సాతాను ఇట్లు వెలుగుదూత వేషము వేసికొనును. మరియు మనము ప్రభువు మాటలు దీనిని సూచించునని గుర్తించుకొనవలెను. ఏదనగా - సాతాను, సాతానును వెళ్ళగొట్టి, రోగములును స్వస్థపరచు విషయములు వచ్చినప్పుడు - ఇది గుర్తింపదగ ఋజువు - ఏదనగా దాని సింహాసనము పడిపోవుటకు ఊగులాడుచున్నది. అనగా ఇది అపవాది మోసగించే ప్రయత్నము యొక్క ఆఖరి కొన. **(మత్త. 12:23-28; 2 థెస్స. 2:3-4) R2669:6**

## జూలై - 14

**"సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి." (ఎఫె. 4:31)**

ముందుకు అభివృద్ధి పొందిన క్రైస్తవుడు ఉన్నత ప్రమాణపు నుండి దైవ శాసనమందు చూచి గ్రహించినది, ప్రభువు యొక్క దృష్టిలో అసహ్యించుకొనుట

అనునది హత్య సమాధానము ఒక వ్యక్తిపై అపనిందవేయుట చంపుటలో సమానము. తనపొరుగు వానియొక్క మంచిపేరును పాడుచేయువాడు, దొంగతనముతోను కొల్లబెట్టు వానితో సమానుడు అని చూచుచున్నాడు. మరియు సంఘములో ఇట్టి వాటిలో దేనినైనను చేసినచో, బహిరంగముగా దేవుని ప్రజలపై చేసినచో వాడు రెండింతల చెడ్డవాడు. సహోదరుని చంపి, దొంగతనము చేసినట్లే, ఈ సూత్రమునకు ఒకటే క్షమించదగినది "ఎవరిని గురించి చెడ్డగ మాట్లాడవద్దు". మనము తప్పక చెడు అనగనేమో తెలిసికొనవలెను. ఎక్కడైతే సంబంధిత చెడు, మన హృదయ కోర్కెను విరుద్ధముగానున్న, మరియు ఒక్కటే సూచించబడినది. ఎందుకనగా ఇతరుల కొరకు ప్రేమ తెలియచేయనిచో ఎవడో వాడు గాయపరచబడును. **(హెబ్రీ. 12:11-17) R2444:6; R2445:1**

## జూలై - 15

**"బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను ప్రేమ లేనివాడనైతే వాకు ప్రయోజనమేమియు లేదు." (1 కొరింది. 13:3)**

మనము ఇతరులను సేవ చేయునప్పుడు డబ్బు మాత్రము కాదు కాని. ప్రజలు తప్పక అవసరతో ఉంటారని మనము మరచి పోరాదు. కొందరి ప్రేమ అవుసరము మరియు దయ అవుసరము. అట్టివారు డబ్బుకోరరు. మన ప్రభువు వీటిలో ఒకరు. ఆయన స్వంత హృదయము, ప్రేమతో నిండియున్నది. నీచమనస్సులలో కొంత సహవాసము మాత్రమే కలవారు, పడిపోయినవారు ఆయన ఆపోస్తులులు. మరియు ఆయన ప్రేమ యొక్క లోతును చూసెను ఖరీదు గల అత్తరు తెచ్చి ఆయన పాదములకు రాసెను. ఇతరులకంటె మరియ ఆయనను ఎక్కువగ ప్రేమించినది బోధకుని యొక్క శీలము యొక్క పొడవు, వెడల్పును బాగుగా గ్రహించగలిగెను. ఆమె ఆయన పాదముల వద్ద కూర్చుండి ఆయనను గూర్చి నేర్చుకొనుట మాత్రమేగాక ఆమె ఇంకను అధికముగ ఆమె ప్రేమను బహిర్గతము చేయటకు కూడా సంతోషించెను. **(1 కొరి. 13:4-13) R2448:3**

## జూలై - 16

**"ఆత్మపూర్ణులై యుండుడి." (ఎఫెసి 5:18)**

ఎంతగా మనస్వంత చిత్తమును ఖాళీ చేసుకుందుమో, అంతగా మనము ఆత్మతో నింపబడుదుము మరియు విశ్వాసము, విధేయతతో నింపుకొనవలెను, మరియు విధేయత అనునది వేరు విధముగ చేయకపోయినప్పటికి, నిత్య జీవితములో అది బహిర్గతము కావలెను. అయినప్పటికి ఉపదేశము యొక్క ఇష్టము యొక్క హృదయము యొక్క విధేయతనే ప్రభువు ఆయన సమర్పణ చేసికొన్న ప్రజలలో చూచుచున్నాడు. కాబట్టి ఎవరి హృదయము లైతే పూర్తిగ ప్రభువునకు పూర్తిగా విశ్వాసపాత్రులుగ నుందురో వారు ఆయనను సంతోష పరచుచున్నారు. అయితే ఎక్కువ మంది ఆయనను సంతోషపరచరు. వారితో నున్న వారిని సంతోష పరచెదరు. ఇతరులు "ప్రజలలో చాలా గొప్పగా గౌరవించ బడుదురు.' కొరణాము వారి బాహ్యనీతిని బట్టియే దేవుని దృష్టి అది ఎంతో చెడ్డది. కారణము చల్లదనము లేదా హృదయములో నిజాయితీ లేకపోవుటయే అయినప్పటికి ఎవరికైతే ఆయనయందు నూతన నిరీక్షణ, నూతన ఆత్మ ఉన్నవారు తన తలంపులను పవిత్ర పరచుకొనుటయే గాక, తన మాటలను క్రియలను మరియు అతని విషయములన్నియు, బాహ్యముగను, అంతర్గతముగను పవిత్ర పరచుకొనును. **(రోమీ. 15:13-16) R2456:2**

## <u>జూలై - 17</u>

**"ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణ శాంతిగల వానిగా కాపాడుదువు." (యెషయా 26:3)**

ఈ పూర్ణశాంతి లోకసంబంధమగు శాంతికాదు. ఇది ఉదాసీనతకు చెందినది కాదు. సోమరితనము యొక్క శాంతికాదు. స్వంత ఇష్టమువలన వచ్చిన శాంతి కాదు. దైవికవాదము వలన వచ్చిన శాంతి కాదు. ఇది క్రీస్తు యొక్క శాంతి. నా శాంతి **(యోహాను 14:27)**. మనము జ్ఞాపకము చేసికొనినట్లైతే బోధకుడు ఆయన శాంతి అన్ని స్థితులయందు దేవుని వద్ద భద్రపరచెను. ఆ శాంతిదృఢముగా దైవజ్ఞానము, ప్రేమ, న్యాయము, అధికారములను నమ్మును. దేవుని విశ్వాసులకు చేయబడిన కృపగల వాగ్దానమును జ్ఞాపకముంచుకొనును. ఏవిధముగానైనను, ఏదియు ఆయన విశ్వాసులకు హాని కలిగించదు. మరియు దేవుని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్న పని

యెరుగుదుము. దైవసంబంధమైన పూర్వ వివేకము అనుమతించు అన్నిటిని విశ్వాసము ద్వారా ఈ శాంతి అంగీకరించగలదు. బోధకుడు వాగ్దానము చేసిన కడపటి ఆశీర్వాదముల కొరకు, సంతోషమగు ఆశతో దానికన్నిటిని ఈ శాంతి పరిశీలించును. ఇప్పటికి శాంతి మరియు ఆనందము సూచనలు మాత్రమే. **(యెష. 48:17-19; రోమీ. 5:1-5) R2456:6**

## జూలై - 18

**"అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. మనుష్యులు ద్రోహులు, మూర్ఖులు గర్వాంధులు దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు." (2 తిమోతి 3:1,4)**

నిజమైన క్రైస్తవుడు మూర్ఖుడై ఉండడు. మరియొక విధముగా ప్రభువునకు అతని సమర్పణ అలంకారముగా అతనికి శిరస్సు కొట్టి వేసెను. అతడు తన శిరస్సు పోగొట్టు కొనెను. శిరస్సైన క్రీస్తు సంపూర్ణ స్వాధీనమునకు క్రీస్తు శరీరము యొక్క భాగముగ తన్ను తాను సమర్పించుకొనెను. కొబట్టి, నిజమైన క్రైస్తవుడు జీవితము యొక్క ప్రతికారములో దానికి సంబంధించిన సుఖములు మరియు బాధ్యతలు, పరీక్షల యందు ఏమి చేయవలెనో, ఎల్లు చేయవలెనో లేక ఔను అని చెప్పవలెనో తెలిసికొను మార్గము కొరకు శిరస్సగు ప్రభువుకు మనవి చేయును. క్రీస్తు నందు దేవుని చిత్తమునకు పూర్తి అనుగుణముగా ఆయన మనసు నందలి తలంపులను కలిగియుండుటకు మార్గము కొరకు శిరస్సైన ప్రభువునకు మనవి చేయును." **(1 తిమో. 4:1-5బీ 5:6-8) R2461:1**

## జూలై - 19

**"తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది, నేను త్రాగకుందువా." (యోహాను 18:11)**

మన ప్రియమైన విమోచకుని యొక్క సేవలో చిన్న చిన్న విషయములలో కూడా దీనత్వము యొక్క కృప ఎంతగా ప్రకాశించుచున్నది. ఆయన యొక్క

శత్రువులకు లోబడని సమయములో సహితము తను చేయనది ఇష్టపూర్వకముగా చేయుచున్నానని డంబములు పలుకలేదు. లేదా గొప్ప యోదుడని పొగడ్తలు కూడా కోరలేదు. ఆయన తండ్రికి ఆయన వ్యక్తిగతముగ ఆయనకు విశ్వాసపాత్రుడుగ నుండుటకు ఋజువుగ తండ్రి కోరినట్లు చాలా సామాన్యమైన సత్యమును చెప్పెను. దేవునికి సేవకుడనని ఆయన పడిన శ్రమలద్వారా విధేయత నేర్చుకున్న కుమారునిగ తన్ను తాను ఒప్పుకొనెను. ప్రభువును వెంబడించు వారిగ గిన్నెలోనిది ఇష్టపూర్వకంగా తండ్రి పోసినది త్రాగుట కంటె ఎక్కువ అవసరము లేదు. తండ్రి కాపాడుచు మన విషయములన్నిటిలో నడుపుచున్నాడనుటకు గుర్తింపు ఎందుకనగా మనము ఆయనవారము. అభిషేకించిన వాని శరీరభాగములము. **(1 కొరి. 11:25-29; రోమీ. 8:16-18) R2468:6; R2780:5**

## <u>జూలై - 20</u>

**"నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు.... ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును." (యోహాను 15:1,2)**

ద్రాక్షావల్లిలోని ఫలములు ఫలించు ఫలవంతమైన తీగెలకు కూడ కత్తిరింపు ఆవసరము. అలాగుననే నిజాయితో గలిగి, మనఃపూరవకముగా ప్రభువును వెంబడించు ప్రభువయొక్క ప్రజలకు కూడ ప్రభువుయొక్క క్రమశిక్షణ, ఆయన కృపగల రక్షణ అవసరము. లేకుంటే త్వరగానే ఎండిపోయి సరియైన ఫలములు ఫలించకపోవును. ప్రభువు చిత్తముతో పూర్తిగా కలిసిపోయిన ఇష్టముగల నిజమైన దేవుని బిడ్డ, ఆట్టి కత్తిరింపుల వలన బాధపడడు, నిరుత్సాహపడడు. అతని జ్ఞానములేని తనమును గూర్చ కొంచెమైనను నేర్చుకొనును. మరియు గొప్ప వ్యవసాయకుడైన తండ్రి యొక్క జ్ఞానమునందు నమ్మకము కలిగియుండును. అందువలన దేవుని కృప అతని ప్రయత్నములను కొన్ని మార్గములలో ఎప్పుడైతే ఆటంకపరచునో, ఇటువంటి ఆటంకములను సంతోషముగా అంగీకరించును. ఆతడు ప్రభువుయొక్క చిత్తము, మరియు ప్రభువు యొక్క మార్గము ఉత్తమమైనదని, అది ఆశీర్వాదము కలుగజేయు నిమిత్తము ఉద్దేశింపబడినదని రూఢిగా నమ్మినందుకు ఈ ఆటంకములను సంతోషముతో

అంగీకరించును. **(హెబ్రీ. 12:5-11; ప్రక. 3:19) R2465:3**

## జూలై - 21

**"సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని. ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని." (యోహా. 18:38)**

ఇది మన ప్రభువు యొక్క విశ్వాసపాత్రతయై యున్నది. ఎవరైతే సాతాను చేత గ్రుడ్డివారుగ చేయబడ్డారో వారు ఆయన మీద వ్యతిరేకత తెచ్చియున్నారు. ఇది ఆయన సత్యమును గురించి సాక్ష్యమైయున్నది. ఆ సాక్ష్యము ఆయన జీవితముకే ఫణముగా పెట్టియున్నాడు. సత్యము కొరకు ప్రాణమిచ్చాడు. అదే విమోచన క్రయధనము అదేవిధముగా, క్రీస్తును నిజముగా వెంబడించు వారు సత్యము కొరకు సాక్ష్యమిచ్చుటలో వచ్చు శ్రమలను భరించవలెను. సత్యము అనగా దేవుని యొక్క గుణము ఆయన ప్రణాళికయై యున్నది. ఎవరైతే క్రీస్తును వెంబడించుదురో వారి జీవితములను సేవయాగముగ సమర్పించుకున్నారో పవిత్రమును క్రీస్తుయేసు ద్వారా దేవునికి అంగీకారమైనచో వారి జీవితములను ఫణముగా పెట్టుటయే సత్యమునకు సాక్ష్య మిచ్చుట అగును. ప్రతి ఒక్కరు ఎవరైతే జీవితమునకు రాజైన ఆయనతో రాజ్యములో సహవారసులుగ ఉండ నిరీక్షించు చున్నారో వారు సత్యమునకు సాక్ష్యమిత్తురు – రాజ్యమును గూర్చి మంచి ఒప్పుదల దానియొక్క పునాది. మరియు చివరిగా మహిమలో దానిపై కట్టడమై యున్నది. **(యోహా. 17:11-20) R2471:6**

## జూలై - 22

**"విరిగిన హృదయముగలవారికి యెహోవా ఆసన్నుడు నలిగిన మనస్సుగలవారిని ఆయన రక్షించును. నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును. (కీర్తన 34:18,19)**

**"నీతిమంతుడు ఏడుమారులు పడినను తిరిగి లేచును." (సామె. 24:16)**

దిద్దలేని తప్పును మనము చేసినట్లు, ఎప్పుడైనను మనము కనుగొనినచో అట్టిది

మనకు, ప్రభువు ముందు గానే చెప్పినట్లు నిరుత్సాహము వచ్చును. అయితే, ఆయనే దానిని అనుమతించిన విరిగి నలిగిన హృదయమునకు, ఆయన ఆశీర్వాదము లిచ్చును. మరియు ప్రభువు యెడల దీనమనసు గొప్ప ఆసక్తి భవిష్యత్తు కొరకు కనిపెట్టుట, విశ్వాసము కలిగియుండట, ఆ విధముగ జీవితములో జరిగిన కొన్ని పొరపాట్లు అత్యున్నతమైన చోట్ల కృప, సత్యము, అభివృద్ధి మార్గము అవవచ్చు. **(2 తిమో. 3:12-17) R3223:5**

## <u>జూలై - 23</u>

**"ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయినయెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడైయుండును." (1 తిమో. 5: 8)**

"విశ్వాసము" అనగా ప్రేమ జాలి ఇతరుల కొరకు ఆసక్తి శ్రద్ధ, ప్రేమ మరియు విశ్వాస గృహము వారిపట్ల ఇట్టి తలంపులు కలిగియుండవలెను. మన ప్రభువు యొక్క దయగల స్వభావము. ఇది మనకు చూపును ఇచ్చుచున్నది. ఆయన కష్టములతో చుట్టబడియున్నను, అదే సమయములో ఇతరుల కొరకు ఆసక్తి కలిగి, ఆలో చించుట, మనము కనుగొనగలము. ఆయన స్వాంత వేదన ఆయన తల్లిగురించి ఆలోచించుట, ఆమె క్షేమము కొరకు ఆలోచించుటకు అడ్డుకాలేదు. ఇందుకు యోహానును ఎన్నుకొనుట గమనించగలము . ఇది నిస్సందేహము ఎందుకనగా మెదటగ ఆయన ప్రేముగల మృధునైన ఇష్టము. రెండవదిగ ప్రభువు మరియు సత్యము కొరకు ఆయన ఆసక్తి. మూడవదిగ ఆయన మరణించుచున్న బోధకుని చివరి సమయములో ఆయన దగ్గరగా ఉండాలని ఆయన బలవంతపరచిన ధైర్యము పైగా ఆయన స్వంత జీవితమునకు అపాయమని కూడా లెక్క చేయలేదు. ప్రభువు అంగీకరించిన అట్టి సుగుణములు, మనము గమనించవలెను. వాటిని గమనించి అట్టి లక్షణములు మనము పెంపొందించుకొనవలెను. మరియు అవిధముగ ఇదే బోధకుడు మనకు అప్రత్యేక అవకాశములు దయచేయును. **(1 కొరి. 6:1-8) R2474:6**

## జూలై - 24

**“నీతిమంతుని విజ్ఞాపని మనఃపూర్వకమైనదై బహుబలము గలదై యుండును.” (యాకోబు 5:16)**

మన దేవునితో ప్రార్థనయందు సహవాసము మన పనులకు చెందిన దేవుని పై విచారణలో ఎక్కువ నమ్మకము తెచ్చును. దేవుని వాక్కు యొక్క సమస్తమైన బహు గొప్ప మరియు ప్రశస్తమైన వాగ్దానములను, హెచ్చైన విశ్వాసము, గడచిన మరియు ఇప్పటి అయన సలహాల యొక్క వృద్ధియైన గ్రహింపు, మన పనులుకు చెందిన దేవుని పైవిచారణలో ఎంతో నమ్మకము తెచ్చును. క్రీస్తు యొక్క సహోదరులందరి కొరకు అధిక ప్రేమను, మరియు వారి యొక్క క్షేమము, ఆత్మీయ అభివృద్ధి కొరకు ఎక్కువ చింత మన పనులకు చెందిన దేవుని పైవిచారణలో ఎక్కువ నమ్మకము తెచ్చును. ఆత్మీయ విషయములందు అభివృద్ధితో దేవుని యెడల, సహోదరుల మరియు మనష్యులందరి యెడల ప్రార్థన ఆవిధముగా సమీపముగా మరియు చురుకుగా గర్తించ బడుచున్నది. **(2 రాజు. 20:1-6; 1 తిమో. 2:1-4) R2692:1**

## జూలై - 25

**“ఒక్కడే ధర్మశాస్త్రమును నియమించి న్యాయము విధించువాడు. ఆయనే రక్షించుటకును నశింపజేయుటకును శక్తిమంతుడై యున్నాడు; పరునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు?” (యాకోబు 4: 12)**

ఈ పైతలంపుతో ఏకమై అపొస్తలుడైన పౌలు ఒకచోట ఈ లోకముగాని లేక సహోదరులుగాని అతనికి తీర్పు తీర్చుటకు శక్తి గలిగిలేరని ప్రకటించెను. హృదయములను గ్రహింపగలవాడు. అన్ని పరిస్థితులు, పరీక్షలు, బలహీనతలకు వ్యతిరేకముగా శ్రమ పడగలిగిన దేవుడు మాత్రమే సరిగా తీర్పు తీర్చగలడు. మొదటి **కొరింథీయులకు 4:3లో** పౌలు శ్రమ పడగలిగిన దేవుడు మాత్రమే సరిగా పౌలు “నన్ను నేనే విమర్శించుకొనను” అని ప్రకటించెను.

దేవుని బిడ్డలముగా, మనస్సాక్షికి సమ్మతముగా ప్రవర్తించుచున్నామని వాదించువారు ఇతరులను నిందించకుండ మరియు అవే పరిస్థితులులో మనలను

మనమే దూషిమ్చుకొనుటకు అది ఒక శ్రేష్ఠమైన ప్రణాళిక. పరలోక కృపలను పెంపొందించుకొనుట, మన బోధకుని సేవించుటకు మనము చేయగలిగిన శ్రేష్ఠమైన ప్రయత్నము చేయుచూ ఫలితములన్నిటిని దేవునికే వదలుచూ, దివదినము మనము తప్పక నొక్కి చెప్పుదము. **(రోమీ. 12:16-19) R2480:2**

## జూలై - 26

**"....జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాతి నిత్తునుబీ ఆ రాతిమీద చెక్కబడిన యొుక క్రొత్తపేరుండునుబీ పొందిన వానికే గాని అది మరి యెవనికిని తెలియదు." (ప్రకటన 2: 17)**

జయించువారు ప్రభువు కొరకు మిగిలిన వన్ని త్యాగము చేయవలెను. అదేమనగా ప్రేమ, సహవాసము మున్నగునవి త్యాగము చేయవలెను. ప్రభువు ప్రేమ నిలుపుకొనుటకు మిగిలిన ప్రేమలన్ని వదులుకొనవలెను. ప్రభువు యొుక్క సమర్పణ చేసికున్న వారందరకు ప్రతిదినము ఇట్టి పరీక్షలు బహుసమీపముగ వచ్చును. ఇది ఒకని అప్యాయతలన్ని పరలోక విషయములపై పెట్టుకొనవలెను. భూసంబంధమైన విషయములన్నిటి మీద మన ప్రేమ మరణించవలెను. మన ప్రేమ సేవ అంతయు ప్రభువుపై నుంచవలెను. **(1 కొరి. 15:57-58; ప్రకటన. 3:12) 2480:6**

## జూలై - 27

**"అతని దేవుని పద్ధతి విషయమందేగాని మరి ఏ విషయమందును అతనిలో లోపము కనుగొనలేమనుకొనిరి." (దానియే. 6:5)**

అన్ని ఆత్మలు నడిపించెడి ఆత్మలు కావు. దానియేలును నడిపించు నటువంటి ఆత్మ అటువంటిదికాదు. అన్ని ఆత్మలు దర్శనములు, ప్రకటనలు ఇచ్చెడివి కావు. దాని వలె వాటి ఆర్థము చెప్పెడికావు. కాని అందరు ధ్యానించెడి ఆత్మ నీతి నిమిత్తమైన సూత్రముల ప్రకారము ధ్యానించబడును. క్రమేణా ఇరుకు మార్గము గుండా ధ్యానించెదరు. వారు యేసయ్య అడుగుజాడలలో నడిపించెదరు.

అట్టివారు మనకు ఉదాహరణగ నున్నారు. మన దానియేలు మన నాయకుడు, మన క్రీస్తు అయి ఉన్నాడు. ఎవరైతే అందరు క్రీస్తు నామము ధరించిరో అన్యాయము నుండి దూరమవ్వాలి అట్టివారు విశ్వాసపాత్రులుగ నుందురు. **"దానియేలు వలె సాహసము గలవారు." (కీర్త. 118:4-9) R2494:4**

## జూలై - 28

**" వేళ నీతి నిమిత్తము శ్రమ పడినను మీరు ధన్యులే." (1 పేతురు 3:14)**

మనము లోకము చేత ద్వేషించబడుచున్నామంటే ప్రత్యక్షముగనో, పరోక్షముగనో, సత్యము కొరకు విశ్వాసపాత్రులమై యున్నందులకే అందుకు మనము తృప్తి చెందవలెను. అపోస్తులుడు సూచించునట్లు కొందరు చెడు చేయుటవలన శ్రమపడుదురు. మరియు ఇతర విషయములలో చాల బిజీగ ఉండుటవలన శ్రమపడుదురు. లేదా సాదుత్వముగ లేకప్పుట వలన సరియైన జ్ఞానము లేకపోవుట వలన దేవుని వాక్యముచే ప్రశ్నించినప్పుడయి వుండును. మనము దేవుని యొక్క చిత్తమును చదువుట ఒక్కటే మన విధి కాదు. మన చుట్టునున్న పరిస్థితులేమై యున్నవో గ్రహించవలెను. అన్నిటికంటె ముఖ్యమైనది. దైవ అంగీకారమని గ్రహించవలెను. అన్నిటికంటె ముఖ్యమైనది దైవ అంగీకారమని గ్రహించవలెను. రెండవదిగ ఇతరులకు శ్రమ అసౌకర్యము సంతోషలేమి మనద్వారా జరుగరాదు. మరియు అప్పుడు నమ్మకముగ దేవుని యొక్క పర్యవేక్షణ జ్ఞానము కృపపై ఆధారపడి యుండవలెను. **(1 పెతు. 2:19-23; మత్త. 5:11-12) R2493:3,6**

## జూలై - 29

**"మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల యీ అగ్నిగుండము లోనుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు" (దానియే. 3:17)**

దేవుని యొక్క కృప వేరువేరు విధములుగ నుండును. ఆయన ప్రజలు దానిని నిర్ణయించుటకు వీలులేదు. మరియు ఎప్పుడు చెప్పుకోదగిన విడుదల

వచ్చునో, ఎప్పుడ శత్రువుల చేతికి అప్పగింపబడుదురో స్పష్టముగా తెలియదు. కొన్ని సమయములలో ఎవరైతే దేవునికి లోబడియుందురో అట్టి దేవుని ప్రజలు సత్యమును ప్రకటించుటకు విడుదల పొందుదురు. ముగ్గురు హెబ్రీ బాలుర విషయములో ఆరీతిగ జరిగెను. వారి బంధకములను అగ్ని కాల్చివేసెను. వారికి విడుదుల కలిగెను. మన దేవుని మహిమపరచుటకు, పెద్ద అవకాశముల నిచ్చును. కాబట్టి ముందుగ నిర్ణయించుట మనలో లేదు. మన విషయములో దేవుని కృప ఏమైయున్నదో తెలియదు. ఫలితమేమై యున్నది, మనము ఆలోచించకయే ప్రభువునకు లోబడి యుండవలెను. **(1 కొరి. 1:9-10; మత్తయి. 10:17-20) R2496:3**

## <u>జూలై - 30</u>

**"ద్రాక్ష తోటలను చెరుపు నక్కలను పట్టుకొనుడి. సహాయముచేసి గుంట నక్కలను పట్టుకొనుడి" (పరమ. 2:15)**

చాలామంది తమ సమర్పణా జీవితములోని లోపములను సవరించుటలో కొంత జాప్యము చేయుదురు. ఇట్లు అందురు "అట్టి జాగ్రత్తగా ఉండుటవలన ఉపయోగమేమి? లోకమునకు వేరుగ జీవించుటవలన ఏమి ఉపయోగము?" ఆహా అందులో చాలా ఉపయోగమున్నది. ఎందుకనగా చిన్న విషయములలో విజయములు, పెద్ద విషయములలో ఉపమోగముగ నుండును. సిద్ధపాటుగ నుండును. మరియు అవి సాధ్యమైనవిగ నుండును. దానికి వ్యతిరేకముగ లోబడిన మొత్తము మీద ఓటమిని ఎదుర్కొనవలసివచ్చును. నూతన సృష్టిగ మారిన మనము క్రీస్తులో మనము పరీక్షింపబడవలసి ఉన్నాము. చిన్న విషయములను మనము నిరాకరించుటకు తర్ఫీదు పొందిన శరీర విషయములో చిన్న విషయములో చనిపోయిన, అనగ ఆహారము వస్త్రములు నడవడి మున్నగు విషయములలో మనము బలముగ నున్నచో, మనము జయించగలమని గ్రహించవలెను. **(1 పెతు. 4:12-14; 2 కొరి. 4:17-18) R2496:6**

## <u>జూలై - 31</u>

**"వాని వాని కనబడును, ఆదినము దానిని తేట పరచును, అది అగ్ని చేత**

**బయలు పరచబడును." (1 కొరింథి. 3:13)**

అపొస్తలుడైన పౌలు అగ్ని పరీక్షకు చెందిన ఈ సమయము గూర్చి మాట్లుడుచు పట్టుదల గల ఒక క్రైవుని విశ్వాసక్రియలను బంగారము, వెండి మరియు విలువైన రాళ్లచే కట్టబడిన ఒక ఇంటితో పోల్చుచున్నాడు. ఈ యుగాంతమందు ప్రతి మనుష్యుని క్రీయ ఏరకమైనదో, ఈ కాలపు అగ్ని పరీక్షించునని యదార్ధమగు విశ్వాసము, గుణము, ఏర్పాటు తప్ప అన్నిటిని హరించునని అతడు ప్రకటించుచున్నాడు. కాని అటువంటి విశ్వాసముగల శీలములు పుట్ట గొడుగులవలె, హఠాత్తుగా కొన్ని గంటలలోగాని, కొన్ని రోజులలో గాని పెరగవు. కాని అవి అవి ఒలీవ చెట్టువలె మంచిగింజలు గలిగి బలమైనవై వృద్ధి చెందుచున్న వికాసములు. **(మలా. 3:1-3) R2496:5**

## ఆగష్టు - 1

**"జీవమరణములు నాలుక వశము" (సామె. 18:21)**

మన శరీర అవయములన్నిటిని కలుపుకొనినను, వాటికన్న నాలుక ప్రభావము ఎక్కువ. కబట్టి, శరీర విషయములో, దేవునిసేవ యందు దేవుని ప్రజలు నాలుకను అదుపులో పెట్టుకొనుట చాలా ముఖ్యమైన విషయము. ప్రేమతో, దయతో, సహాయముతో కూడిన కొద్దిమాటలు మానవుని జీవితము యొక్క మార్గమును సంపూర్ణముగా మార్చుటకు అవకాశము కలదు. ఆవును జాతి యొక్క గమ్యమునే సరిచేయుటకు వారు ఎంతమట్టుకు పని చేయవలెను. చెడ్డమాటలు, దయలేని మాటలు, దూషించే మాటలు ఎంతో అన్యాయము, ఇతరుల గౌరవమును నాశనము చేయును,..మొ//. అపోస్తులుడు ప్రకటించునట్లు "స్వభావము అగ్నిలో వేయుము" అట్టి మాటలు ఉద్రేకమును రేపును. కోపమును, విరోధము అనాలోచిత మాటలు చేయును. అట్టి నాలుకను గెహన్నాలో మండించవలెను. అదే రెండవ మరణము. **(యాకో. 3:2-8) R2447:4**

## ఆగష్టు - 2

**"రండి నమస్కారము చేసి సాగిలపడుదము. మనలను సృజించిన యెహోవా పన్నిధిని మోకిరించుదము." (కీర్తన. 95:7)**

ఏ క్రైస్తవుని కైనను జీవితములో క్రీస్తుతో సరియైన, స్థిరమైన విధములో నడకను కొనసాగించుట అసాధ్యమైనదని మన అభిప్రాయము. ఆవిధమైన గుణమును పెంపొందించుకొనుట అసాధ్యము. మరియు విశ్వాసమును పెంపొందిచుకొనుట అసాధ్యము. దానిని అపోస్తులుడు ఈ విధముగ సమకూర్చెను. ప్రార్థన లేకుండ "బంగారం వెండి, విలువైన రాళ్ళు" క్రమముగ ప్రార్థనలేకున్న అట్లుండలేము. ప్రార్థనకు మోకరించకపోతే ఏమీ పొందలేము. అనుభవము, సాక్ష్యములు నిజమైన ఉత్తమమైన ప్రభువు ప్రజలు ప్రార్థనలో ఇట్టి సాక్ష్యము ఈయగలరని నమ్ముచున్నాము. **(యెష. 45:22-24) R2501:6**

## ఆగష్టు - 3

**"దేశపు జనులను విసర్జించి మిమ్మును మీరు ప్రత్యేకపరచుకొని**

**యుండుడి.” (ఎజ్రా 10:11)**

ఒకరు ఈల చెప్పరు:– “లోకములో క్రైస్తవుడు మహాసముద్రములోని, ఓడ వంటివాడు. మహాసముద్రములోని నీరు ఓడలోనికి రానంతకాలము ఓడ ఆ మహాసముద్రములో క్షేమముగ నుండును.'' ప్రస్తుత కాలములో క్రైస్తవ్యములోనున్న గొప్ప కష్టములలో ఒక కష్టమేమనగా అన్యులను చేర్చుకొనుట, వారే ” దేశపు జనులు”. మరియు వారిని క్రైస్తవులుగ గుర్తెరుగుదురు. ఇది క్రైస్తవులకే హాని చేయుటయేకాకుండ వారి పరిస్థితిని దిగజార్చును. అది మాత్రమే కాకుండా ఆ క్రొత్తవారికి కూడ హానిచేయును. ఎట్లనగా వారికి ఎట్టి మార్పు అక్కర్లేదు. క్షేమముగా ఉన్నామని నమ్మించును. కారణము వారు బాహ్యముగ గౌరవించబడిన వారుగ నుందురు. ఒకనికి అది బాహ్య ఆరాధనకు హాజరు అగుటయై యుండవచ్చు. **(2 కొరి. 6:14–18) R2512:4**

## <u>ఆగష్టు – 4</u>

**“ప్రభువు యొక్క దాసుడు అట్టివారిని సాత్వికముతో శిక్షించుచు జగడమాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమర్థుడుగాను, కీడును సహించువాడుగాను ఉండవలెను.” (2 తిమోతి. 2:24,25)**

ప్రభువు యొక్క ప్రియమైన ప్రజలు కొందరు సత్యములో చాలా ఎక్కువగా స్వయ–నమ్మకము, వ్యక్తిగత హామి, దైవికప్రణాళికను ఇతరులకు, ప్రత్యేకముగా బాగా చదువుకున్నవారు చెప్పుట ద్వారా వారి పలుకుబడిని ఎంతో హాని చేసుకొందురు. ఎక్కడ కనుగొన్నను సాత్వికము ఒక అభరణము, మరీ ముఖ్యముగ అది సత్యము కొరకు ఒడిసెల, కలిసి యుండుటకు కోరదగినది. సత్యమును ఎంత భారముతో మోసుకొని వెళ్ళి శక్తితో ప్రకటించవలెను. కాని ఎల్లవేళల సాత్వికము తోను మరియు దీనత్వముతో ప్రశ్నల రూపములో సూచించుచున్న సత్యము మంచి శక్తివంతముగ నుండును. **(1 తిమో. 3:2–7) R2559:3**

## <u>ఆగష్టు – 5</u>

**“దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని**

**యెరుగుదుము." (రోమీ. 8: 28)**

దీనిని జ్ఞాపకము చేసికొనుచు, ప్రభువు ప్రజలందరు ఆయన నడుపుదలలో నిర్దేశించిన హద్దుల నిమిత్తము భాగ్యంగా ఎంచి తృప్తి పడవలెను. ఎప్పుడనగా వారి చేతులు కనుగొనినంతమేర ఎంతవరకు చేయగలిగిరో అంతవరకు తృప్తి చెందవలెను. విరామము లేకుండకాదు, పిరికి వారుగ కాదు, అసంతృప్తిగ కాదు, దేవుని మీద ఫిర్యాదు చేయువారిగ కాదు. మరియు ఆయన కృపమీద ఫిర్యాదు చేయువారిగ కాదు. ప్రభువు సరిపడునట్లుగ వ్యక్తిగతముగ, ఒక ప్రత్యేకమైన సేవ నిమిత్తము మనలను సిద్ధపరచుచుండవచ్చు మరియు అనుమతింపబడిన అనుభవము మాత్రమే. ఆ సేవకొరకు మనలను సిద్ధపరచును. మన స్వంత అసంపూర్ణతలు తీర్పు తీర్చుటకుమనము సరిపోమని గుర్తించుకొనవలెను. కాబట్టి మనకు ఎక్కువ సహాయముగ నుండు అనుభవములను తీర్పుతీర్చుటకు మనము అర్హులము కాము. **(ఎఫె. 1:4-12) R2562:6**

## <u>ఆగష్టు - 6</u>

**"యెహోవా నానోటికి కావలియుంచుము. నాపెదవుల ద్వారమునకు కాపు పెట్టుము." (కీర్తన. 141:3)**

శోధనను త్రోసిపుచ్చుటలో నిశ్చయముగ నున్నచో ప్రస్తుత సమయ ములొనే గాక మరొక శోధన వచ్చినప్పుడు కూడ అది మన స్వభావము యొక్క బలమును వృద్ధి చేయును. మరియు అది మన విరోధికి కొంతవరకు నిరుత్సాహము, మన నిశ్చయతను విరోధికి గమనించుచున్నడు, ధృడవిశ్వసముగల మరియు నిశ్చయ స్వభవముగల మనిషితో ఈ విషయముల గూర్చి వాదించుట నిరుపయోగమని తెలియును. కాబట్టి, ఒకవేళ, ప్రశ్న గురించి చర్చవస్తే, సాతానుపై, ఇంత కారణములు చూపుట, వాదములు, దాని ఫలితమగును. మనవైపుగ, అది ప్రమాదమగును, వాదములలో జయించుట జరుగును. ఎందుకనగా, అపొస్తలుడు చెప్పినట్లు, దెయ్యము, చాలా కపటమైన విరోధి, మరియు "మనము దాఅని యుక్తికి, జ్ఞానము లేనివారము కాము" తక్షణము, దేవుని మాటకు, ప్రభువు యొక్క ఆత్మకు వాస్తవమైన విధేయత చూపుట, ఏ

సహోదరునికైనను, ఏకైక క్షేమమైన పద్ధతి. **(1 పేతు. 5:7-10) R2567:3**

## <u>ఆగష్టు - 7</u>

**"మరియు జెట్టియైనవాడు పోరాడునప్పుడు నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు." (2 తిమోతి 2:5)**

దేవుని యొక్క కాలములను, ఋతువులను పద్ధతులను యేసు పరిశీలించెను. ఆయన ఎన్నడు నిర్లక్షముగ ఎదురీద లేదు. ఆయన ఎన్నడును నిర్లక్ష్యముగ ఉండలేదు, ప్రవక్తల పర్యంతము నుండి ఆయన తన శత్రువుల చేతిలో అప్పగించుకొను సమయము వచ్చి ఉన్నదని తెలుసుకొనెను. వీధి మూలలలో మనుష్యులు వినవలెనను, ఆయన దీర్ఘప్రార్థనలు చేయలేదు. లేదా శబ్దముతొ భోధనలను చేసి జన సమూహమును ప్రేరేపించలేదు." ప్రవక్తలు సూచించినట్లు, అతడు కేకలు వేయడు, అరువడు, తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు. **(యెష. 42:2)**. ఆయన దేవుని పద్ధతులను ఎన్నుకొనెను. అవి మితమైనవి, జ్ఞానము గలవి. మరియు అవి శక్తివంతమైనవి. ఎందుకంటే వాగ్దానము చేయబడిన రాజ్యమునకు వారసులుగ ఉండుటకై ఎన్నుకొనెను. బహుమానము పొందవలెనని పరుగెత్తువారు యజమాని యొక్క అడుగుజాడలను గుర్తించి మరియు ఆయన పరిశుద్ధాత్మశక్తితో ఎక్కువగ నింపబడాలి. **(1 కొరి. 9:24-27) R3070:5**

## <u>ఆగష్టు - 8</u>

**"మీరు ఏ ఇంటనైనను ప్రవేశించునప్పుడు ఈ ఇంటికి సమాధానము కలుగును గాక అని మొదట చెప్పుడి. సమాధాన పాత్రుడు అక్కడ నుండిన యెడల మీ సమాధానము అతని మీద నిలుచును. లేని యెడల అది మీకు తిరిగివచ్చును." (లూకా 10:5-6)**

ప్రస్తుతపుకోత పనిలో ప్రతి ఒక్క పనివాడు ప్రభువు యొక్క ఆదేశము ఏమైయున్నదో ఈయబడిన ఈ లేఖనభాగమును బట్టి జాగ్రత్తగ గమనించవలెను. ప్రభువు యొక్క ప్రతినిధులు ఎక్కడకు వెళ్ళినను శాంతి వారి వెంట వెల్లును. కాని

జగడములు, తికమకలు, పోట్లుటలు, వాదొపవాదములు ఉండరాదు. నిజము, సత్యము ఒక కత్తిగ ఋజువు చేయబడుచున్నది. అది వ్యతిరేకతను లేవదీయును. అయినప్పటికి అది సత్యము వ్యతిరేకత, విభాగములగుటకు కారణమైయున్నది. కాని ఎట్టి కఠనత్వము నిర్దయతో కూడిన మాట లేదా క్రియ, ప్రభువు యొక్క ప్రతినిధుల విషయము జరుగరాదు. మన ఈ ఖాళీలేని దినములలో మానవులను రెచ్చగొట్టె అనేక విషయములు కలవు. మరియు ఎంత మందైతే సత్యమును స్వీకరించిరో వారందరు దాని ఆత్మశక్తిని కూడ పొందుచున్నారు. “వారు యేసుక్రీస్తు ద్వారా సమాధానమునే మాట్లాడెదరు.” **(రొమీ. 10:13-17) R3347:6**

## <u>ఆగష్టు - 9</u>

**“నీలోనున్న వెలుగు చీకటియైయున్న యెడల ఆచీకటి ఎంతో గొప్పది.” (మత్తయి 6:23)**

‘కోత’ అనగా గోధుమలను దుళ్ళగొట్టి పొట్టు నుండి వేరు చేసి ఏరుటకు సమయము మరియు మనలో ప్రతి ఒక్కరు మన గుణములను ఋజువు పరచుటకుబీ “అన్ని చేసిన వారు నిలువబడుడి”. ఈ కోత యొక్క పరీక్షలు తప్పక యూదుల యొక్క లేదా చాయ “కోత” వలె నుండవలెను. వాటిలో ఒకటి సిలువైయున్నది. మరొకటి క్రీస్తు ప్రత్యక్షతయైయున్నది. మరొకటి దీనత్వము మరొకటి ప్రేమయైయున్నది. యూదులు శ్రమల పాలైరి ఎందుకనగా దేవుడు ఎప్పుడు వారిని దర్శింతురో రెండింతల శ్రమ, మరియు తరువాత బయట చీకటిలోనికి వెళ్ళుదురు. ఇది అవిశ్వాసమును సూచించుచున్నది. **(హెబ్రీ. 6:1-8) R3437:4**

## <u>ఆగష్టు - 10</u>

**“కావున క్రీస్తునందు ఏ హెచ్చరికయైనను, ప్రేమ వలన ఆదరణయైనను, ఆత్మయందు ఏ సహవాసమైనను, ఏ దయారసమైనను, వాత్సల్యమైనను ఉన్నయెడల మీరు ఏకమనస్కులగునట్లుగా ఏకప్రేమకలిగి, యేక భావముగల వారుగా ఉండి, ఒక్కదానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము**

**చేయుడి.” (ఫిలిప్పి. 2:1,2)**

ఐకమత్యమునకు శాంతి సమాధానములకు, సహోదర ప్రేమకు బోధనలు ఎంతగనున్నవి అవి మనకు ఓర్పు భరించుటకు, మృధుత్వమునకు, సహాయకారులుగ నుండుటకు మరియు ఆదరణ ఒకరియెడల ఒకరు కలిగియుండుటకు సూచించుచున్నవి. ఆవిధముగ ప్రభువు యొక్క ఆత్మ అందరికి నిండియుండును. ఆ ఆత్మశక్తితో ప్రతి ఒక్కరు, సరియైన మార్గములో, గొప్పగ సాధ్యమైన వృద్ధికలుగజేయుటకు తోడ్పడును. ప్రియమైన సోదర, సోదరీమణులారా మనము బర్నబాసు పేరుకు అర్హులమగునట్లుగ అధికముగ నుందుము. అదే సహోదరులకు ఆదరణగ ఉందాము. పరిశుద్ధాత్మశక్తి అంతకంతకు అధికముగ మనము కలిగియుందము. ఎందుకనగ ఇది ప్రభువునకు చక్కని ఆనందము. దానితో మనము గొప్పగ నింపబడి సీయోనులో ఆదరణ కుమార్తెలు, కుమారులుగ నుందము. మరియు మ తండ్రికి ప్రతినిధులుగ మరియు పరిశుద్ధాత్మకు అలాగే సత్యమునకు మార్గములుగ ఉందాము. **(కొల. 3:12-17) R3436:6**

## <u>ఆగష్టు - 11</u>

**“మరణము వరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదను.” (ప్రకటన 2:10)**

నిజమైన సంఘము మీదికి (నామమాత్ర పద్ధతులలో నున్న వారిమీద కాదు) రెండవసారి దండెత్తుట అనేది మనము ముందుగానే ఊహించగలము. మరియు దీని అర్థమేమనగా బాప్తిస్మమిచ్చు యోహాను విషయములో రెండవసారి దండయాత్ర జరిగినపుడు బబులోను స్త్రీ ఆమె న్యాయబద్ధముకాని స్నేహితులు అనగా లోకములో  మాంసములో ఉన్న క్రీస్తు శరీరము యొక్క విశ్వసపాత్రులు గనుక జయించాలి. ఆ విషయము ఈరీతిగ ఫలము నిచ్చిందంటే మనము ఆశ్చర్యపడనక్కర లేదు. కాని ఇదియు మరియు అన్ని విషయములు తప్పక ప్రభువును ప్రేమించి వారికి మంచి జరుగుటకు అన్ని సమకూడి జరుగును. తెరకు ఆవలనున్న మన పరలోక బహుమానము జయించుటకు మనమంరము మరణించవలెను. తెరకు ఈ వలన నున్న ఏలియా తరగతి తప్పక దానిని

ముందుగా తెలిసికొనవలెను. అయితే రాజ్యపు మహిమ సృష్టమైన ఓటమిని మాత్రము తొందర చేయును. **(అపో. 20:19-24) R3326:6**

## ఆగష్టు - 12

**"నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్నునిర్దోషినిగా తీర్చుము. దురభిమాన పాపములలో పడకుండ నీ సేవకుని ఆపుము, వాటిని నన్ను ఏలనియ్యకుము. యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలును నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారములగును గాక." (కీర్తన 19:12-14)**

ప్రతి జ్ఞానము గల క్రైస్తవుడు ఈ లేఖనముల ప్రకారము ఉజ్జీవింపచేయు ప్రార్థన ఎడతెగక చేయవలెను. ఎందుకనగా రహస్య పాసములనుండి కడుగవలెననియు, ఆవిధముగా ఆనుకొనిన పాపముల నుండి విడుదల కోరుకొనుచున్నాము. ఆ విధముగ హృదయపూర్వకముగ ప్రార్థన చేయవలెను. అతడు ఈ పాపము ప్రారంభములలోని వీటికి వ్యతిరేకముగ గమనించుకొన వలెను. మరియు అతని హృదయమును పరిశుభ్రము పవిత్ర స్థితిలో నుంచుకొనవలెను. ఇదెట్లనగా ప్రతి అవునర సమయములలోను, సహాయము కొరకు ఎడతెగక కృపాధారల వద్దకు వెళ్ళవలెను. ఎవరైతే పరిశుద్ధ జీవితం జీవించుటకు మరియు ప్రభువునకు దగ్గరగా ఉండవలెనని వెదుకుదురో అనగా కేవలము బాహ్యామైన లేదా ఊహించిన పాపముకు వ్యతిరేకముగా కాపాడుకొనుట ద్వారా వెదకుదురు. మరియు వారే తన స్వంత మనసులో ప్రారంభమైన రహస్యపాపములను అశ్రద్ధచేస్తారు. ఆట్టి వాడు సరైన విషయమును చాలా మూర్ఖపు మరియు కారణములేని మర్గములో ప్రయత్నించెదరు. **(కీర్త. 51:1-11) R2249:1**

## ఆగష్టు - 13

**"మేము క్రీస్తుకు రాయబారులము." (2 కొరింథి. 5:20)**

మనము క్రైస్తవులుగ ఈతలంపు ఎల్లవేళల చాలా ప్రాముఖ్యముగ తన మనస్సుల ముందు పెట్టుకొనినచో ఎంత హుందాతనము మన గుణమునకు

కలియును. ఇది ఏమి రూపాంతరశక్తి అయియున్నది. ప్రస్తుతము ప్రాచిన స్వభావమును ఎంచు ఈ సమయములో నూతన స్వభావమునకు తక్కువైన మరియు అరిచే దృక్పథముతో యుద్ధము చేయుట విసర్జించి చనిపోయినట్లు లెక్కింపబడిననూ తన స్వభావమునకు ఎంత సహకారిగ నుండును. అపొస్తులుడు అంటున్నాడు. "మన పౌరసత్వం పరలోకములో నున్నది" మనమింకను ఈ లోకములో జీవించుచున్నాము. మనము దానివారముకాదు. కాని, మన సమస్తము మరియు పౌరసత్వము పరలోక రాజ్యమునకు బదిలీ చేసియున్నాము. మరియు ఇప్పుడు మన రాజ్యమునకు ఏర్పాటు చేసిన వారముగ ఈ లోకములో ఇంకను మరియు రాయబారులుగ, ఆస్థితిని బట్టి మనము హుందాతనము మరియు గౌరవము కలిగి ఎన్నటికి అపొస్తలుని మాటలు గుర్తుంచుకొనవలెను. "నీవుమాటలోను లేదా క్రియలోను ఏమి చేసినను అన్ని ప్రభువు ప్రభువైన యేసు నామములో చేయుము. **(ఎఫె. 6:5-10, 18-20) R3330:2**

## <u>ఆగష్టు - 14</u>

**"శిష్యుడు తన బోధకునివలెను దాసుడు తన యజమానునివలెను ఉండిన చాలును. ఇంటి యజమానునికి బయెల్జెబూలని వారు పేరుపెట్టి యుండినయెడల ఆయన యింటివారికి మరి నిశ్చయముగా ఆ పేరు పెట్టుదురు గదా." (మత్తయి 10:25)**

ఎంత కృపగ చెప్పినను సత్యము కత్తి. అది ప్రతి దిశలో పాతుకొనును. మరియు మన ప్రభువు ముందె చెప్పినట్లు, తరుచుగ తల్లిదండ్రులు, పిల్లలకు వ్యతిరేకముగ, పిల్లలకు, తల్లిదండ్రులు వ్యతిరేకముగ తిరగబడుదురు. ఎందుకనగా చీకటి, వెలుగును అసహ్యించుకొనును. మరియు ప్రతివిధమగు అవకాశమును వ్యతిరేకించెదరు. ఈ అంశము విషయములో, ప్రభువు యొక్క బోధల దృష్టిలో, మరియు ఎంత జ్ఞానముగ, దీనిని కనబరచినను, చివరకు అపార్థము చేసికొందురు. దేవుని సత్యమునకు ఎంత విశ్వాసముతో సేవచేసినను, వారు, అపార్థము చేసికొనకుండ, సాధ్యమైనంతమట్టుకు జాగ్రత్తగ నుండవలెను. మనము దీనిలో పాలివాగస్తలము కాకుండ లేదా ఏవిధమైన అరాజకము ప్రకటించకుండ, మనము స్పష్టముగ అర్థము చేసికొనవలెను. అయితే, దానికి

విరుద్ధముగ, నీతి కొరకు మరియు అత్యున్నతమైన ధర్మసాస్త్రము అదే దైవ శాసనము కొరకు నిలువవలెను. **(మార్కు 3:21-25) R3131:3,5**

## ఆగష్టు - 15

**"సహోదరులారా, మేము మీకు బోధించునది ఏమనగా అక్రమముగా... అందరియెడల దీర్ఘ శాంతము గలవారై యుండుడి." (1 థెస్స. 5:14)**

ప్రభువు యొక్క ప్రజలు, బలహీనులు మరియు ధైర్యము లేనివారి యెడల మాత్రమే ఓర్పుతో కూడిన సహనము చూపించుట గాక, అందరి యెడల మరియు ఎవరైతే మరీ ఎక్కువ దైర్యము, మరియు స్వంతముగ ముందుకు దూసుకొని పోవువారి పట్ల కూడ జాలి చూపవలెనని సూచించుచున్నది. జ్ఞానములో పెరుగుట ఓర్పు యొక్క కృపలో పెరుగుటకు, మనకు సహాయకారిగ నుండును. కారణమేమనగా పరలోక తండ్రియొక్క సహనము అత్యధికముగ గ్రహించుట వలన మన విషయములో ఇతరుల యెడల అదే సహనము అను సూత్రము అన్వయించుటకు తోడ్పడును, మన పరలోకపు తండ్రి కృప చూపు ఈ తలంపు మరియు పిలువబడిన ఎవతైనను సరే, మన ప్రభువుతో ఎంత ఎక్కువగ మన పిలుపును బట్టి సహకరిచుటలో ఎంత జాగ్రత్త కలిగియుండవలెనో చూపుచున్నది. మరియు ఎవరైతే మనతోపాటు మన ప్రభువు అడుగు జాడలలో ఇరుకు మార్గములో నడచుటకు కోరుచున్నారో అట్టి వారికి సాధ్యమైనంత మేర సహకరించుటకు సహాయ పడవలెను. **(1 తిమో. 6:6-14) R3136:3**

## ఆగష్టు - 16

**"ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి." (1 థెస్స. 5:18)**

ప్రభువుతో సహవాసము చేయుచు పూర్తిగ ఆయన చిత్తమును చేయుటకు సమర్పించుకొని ప్రభువు యొక్క ప్రజలు తమ హృదయస్థితిని బట్టి ప్రతిదినము, ఉదయమున ఆయన ఆశీర్వాదముల కొరకు వేడుకొనుటయెగాక ప్రతిదినము పరుండటకు ముందు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదరు. కాని జీవిత విషయములన్నిటిలో వారు తమ జీవితములను నమస్తము ప్రభువునకు

సమర్పించుకొన్నారని జ్ఞాపకము చేసికొనవలెను. మరియు విశ్వాసము ద్వారా జీవితము యొక్క ప్రతి విషయములోను ఆయన వైపు చూడవలెను. వారి గ్రహింపుశక్తికి ప్రమాణముగ వారు విశ్వాసము ద్వారా దేవుని యొక్క కృపకొరకు సహవాసము చేయుటలోగల ప్రాముఖ్యతను గ్రహించి జీవితములోని అన్ని ఆశక్తులను బట్టి ఆ విధముగ దేవునికి స్తుతి చెల్లించవలెను. మనలను గురించి ఇది దేవుని చిత్తము–మనము ఆ దృక్పధముతో ఎడతెగక ఆయన చిత్తము కొరకు గౌరవము కలిగి ఆశీర్వాదముల కొరకు ఎదురుచూడవలెనని ఆవిధముగ జీవించవలెనని ఆయన ఇష్టపడుచున్నాడు. ఎందుకనగా ఇది అధికము అట్టి స్థితియైయున్నది. ఇరుకు మార్గములో మన అభివృద్ధి కలిగినట్లుగా అనుకూలముగ నుండుట మరియు మన పిలుపును, ఎన్నికను కచ్చితము చేసుకొనుటకు తోడ్పడును. **(ఎఫె. 4:16–21) R3136:6**

## <u>ఆగష్టు - 17</u>

### "ఆత్మను ఆర్పకుడి". (1 థెస్స. 5:19)

ప్రభువు యొక్క ప్రజల మధ్య ఆయన ఆత్మనుండును. అది పవిత్రమైన ప్రేమ యొక్క జ్వాలకు పోల్చబడినది. ఆ జ్వాల దైవవర్తమానము ద్వారా ప్రతి ఒక్కరిలో వ్యగతముగ వెలిగించబడును. పరిశుద్ధాత్మశక్తితో నింపబడినప్పుడు ఆత్మతో సంఘమునకు సంబంధము మెత్తముగ ఆ ఆత్మ నడిపింపులో కలదు. సంఘము పరిమాణములో జ్ఞానములో ప్రేమలో సహవాసములో ప్రభువుతో పెరిగినప్పుడు "పవిత్ర ప్రేమ యొక్క జ్వాల" లోకములో అది దీపముగ నుండును. కొండ మీద నున్న పట్టణము మరుగైయుండదు. **(ఎఫె. 4:29–31; 1తిమో. 1:6–8) R3137:2**

## <u>ఆగష్టు - 18</u>

### "పమస్తమును పరీక్షించి మేలైన దానిని చేపట్టుడి." (1 థెస్స. 5:21)

వారు ఎంత ఎక్కువగ, ఎప్పుడూ ప్రవచించుట, లేదా బహిరంగముగ మాట్లాడుట, గౌరవించినప్పటికి ప్రభువు ప్రజలు వారు వినినది సరిగ పరీక్షించుట మరియు విమర్శ లేకుండా తగినట్లుగ పొందుకొనునట్లు తప్పక నేర్పుకొనవలెను.

వారు వినినది వివేకమైన మనస్సుతో అభ్యసించి ఏది న్యాయసమ్మతముగా మరియు లేఖనము ద్వారా ఆధార మిచ్చునట్లుగ ఋజువు పర్చవలెను. మరియు ఏది కేవలము ఊహ మరియు తర్కించుట కాకుండా నుండవలెను. దైవవాక్యము యొక్క పరీక్షకు నిలిచినదై యుండునట్లు దానిని గట్టిగ పట్టు కొనవలెను. మరియు పరిశుద్ధాత్మ ప్రకారమున్నట్లు చూపవలెను. వారు తప్పక ఈ పరీక్షకు నిలువని వానిని తిరస్కరించవలెను. **(1 యోహా. 4:1-3) R3137:4**

## ఆగష్టు - 19

**"ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి." (1 థెస్స. 5:22)**

చెడుగ నున్న ప్రతిదానికి అది మంచి అకారము లేదా చెడ్డ ఆకారము గలదైనను ఎదిరించి, వ్యతిరేకించమని బుద్ధి చెప్పడమైనది. చెడుగ కనబడు దేని నుండైనను దూరముగా నుండుట మరోక తలంపైయున్నది. వేరు విధముగా నున్న దానినుండివేరవమని అపోస్తులుని యొక్క మాటలు ఆదిలో చెప్పినవి. అయినప్పటికి అవి ఒక దృడమైన మూల సూత్రమును చూపుచున్నవి. మనము తప్పక దుష్ట విషయములనుండి దూరముగా ఉడుటయె గాక వాటి ఆకారము లేదా వేషము ఏదైనప్పటికి గాని మనము సాధ్యమైనంత మట్టుకు దూరముగా నుండి మనము మంచి అని తెలిసిన వాటిని మన స్నేహితులు లేదా పొరుగువారు అపార్థము చేసుకొని మరియు చెడ్డ విషయములని ఎంచుదురు దృఢమైన మనస్సు యొక్క ఆత్మ దాని ప్రతి ఆకారములో మాత్రమే చెడుగ నుండుట గాక ప్రతిదానిని తప్పించుకొనవలెనని బోధించుచున్నది - ఎందుకనగా ప్రభువు కొరకు మరియు సత్యము కొరకు మన పలుకుబడి చాలా గొప్పది. **(1 పేతు. 3:9-17) R3137:5**

## ఆగష్టు - 20

**"కాబట్టి మీరు తెలియకదేనియందు భక్తి కలిగియున్నారో దానినే నేను మీకు ప్రచురపరచుచున్నాను." (అపొ. 17:23)**

అపొస్తులుని యొక్క పద్ధతి అనుకరించుటకు అర్హతగలది. తెలివిగల ప్రజలందరు క్రొత్తదనాన్ని నమ్మరు మరియు ఏదైతే విలువైవదో అది ఎక్కువ

కాలము ఉండునని చెప్పుటకు ఇష్టపడుదురు. మనము అపోస్తులుని వలె నిజమైన సువార్త నూతన వేదాంత శాస్త్రము కాదని చూపించుటకు కృషి చేయవలెను. కాని పాత వేదాంత శాస్త్రము. నూతన సువార్త కాదు కాని పాత సువార్త – మొదటిగనె అబ్రాహామునకు చెప్పిన సువార్త **(గలతీ 3:8).** ప్రభువైన యేసు అయన స్వయముగను ఆయన అపోస్తులులందరు ప్రకటించిన సువార్త ఈనాడు భాగముగ తప్పులున్నవని మనము చూపించెదము. వాటియొక్క ఆరంభము చీకటి యుగములలో కలిగియున్నది. మనము దొంగ సంతకములతో సమాన తప్పులు గల క్రొత్త సిద్ధాంతమును కాదని మనము తప్పక చూపాలి. కాని చీకటి యుగము యొక్క తప్పులు మనము త్రోసి వేసియొన్నాము. మరియు సువార్త యొక్క మొదటి సూత్రములకు, ఉపదేశములకు వెనక్కు వెళ్ళాము. అవి ప్రభువు మరియు ఆయన యొక్క అధికారపూర్వకమైన ప్రతి నిధులైన అపోస్తులుల ద్వారా ప్రకటిబడినవి. **(2 తిమో. 4:2-4) R3139:4**

## <u>ఆగష్టు - 21</u>

**"ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి." (మత్తయి 6:33)**

ఆత్మీయ ఇశ్రాయేలీయులైన ప్రభువు యొక్క ప్రజలు యెడతెగక ఈ తలంపును మనస్సులో ఉంచుకొని మంచి పని చేయుదురు – ఎల్లప్పుడు ఆత్మీయ ఆసక్తులకు ప్రాధాన్యత నిచ్చెదరు నిత్యక్షేమము దృష్టి నుండి, లోక సంబంధ విషయములను నిర్వహించవలెను. నిగ్రహించవలెను – ఆత్మీయ యెదుగుదల, శ్రేయస్సు, విశ్వాసము దృష్టినుండి – అత్యున్నతమైన ఆసక్తులు మరియు వారి బిడ్డలమీద ప్రభావము చూపు దృష్టి నుండి నిర్వహించి, నిగ్రహించవలెను. వారు, వారిని, వారి కుటుంబములను, అనుకూలము కాని దేవుడు లేని పరిసరములను తీసికొని వెళ్ళు ఏసూచనయైనను వారు అనుసరించుటకు, వెనుదీయుటయె గాక వారు ఎట్టి పరిస్థితులలోను, అట్టి సలహాను అనుసరించమని తీర్మానించుకొనవలెను. దానికి వ్యతిరేకముగా ప్రస్తుత జీవితములో ఆదరణ, సుఖములు తక్కువైనను ప్రభువు ప్రజలు వారి ప్రజలుగ ఎంచవలెను. **(1 రాజు 3:8-14) R3110:6**

## ఆగష్టు - 22

**“నేను నాతండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరా.” (లూకా 2:49)**

మన యజమానుడు పైమాటల ద్వారా వెలుబుచ్చినట్టి ఆయన యొక్క ఆత్మ మనమందరము కలిగిఉండవద్దా? ప్రభువు యొక్క నిజమైన పరిశుద్ధులకు ఇంతకంటే వారి స్వాంత పని ఏమి ఉండదు. ఎందుకనగా సమర్పణ సమయములో వారి యొక్క సమస్తము ప్రభువునకు ఇచ్చివేసిరి. వారి పని ఏమనగ ప్రభువు కొరకు మీరు ధర్మకర్తలుగ నిర్వహించెదరు. వారి బిడ్డలకు లేదా వారియొక్క స్నేహితులు సాధ్యమైన వారి యొక్క హానికి, వర్థిల్లుచున్న స్థితిలో మరణస్థితిలో తిరిగి పోరాదు. **(మత్త. 25:24-30) R3148:5**

## ఆగష్టు - 23

**“కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ ఈ మూడును నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే.” (1 కొరింథి. 13:13)**

ప్రేమ అత్యున్నతమైనది కొబట్టి ఇది అత్యధికముగా సహించునది. ఎందుకనగా విశ్వాసము అనుభవము చేత మనము సంపూర్ణముగా చూచి తెలిసికొనినపుడు చివరికి వచ్చి వేయునా? మరియు అనుభవ పూర్వకముగా నిరీక్షణ లేకుండా మనము అన్ని నిరిక్షణలను సుఖానుభవమును చేరునప్పుడు మన పరలోకపు తండ్రి యొక్క వాగ్ధానములను సంపూర్ణత కలిగిన వారైన నిరీక్షణ అనుభవపూర్వకముగా ముగింపునకు రాదా? ఏమైనప్పటికి ప్రేమ ఎన్నటికి తప్పిపోదు. దానికి ప్రారంభమై ననులేదు. దేవుడు ప్రేమయై యొన్నాడు. మరియు ఆయన ప్రారంభము లేకుండ ఉన్నాడు. కాబట్టి ప్రేమ ప్రారంభము లేకుండ ఉన్నది. ఎందుకనగా ఇది ఆయన గుణము, ఆయన ఇష్టము మరియు ఆయన శాశ్వతముగ సహించును. కాబట్టి ప్రేమ శాశ్వాతముగ సహించును. **(1 యోహా. 4:7-13) R3151:5**

## ఆగష్టు - 24

**“పరిశుద్ధుడవైన తండ్రీ, మనము ఏకమైయున్నలాగున వారును ఏకమైయుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని**

**కాపాడుము." (యోహా. 17:11)**

సంఘమునకు సంబంధించి ప్రభువు యొక్క మనోభావముగలవి అందముగ చెప్పుటను గురించి మనము ఆలోచించిన దైవకుటుంబము యొక్క ధన్యకరమైన ఏకత్వము యొక్క క్షణ దర్శనము యొక్క మహిమను మనము పట్టుకొనగలము. ఇది ఉద్దేశ్యము యొక్క ఒక ఏకత్వము, నమ్మిక యొక్క ఒక ఏకత్వము, కనికరము యొక్క ఒక ఏకత్వము, ప్రేమ యొక్క ఒక ఏకత్వము, ఘనత యొక్క ఒక ఏకత్వమే మరియు పరప్పరము కలిగియుండు ఒక ఏకత్వము, మరియు మనము ఏవైపు కోరవలెనని బోధింపబడి యున్నామో ఆ మానసికమైన గమ్యస్థానము దానియొక్క పూర్తి నెరవేర్పు అయి యున్నది. **(యోహా. 17:21-26) R3160:3**

## <u>ఆగష్టు - 25</u>

**"ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక అయనను పోలియుందుము." (1 యోహా. 3:2)**

మనము త్వరలో అనుభవింపబోవు పునరుత్థానమార్పు నిరీక్షిద్దాము మరియు మన ప్రియమైన విమోచకుని వలె చేయబడుదుము. మరియు ఆయన ఉన్నట్లుగానే ఆయనను చూతుము, గొప్ప 'ఎఫిఫానియా' లో ఆయన మహిమను పంచుకుందాము. ఎఫిఫానియా లేక రాజ్యము యొక్క మహిమలో దేవుని కుమారులుగ ప్రకాశించును. ఇది మనలను బలపరచును. ఇది మన బోధకుని, విశ్వాస గృహమును బలపరచును. చాలా శతాబ్దములనుండి ప్రభువు యొక్క ప్రజలకు ఈ నిరీక్షణ లంగరు అయిన యెడల, ఇప్పుడు ఆయన ప్రత్యక్షత సమయములో ఆయన 'అపొకలిప్సస్' కొరకు వేచియుండగ మన కెంతగ దీనివిషయములో అర్థమున్నది. రాజ్యము యొక్క మహిమలో ఆయన బయల్పడును. **(రోమీ. 8:16-18; 28-30) R3193:6**

## <u>ఆగష్టు - 26</u>

**"ప్రేమ దయ చూపించును." (1 కొరింథి. 13:4)**

ప్రభువు యొక్క ప్రజలమీద వీధిలో వారు ఎవరిని కలిసికొన్నను

తప్పుచేసిన ప్రతి ఒక్కరిని ఆక్షేపించుట, ఎన్నటికి బద్ధునిగా చేయదు. దానికి బదులుగ సౌందర్యపు వరుసలో సాధారణమైన మనుష్యులలో అట్టి సౌందర్యములోపించిన వారితో చెప్పవలెను. మర్యాద అనునది క్రైస్తవుని గుణములో ఎల్లవేళల ఒక భాగమైయున్నది. లోకములో అది ఒక మెరుగు పర్చుట అవవచ్చు. కాని క్రైస్తవుని విషయములో, ఇది కేవలము పైపై మెరుగుకాదు. కాని హృదయము యొక్క నిజమైన భావములను చెప్పును. జీవితము యొక్క అత్మవరుసలో విస్తరించును – ప్రేమ. ప్రేమ సాధుత్వమునకు, ఓర్పునకు, దయ మున్నగు వాటికి నడిపించును. మరియు అవిధేయత విషయములోకూడా ఇది నిర్దయ మాట పలుకుటకు సందేహించును. మరియు విధి అనుమతిమ్చిన దానిని విసర్జించును. **(2 కొరి. 6:3–10) R3194:2**

## <u>ఆగష్టు – 27</u>

**"కావున ఇక మీదట మేము శరీర రీతిగ ఎవనినైనను ఎరుగము." (2 కొరింథి. 5:16)**

మనలోగాని లేదా ఇతరు శరీరసభ్యులలో గాని, శరీరముయొక్క అసరాధములకు మనము శ్రద్ధ వహించకూడదని అపోస్తులుని యొక్క ఉద్దేశము కాదు. శారీరక బలహీనతల నన్నిటికి వ్యతిరేరించుటకు గట్టిగ ప్రయత్నించవలెను. మరియు నూతన సృష్టియొక్క ఆసక్తి విశయములో అవి తరచుగ కఠినిముగ వ్యవహరించుటకు అధికారముతో అడుగును. కాని అయినప్పటికి నూతన సృష్టికి మరియు అతని బలహీన క్షయమగు శరీరమునకు మధ్య మనము వేరైనట్లుగ బేధము చూపవలెను. మరియు ప్రేమించు సహోదరిని పట్ల కనికరము చూపనవలెను. మరియు అతనిని గురించి సంఘము యొక్క ఆసక్తి విషయములోను గద్దించుటకు లేదా కోపగించుటకు లేదా వేరు విధముగ అతని తప్పుడు పద్ధతిని సరిచేయుట మనకు అవసరమై యున్నది. అపోస్తులుని యొక్క నిర్వచనమేమనగ, జ్ఞానహీనులు శరీర విషయములను లెక్క చేయుదురు. తెరిగి జన్మించినవారు. ఆత్మానుసారమైన విషయములను లెక్క చేయుదురు. **(1 తిమో. 5:20–21; 2 కొరి. 1:17) R3202:3**

## ఆగష్టు - 28

**"వాక్యమును ప్రకటించుము. సమయమందును, అసమయమందును ప్రయాసపడుము." (2 తిమోతి 4:2)**

హేతువు యోగ్యతగల శాసనములను, అసౌఖ్యమైన ఆకాలమైన సమయము ఇతరులకు అగునప్పుడు మంచి సువార్తను ఇతరుల మీదికి అమర్యాకగ జొరబడి శాసనములను మనము భంగము చేయుమని లేఖనభాగము యొక్క అర్థము అయి ఉండదు. కానిమనకు సత్యమును గూర్చి అట్టి ప్రేమ అట్టి మనః పూర్వకమైన కోరిక, ఆసత్యమునకు సేవ చేయవలెనని, మనము కలిగియుండవలెనని దీని అర్థమై యున్నది. కావున మనము సంతోషముగ అవకాశమును అంగీకరించి అట్టి సేవను ఆవిధముగ చేయవలెను. ఆశగ అది మనకు అసౌకర్యమైనను అంగీకరించవలెను. ఇది మన జీవితములకు ముఖ్యమైన పని ఇట్టి జీవితము మనకుఎంతో ఉపయుక్త మైనది. కాబట్టి సేవ చేయుటకు వచ్చిన ఏ అవకాశమును, ఎట్టి పరిస్థితులలో ప్రక్కకు పెట్టరాదు. **(గల.2:2) R3211:2**

## ఆగష్టు - 29

**"మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు. గనుక మీకేమియు దొరుకుట లేదు." (యాకోబు 4:3)**

మనము సరుగా ప్రార్థన చేయుట నేర్చుకుందాము. అలాగే సరిగ కష్టపడి. సరిగ నిరీక్షించుట నేర్చుకుందాము. అలాగున చేయుటకు మనము వినుటకు వేగిరపడుదుము. మాట్లాడుటకు నిధానము, ప్రభువు యొక్క మాట ఆలకించుటకు వేగిర పడుము. మరియు ఆయన మనకు ఉపదేశించు పద్ధతిని, నడిపించు పద్ధతిని ఆశీర్వదించు పద్ధతిని ఆలకించుతకు వేగిరపడుదము. మనకు కావసలినవి ఏమితో ఆయనకు చెప్పుటలో నిధానించుదుము వాస్తవముగ క్రైస్తవ దశలాభివృద్ధి పొందుటకు మనము వెదకుదము అది మన స్వంత చిత్తమును ఏల్ల వేళల వెదుకుటకు అనుమతించరు. కాని పరిలోకమందున్న తండ్రి చిత్తమును మార్గమును వెదకుటకు అనుమతించును. **(1 రాజు. 3:8-14) R3217:6**

## ఆగష్టు - 30

**"మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి." (మత్తయి 5:16)**

ప్రభువు యొక్క అభిషక్తుడు అందరికంటె పైగా శిరస్సు భుజములై యుండును. పదివేలమందిలో ముఖ్యుడు మొత్తం మీద సుందరమైనవాడు. అనునది సత్యమైనదే కాదు. కాని ఆలోచించినంతమేర ఎవరైతే ప్రస్తుత జీవితములో క్రీస్తు యొక్క శరీరభాగములతో స్నేహముగ సహవాసము చేయుదురో యావత్ లోకమునకు ఆయన రాజుగ ప్రకటించబడకముందు - మానవుల వ్యవహారములలో ఘనత గల ఈ స్థలముకొరకు ప్రభువు ఎన్నుకొనువారెవరో వారిలో గుణము యొక్క గొప్పతనము, వైభవము గుర్తించగలుగ వలెను. వారు వారి యొక్క జ్ఞానమును యేసుతో గ్రహించి కల్గియుండాలి. వారు వారి యొక్క హృదయ గొప్పతనము వారు నైతిక స్థితుల చూడగలగాలి. వారిలో ప్రశాంతమైన మనసుగల ఆత్మ ఉండవలెను. **(యోహా. 3:20; 1 పేతు. 2:10-12) =3686:4**

## ఆగష్టు - 31

**"మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల యీ అగ్నిగుండము లోనుండి మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడుబీ మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించునుబీ ఒక వేళ ఆయన రక్షింపకపోయినను రాజా, నీ దేవతలను మేము పూజింపమనియు, నీవు నిలువబెట్టిం చిన బంగారు ప్రతిమకు నమస్కరింపమనియు తెలిసి కొనుము." (దానియేలు 3:17,18)**

హెబ్రీ బాలురు నెబుకద్నెజరునకు "మేము సేవించుచున్న మా దేవుడు" అని ఇచ్చిన సమాధానము గమనించదగినది. వారు దేవుని ఒప్పుకొని ఆయనను ఆరాధించుటయె గాక, వారు వారికి అవకాశమున్నంత మేర అయనను వారు దానికి తోడు సేనింతురు. ప్రియ సహెూదరులారా ఆ ముగ్గురు హెబ్రీయులు చేసినట్లు మనము మన ప్రభువును దేవుడను, మాత్రమే ఆరాధించి సేవించెదమని

తీర్మానించు కొందము. మనము వేరే మతముల దేవతలను ఆరాధించుట గాని, సేవించుట గాని చేయము. వాని యొక్క ఏ ఆకారమును గాని, ధనమునుగాని దాని దుర్బోధలను, బహుమానములను లేదా ప్రఖ్యాతిని లేదా స్నేహితులను లేదా "తన్ను తాను ఆరాధించుట, సేవించుట చేయము. దేవుడు తన్ను ఆరాధించువారు ఆత్మతోను సత్యము తోను ఆరాధించవలెనని వెదకుచున్నాడు" అనునది మన ప్రభువు నాయకుని ప్రకటయైన యున్నది. **(మత్త. 4:5-11; యోహా. 4:24) R2496:6**

## సెప్టెంబరు - 1

**"అందుకు ప్రభువు...నీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను, రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను, నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు". (అపో. 9:15)**

ఇది ఎందుకనగా మనము, యేసు ప్రభువు, తండ్రి యొక్క ఎన్నికను చూచుచున్నాము. కావున మనకు మనమే ఆయనతో ఏకమై యుండవలెను. తండ్రియొక్క స్వభావము ఆయనలో నిశ్చితమైనందువలన, మనము సమస్తమును విడిచి ఆయనను వెంబడించవలెను. అదేవిధముగా, ఈ కారణముల వలన తప్ప మరి ఏ వ్యక్తిగత ఆకర్షణ (లేక) నిష్పక్షపాతము ద్వారా, ఒకవేళ మనము ఏ మానవునికైనను దైవ ప్రణాళిక మరియు సేవ విషయములోను సహాయ సహకారములు చేయవలెను. అయితే, ఎందుకనగా ప్రభువు మన యొక్క నాయకుడిగ నియామకమైన విషయమును గూర్చి గ్రహించుట ద్వారా మన మనస్సు కదలింపబడును. **(గలతి 2:6-10) R3218:6**

## సెప్టెంబరు - 2

**"నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి." (1 పేతురు 1: 22)**

సంఘములో జ్ఞానమును అధికముగ గౌరవించవలెను. మరియు దానిని అభివృద్ధికి, పెరుగుదలకు రుజువుగా ఎంచవలెను. ఎందుకనగా, ఎవరైనను జ్ఞానము వృద్ధి చేసుకొనకపోయిన యెడల ప్రభువులో, ఆయన శక్తి యొక్క సామర్థ్యములో మరియు ఆయన కృపలో వృద్ధి పొందలేరు. ఎవరైనను ప్రభువు మరియు ఆయన యొక్క సత్యము కొరకు వారి యొక్క ప్రేమ ద్వారా, ఆయన యొక్క మాటలను అధ్యయనము చేయుటలో ఉత్సాహము ద్వారా సాక్ష్యమిచ్చుచున్నరో వారిని మనము చాలా అధికముగా

చక్కగా గౌరవించవలెను. ఎవరైనను దేవుని యొక్క విషయములలో మరి మరి లోతుగా నడిపించబడుట ద్వారా దేవుని యొక్క అనుగ్రహము వారికి ఉన్నదని సాక్ష్యమిచ్చుచున్నారు. అయినప్పటికిని, ఎలా మనము భూసంధమైన కుటుంబములో ఉంటూ చిన్న పిల్లలను మరియు యుక్త వయస్సుకు రాని వారిని సంరక్షస్తూ మరియు ప్రేమిస్తున్నామో అలానే విశ్వాసపు కుటుంబములోని చిన్న వారిని మరియు పెరుగుదల లేని వారిని కూడ సంరక్షించాలి యరియు ప్రేమించాలి, మరియు వారు ప్రభువులో మరియు ఆయన శక్తి యొక్క సామర్థ్యములో బలపడి అభివృద్ధి పొందుటకు మనము సహాయము చేయాలి. **(లుకా 4:18, హెబ్రీ. 13:1-3) R3219:6**

## సెప్టెంబరు - 3

**"నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను, దహనబలులకంటె దేవుని గూర్చిన జ్ఞానము నాకిష్టమైనది." (హోషేయ 6:6)**

ఎవరైతే తమ ఇష్టాన్ని, హృదయాన్ని దేవునికిచ్చెదరో అట్టివారు సమస్తమును ఆయనకు సమర్పించినట్లే. ఎవరైతే తమ ఇష్టాన్ని ఆయనకు సమర్పించుకొనరో- వారి హృదయములో, దేవునిపట్ల విధేయత లేకుండాపోవును, అట్టివారు దేవుని చేత అంగీకరించబడు ఎటువంటి బలిని కూడా సమర్పించలేరు. "బలులకంటే విధేయత శ్రేష్ఠమైనదని గ్రహించుడి" యేసు క్రీస్తు గారి ద్వారా శుద్ధీకరించబడిన వారందరు, ఈ పాఠమును వారి యొక్క హృదయములలో లోతుగా ముద్రించుకొనవలెను. విధేయత గల ఆత్మను కలిగియుండుట చాలా అవసరము మరియు ఎవరైతే అట్టి విధేయత గల ఆత్మను కలిగియున్నారో వారు దైవీకమైన చిత్తమునకు విధేయత కనపరచుట మాత్రమే కాదు కాని, దైవ చిత్తమును అధిక అధికముగా తెలుసుకొని దానికి విధేయత చూపుటకు కోరుదురు. ఇట్టి తరగతిలోని వారిని గుర్చి వేదము ఈలాగు ప్రకటించుచున్నది, "నేను ఆయన మాటలను కనుగొని, దానిని భుజించితిని" మరలా మన ప్రభువు మాటలు ఈలాగుననున్నది, "నా దేవా, నీ చిత్తము నెరవేర్చుట నాకు సంతోషము నీ ధర్మశాస్త్రము నా ఆంతర్యము లోనున్నది **(కీర్తన. 40:8)**." **(కీర్తన. 40:6-8)**

**R3225:5**

## సెప్టెంబరు - 4

**"ప్రేమలో భయముండదుబీ అంతేకాదుబీ పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును; భయము దండనతో కూడినది" (1 యోహాను 4: 18)**

నిజముగా, భయము యొక్క ప్రాబల్యము ద్వారా గొప్పగా మోసపరచబడు చున్నాము మరియు భయపెట్టబడుచున్నాము. ఎవరైతే పూర్వ అనుభవము ద్వారా ప్రభువును గూర్చి తెలుసుకొనుటకు మరియు ఆయనను కనుగొనలేకపోయిన చోట్లలలో కూడా ఆయన పై నమ్మకము ఉంచుటకు నేర్చుకొనియున్నారో వారిపై ఇటువంటి ప్రాబల్యము ఉండదు. నిరుత్సాహపరచు భయము అనే పెద్ద ఆకారము గల రాక్షసిని చిన్నయేటిలోని గులకరాయితో ఎదుర్కొనవలెనని వ్రాయబడియున్నది. విశ్వాసము అను ఒడిసె ద్వారా వాక్యపు వాగ్ధానములు ముందుకు నడిపించబడవలయును. అట్టి బలము ద్వారా మన విరోధిని వధించగలము మరియు వాని యొక్క ఆధిపత్యము నుండి కూడా అది విడుదల చేయును. ...అందువలన దేవుని వాక్యమనే కవచమును ధరించుకొని ఆయన యొక్క కర్ర మరియు దండము పై నమ్మికయుంచిన యెడల, మనము ధైర్యవంతులగుదుము మరియు దావీదు ఫిలిష్తీయులకు బదులిచ్చినట్లు, "నీవు కత్తియు, ఈటెయు, బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు. అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీమీదికి వచ్చుచున్నాను. **"(1 సమూయేలు 17:45)"**, మనము కూడా క్రైస్తవులని చెప్పుకొని మోసపరచు వెవ్వేరు తెగల యొక్క పోరాటమునకు జవాబు ఇయ్యవచ్చును." **(1 సమూ. 17:45-47) R3231:1**

## సెప్టెంబరు - 5

**"ప్రేమ మరణమంత బలవంతమైనది. ఈర్ష్య పాతాళమంత కఠోరమైనది. దాని జ్వాలలు అగ్నిజ్వాలా సమములు." (పరమగీతము 8: 6)**

ప్రతి క్రైస్తవుడు ఎదుర్కొనవలసిన శత్రువులలో ఒక గొప్ప శత్రువు అసూయ. దేవునికి, మనిషికి మరియు ప్రతి మంచి సూత్రమునకు విరోధియైన యీ అసూయను కనుగొనగానే దానిని హతమార్చవలెను. అది ఒక క్షణము ఉన్నా కూడా మన హృదయమును ఎంతో మేరకు అపవిత్రపరచును, అప్పుడు వెంటనే ఆత్మ యొక్క పరిశుద్ధత మరియు ప్రేమ యొక్క హృదయ శుద్ధి కొరకు వేడుకొనవలెను. ఈర్ష్య దానికి అదే క్రూరమైన జంతువు మాత్రమే కాదు కాని, దాని యొక్క విషయమైన కోరలు కొంచెము హెచ్చు తక్కువగా, పై బాధ మరియు నొప్పిని నిశ్చయముగా కలుగజేయును, ఇంకను సాధారణమైన దుఃఖమును కలుగజేయును, తుదకు అది ఎవరిలో దాగి ఉండునో వారిని నాశనము చేయును. అసూయ తలంపులో వున్న పాపము, తలంపులలో దుష్టత్వము కలుగ జేయును. అది త్వరలోనే క్రియలో పాపమునకు, దుష్టత్వమునకు దారితీయును. ఒకసారి మనస్సు ఈ అసూయతో విషపూరితమైన యెడల, గొప్ప ప్రయత్నముతో మాత్రమే దానినుండి మనస్సును పరిశుభ్రపరచ గలము. కావున అది చాలా వేగముగా అన్నిటిని దాని యొక్క ఆవరణములోనికి తెచ్చుకొని దాని యొక్క సొంత చాయకు మరియు గుణమునకు మార్చును. **(2 కోరి 11:1-2) R3231:5**

## <u>సెప్టెంబరు - 6</u>

### "ఏ తెగులును నీ గుడారమును సమీపించదు" (కీర్తనలు 91:10)

ఏ సాధనం చేతనైనను, ఏది మనకు హాని చేయలేదు. కొన్ని విషయములు మన యొక్క శరీర ఆశలు లేదా సుఖాలు లేదా మార్గం యొక్క వ్యవహారముల ద్వారా జోక్యం చేసుకొనవచ్చును. అయితే, మనము శరీరములోని వారము కాదు ఆత్మీకమైనవారమని గుర్తు చేసుకున్నప్పుడు, అనగా నూతనసృష్టిగా ఉన్న మనకు ప్రభువు తన సమయము వచ్చినప్పుడు, ఆయన రాజ్యమును మనకు వాగ్దానము చేసియున్నాడని జ్ఞాపకము చేసుకొనినప్పుడు, బయట విషయములేవి, మన యొక్క నిజమైన అక్కరలు, అనగా మన యొక్క ఆత్మీకమైన ఇష్టతలకు అడ్డువచ్చి ప్రభావితం చేయలేవని

మనము తెలుసుకొనగలము, (లేదా) ప్రభువు నందు విశ్వాసముంచిన వారికి, వాగ్దానము చేసిన ఆ మహిమగల రాజ్యమును పొందుటకు, మన ఆత్మీయ ఇష్టతలకు, ఏ బాహ్య విషయములు అడ్డు రాలేవు. దేవునిపై నమ్మకమును కోల్పోవుట వలన, మరియు ఆయన యందు మన అవిశ్వాసము మాత్రమే, మనలను ఆయన యొక్క ప్రేమ మరియు వాగ్దనములనుండి వేరు చేయును. **(కీర్త. 34:14-22) R3232:1**

## సెప్టెంబరు - 7

**"కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టిబీ పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను" (2 కోరింథీయులకు 5:17)**

క్రీస్తు యేసునందున్న యీ నుతన సృష్టి శరీర ప్రకారము కాక, ఆత్మ ప్రకారముగా ఒకరినొకరు తెలిసికొందురు. ప్రతిఒక్కరి ఆత్మలలోను లేక నూతన మనస్సులలోను ఉత్తమమైన మనోభావం, ఉన్నతమైన లక్ష్యము కలిగి యుందురు. అనగా, మాంస ప్రకారముగా ఎట్టి బలహీనతలు ఉన్నప్పటికిని, ప్రతిఒక్కరు కూడా మంచి, యదార్ధమైన, ఉత్తమమైన పరిశుద్ధమైన మనోభావములను కలిగియుందురు. ఉద్దేశము, ఇచ్ఛలయందు దేవునితో ఐక్యమత్యము అను నూతన దృక్పధం నుండి ఒకరినొకరు ప్రేమించు కొందురు. క్రీస్తు విరోధితో, శరిరముతో మరియు ఈ లోకపు దుష్ట ప్రభావములతో మంచి పోరాటమును పోరాడుతున్నప్పుడు ప్రతి ఒక్కరి యొక్క సామర్థ్యము లేక బలమును గూర్చి తెలుసుకొనుట ద్వారా వారి మద్య స్నేహము వృద్ధి పొందును. ఎవరికైతే పాత విషయములు క్రొత్తవాయెనో, క్రీస్తుయేసునందు నూతన సృష్టిగా నున్న వారి మధ్య స్నేహమును, ప్రేమను గూర్చి మాటలు గాని, వ్రాతలు గాని సంపూర్తిగా తెలియజేయలేవు. **(రోమీ. 6:4-6; 11-13) R3233:4**

## సెప్టెంబరు - 8

**"యీ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోక ముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును." (యాకోబు 4: 4)**

ఆయన ప్రజలు దైవీకమైన స్నేహము, సహవాసమును వదలుకొనవలెనో లేక లోక స్నేహము, సహవాసమును వదలుకొనవలెనో వారికి వారే నిర్ణయించుకొనవలెను అను కారణముతోనే దేవుడు ఈ సంగతులను ఈలాగు ఉంచియున్నాడు. ఎందుకనగా, ప్రభువు ప్రేమించునవి, లోక సంబంధులకు రుచికరముగ నుండవు. లోకము ప్రేమించు దుష్టపనులు, దుష్ట తలంపులు, దుష్ట మాటలు, ప్రభువు దృష్టిలో అసహ్యమైనవి. ఎవరైతే అట్టి కార్యములను ప్రేమించి అభ్యసించెదరో, వారు ప్రభువు సహవాసము పోగొట్టుకొందురు. వారు ఆత్మ సంబంధులు కారు. క్రీస్తు యొక్క ఆత్మ ఏ మనిషిలోనైనను లేని యెడల, వాడు ఆయనవాడు కాడు." **(1 యోహా. 2:15-17; యోహా. 15:18-19) R2444:2**

## <u>సెప్టెంబరు - 9</u>

**"మీరు మూర్ఖులైన వక్రజనము మధ్య, నిరపరాధులును, నిష్కళంకులును, అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులును, సంశయములును మాని, సమస్త కార్యములను చేయుడి. అట్టి జనము మధ్యను, మీరు జీవవాక్యమును చేతపట్టుకొని, లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు.." (ఫిలిప్పీ 2: 15-16)**

ప్రతి దేవుని బిడ్డల యొక్క కర్తవ్యమేమనగా, వారు సత్యమును వ్యాపింపచేయుటలో చాలా హుషారుగా ఉంటూ వారిలోని వెలుగును ప్రకాశంప చేయాలి మరియు సవరణ చేసుకొనుచు అందులో ఎల్లవేళలా ప్రజ్వలిస్తూ ఉండవలెను. "సవరించడము మరియు ప్రజ్వలిస్తుండడము" అనగానేమి? అంటే జీవముగల దేవుని మాటలకు ఎక్కువగా సమీప ప్రాధాన్యత ఇచ్చినయెడల, అప్పుడు సత్యము యొక్క సరియైన జ్ఞానమును తెలిసికొందుము. మన దగ్గరకు వచ్చు తప్పుల యొక్క ప్రతి జాడను మనము జాగ్రత్తగా విశ్వాసముతో కత్తిరించివేయవలెను. ఒకవేళ ఆ తప్పులు మన సిద్ధాంతములోనిది కావచ్చు లేక దినదిన నడతలోనిది మరియు సంభాషణలోనిది కావచ్చును. కావున ఆ దైవీకమైన సత్యము యొక్క పవిత్రమైన వెలుగు తేటయైన మరియు పారదర్శకమైన (ఒక ప్రక్క నుండి

మరియొక ప్రక్కకు వెలుతురును రూపములను పోనిచ్చెడు) స్వభావము యొక్క మధ్యము అను చిన్న ప్రతిబంధకము గుండా సాధ్యమైనంత వెలుగు వెలుపలికి ప్రకాశించును. **(1పేతు. 2:11-12; మత్త. 5:16) R3243:3**

## <u>సెప్టెంబరు - 10</u>

**"వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాష ఏదైనను మీనోట రానియ్యకుడి." (ఎఫె. 4: 29)**

దుష్ట రుచులు మనస్సాక్షికి వెనకతట్టున దానికి అదే కంచె వేసుకొని, ఎల్లవేళలా సత్యమును మాట్లాడుట సరియైనదని ప్రకటించును కాబట్టి సత్యమును మాట్లాడుట దూషణ అని దేవుని ఉద్దేశము కాదు. గాని, శారీరక మరియు దుష్ట క్రియలను ఖండించి దుష్ట మాటలను, దూషణలను చేయునప్పుడు అసత్యమైన దానిని గూర్చి ఈలాగు మాట్లడుట దేవుని ఉద్దేశము కాదు. సత్యము కొరకైనను లేక అబద్ధము కొరకైనను, దూషణకు ప్రతదూషణ గొప్ప తప్పిదము. దేవుని ధర్మశాస్త్రములోనే కాదు, నాగరికతగల మనుష్యుల యొక్క ధర్మముల ప్రకారము కూడా తప్పిదమని ఎంచబడుచున్నది. దూషణ ఏదైనప్పటికిని, అది ఇతరులను గాయపరచు ఉద్దేశముతో ఉచ్చరింపబడినది. ఇతరులను గాయపరచు ఇట్టి హాని, సత్యమైనప్పటికి అబద్ధమైనప్పటికిని అది తప్పిదమని మనుష్యుల ధర్మము దేవుని ధర్మశాస్త్రములో ఏకీభవించుచున్నది. **(మత్త. 12:34-37) R2444:3**

## <u>సెప్టెంబరు - 11</u>

**"ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపనియెడల వాడు నా శిష్యుడు కానేరడు." (లూకా 14: 27)**

ప్రతికూల పరిస్థితులలో తండ్రి యొక్క చిత్తమును నెరవేర్చుటలో ప్రభువు యొక్క సిలువను మోయుట భాగమైయున్నది. సిలువ మోయు మార్గములో అసూయ, పగ, ద్వేషము, కలహము, హింస, మొదలగునవి ....

దేవుని ప్రజలమని తలంచుకొను వారినుండి ప్రభువు మీదకు వచ్చెను. అయితే వారి హృదయముల నెరిగిన మన ప్రభువు ఆ ప్రజల తండ్రి అపవాది అని ప్రకటించెను. మన బోధకుడు నడచిన అదే ఇరుకు మార్గమున మనము నడచుచున్నాము గనుక ఆయన పొందిన శ్రమల వలె అదే ప్రకారముగా, మనము కూడా న్యాయముగా నిరీక్షించవచ్చును%--% అనగా పరలోక మందున్న మన తండ్రి చిత్తము నెరవేర్చునప్పుడు మనకు వచ్చు ఆటంకములు, ప్రభువు నిమిత్తము మనము పరిచర్య చేయునప్పుడు వచ్చు ఆటంకములు మరియు మన బోధకుడు నాయకుడు త్రోవ చూపిన విధముగా వెలుగును ప్రకాశంచునట్లు చేయుటకు ఆటంకములు శ్రమలే. **(మత్త. 16:24-27) R3237:3**

## <u>సెప్టెంబరు - 12</u>

**"మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించుకొందురు." (లూకా 21: 19)**

అపొస్తలుడగు యాకోబు విశదపరచినట్లు "మీరు సంపూర్ణులును, అనునాంగులును ఏ విషయములోనైనను కొదువలేని వారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి. **(యాకొబు 1:4)** అందువలన చాలా స్పష్టముగా ఓర్పు గుణము యొక్క ఇతర కృపలను కలుపుకొని, కొంతమట్టుకు వాటిని కలిగి యుండునను భావము నిచ్చును. నిశ్చయముగా దేవుని ప్రజల నడుమ విశ్వాసము ఓర్పుకుముందుగా ఉండవలెను, అవును సాధారణముగా ఓర్పు యొక్క పరిమాణము విశ్వాసము యొక్క మొత్తమును కొలుచును. క్రైస్తవుడు ఎవడైనను, తనకు ఓరిమిలేదని, నెమ్మదిలేదని కనుగొనిన యెడల, నిజముగా దేవుని యెడల విశ్వాసమందు కొరత కలిగియున్నాడు. అట్లుగాకున్న అతడు దేవుని యొక్క కృపగల వాగ్దానములందు విశ్రాంతి పొందగలిగియుండి వాటి నెరివేర్పుకొరకు నిరీక్షించెడివాడు. ప్రయత్నమును మరియు బలమును యుక్తముగా ఉపయోగించిన తరువాత, అతడు కాలములు, సమయములు మరియు ఫలితములు దేవునికి విడిచిపెట్టుటలో తృప్తి చెందవలెను. **(యాకో. 1:3-7) R3245:3**

## సెప్టెంబరు - 13

**"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!" (కీర్తనలు 133: 1)**

మన ప్రభువు వలె, మనము కూడ సమాధానము చేయువారిగా ఉండుటకు మరియు సహోదరులందరితో ఆత్మలో ఐకమత్యముతోను సమాధానమను బంధకముతో కలిసి నివసించుటకు కోరవలెను. మన యొక్క కార్యములను, పోరాడు శక్తి మొదలగునవి గొప్ప విరోధికిని మరియు పాపపు పనులన్నిటికిని విరోధముగా ఉపయోగములో ఉండవలెను. మనలోని మన అంగము, మన యొక్క శరీరముతో కూడా పోరాడవలెను, అందువలన మనము మన సహోదరులందరితో మన ప్రభువు సమ్మతించు విధముగ, మన సహజగుణము యొక్క పోరాడు ప్రతి అణువును ఉపయోగమునకు తగిన పాత్రగా కనుగొందుము. అనగా ఒకరినొకరిని కట్టుటలో, మరియు దేవుని ప్రజలందరకు అవకాశమున్నంతమేర, మరి ముఖ్యముగా విశ్వాస గృహము వారికి మేలు చేయునప్పుడు, మనము పొందుకొనిన సహాయము చేసే గుణము మరియు ప్రేమించే ప్రతి గుణముతో వారి కొఱకు పని చేయవలెను. **(ఎఫె. 5:1-2, 6:10-11) R3246:5**

## సెప్టెంబరు - 14

**"అన్యజనులు మిమ్మును ఏ విషయములో దుర్మార్గులని దూషింతురో, ఆ విషయములో వారు మీ సత్క్రియలను చూచి, వాటినిబట్టి దర్శన దినమున దేవుని మహిమపరచునట్లు, వారి మధ్యను మంచి ప్రవర్తనగలవారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను."**

**"ఎవడైనను అన్యాయముగా శ్రమపొందుచు, దేవుని గూర్చిన మనస్సాక్షి కలిగి, దుఃఖము సహించిన యెడల అది హితమగును." (1 పేతురు 2:12,19)**

మన గురించి చెడ్డగా చెప్పుకొనవచ్చు మరియు అభాండములు వేయబడిన వారమైయుండవచ్చు. గాని మనలను ఎరిగిన వారు, మనతో

వ్యవహరించువారందరు, నియమములపై మన విధేయతను అనుభవ పూర్వకముగ తెలుసుకొందురు. మన నోటిమాటలు, మన హృదయ ధ్యానములు మరియు ప్రవర్తన ప్రభువునకు ప్రీతిగా ఉండవలయునని, ఆయన నామమునకు హేతువు, ఘనత చెందవలయునని మన యొక్క ప్రయత్నము. కావున శాశ్వత కాలము ఎవరికైతే రాజ్యము, మహిమ చెందునో, ఆ దేవుడు క్రీస్తు యేసు ద్వారా మహిమ పరచబడును. **(మత్త. 5:16) R3248:1**

## సెప్టెంబరు - 15

**"మీరు వారి మధ్యనుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి, అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు, మరియు నేను మిమ్మును చేర్చుకుందును" (2 కోరింథీయులకు 6:17)**

ఎవరైతే ఆత్మీయ విషయములో పాపభీతితో లోకము నుండి ప్రత్యేకముగా ఉండుదురో యరియు ఎవరైతే హృదయము యెక్క సున్నతి కొరకు తన తప్పును ఒప్పుకొని దేవుని కుటుంబము లోనికి చేర్చబడుదురో, అట్టి వారు నీతులు చెప్పేవారి నుండి ఔదార్యముగల వారినుండి, విమర్శకుల నుండి మరియు వెలుతురును అసహ్యించుకొను సామన్య జనము నుండి కూడ వ్యతిరేకమును కనుగొందురు, ఎందుకనగా ఆ వెలుగు వారిలోని చీకటిని పరిహరించును, మరియు వారి శాసనములను, ఇతరమైన వానిని ఖండించును. అయినప్పటికి, ఇది మాత్రమే అనుసరించుటకు మంచి మరియు సురక్షితమైన మార్గము. ఈ రీతిగా నిజమైన ఇశ్రాయేలీయులను సహోదరులుగా గుర్తంచుట మంచిది మరియు ఆ విధముగ నిజమైన గోధుములను గురుగులనుండి వేరుచేయవలెను. **(యేష. 52:11-12) R2512:4**

## సెప్టెంబరు - 16

**"యెహోవా తన ప్రజలకు బలముననుగ్రహించును యెహోవా తన ప్రజలకు సమాధానము కలుగజేసి వారినాశీర్వదించును." (కీర్తనలు 29:11)**

ఒకవేళ నీకు వచ్చు పరీక్షలను మరియు శోధనలను జయించగల సామర్థ్యము ఉండిన యెడల, అది నీ యొక్క గుణములోని సహనము, అనుభవము, సోదరుల యెడల దయ, జాలి, ప్రేమ, సంతోషము, ప్రార్థన యందు కృతజ్ఞతా స్తుతులు చెల్లించు మరియు పై కృప, సహాయమును ఒప్పుకొను విషయములలో సామర్థ్యము పనిచేయును. ఒకవేళ నీ పరీక్షలు నీవు సహించునంత కంటె అధికముగా నున్నచో, అవి నిన్ను త్రొక్కివేయునేమో, ఆ విషయమును మన గొప్ప భారము మోయువాని యొద్దకు తీసుకొని వెళ్లి నీకు మేలైన దానిని భరించు శక్తి కొరకు సహాయము చేయమని ప్రార్థించవలెను. నీకు ఏ మేలు చేయక, నిన్ను గాయపరచువాటన్నిటి నుండి నిన్ను విడిపించుటకు కూడా ప్రార్థించవలెను. **(కీర్తనలు 12:1-2; రోమీ. 5:1-4) R2006:2**

## <u>సెప్టెంబరు - 17</u>

**"మీ యందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడు"- కొలస్సీయులకు 1:27**

నిజమైన ప్రతి దేవుని బిడ్డ, ఖచ్చితమైన వ్యక్తిగత క్రైస్తవ గుణమును కలిగి యుండవలెను. ఆ గుణము కొరకు ఇతర క్రైస్తవుల ఆత్మీయ జీవితముపై ఆధారపడి యుండరాదు. అతడు వాక్య సత్యములను ప్రకటించుచు ఆవిధముగా జీవించుచున్న క్రైస్తవుల ద్వారా వారనుసరించుచున్న సూత్రములను అనుసరించుట ద్వారా వ్యక్తిగతముగ ఆదర్శ క్రైస్తవుడిగా జీవించుటకు తోడ్పడును. కావున ప్రతి ఒక్కరు వ్యక్తగత ఆత్మీయ జీవితము ఖచ్చితముగాను, దేవునికి అనుకూలముగా నుండవలెను. అనగా, ప్రియమ్తైన సోదరుడు, లేక సోదరి యొక్క ఆత్మీయ జీవితము మొదటిగా మనలను పోషించి, పడిపోని గుణము యొక్క సంపూర్ణత్వమునకు తీసికొనివచ్చియున్నది (హెబ్రీ 6:4-6, గలత 1:8 ద్వారా ఇది అసాధ్యము కాదని అపొస్తలుడు రుజువు చేయుచున్నాడు), మన కొరకు మనమే సత్య ఆత్మను అనుగుణమైనదిగా చేసుకొనుచున్నాము. **(హెబ్రీ. 6:4-6; గలతి. 1:8) R3250:6**

## సెప్టెంబరు - 18

**"నా సన్నిధి నీకు తోడుగా వచ్చును, నేను నీకు విశ్రాంతి కలుగజేసెదను" (నిర్గమకాండము 33: 14)**

యెహోవా తన ప్రజలతో నిత్యముగా ఉండును. ఆయన ఎల్లప్పుడు మన గురించి ఆలోచిస్తున్నాడు, మన ప్రయోజనముల కొరకు చూస్తున్నాడు, ఆపదలో కాపాడుచున్నాడు, మనకు లౌకికమైన మరియు ఆత్మీకమైన విషయములను సమకూర్చుచున్నాడు- మన హృదయములను గమనిస్తూ, ఆయన యెడల గల ప్రేమపూర్వక భక్తకి కారణమైన ప్రతి ప్రేరణను గుర్తించుచున్నాడు. మన క్రమ శిక్షణకు, మనలను శుద్ధి చేయుట కొరకు ప్రాబల్యపరచువాటిని అన్ని ప్రక్కల నుండి రూపకల్పన చేయుచున్నాడు. ఆయన యొక్క సహాయము, లేక కనికరము లెక సహవాసము కొరకు మన పిలుపును కూడా ఆలకిస్తున్నాడు. మనము ఆయనను తీరికలేని మధ్యాహ్నఘడియల యందైనను, రాత్రి నిశబ్ద జాగరణ ఘడియలయందైనను పిలిచినట్లైతే, ఆయన ఒక క్షణమైనను కావలినుండి ఎన్నడూ తొలగిపోడు. అటువంటి స్థిరమైన విశ్వాస అనుభవానికి రావడము ఎంత గొప్ప ఆశీర్వాదకరము! నిజమైన దేవుని బిడ్డ ఎవడును ఆయన యొక్క పెంపకమునకు చెందిన ఈ సాక్ష్యము లేకుండా ఉండడు. **(నిర్గమ. 40:34-38) R3251:4**

## సెప్టెంబరు - 19

**"సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము." (యోహాను 17:17)**

మన ప్రభువు ఎల్లప్పుడు, మన ఆత్మీయ జీవితము యొక్క అభివృద్ధి, పురోగమనమును, మనము సత్యము పొందుకొని దానికి లోబడుట యందు ముడిపెట్టియున్నాడు. ప్రతి దేవుని బిడ్డ వాక్యమునకు ముందుగా మనవిచేయు బోధనలయందు జాగ్రత్తగా ఉండవలెను. మరియు క్రీస్తు లేదా పరిశుద్ధాత్మశక్తి, ఆరీతిగ వాక్యమునకు ముందు అభివృద్ధిచెందిన క్రైస్తవులతో ప్రత్యేకముగా మాటలాడును. అది ఆత్మీయ గర్వము, డంబమును వృద్ధి

పొందించును మరియు పరిశుద్ధ వేదగ్రంథము యొక్క హితోపదేశములను, హెచ్చరికలను బలహీనపరచును. ఎందుకనగా వంచించబడ్డవారు, వారిలో ఉన్నతమైన బోధకుడు నివసించుచున్నట్లు తలంచుచున్నారు మరియు సాతాను, ఈ మోసమును వానికి అనుకూలముగా చేసుకొని, దాని చిత్తానికి వారిని బందీలుగా చేయును. **(1 పేతు. 1:22-25) R3251:5**

## సెప్టెంబరు - 20

**"మహా ఘనుడును మహోన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైన వాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించు వాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజే యుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగలవారి యొద్దను దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నాను." (యెషయా 57:15)**

విరిగిన మరియు పశ్చాత్తాపము చెందుతున్న హృదయమును దేవుడు ఎన్నటికిని నిరాకరించడు మరియు అసహ్యించుకొనడను సంగతిని మనము ఎల్లప్పుడు జ్ఞాపకమునందుంచు కోవాలి. కాబట్టి నూతన సృష్టిగా నుండు దేవుని పిల్లలు ఎవరైనను సరే ఏదైనను కష్టములవలన బాధపడుచున్నప్పుడు, వారు దేవుని యొక్క సహవాసము మరియు క్షమాపణ కొరకు వారికి వారే ఆకలిగొని వెదకవలెను. విరిగిన మరియు పశ్చాత్తాప హృదయముతోను వెదకవలయును. అట్టి దేవుని పిల్లలు నిరాశ చెందకూడదు, ఎందుకనగా యేసుక్రీస్తు యొక్క అమూల్యమైన త్యాగము వలన, దేవుడు మనతో నిబంధన చేసికొనియున్నాడు. కాబట్టి ఆయన మనలను అంగీకరిస్తున్నాడు. మరియు యేసుక్రీస్తు ద్వారా...ఆయన యొక్క రక్తముపై నమ్మకము ద్వారా... మనలను సకల పాపము నుండి అది స్వేచ్ఛులనుగా చేయును. ఎవరికి వారి యొక్క పాపముల పట్ల పశ్చాత్తాపము మరియు విరిగిన హృదయము కలిగి యుందురో అట్టివారు "మరణమునకు తగిన పాపమును" చేయలేదని దీని ద్వారా తెలుసుకొనవలయును. వారి హృదయము యొక్క స్థితి దీనిని అపోస్తలులు ప్రకటించిన విధముగా నిరూపిస్తున్నది. కాబట్టి ఎవరైనను " మరణమునకు తగిన పాపమును" చేసినచో, మరల అట్టివారిని తిరిగి

"పశ్చాత్తాపమునకు" పునరుద్ధరించుట అసాధ్యము. **(కీర్తి. 34:15-22) R3255:4**

## <u>సెప్టెంబరు - 21</u>

**"గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను." (కీర్తన. 23:4)**

ప్రభువు యొక్క కృప వలన చిన్న మందలోని గొర్రెలు అపాయమునకు భయపడవు. ఎందుచేతననగా ఆయన వాటిలో మరియు దాని పక్షమున ఉన్నాడు గనుక భయపడవు. ఇదివరకే విమోచన క్రయధనమును చెల్లించి వారిని విమోచించడము ద్వారా ఆయన కృప ఎట్టిదో కనబరచియున్నాడు. మరణము మన ప్రాణము యొక్క నిర్మూలము కాదు కాని, యేసుక్రీస్తులో ఆ గొర్రె వునరుత్థానము వరకు నిశ్చలముగా ఉండుటయే అని హామీ ఇచ్చియున్నాడు, ఈలాగు వాగ్దానముల ద్వారా కూడా ఆయన వారితో ఉన్నాడు. అవి (గొర్రె) మరణపు గాడాంధకారపు లోయలో సంచరించినను అక్కడ కూడా తమ దేవునికి శ్రేష్ఠమైన పాటలను పాడుచు ముందుకి పోవును. ఇది ఎంత గొప్ప ఆశ్చర్యము. ఎవరైతే మనలను ప్రేమించి, తన పవిత్రమైన రక్తముతో మనలను కొనెనో మరియు మనలను మన ప్రియమైన రక్షకునితో సహ వారసత్వమునకు పిలిచిన మన ప్రియమైన రక్షకుడి పవిత్రమైన మరియు గొప్ప నామమును తమకు కలిగియున్న యావత్తులో, వారి యొక్క ఆత్మల ద్వారా స్తోత్రము, గొప్ప స్తుతి గీతములు మరియు పొగడ్తలు చెల్లింపవలయును. **(యెష. 54:3-8) R3269:6**

## <u>సెప్టెంబరు - 22</u>

**"నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను." (కీర్తనలు 23:6)**

మనము తెర అవతల ఎదురుచూచు కృపా క్షేమములు, ఇదివరకే ఇక్కడ ప్రారంభమైయున్నది. కావున దాని నిమిత్తము ప్రశంసించవలయును. ప్రస్తుత కాలములో ఎవరికైనను ప్రభువు యొక్క సంతోషము గూర్చి ఏమి తెలియనిచో స్పష్టముగా వారు ప్రభువు రాజ్యములోని సంతోషము కొరకు సిద్ధపడుటలేదు. వెయ్యేండ్ల రాజ్యపరిపాలనలో, అట్టి ఆశీర్వాదములు, సంతోషము ప్రభువు యొక్క విశ్వాసులకు ఈయబడును. అది ప్రభువును వారు మొదట అంగీకరించిన లేక ఆయనతో వారంతటవారే సమర్పించుకొనిన, క్షణికమైన విషయముతో సంబంధించినది కాదు. ప్రభువు యొక్క కృపాక్షేమములను సుదూర భూతకాలపు విషయములుగా వెనకతట్టు చూడరాదు. కాని అది ప్రస్తుతకాలపు సంగతులుగా గుర్తించి ప్రశంసించాలి. రోజురోజుకూ దేవుని యొక్క కృపాక్షేమములు మనలను వెంబడించును, సేదదీర్చును, బలపరచును, మరియు ఆశీర్వదించును. **(కీర్తి. 16:5-11) R3270:5**

## <u>సెప్టెంబరు - 23</u>

**"పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచున్నాను." (యూదా 1: 3)**

దేవుని వాక్యము అను రక్షణ వలన మరియు దేవుని గుణము కూడా అందులో కలుపుకొని, మన యొక్క మంచి విశ్వాస పోరాటము చెప్పుకోదగ్గ కొలతలో కలిగియున్నాము. సత్యములో నిలబడుట కొరకు ఎంత మూల్యమైనను చెల్లించుటకు, మరియు దౌర్జన్యకారులు ఎందరువచ్చినను మరియు మత విశ్వాసములను ఎదిరించుటకు ఇష్టపడుతున్నామని అర్థం. ప్రభువు అపొస్తలులు ప్రకటించిన విధముగ మనుష్య సంప్రదాయములు లేక సిద్ధాంతముల వలన సువార్తద్వారా వచ్చు గొప్ప ఆనందము కూడ తప్పుగా తెలియజేయబడుతుంది. దేవునికి వందనములు, ఇంకను ప్రజలందరకు సువార్త ప్రకటింపబడుచున్నది, మరలా అపోస్తలుడు చెప్పినట్లు "సత్యము కొరకు పోరాడుటకు నేను ఏర్పరచబడితిని" మనము సత్యము కొరకు పోరాడుటకు అంతకంటే

తక్కువ ఏమి చేయకూడదు. సత్యము దేవుని యొక్క ప్రతినిధి, క్రీస్తు ప్రతినిధి. కాబట్టి నిజమైన సైనికులవలె మన స్థితిని నిలబెట్టుకొనుటకు, మరణము సహా లెక్కచేయక పోరాడవలెను. **(ఫిలి. 1:27-30) R3274:3**

## <u>సెప్టెంబరు - 24</u>

**"గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదు, గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను." (1 కోరింథీయులకు 9:27)**

మాంసము, శరీరమునకు ఒక గుణమున్నది, ఇది నిర్జీవమైన స్థితిలో నుండినా కూడా తిరిగి లేచును. కాబట్టి నూతన స్వభావముగలవారు, మంచి విశ్వాస పోరాటము పోరాడుటకు మరియు జయించువారిగా బహుమానమును పొందుకొనుటకు ఎడతెగక పోరాడుతూ, అవశ్యము శరీరము యొక్క ప్రాబల్యమును జగ్రత్తగా నిర్వహించవలయును. మోసమునకు విరుద్ధముగా నూతన మనస్సు యొక్క ఈ పోరాటములు మంచివి, ఎందుకనగా అది పాపముతోను మరియు పడిపోయిన స్వభావము యొక్క బలహీనతలతో పోరాడుచున్నది. అది విశ్వాస పోరాటము, ఎందుకనగా, అపొస్తలుడు చెప్పినట్లుగా "వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొనుచన్నాము" **(2 కోరి. 5:6)** నూతనసృష్టి యొక్క మార్గము అంతయు విశ్వాస మార్గము, ఇది, విశ్వాస పోరాటము ఎందుకనగా, ఎవడు కూడ తన స్వంత శరీరమునకు, దాని దుష్టప్రభావములకు మరియు కోర్కెలకు విరుద్ధముగా పోరాడి నిలువజాలడు. కాని దేవుని వాగ్దానముల యందు ప్రభువుని సహాయకారిగా చేసుకొని విశ్వాస సాధకము చేయువాడు మాత్రమే నిలువగలడు. **(రోమీ. 6:17-22) R3275:3**

## <u>సెప్టెంబరు - 25</u>

**"దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనము నాయెను." (1 కోరింథీయులకు 1: 31)**

తన స్వంత ప్రాణమును బలిగా ఇచ్చి మనలను కొనినట్టి లేక మనలను విమోచించిన యేసు మన ప్రవక్త లేక బోధకుడుగా, పడిపోయిన మన స్థితిని చూచుటకు ఆయన వాక్యము ద్వారా మనకు జ్ఞానము నిచ్చుచున్నాడు. ఆయనే మన సహాయకుడుగా మరియు మన యాజకుడుగా ఉంటూ మొదట ఆయన మనలను దోష విమోచనము చేసి, తరువాత ఆయన క్రింద యాజకత్వము చేయుటకు మనలను పవిత్రీకరించును లేక ప్రతిష్ఠించును. చివరికి ఆయన రాజుగా, పాపము మరియు మరణపు ఆధిపత్యము నుండి నమ్మకమైన వారిని సంపూర్ణముగా విడిపించి దైవికస్వభావము యొక్క మహిమ, ఘనత మరియు అక్షయతలకు అప్పగించును. ఏలయనగా **(2 కొరింథియులకు 4:14)** "దేవుడు మృతులలో నుండి యేసుతో కూడ మమ్మును లేపును."

హల్లెలూయ! ఎంత గొప్ప రక్షకుడు! నిజముగా ఆయన ద్వారా దేవుని యొద్దకు వచ్చు వారందరిని విస్తృతముగా ఆయన రక్షించుటకు సమర్థుడు మరియు ఇష్టపడుచున్నాడు. **(ఫిలి. 3:7-11బీ 1 కొరి. 1:24-25) R3281:6**

## <u>సెప్టెంబరు - 26</u>

**"క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియైయుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మమూలముగా దేవునికి నివాసస్థలమైయుండుటకు కట్టబడుచున్నారు." (ఎఫెసీయులకు 2: 20-22)**

దినము తరువాత దినము గతించుచుండగా ఈ పరిశుద్ధ దేవాలయముతో మూడు విధములుగా నున్న మన సంబంధమును జ్ఞాపకముంచుకొందుము.

1. మనము ఇంకను సజీవమైన రాళ్ళవలె సిద్ధపాటు క్రమములో ఉన్నాము.

2. రెండవదిగా మందసమును మోయుచున్న గొప్ప యాజక సమూహపు సభ్యులముగా మనము ప్రత్యక్షగుడారము నుండి ప్రభువు నందు పరిశుద్ధమైన దేవాలయపు స్థితికి వృద్ధి పొందుచున్నాము మనలో కొందరు

ఇదివరకే అందులో ప్రవేశించియున్నారు, మరి కొందరు ఇంకను మార్గములో ఉన్నారు.

3. మూడవదిగా ప్రభువు ప్రజలముగా, ఆత్మతోను, వివేకముతోను పాడుట తెలిసికొనవలెను, క్రొత్త కీర్తన యొక్క దైవీక కనికరము, నీతి, ప్రేమ మరియు సత్యమును తెలిసి కొనుటకు సమయము వచ్చియున్నది. ఈ ఒక్కొక్క విషయములయందు మనవంతును నెరవేర్చుచు విశ్వాసము కలిగియుందము. అచిరకాలములోనే మన ప్రయాణము పూర్తియగును, ప్రభువు యొక్క మహిమ దేవాలయమును నింపును. **(1 పేతు. 2:4-9) R3284:1**

## <u>సెప్టెంబరు - 27</u>

**"ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదు." (మత్తయి 4: 7)**

ప్రభువు ప్రజల పై శోధనలు (ఆకర్షణములు ఎడతెగక ధ్వజమెత్తును వారు ఆయన నామముతో ఆశ్చర్యకరమైన కార్యములు చేయుటకు మరియు పరలోక ప్రియులని తమ్మును తమకు మరియు ఇతరులకు ఋజువుపరచుటకు సూచింపబడుచున్నారు. ఇక్కడ మనము నేర్చుకొనవలసిన పాఠమేమనగా, తండ్రి మనకు ఇచ్చిన పనిని లోకమును నమ్మించుటకు కాదు లేక మనపై ఆయన యొక్క అభిమానము చూపుటకు కాదు. మరియు ఆయనలో మనకు గొప్పతనమున్నదని కాదు. కాని, దానికంటే మరి ఎక్కువగా మనము నిదానముగాను, దీనత్వముతోను, కారణము మరియు యదార్థత సార్థకమగునట్లు అనుమతితో మనము వెలుగును ప్రకాశంపనీయవలెను. మనలను చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలిచిన వానికి స్తుతులు చెల్లించెదము మరియు కోరిక నుండి సేవకులయొక్క తగిన స్థితిలో అద్భుతమైన పనివారిగా మరిము సత్య పరిచారకులుగా ఉండుటకు పిలిచిన వానికి స్తుతులు చెల్లించెదము. **(ద్వితి. 6:14-19) R3298:5**

## <u>సెప్టెంబరు - 28</u>

**"నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి, మీ విరోధియైన**

**అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచూ తిరుగుచున్నాడు." (1 పేతురు 5:8)**

సాతాను మనకు వ్యతిరేకి అనే తలంపు ఇది. మనము రక్తమాంసములతోనే గాక, ప్రధానులతోను అధికారులతోను ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహములతోను పోరా డుచున్నాము. మరియొకవైపు కనబడని శక్తుల యొక్క మహత్తైన సహాయ సహకారములను మనము పొందవలయునని నిశ్చయ బుద్ధితో గ్రహించలేకపోయినచో అవి మనలను భయపెట్టును కోరికలను పురికొల్పునట్టి భావములను దృఢముగా ఎదిరించుట ద్వారా, మరియు ప్రభువు చిత్తము కొరకు నిలకడగా ఉన్నప్పటినుండి, మనము దేవునితో బలపడి యుంటున్నాము. అన్ని విరుద్ధముగా ఉండినను మనకైతే ఆయనే శ్రేష్ఠముగా ఉండును. తప్పిదమును చూసిన పిమ్మట సందేహము వలన, దుష్టశక్తుల యొక్క ప్రభావము అధికమగును. **(ఎఫె. 6:10-13) 3300:4; R2568:5**

## <u>సెప్టెంబరు - 29</u>

**"గర్వ హృదయులందరు యెహోవాకు హేయులు." (సామెతలు 16: 5)**

నూతన సృష్టికి వచ్చే ఒకానొక తీవ్రమైన అగ్ని పరీక్ష గర్వము అనే అధికారము క్రిందనున్న లోకాత్మ యందలి ప్రేమని జయించుట. లోక సంబంధమైన గర్వము దేవునిలోని విశ్వాసమును, ఆయన యందు విధేయతను సవాలు చేయును. ఎవరైతే మంచి ధైర్యము కలిగి మరియు ప్రభువు నందు పూర్తి విశ్వాసముగల వారు మాత్రమే ఈ రాక్షసిని జయించగలరు. పూర్తిగ జయించుట కూడా అవసరము %--% అనగా గర్వమును పూర్తిగ అణచివేసి చంపవలెను, అప్పుడే అది ఎన్నటికిని మనలను నాశనము చేయుటకు తలెత్తదు. ఇది వ్యక్తిగతమైన పోరాటము. ఈ రాక్షసికి వ్యతిరేకముగా సరియైన ఆయుదమేమనగా, సెలయేటి నుండి తీసుకొనిన రాయి. అదియే ప్రభువు యొక్క సువార్త, అది ఆయన దృష్టిలో ఏదీ ప్రీతికరమైనదో, అంగీకారమైనదో, తెలియజెప్పుచున్నది. మరియు

"తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును" **(లుకా 14:11)** అను మాటల ద్వారా మనకు నమ్మకమిచుచున్నాడు. ఒక కవి చెప్పినట్లు "ఎక్కడ డంబము అంతమగునో, అక్కడ నిజమైన ఘనత మొదలగును". **(లూకా 14:8; 18:10-14) R3231:1**

## సెప్టెంబరు - 30

**"క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది" (2 కోరింథీయులకు 5: 14)**

ప్రేమను వివరించుట అసాధ్యముగా తోచుచున్నది. దాని ప్రవర్తన గురించి వివరించుటయే మనము చేయగలిగిన ఉత్తమమైన పని. ఎవరైతే అట్టి ప్రేమను దాని గుణములతో కలిగి యుందురో వారే దానిని గ్రహించగలరు. ఆలాగు కాని యెడల దానిని గురించి వివరించలేరు. ఇది దేవునికి సంబంధించినది. హృదయమందు మాటలయందు పనులయందును, ఆలోచనయందు దేవుని పోలియుంటూ, ప్రతి మనుష్య తలంపును, పర్యవేక్షించి వాటిని పూర్తిగా అదుపులో పెట్టినప్పుడే ఆప్రేమ గూర్చి అర్థమగును.

క్రీస్తు శిష్యులవలె లేదా విద్యార్థులవలె, ఆయన పాఠశాలలో మనమున్నాము. దిన దినము ఆయన మనకు గొప్ప పాఠములు బోధించుచున్నాడు. మనము మన బహుమానము యొక్క ఉన్నత పిలుపులోని ప్రతి విధమైన లక్షణములను మరియు వివిధ శాఖల యొక్క లక్ష్యములను సాధించుటకు ఈ పాఠములను చక్కగా నేర్చు కొనవలెను, ఇదియే ప్రేమ పాఠములు. ఇది మన ప్రతిదిన జీవితములోని ప్రతి విధమైన మాటలు, తలంపులు, క్రియలతో సంబంధము మరియు పట్టు కలిగియుండును. ఒక కవి చెప్పినట్లు "ప్రతి సుందరమైన వర్ణము తేలిక - కాబట్టి ప్రతి కృప ప్రేమయైయున్నది." **(ఎఫె. 3:17-19; 1 యోహా. 4:16-21) R3150:2; R3151:5**

## అక్టోబరు - 1

**"నా నాలుకతో పాపము చేయకుండునట్లు, నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును, భక్తిహీనులు నాయెదుట నున్నప్పుడు, నా నోటికి చిక్కము ఉంచుకొందునను కొంటిని." (కీర్తన. 39:1)**

మంచికైనను, చెడుకైనను శరీర అవయవములన్నిటిలో నాలుక దాని ప్రభావములో చాలా బలమైనదని యీ ప్రకటనతో అనుభవమున్న ప్రతి వ్యక్తి పూర్తిగా ఒప్పుకొందురేమో. మన శరీరములో నాలుక కంటె, ఇతర అవయములను సులువుగా మన స్వాధీనములో ఉంచుకొనగలమని అనేకమంది తమ అనుభవపూర్వకమైన పాఠముల ద్వారా నేర్చుచున్నారు. కావున నాలుక సామర్థ్యముగల పనివాడు, అనగా పడిపోయిన స్వభావము యొక్క ప్రతి ఒక్క కోరిక, మోహము, అభిరుచి యి నాలుకనే, ఒక సేవకునిగా లేదా చెడు యొక్క సాధకముగ ఉపయోగించుకొనును కాబట్టి క్రీస్తులో నూతన మనస్సుకు నాలుక లోబడుటకు, తన శరీరము అంగమును అదుపులో ఉంచుకొనుటకు, క్రైస్తవుని విషయములో, ఎక్కువ మెలకువ, జ్ఞానము, జాగ్రత్త అవసరము ఎందుకనగా అది ఎంత మాత్రము తనకు గాని, ఇతరులకు కాని ఆటంకముగ ఉండదు, కాని దీనికి విరుద్ధముగా, ఇది ఇరుకు మార్గమునకు సహాయముగా ఉండును. **(యాకో. 3:3-10) R2156:3**

## అక్టోబరు - 2

**"వెనుక ఉన్నవి మరచి." (ఫిలిప్పీయులకు 3:13)**

మనము వెనుకటి విషయములను మరచి పోవుదుము. ఏలయనగా మనము ఆవిధమగా చేయుట సరియైనది. ఎందుకనగా దేవుడు వాటిని మరచి మన దోషములన్నిటిని ఆయన **(యెషయా 38:17)**, తన వీపు వెనుకతట్టు పార వేసెనని మరియు **(కీర్తన. 85:2)** ఆయన దృష్టినుండి మన దోషములను కప్పవేసెనని ప్రకటించుచున్నాడు ఇది మనలను ప్రేమించి, మన కొరకు మృతిచెందిన వాని శ్రేష్ఠత చేత మరియు ఎవరిని ప్రేమించి, నమ్ముచున్నామో మరియు శరీమందు మనము వారసత్వముగా పొందిన లోపముల ప్రకారము ఇంచుమించుగా, అసంపూర్ణముగా ఎవరి అడుగు జాడలయందు నడుచుటకు

కోరుచున్నామో, ఆయన ద్వారా మన దోషములన్నిటిని కప్పివేసి మరచియున్నాడు. తప్పులు, అజాగరూకత త్వరగా మరవలెనని, తేలికగా ఎంచవలెనని మనము తెలియజేయుట లేదు. కాని, మన సామర్థ్యము మట్టుకు అవి సరిచేయబడవలెను, మరియు ప్రతిదినము ఇట్టి లోపములకు దైవ క్షమాపణ ఆపేక్షించవలెను. **(లూకా 9:59-62) R3306:2**

## అక్టోబరు - 3

**"నీధర్మ శాస్త్రమును ప్రేమించు వారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియులేదు." (కీర్తన. 119:165)**

ఆయన యొక్క కృపలో జ్ఞానములో పెరుగుట కొరకు మరియు ఆత్మఫలములకొరకు మరియు ప్రభువును సహోదరులను సేవించు అవకాశముల కొరకు దేవుని ప్రియ కూమారుని పోలిక యందు మనము మరి మరి అభివృద్ధి పొందుట కొరకు మన విజ్ఞాపనలు ఉండవలెను. ఇట్టి పరిస్థితులలో వాగ్దానము చేయబడిన "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము" వారి తలంపులను, హృదయములను కావలికాయుననుటలో ఎవరు సందేహించ గలరు?

అనేకుల హృదయములను నొప్పించు గొప్ప దుష్టత్వములలో ఒకదానిని, ఈ సమాధానము దానంతట అదే చెదర గొట్టును. సమాధానముతో నిండిన హృదయములో స్వప్రయోజనమునకు అత్యాశకు స్థానము ఉండదు. మనము ఇటువంటి అనుకూలమైన పరిస్థితులచే ఆవరించబడినను, వంచింపబడిన ప్రతినిధుల ద్వారా అపవాది తనంతట తనుగా మనలను చిక్కులబెట్టుచున్నను కూడా, లోకము యొక్క అల్లరికి చింతలకు దూరముగా నుండుట ద్వారా, దైవీక సమాధానము హృదయములో నివసించి దానిని పాలించగలదు. **(రోమీ. 5:1-5; యోహా. 14:27) R3306:3**

## అక్టోబరు - 4

**"యేసు వారితో నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు**

**జాలరులనుగా చేతుననెను." (మత్తయి 4:19)**

మనము స్వీకరించగలిగినప్పుడు, జీవితము యొక్క వ్యవహారము లన్నియు, భవిష్యత్తులో మనకు ఉపయోగకరమైన పాఠములను బోధించును. ఒకవేళ, చేపలు పట్టుటలో ఏదో ఒకటి విశేషముగా సహాయము చేయవచ్చును. ఏదో ఒక విశేషమైనది అనగా, అపొస్తలులు పూనుకొనిన గొప్ప పనిలో ఇంకా మిగిలియున్నది. మన ప్రభువు పిలుచునప్పుడు దీనినిగూర్చి తెలియజేయు చున్నాడు. చేపలు పట్టుటకు బలము, సామర్థ్యము, సరియైన ఎర కావలెను, మరియు ఆ చేపలు పట్టేవాడు చేపలకు కనపడకుండా దాగి యుండవలెను. ప్రభువు ఎంతో విశేషముగా మనలను పూనుకొనమని కోరు ఆత్మీకమైన చేపల వేటలో ఈ నాలుగు విషయములు ఆవశ్యకమైనవి. ఎవరైనా చేపలను పట్టుకొనుటకు ఇష్టపడుతున్నట్లు వాటికి తెలిసినను చాలు అవి సులువుగా జాగురూకపడునని మనము జ్ఞాపకముంచుకొనవలెను. కాబట్టి మానవత్వమనగా దేని ద్వారా అయినను పట్టుబడునప్పుడు సంకోచము మరి ముఖ్యముగా వారు, వారి స్వాతంత్ర్యమును కోల్పోవుదుమని అనుమానము వచ్చినచో, వెనుకాడుదురు. ఆ విధముగా సమర్పణ లోకమునకు అనిపించును. **(మత్త. 13:47-50) R3308:3**

## <u>అక్టోబరు - 5</u>

**"మీ అలసట పడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి" (హెబ్రీయు. 12:3)**

అయ్యో! ఎంతోమంది దేవుని నిజమైన బిడ్డల మనస్సు సొమ్మసిల్లిన లేదా బలహీనమైన యెడల, వారు గొప్ప బహుమానము పోగొట్టుకొను అపాయమున్నది. ఎందుచేతననగా, ఎలా విరోధమైన ప్రవర్తనను యేసుప్రభు గారు విశ్వాసముతో సంహించారో దానిని గూర్చి చింతన చేయుటకు, గ్రహించుటకు మరియు ఎంచుటకు తప్పిపోయిరి. వారు యేసుప్రభువు లోని పరిపూర్ణతను మరియు అంధకారములో నుండి వెలుగు ప్రకాశించునని, ఆయన గూర్చి వ్యక్తీ కరించుచున్న ఈ మాటల యొక్క విలువను తెలుసుకొన

లేకపోతున్నారు గనుక, వీరిలో ప్రకాశించుచున్న వెలుగు కూడా విలువ లేకుండ పోతుంది అనుకొనుచున్నారు. ఎలా యేసు ప్రభుగారి యొక్క ప్రతి ఒక్కొక్క ఇంద్రియము నీతి నిమిత్తము అన్యాయముగా బాధ అనుభవించినదో ఆలోచించినప్పుడు వారు కష్టములను ఓర్చు మంచి సైనికుల వలె కఠినమును సహించుటకు బలపరచబడుదురు. మంచి పనులు చేయునప్పుడు సొమ్మసిల్లరు, మరియు విరోధమైన ప్రవర్తన వలన బలహీనపడరు. **(మత్త. 10:21-28) R3313:5**

## అక్టోబరు - 6

**"మీరు ఎట్టి ఆత్మగలవారో మీరెరుగరు. మనుష్య కుమారుడు మనుష్యుల ఆత్మను రక్షించుటకే గాని, నశింప జేయుటకు రాలేదనెను" (లుకా 9:55,56)**

కాబట్టి ప్రభువు యొక్క శిష్యులందరు, వాక్యమునకు అతిసూక్ష్మమైన విమర్శన చేసెడు మనోవైఖరిని మానుకొనుటకు మరియు ఇతరులు వారి పై కనికరము చూపించమని కోరుచున్నప్పుడు వారిని నశింప జేయకుండ ఉండునట్లు ఎడతగక ప్రభువు వద్ద అభ్యసించవలెను. ప్రభువు స్థిరపరచిన నియమము ఏమనగా ఆయన యొద్ద నుండి ఎంత నిష్పత్తితో ఎదురుచూచుదుమో అంతే దయను ఇతరులకు చూపవలెను. ఇతరులలో తప్పులు వెదకుట, నింద మోపుట, శిక్షింపగోరుట ప్రతి ఒక్కరిని అపరాధులుగ ఎంచుట, అట్టివారి హృదయస్థితి తప్పుడుగా నున్నట్లుగా లెక్కింపబడుచున్నది. దేవుని ప్రజలందరు ఈ విషయములో వారి హృదయములను కావలి కాచుకొనవలెను. ఆత్మీకమైన ఇశ్రాయేలీయులలో, దయ, మంచితనము, ప్రేమ అను లక్షణములు మనలో లేనిచో, ఆయన బిడ్డలముగా కొనసాగలేము. **(రోమీ. 2:1-6) R3316:4,6**

## అక్టోబరు - 7

**"యీ నా మాటలు విని, వాటి చొప్పున చేయని ప్రతివాడు ఇసుకమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును." (మత్తయి 7:26)**

ప్రభువు యొక్క వాగ్దానముల మీద పెంచుకొనిన నిరీక్షణ, ఒకవేళ

క్రియలలో లేని యెడల, అది ఇసుకమీద కట్టుకొనిన నిరీక్షణవలె ఉన్నది. ఇది కేవలము సమయముతో కూడిన ప్రశ్న. గొప్ప పరిక్షా కాలము వచ్చువరకు తెలియదు. మరియు ఆ సమయము వచ్చినప్పుడు అట్టి నిరీక్షణలు ఉపయోగము లేనిదానికంటె అధ్వాన్నముగా నుండును. ఎవరు క్రీస్తు రాజ్యములో పాలి భాగస్థులమగుదుమని తనకు తానే క్షేమముగానున్నానని తలంచుకొని, తనకు తానే హామి ఇచ్చుకొని, అట్టి నిరీక్షణను కలిగియున్న వారు మోసగించబడ్డారని తెలుసుకొందురు. అయితే దీనికి విరుద్ధముగా, ఎవరైతే వారి నిరీక్షణను విధేయతతో కట్టుదురో, ఎవరు వారి హృదయములు వారి నాలుకలు, పాపమును ఒప్పుకొని, ప్రభువును ఘనపరచెదరో, ఎవరు వారి క్రియలు వారి విశ్వాసమును దృఢపరచెదరో మరియు ఎవరు ప్రభువుతో ప్రాణాధారమైన సంబంధము ద్వారా ఫలించెదరో అట్టివారు జీవితములోని ప్రతి విధమైన సంక్షోభములను దాటుదురు, మరియు ఎన్నటికిని కదల్చబడరు, ఎందుకనగా వారు ఎన్నటికిని చలించని పునాదుల మీద కట్టబడియున్నారు. **(యాకో. 2:17-22) R3318:5**

## <u>అక్టోబరు - 8</u>

**"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు." (గలతి. 6:7)**

మనము ప్రతిసారి శరీరేచ్ఛలను విత్తుచున్నాము, శరీరము యొక్క స్వార్థము, అన్యాయము, దుర్ణీతి, కోర్కెలను, మన వృదయములలోను, జీవితములలో అధికారము చెలాయించునట్లు మనము శరీరమునకు అనుమతించుచున్నాము. ప్రతిసారి విత్తునప్పుడు యింకా ఎత్తుట చాలా తేలిక అయిపోవుచున్నది. ఆలాగు అధికముగా విత్తుట ద్వారా మార్గపు ముగింపును అధిక నిశ్చయము చేయును, అదియే మరణము, రెండవ మరణము. దీనికి విరుద్ధముగా ఆత్మనుబట్టి విత్తు ప్రతివాడు స్వార్థము మూలముగా వచ్చు శరీర కోర్కెలపై నిరోధకశక్తి, మొదలగునవి ఉండును. పరిశుద్ధమైన కార్యములలో, గొప్ప కార్యములలో, మంచి కార్యములలో, సత్య విషయములలో ఆత్మీకమైన నడుపుదల యందు నూతన మనస్సు, నూతన సంకల్పము యొక్క ప్రతి అభ్యాసము ఆత్మీకముగా విత్తుటయే. అది అధికముగా ఆత్మానుసారమైన ఫలములు తెచ్చును మరియు ఆత్మానుసారమైన కృపలు తెచ్చును ప్రభువు యొక్క

కృపగల వాగ్దనములతో మరియు ఆయన యొక్క యేర్పాటు శాశ్వతమైన చావులేని స్థితిని మరియు రాజ్యమును తెచ్చును. **(గలతి. 5:16-23) %=3323:5**

## <u>అక్టోబరు - 9</u>

**"అల్ప విశ్వాసులారా, యెందుకు భయపడుచున్నారు." ( మత్తయి 8:26)**

ప్రతి ఒక అనుభవము మనకు సహాయకరముగా ఉండవలెను. ఒకవేళ మొదట్లో, మనము భయపడి, బిగ్గరగా ప్రార్థనలు చేసిన యెడల తక్షణమే నిందలతో పాటు సహాయము కూడా రావచ్చును. "అల్ప విశ్వాసులారా" అను గద్దింపునకు లోనైయున్నాము. అయితే, పాఠము వెంబడి పాఠమును మనకు ఇచ్చుట ద్వారా గొప్ప విశ్వాసమును, గొప్ప నమ్మకమును, గొప్ప సమాధానమును, గొప్ప సంతోషమును, మనము ఆయ్న సముఖములో మరియు సంరక్షణలో మనతోనున్నప్పుడు గొప్ప ధైర్యమును, ప్రతి దుష్టత్వము మరియు విరోధినుండి, విడిపించి, మనలను, మనము వెదుకుచున్న మన గమ్య స్థానమైన పరలోక రాజ్యమునకు క్షేమముగా చేర్చగల ఆయన యొక్క శక్తి మనతోనున్నప్పుడు గొప్ప నమ్మకమును, ప్రభువు మన నుండి ఎదురుచూచున్నాడు, అలాగే మనము కూడా మనలో నుండి వీటిని ఎదురుచూడవలెను. **(మత్త. 6:25-30; 21:20-22) R3325:1**

## <u>అక్టోబరు - 10</u>

**"ప్రాచీన పురుషుని దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు." (కొలస్సి 3:9,10)**

మన మనస్సు ఇష్టతల యందు మాత్రమే పాతవి గతించి, అన్ని నూతన మాయెను. మర్త్యమైనదానిని అమరత్వమైనదిగా ధరించు కొనినప్పుడు, అవినీతి లేదా దుర్మార్గము, నీతిగా హెచ్చింపబడునప్పుడు, మహిమలో, శక్తిలో ఆత్మ స్వరూపులుగ ఎత్తబడుదుము. అప్పుడు మనము నిజమైన మార్పు పొందియున్నాము. కాని ఈ లోపల మెదటి పునరుత్థానములో పాలుపొందుటకు, అర్హులముగ లెక్కించబడుటకు, మన మనస్సులోని అంగీకారమును, మనప్రభువు

మనము ఏలాగుండవలెనని కోరుచున్నాడో ఆలాగుననే మనఃపూర్వకముగ వుండగోరుచున్నట్లు, మనము ఋజువు చేయుట అవశ్యము. మన హృదమములకు మరియు తలంపులకు కఠినమైన నిషా కంటె మరి ఏ విధముగా మరుగైన ఋజువుగ, మన ప్రభువునకు మరియు మన కొరకు చూపించకొన లేదు, ఇది మనకు గొప్ప సహాయముగా ఉండును. **(ఎఫె. 4:17-24) R3307:4**

## అక్టోబరు - 11

**"యెహోవా సేవోపకరణములను మోయువారలారా, మిమ్ములను మీరు పవిత్ర పరచుకొనుడి." (యెషయా 52:11)**

దైవ పద్ధతి, దేవుని సేవకులకు, సాతాను సేవకులకు మధ్య బక స్పష్టమైన చూపించుచున్నట్లున్నది. ప్రభువు యొక్క స్వంత ప్రజలకు మాత్రమే దేవుని గురించి సాక్ష్యమిచ్చే అవకాశము లేదా సత్యము యొక్క రాయబారులుగ ఉండుటకు ప్రత్యేకముగా అనుగ్రహించబడియున్నది. ఆయన సువార్తను ప్రకటించుటకు దుష్టులను లేదా పడిపోయిన దయ్యాలను లేదా దుష్టమనుష్యులను లేదా దుష్ట స్త్రీలను, రాయబారులుగ దూతలుగ కోరుకొనుట లేదు. ప్రభువు యొక్క ప్రజలు ఈ విషయములను జగ్రత్తగా గమనించవలెను, ఎవరెవరు ప్రభువు హృదయముతో ఏకీభవించుటలో సాక్ష్య మివ్వుటలేదో అట్టివారి సేవలు ఏదైనప్పటికిని అసహించుకొనవలెను "భక్తిహీనులతో దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నాడు. నా కట్టడలను వివరించుటకు నీకేమి పని? నా నిబంధన నీ నోట వచించెద వేమి? దిద్దుబాటు నీకు అసహ్యము గాదా! నీవు నా మాటలను త్రోసివేసెదవు" **(కీర్తి. 50:16-22) 3309:4**

## అక్టోబరు - 12

**"అడవి పువ్వులు ఏలాగు నెదుగుచున్నవో ఆలోచించుడి" (మత్తయి 6:28)**

ప్రకృతిలోని సామాన్యమైన సంగతులును గూర్చి క్షుణ్ణముగా అభ్యసించమని మరియు దృష్టి నిలుపుమని యేసు ప్రభువు పిలుచుచున్నాడు. ప్రకృతి జీవన విధానము యొక్క వ్యవహారములోని సంబంధములను నేర్చుకొనుట ద్వారా సరియైన దృక్పథముతో దృష్టి నిలుపుటకు మరియు సృష్టి కర్తపై

విశ్వాసమును వృద్ధి చేసుకొనుటకు అట్టి విదానము సహాయము చేయును మరియు ఆయన ఆవశ్యకముగా ఏ మానవ మనస్సు ఉహించలేని అత్యున్నతమైన, యరియు ప్రసిద్ధమైన గుణముల యొక్క ప్రతినిధిగా మరియు ఆదర్శముగా ఉన్నాడను సంగతిని తెలుసుకొనవలెను. అనగా, ఆయన న్యాయములో, జ్ఞానమందు శక్తియందు, ప్రేమలో సంపూర్ణుడు, కాబట్టి ఈ విధముగా తలంచు హృదయము వృద్ధి పొందును, ఇంకా కృపలో, జ్ఞానమందు, ప్రేమలో కూడా వృద్ధి యగును. చిన్నకార్యములను తలంచని హృదయము గొప్ప విషయములను గ్రహించలేక పోవును. ఆవిధముగా దేవుని గూర్చి సరియైన ఆలోచన నుండి, ఆయన ప్రణాళిక యొక్క సరియైన గ్రహింపు నుండి యరియు ఆయన గుణము యొక్క సరియైన గ్రహింపునుండి ఆటంక పరచబడుచున్నది. **(మత్త. 6:30-34) R3313:2**

## అక్టోబరు - 13

**"నేను నాక్రియల చేత నా విశ్వాసము నీకు కనపరతును" (యాకోబు 2:18)**

ప్రస్తుత యుగములో ప్రభువు ప్రజలు వారి క్రియల వలన కాదు కాని విశ్వాసము ద్వారానే తీర్పు తీర్చబడుదురు అయినప్పటికిని క్రియలు కూడా కావలసి యున్నది. మన క్రియల ద్వారా మన విశ్వాసమును కనుపరచగలము. దేవునికి స్తోత్రములు, మన అసంపూర్ణ క్రియలు కూడా మన ఉద్దేశములు, ఇష్టముల యొక్క విశ్వాస పాత్రతను కనుపరచగలదు. ఒకవేళ మన క్రియలు మన విశ్వాసము యొక్క నిష్కపటమును ప్రభువుకు కనపరచిన యెడల, ఆ విశ్వాసము ఆయనకు అంగీకారముగానుండును మరియు మనము పరిపూర్ణులముగా లెక్కింపబడి ఆయన రాజ్యములో మనకు భాగమిచ్చును. కేవలము మాటలో కాదు, క్రియలో కూడా, ఎవరైతే జీవితములోని కార్యము యందు ప్రయాసపడి వారి ప్రేమను బయటికి కనపరచెదరో వారికి ఇచ్చుటకు ప్రభువు అన్ని గొప్ప మరియు అమూల్యమైనవాటిని దాచి వుంచి యున్నాడు. **(2 థెస్స. 1:4-5, 11-12) R3318:1**

## అక్టోబరు - 14

**"నీతి న్యాయముల ననుసరించి నడుచుకొనుట బలుల నర్పించుటకంటె యెహోవాకు ఇష్టము." (సామె. 21:3)**

మనము ప్రేమలో వృద్ధి పొందవలెను మరియు ప్రేమ ప్రధానమైనది కాని అధిక ప్రేమాభివృద్ధి చేసికొనుటకు ముందు, మనము నీతి న్యాయముల ననుసరించి నడుచుటకు నేర్చుకొనవలెను. మనిషి ఔదార్యముగా ఉండుటకు ముందు, న్యాయమైనవాడిగా ఉండవలెనని సామెతలలో తెలియచేసిన సంగతి సరియైన విధముగా ఇవ్వబడి యున్నది. ఇది దేవుని ప్రజలకు ఉచితముగా ఉన్నది. కాబట్టి నూతన సృష్టిగా ఉన్నవారు ఈ న్యాయమును గూర్చి అంశమును ఎడతెగక అధ్యయనము చేయుచు, దైవ వాక్యములో ఇమిడియన్న పాఠములను ప్రతిదినము ఆచరణలో పెట్టవలెను ప్రేమాభివృద్ధి ప్రారంబింపక ముందే ఇటువంటి గుణము యొక్క సరియైన పునాదిని పొందవలెను, అప్పుడు సరియైన విధములో వృద్ధి పొందుతున్నట్లు కనుగొనెదరు. అన్యాయము మీద లేదా తప్పుడు అభిప్రాయములుగల నీతి మీద కనుగొనిన ప్రేమంతయు మోసమైనది. శిష్యులుగా పరీక్షించుటకు ప్రభువు యిట్టి ప్రేమ కోరుట లేదు. **(మీకా 6:6-8; జెఫ. 2:1-2) 3323:1**

## అక్టోబరు - 15

**"మీరు దేవుని యందు విశ్వాసముంచుడి." (మార్కు 11:22)**

మనము ప్రభువు వెంబడించు నప్పటినుండి, మన యొక్క ప్రతిదిన అనుభములు ఈలాగు ఉన్నవి, మనము అజ్ఞాతశక్తి ద్వారా నడిపింపబడి, సంరక్షించబడి యున్నాము. మనము క్రీస్తు పాఠశాలలో విద్యార్థులుగా ఉండు లక్ష్యము కొరకు, మనమందరము ఆయనను గూర్చి బోధింపబడుదుము, మరియు ఆత్మ యొక్క కృపలలో అధిక అధికముగా వృద్ధి పొందుదుము, మరి ముఖ్యముగా విశ్వాసములో కూడా అధిక వృద్ధిని పొందవలెను. ఈ విశ్వాసము ఎంత ముఖ్యమైనదో మనము ఇప్పుడు దాని విలువను పూర్తిగా గ్రహించలేకపోవచ్చును. ప్రస్తుతం ప్రభువు వెంబడించుటకు పిలువబడిన వారిలో నుండి ప్రభువు ప్రత్యేకముగా కోరుచున్న ఒక విషయము ఇదియే అని అనిపించుచున్నది. మన

విశ్వాసమును బట్టి, మన శ్రమలలో కూడా మనము ఆనందించుచున్నాము. శ్రమలు మనలను సంతోషపరచలేవు, కాని విశ్వాసము శ్రమలకు చేర్చు తలంపుల వలన మనము సంతోషించగలము. అనగా, ఇవి తేలికపాటి శ్రమలు, ఎంతో అతిశయమైన మరియు శాశ్వతమైన ప్రబలత్వము గల మహిమను సొంతము చేసుకొనుటకు, ఈ శ్రమలు మన కొరకై పని చేయుచున్నది. **(2 తిమో. 2:9-12; రోమీ. 5:1-5) R3324:5**

## <u>అక్టోబరు - 16</u>

**ఆయన తుఫానును ఆపివేయగా దాని తరంగములు అణిగిపోయెను (కీర్తన. 107:29)**

మనము మానవ భావోద్రేకములు, ఆటంకములు మొదలగు ఆక్రోశమైన మూలకాల నడుమ ప్రభువు పక్షమున ప్రాతినిథ్యం వహించుచున్నాము. అప్పుడప్పుడు ప్రయాణములో మన హృదయము భయపడును, అయితే మనతో పాటు ఓడలో ప్రభువు ఉన్నాడను విశ్వాసముతో చూడగలిగినప్పుడు, మరియు ఆయన అంగీకరించు సమయములో ఆయన మహాశక్తి యొక్క తలంపును, లోకమునకు తెలియచెప్పబోవు సమాధానపు మార్గము గూర్చి గ్రహించినప్పుడు ఆ భయము పోవును ఒకవేళ తుఫాను గాలులు చాలా భయంకరముగా ఉన్న సమయములో, అనేకమంది భయముతోను, వణుకుతోను మొర్రపెట్టినప్పటికిని, అది మనలను ఆశ్చర్యపరచకుడదు. మనము మన విశ్వాస కొరత పలన ఓడిపోకుండునట్లు, ప్రస్తుత కాలమందలి విలువైన అనుభవముల ద్వారా విశ్వాసమును వృద్ధి చేసుకొనుటకు నేర్చుకోవాలి కావున చీకటి సమయములలోకూడా, మనలను ఎంతగానో ప్రేమించి తన అమూల్యమైన రక్తమునిచ్చి కొనిన ఆయనతో సంతోషించి వాటితో మోషే కీర్తనయు మరియు గొర్రెపిల్ల కీర్తనలు కూడ పాడగల సామర్థ్యము ఉండవలెను. **(కీర్త. 46:1-7) R3325:4**

## <u>అక్టోబరు - 17</u>

**"ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును. ఆయన రెక్కల క్రింద నీకు**

**ఆశ్రయము కలుగును" (కీర్తన 94:1)**

యెహోవా తనయొక్క భక్తిగల మరియు విశ్వాసము గల పిల్లలను తన ప్రేమ వెచ్చదనము తెలిసికొనుటకు తన హృదమమునకు అతి సమీపముగా ప్రోగుచేయును మరియు వారి హృదయములు ఈ విధముగా ప్రత్యుత్తరమిచ్చును.

"యుగయుగములు" నేను నీ కాపుదల క్రింద "నీ గుడారములో నివసించెదను. "నీ రెక్కల చాటున దాగుకొందును, నీవు నాకు ఆశ్రయముగానుంటివి. శత్రువుల యెదుట బలమైన కోటగానుంటివిబీ దేవా, నీవు నా మ్రొక్కుబడులు, సమర్పణ నంగీకరించి యున్నావు. "నీ నామమునందు భయభక్తులు గలవారి స్వాస్థ్యము నీవు నాకనుగ్రహించి యున్నావు". **(కీర్తన 61:4,3,5)**

"నీవు నాకు ఎత్తయిన కోటగా ఉన్నావు. ఆపద్దినమున నాకు ఆశ్రయముగా ఉన్నావు. నీ బలమును గూర్చి నేను కీర్తించెదను. ఉదయమున నీ కృపను గూర్చి ఉత్సాహ గానము చేసదను." **(కీర్తన 59:16) R3331:6**

## <u>అక్టోబరు - 18</u>

**"పనిలో జాగు చేయువాడు, నష్టము చేయువానికి సోదరుడు" (సామెతలు 18:9)**

ప్రభువులో సమర్పణ చేసుకొనిన ప్రజలు ఎవరైనను వ్యర్థముగా, వృథాగా ఉండరు, ఈ భావము లేకున్నప్పటికిని కొందరు కొన్ని అంశములలో ఆయన యొక్క మనస్సును అర్థము చేసుకొనుటలో కొంతమేరకు గొప్ప అభివృద్ధిని కనుపరచెదరు, అట్టివారు అతిముఖ్యమైన కార్యములో ఇంకను కొరతగల వారిగా ఉన్నట్లే, లౌకిక విషయములో గాని, ఆత్మీకమైన కార్యములో గాని పరలోకపు తండ్రి ఇచ్చిన బహుమానములకు తలాంతులకు కృతజ్ఞతలు తెలుపుట ద్వారా అది ఆయనపై అక్కరగల మన మర్యాదను తెలుపుతుంది, మరియు పరలోకపు తండ్రి యొద్ద నుండి మనకు లభించు వాటన్నిటిపై మన నాయకత్వమును తెలుపుతుంది. ప్రభువైన యేసు క్రీస్తు ఉపమానములతో తెలిపిన ప్రకారముగా, ఇప్పుడు మనకు దేవుడు ఇచ్చిన ఆత్మీకమైన మరియు భూసంబంధమైన ఆశీర్వాదములను, మంచి అవకాశములను, దీవెనలను, తలాంతులను ఎవరు దుర్వినియోగం చేస్తున్నారో

లేదా ఏ మేరకు ప్రేమతో మరియు ఉత్సాహముతో వినియోగిస్తున్నారో ఆయన పరిశీలించుచున్నాడు. **(మత్త. 25:14-18; 27-30) R3333:3**

## అక్టోబరు - 19

**"ఉచితముగా పొందితిరి, ఉచితముగా ఇయ్యుడి." (మత్తయి 10:8)**

మనలను చాలా ఎక్కువగా సేదదీర్చి బలపరచిన ఆశీర్వదింపబడిన ఆహారమును ఆకలిగొనుచూ మరియు దప్పిగొనుచూ ఉన్నవారందరికీ అందించుటకు మెలకువగా నుండవలయును. ఒకవేళ తగిన సమయములో వారికి అందించుటకు మనము విఫలమైనచో, వారు ఇతర భోజన పదార్థముల కొరకు వెదుకుతుండగా మార్గము నందు సొమ్మసిల్లి పోవుదురు. విశ్వాస కుటుంబములోని వారందరికి అవసరమైన గొప్ప విషయమును మనము కలిగియున్నాము. ఇదిలేని యెడల వీరు విశ్వాస స్థితిలో నిలువలేరు, అభివృద్ధి పొందలేరు మరియు వారు తప్పక అధైర్యవంతులగుదురు. మనకు ఏదైనను ధన సంబంధించిన రాబడి లేదా సత్యమునకు సంబంధించిన ఏదైనను జ్ఞానము మనము కలిగియున్నను వాటిని, జీవాహారమును ఇతరులకు అందజేయుటకు సహాయపడవలెను. మన సొంత ప్రయోజనము కొరకు మాత్రమే జ్ఞానమును అభివృద్ధి చేసుకొనకూడదు లేదా అందులో పాలు పొందకూడదు గాని, దేవుని కొరకు వినియోగించవలెను. ఆలాగు చేసిన యెడల దేవుడు ఇతరులకు ఆశీర్వాదమును తెచ్చును మరియు మన తలలపై, హృదయములపై ఆశీర్వాదము అధికపరచును. **(1 థెస్స. 1:3-10) R3333:6**

## అక్టోబరు - 20

**"పాములవలె వివేకులును, పావురములవలె నిష్కపటులునై యుండుడి" (మత్తయి 10:16)**

దేవుని ప్రియమైన ప్రజలారా, సత్య సేవలో మీరు చేయు ప్రయత్నములలో సంబంధము కలిగి యుండుట ద్వారా జ్ఞానము యొక్క విలువను నేర్చుకొందురు. మన ప్రభువు పాములవలె వివేకులుగా నుండుటకు పావురములవలె నిష్కపటులై యుండుటకు బోధించుటయే గాక, ఆయన తన సొంత ప్రయాణములో ఈ

పాఠములకు ఉదాహరణ చూపెను. మరొక సందర్భములో ఆయన అపోస్తలులకు ఈలాగు చెప్పెను...**"నేను మీతో చెప్పవలసినవి ఇంక అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింప లేరు" (యోహాను 16:12)** కొన్ని సత్యములను చెప్పునప్పుడు సమయోచితముగా ఉండునని, మరి కొన్ని సత్యములను చెప్పునప్పుడు అవి అసందర్భానుసారముగా ఉండునని, మొదటిగా మనము కూడ నేర్చు కొనవలెను. మరియు వాటిని ప్రకటించుటకు, వివేకముగల పద్ధతులు మరియు అనాలోచిత పద్ధతులు కూడా కలవు. మనము అసత్యమును మాటలాడకపోవుట సరిపోదు. మనము సత్యమును మాత్రమే మాటలాడినంత మాత్రము సరిపోదు, దానికితోడు మనము సత్యము ప్రేమతో మాటలాడుటకు చూచుకొనవలెను. మరియు తర్ఫీదు పొందిన ప్రేమ జ్ఞానమును ఉపయోగించి ఎక్కువ మంచిని సాధించును. **(సామెత. 1:2-6) 3339:5**

## <u>అక్టోబరు - 21</u>

### "తండ్రీ నీ నామము పరిశుద్ధ పరచబడును గాక" (లుకా 11:2)

ఈ వాక్యము ఆరాధనను, దైవికమైన మంచితనము మరియు గొప్పతనము యొక్క తారతమ్యమును తెలియజేయుటయే గాక, దానికి సంబంధించిన గౌరమును కూడా తెలుపుచున్నది, మన విజ్ఞాపన ప్రభువునకు చెప్పునప్పుడు మన మొదటి తలంపు ఏమనగా మనలను గురించి మనమే స్వార్థముగా ప్రార్థించునది కాదు, మరియు మనకు ప్రియమైన వారి యొక్క ప్రయోజనమునకు సంబంధించినదిగా ఉండరాదు, కాని మన యొక్క ప్రతి తలంపులలో లక్ష్యములలో, ఎన్నికలలో దేవునికి ప్రథమ స్థానమీయవలెను. పరలోకపు తండ్రి నామమునకు గౌరవముకాని దానిని గూర్చి ప్రార్థన చేయరాదు. మన గురించి లేదా మన ప్రియులు గురించి కాని ఏమి విజ్ఞాపన చేయవలసిన అవసరము లేదు. ఎందుకనగా, అది దేవుడు పూర్తిగా సమ్మతించని, మరియు మనలను ప్రార్థన చేయవద్దనిన కార్యములు. దేవుని గౌరవించు తలంపు కన్నా బహిరంగముగా చెప్పుకొను క్రైస్తవుల మధ్య తుడిచి వేయబడుతున్న హృదయము యొక్క నాణ్యత గొప్ప ప్రమాదములో ఉండదేమో! **(మత్త. 6:5-8) R3352:2**

## అక్టోబరు - 22

**"నేను త్రాగబోవు గిన్నెలోనిది మీరు త్రాగ గలరా?" (మత్తయి 20:22)**

ఇరుకు మార్గములో మన ప్రభువు యొక్క ధైర్యము మనలను ఆశ్చర్యముతో నింపును. ఎట్టి పరిస్థితులలోను వెనుదిరగని తలంపుగల ఆయన గుణము ఎంతో బలమైనది. ఇతరుల ప్రయోజనాల కొరకు తన్నుతాను బలి చేసుకొనుచు తండ్రి యొక్క చిత్తమును నెరవేర్చుటలో గురి కలిగి యున్నాడు. అపొస్తలులు ఒక గొప్ప మహానుభావుని నమూనాను ఎదుట చూసారు, అదియే వినయములో గొప్పతనము, సేవ ద్వారా జయము.

మనము, ఆయన గిన్నెలోనిది త్రాగి, ఆయన మరణములో మునగనంతవరకు, మహిమకరమైన ఆయన రాజ్యములో మనకు వాటా లేదను సంగతిని మన మనస్సుల యందు స్పష్టముగా కనబడవలెను. మనకు అవసరమైన ఈ అనుభవము పొందుట కొరకు, జీవితములోని అన్ని విషయములను నష్టముగాను, పనికిరానిదిగాను లెక్కించెదము. ఇలాంటి అనుభవము మనకు వచ్చినప్పుడు, మనము భయపడరాదు లేదా విచిత్రమైన అగ్నివంటి శ్రమలు మనలను శోధించవచ్చునను తలంపుతో, మనకు ఏదో విచిత్రమైనది జరిగినదనే తలంపుతో భయపడరాదు. దీనికి విరుద్ధముగా, మనము ప్రభువుతో శ్రమపడి, ఆయనతో పాటు క్రమముగా మహిమ పొందుటకే పిలువబడియున్నాము. **(మత్త. 26:38-42బీ ఫిలి. 3:10-14) R3362:2,5**

## అక్టోబరు - 23

**"మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడై యుండవలెను" (మత్తయి 20:27)**

అన్యులలో పాలకులే ప్రభువులు, వారు పరిచర్య చేయించుకొనువారు తప్ప పరిచర్య చేయరు. కాని యేసును వెబండించు వారిలో ఈ నియమము మార్పు చేయబడును. ఎవడు ఎక్కువగా పరిచర్య చేయునో అతడు చాలా ఎక్కువగా గౌరవింపబడును దైవ సంబంధ విషయముల క్రమములో ఎంతో చక్కదనము ఉన్నది! ఇక్కడ ఉంచబడిన నియమములకు న్యాయబుద్ధిగలవారు ఎంతో బాగుగా సంతోషించెదరు అది ఎంతో సబబైనది మరియు లోకమునకు

చెందిన శక్తికి విరుద్ధమైనవి. నిజముగా ప్రభువును వెంబడించు వారి యొక్క మంచి కార్యముల కొరకు వారి ఉత్సాహమునందు అనగా వారికి అవకాశము దొరికినప్పుడు ఒకరికొరకు ఒకరు పరిచర్య చేయునప్పుడు మరియు అందరికి మేలు చేయునప్పుడు, దేవుని మాటల యొక్క భావమును బట్టి ప్రత్యేకమైన మనుష్యులుగా కనబడుదురు. **(యోహా. 13:3–7; 13:16) R3363:1**

## అక్టోబరు - 24

**“వారాయనను తీసికొని పోవుచుండగా పల్లెటూరినుండి వచ్చుచున్న కురేనీయుడైన సీమోనను ఒకని పట్టుకొని, యేసువెంట సిలువను మోయుటకు అతని మీద దానిని పెట్టిరి” (లూకా 23:26)**

పేతురు, యోహాను, మరియు యాకోబు బోధకుని యొక్క భారమును చూడలేదా, అప్పుడు వారెక్కడున్నారు? వారు సహాయము చేయుటకు పరుగెత్తి రాలేదా? అని మనము తరచు ఆశ్చర్యపడుతూ ఉంటాము! సిలువ మోయుటలో బోధకునికి సహాయము చేసిన సీమోను గొప్ప భాగ్యము నిమిత్తము అసూయ పడుటకు బుద్ధిపుట్టవచ్చును, ప్రభువు సిలువను చిహ్నాముగా మోయుచున్న అనేక మంది సహోదరులకు సహాయము చేయుట మన భాగ్యముగా ఎంచి సీమోను వలె మనము కూడా ప్రతిబింబింపచేసెదము మరియు మన ప్రభువును విశ్వాసముతో వెంబడించువారికి మనము ఏ విధమైన సేవ చేసినా, తన సొంత మనిషికి లేదా ఆయనకు చేసినట్టుగా, పరిగణించునట్లు ప్రభువు సమ్మతించియున్నాడు. ప్రభువు యొక్క కఠిన భారము ఆ చెక్క సిలువ కాదు గనుక, అలాగే ఆయనను వెంబడించువారు కూడా లోకము చూడలేని తన తోటి సహోదరులు మాత్రమే అర్థము చేసికొనగల సిలువభారమును మోయుచున్నారు. **“ఒకని భారముల నొకడు భరించి ఈలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి” (గలతి 6:2) (రోమీ. 15:1–4) R3369:6**

## అక్టోబరు - 25

**“ధైర్యము వహించుడి, మేలు చేయుటకై యెహోవా మీతో కూడ ఉండును.” (2 ది.వృ 19:11)**

ఎవరికైనను బాధ్యత ఉండిన యెడల, వాడు భయపడకూడదు. మనము కనికర పద్ధతిలో, అనగా న్యాయముగాను మరియు ప్రేమగాను అసహ్యామైన పనులు చేయుటకు కోరినప్పుడు, మనుష్యులకు భయపడరాదు, కాని దేవునికి భయపడి, ఆయనను సంతోషపరచు ఉద్దేశము కలిగియుండవలెను.

లోకము దాని పోరాటమును కొనసాగనిమ్ము. చివరకు ముగింపు వచ్చునప్పుడు అది మహిమకరముగా ఉండులాగును ప్రభువు చూచుకొనును. మనలో ఎవరైతే క్రొత్త దేశమునకు సంబంధించియున్నారో, అనగా భూమిలో ఇంకను స్థాపించబడని క్రొత్త రాజ్యమునకు సంబంధించిన వారు, శరీర సంబంధమైన ఆయుధములను కాదు కాని, ఆత్మఖడ్గమును వినియోగించవలెను. మనము మంచి విశ్వాస పోరాటము పోరాడుదము. మన ముందుంచబడిన మహిమకరమైన విషయముల మీద మనస్సు పెట్టెదము, మనంతట మనము నిలుబడుటయే గాక, అదే పరిశుద్ధాత్మ శక్తిని పొందుకొన్నవారికి మరియు పరలోక సైన్యమునకు సంబంధించిన సభ్యులు నిలబడుటకు సహాయము చేయవలెను. ఆయనతో, అనగా ఎవరు శరీమునకు శిరస్సు, మనరక్షణకు నాయకుడిగా ఉన్న ఆయనలో సంపూర్ణులుగ అవుటకు ఇది చేయవలెను. **(నెహె. 4:7-10; 13-14) R3395:4, R3393:5**

## అక్టోబరు - 26

**"ఆయన మిమ్మును గూర్చి చింతించు చున్నాడు, గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి." (1 పేతురు 5:7)**

ఇది ఓదార్పునిచ్చుచున్నది, మరియు ఆ వాక్యము నుండి ప్రోత్సాహించు సలహా వచ్చుచున్నది. అయినప్పటికిని, దేవుని యొక్క కుటుంబములో వారి సభ్యత్వ కాలము బట్టి ప్రభువు ప్రజలు మఱి మఱి అధికముగా, స్పష్టముగా నేర్చుకొనవలెను మరియు క్రీస్తు పాఠశాలలో పోషణము కొనసాగుచుండగా, వారి జ్ఞానమును బట్టి వారి ప్రయత్నములలో ప్రభువు యొక్క నడిపింపు కొరకు అడుగరాదు. వారి కోరికలు భూమిమీద గాని లేక పరలోకమందైనను, నెరవేరబడునట్లు ప్రార్ధనలు చేయరాదు, అయితే ప్రభువునకు వారి గొప్ప, చిన్న భారములను గుర్చి తెలియజేయుచూ, ఆయన యొక్క ప్రేమ, కనికరము తమకు

సముచితమైనదని వారే తెలుసుకోవాలి. మరియు ఓదార్పు కలిగించు ఆయన యొక్క నమ్మకమైన ఈ మాటలే మన మనస్సులోని భారములకు ఉపసమనము కలిగించు తైలమువలె పూయవలెను. ఒకవేళ వారు ఆయన యందు విశ్వాసము మరియు నమ్మకముతో నిలిచియుండినచో ఆయన వారి యొక్క సమస్త అనుభవములను వారికి ప్రయోజనకరముగ చేయుటకు సమర్థుడు మరియు ఇష్టముగలవాడునై యున్నాడు. **(కీర్తనలు 37:3-6; 22:24) R3409:1**

## <u>అక్టోబరు - 27</u>

**"నా కాలగతులు నీవశములోనున్నవి," (కీర్తన 31:15)**

దేవునితో సమర్పణ చేసుకొనిన సేవకులందరు, గొఱ్ఱెపిల్లను వెంబడించినప్పటి నుండి వారి జీవితములను త్యాగము చేయుటకు భక్తి యుక్తమై యున్నారు. ప్రభువు యొక్క సంతోషము నందు సమయములోనైనను పరిపూర్ణము చేయుటకు సిద్ధముగా ఉందురు అది ఏ విధముగానైనను, లేదా ఏ మార్గములో ఆయన అనుమతించినను సరే అది వారు చేయుటకు సిద్ధముగా నుందురు. ప్రభువుతో సమర్పణ చేసుకొనిన వారిలోని ఏలియా తరగతికి చెందినవారు జ్ఞాపకముంచు కొనవలసినదేమనగా...తండ్రికి తెలియకుండ, ఆయన అనుమతి లేకుండ వారి తలలో నుండి ఒక వెంట్రుకైనా రాలుటకు వీలులేదు. మన ప్రియమైన విమోచకుడు, ఏలియా శరీరమునకు శిరస్సునైయున్న ప్రభువు చెప్పినట్లు... "తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా" అను దృక్పథముతో ప్రభువుకు సమర్పించుకొనిన వారి హృదయము ఉండవలెను. వారి హృదయపు భాష, ఒక కవి క్రింద చెప్పిన కవిత వలె ఉండవలెను.

**"నేను ఎన్ని చూచినను ఏమి చూచినను, నేను తృప్తిగ నుందును, కారణం నా దేవుడు నన్ను నడిపించును." (మత్త. 16:24-27; 26:38-39) R3408:5**

## <u>అక్టోబరు - 28</u>

**"ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చి యున్నది. ఆయన నన్ను అభిషేకించెను. దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును, బూడిదకు ప్రతిగా పూదండను, దుఃఖమునకు ప్రతిగా ఆనంద తైలమును" (యెషయా 61:1,2)**

సాత్వికులను, దుఃఖపడు వారిని, ఎవరు వారి స్వంత లోపములను బలహీనతలను తెలిసికొనిన వారిని మరియు ఎవరు ఆశ్రయము కొరకు విడుదల కొరకై చూచువారిని వెదకుటయే మన పని. ఈ లోక పాపములను తీసివేసిన దేవుని గొఱ్ఱెపిల్ల యొద్దకు వారిని నడిపించుటయే మన పనిలో భాగంగా ఉన్నది. వారిని మరణము నుండి సుందరమైన పునరుత్థానమునకు మనము కొనిపోవలెను. ప్రస్తుతము శ్రమలు, దుఃఖము, నిరుత్సాహము, మరియు భారముల యొక్క ఆత్మ యందు ప్రభువు వాగ్దానము చేసిన మహిమకు క్రమేణా తీసికొని వెళ్ళను. అట్టివారికి **"ఉదయమున సంతోషము కలుగును" (కీర్తన 30:5)** అని తెలియజెప్పుట మన పని మరియు లేచి వెంటనే స్తుతి వస్త్రము ధరించుకొని, జీవితములోని క్రొత్తదనములో, "మన దేవుని ప్రేమపూర్వకమైన దయను గురించి వారి నోట క్రొత్త కిర్తనతో" నడువ ఆరంభించుటకు సహాయము చేయుట మన పని. **(యెష. 35:1–10; లూకా 4:18) R3436:1**

## <u>అక్టోబరు – 29</u>

**"ఎటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడువారము కాము; అపాయములోనున్నను కేవలము ఉపాయము లేనివారము కాము; పడద్రోయబడినను నశించువారము కాము. యేసుయొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్ష పరచబడుటకై యేసు యొక్క మరణానుభవమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొని పోవుచున్నాము." (2 కోరింథీయులకు 4: 8–10)**

ప్రస్తుత జీవితములో గొప్ప నిందలను, గొప్ప అవమానము, గొప్ప పరీక్షలు, గొప్ప హింసలను, ఎవరైతే ప్రభువు మరియు సత్యము కొరకు సంతోషముతో సహించినప్పుడు, మన మాదిరి యేసు క్రీస్తు లేదా బోధకుడు పొందిన అదే అనుభవములను కలిగియుందుము. మన విశ్వాసము యొక్క నిష్పత్తి ప్రకారమే అట్టి త్యాగము నిశ్చయముగా బయలుపడును. అందువలన భవిష్యత్తులో గొప్ప బహుమానము పొందెదరు. అపొస్తలుడు చెప్పినట్లు "మహిమనుబట్టి యొక నక్షత్రమునకును యరియొక నక్షత్రమునకు బేధము కలదు. **(1 కొరి. 4:9–14) R2762:4**

## అక్టోబరు - 30

**“ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండ నేరడు” (మత్తయి 6:24)**

**“మీరు దేవునికిని సిరికిని సేవ చేయలేరు”** ఈ విషయమును అనుభవము మరియు పరిశీలన దృఢపరచును. కనుక నియమము ప్రకారము ఆత్మీయ విషయములందు మనుష్యులు చల్లగా గాని వెచ్చగా గాని ఉండుట మనము చూడగలము....కావున మనము “మొదట (ముఖ్యముగా) దేవుని రాజ్యమును వెదకవలెను” అదియే మన ముఖ్యతలంపుగా ఉండవలెను, అనగా అది మన సమయమంతయు, శ్రద్ధ, తలంపు, బలము, ప్రాబల్యము మరియు మనకు గల ఆస్థిని మన నుండి తీసుకొనును. ప్రస్తుతజీవితము కొరకు కావలసిన విషయములు విడువబడునని ఆయనకు తెలియును. పరలోక విషయములకు చెందిన ప్రయోజనమందు మనము ఏవి పరిత్యజించుటకు ఇష్టపడుచున్నామో, అందులో భాగంగా మనయొక్క ప్రేమ మరియు ఉత్సాహము బయలుపడవలెను. **(1 యోహా. 2:15-17) R2765:5**

## అక్టోబరు - 31

**“నీ కృప జీవము కంటె ఉత్తమము. నా పెదవులు నిన్ను స్తుతించును” (కీర్తన 63:3)**

ఎవరైతే దేవుని కృపను రుచి చూచియున్నారో, ఎవరు ఆయన అనుగ్రహము జీవముకంటె ఉత్తమమని తెలిసికొనియున్నారో, భూసంబంధమైన ప్రతి మంచి విషయమును, నిరిక్షణను ఇతరులకు సంతోషముతో చెప్పగోరు మంచి వర్తమానమును సంతోషముగా ఆయన బలిపీఠము మీద ఎవరు ఉంచెదరో, అట్టివారు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలిచిన వాని గుణాతిశయములను బట్టి సంతోషముగా స్తుతులు చెల్లించెదరు. ఈ వర్తమానము మనస్సులో దాచుకొనలేనంత మంచిది. దీనిని ప్రకటించుటకు ఉద్యోగమివ్వనవసరము లేదు, కాని వారు ఇష్టపూర్వకముగా చెప్పవలెను. సంతోషముగా దేవుని అనుగ్రహములోని సంబంధము ద్వారా చెప్పునప్పుడు వారికి ఎంతో కొంత ఖర్చు అగును - శ్రమ, డబ్బు, భూసంబంధమైన స్నేహము, అధిక

ప్రయాసము మూల్యముగా చెల్లించవలెను, లేని యెడల కొన్ని గృహ కార్యక్రమాలను భంగము చేయుటవలన, వారికి లోకము మరియు నామమాత్రపు క్రైస్తవుల నుండి కోప ముఖ చూపు ఖర్చగును. **(ఫిలి. 3:7-14) R2852:4**

## నవంబరు - 1

**"యెహోవా నా నోటికి కావలియుంచుము. నా పెదవుల ద్వారమునకు కాపు పెట్టుము." (కీర్తన. 141:3)**

తమ బాధ్యతను సక్రమంగా చేయు కావలివారు, లేదా సైనికుల యొక్క ఎన్నిక మరియు మన మాటలను, క్రియలను స్థిరముగా ఉండి కావలికాచువారు తక్కువ నిష్పత్తిలో ఉంటారు, ఆ ప్రకారముగా మన మనస్సును, తలంపులను కావలి కాచే సైనిక రక్షకదళం కూడా బలమైనది. ఈ విషయములో ప్రత్యేకముగా చాలా మెలకువ కలిగియుండుట ఆవశ్యకము. "హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును" **(మత్తయి 12:34)**. ఈ సామాన్య సత్యము ప్రత్యేకముగా తిరిగి జన్మించిన వారిలో నిదర్శనమైయున్నది. వీరు, ఇతరుల కంటె, వారి ప్రవర్తనలోను, బాషలోను, నిష్కటముగ నుందురు. హృదయములో సరియైన తలంపులు కలిగియున్నందువలన, వారి మాటతీరు పట్ల, పూర్వము కంటె తక్కువగానే కాపుదల వుంచుకొందురు. కాని, అన్నిటికంటె ముఖ్యముగా వారు అపొస్తలుడు చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనవలెను. **"ఎవడైనను మాటయందు తప్పని యెడల, అట్టివారు లోపములేనివాడై, తన సర్వశరీరమును స్వాధీనమందుంచుకొనగల శక్తిమంతుడును" (కీర్తనలు 39:1-3; యాకో. 3:2, 5-10) R3305:5**

## నవంబరు - 2

**"సెలవిచ్చినవాడు యెహోవా, తన దృష్టికి అనుకూలమైన దానిని ఆయన చేయును గాక" (1 సమూ. 3:18)**

నిజముగా ఏది మనకు అత్యున్నతమైన శ్రేయస్సు కలిగించునో ఎరుగలేము. మనము వేడుకొను మరియు కోరుకొను విషయములు, మనకు ఇది మంచిదని తలంచు సంగతులు%ా%..వాస్తవానికి నష్టకరమైనవిగా ఉండవచ్చును. ప్రతి కష్టము ఆటంకము మరియు సంశయము యొక్క మనోవ్యాకులమును చీకటిలోనుండి విశ్వాసముతో ఎవరు జయించుదురో వారు

ఆశీర్వదించబడినవారు. "ప్రభువు తన వారిని ఎరుగును అని, మరియు ఆయన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూర్చి **(రోమా 8:28)** పనిచేయించుచున్నాడని గ్రహించగలిగినవారు ధన్యులు. **R2806:4**

దేవుని కొరకు మనము ఓర్పుగా కనిపెట్టుకొనియుండవలెను అట్టి అనుభవము మన కొరకు ఇవ్వబడిన దైవ కటాక్షమని ఓర్పుగా స్వీకరించవలెను. దేవుని యొక్క ప్రేమను మరియు జ్ఞానమును మరియు ఆయన యొక్క బలమును విమర్శ చేయకూడదు ఎందుకనగా ఆయన ద్వారానే ప్రతీది మనకు కలిగియున్నది. **(యోబు 1:18-22; 2:5-10) R2806:4, R2888:2**

## <u>నవంబరు - 3</u>

**"మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి ఆత్మసిద్ధమేగాని, శరీరము బలహీనము" (మత్తయి 24:41)**

కొందరు మెలకువ లేకుండా ప్రార్థన చేయుచు తప్పుచేయుదురు, కొందరు మెలకువగా వుండి ప్రార్థన చేయక తప్పు చేయుదురు. మన ప్రభువు ఈ రెండింటిని ఏకము చేసి సురక్షితమైన మరియు సరియైన ప్రార్థనా పద్ధతిని, ఇక్కడ మనకు ఆదేశించుచున్నాడు. మనము మెలకువగా ఉంటూ సాతాను, శరీరము, లోకము యొక్క అతిక్రమణల నుండి మనలను కాచుకొనవలెను. ప్రభువు యొక్క వాక్యమిచ్చే ప్రోత్సాహము కొరకు కనిపెట్టవలెను. ఆ వాక్యము నెరవేర్చుట యందు రుజువులను, ఆయన ప్రత్యక్షతను సూచించు చిహ్నములను, చాలా సమీపముగానున్న పరిపాలన యొక్క గొప్ప మార్పులను కూడా కనిపెట్టవలెను. మనలను విశ్వాసములోను, నిరీక్షణలోను, నిజాయితీలోను, ప్రేమలోను బలపరచు ప్రతిదాని నిమిత్తము కనిపెట్టవలెను. మనము కనిపెట్టునప్పుడు మానక ప్రార్థించవలెను. మనము ప్రభువు యొక్క ప్రజలవలె, మనము కలిసి ప్రార్థించవలెను. మన ఇండ్లలో, ఒక కుటుంబముగా ప్రార్థన చేయవలెను, మనము ఏకాంత స్థలములో రహస్యముగా ప్రార్థన చేయవలెను. **(ఎఫె. 6:18-20; మత్త. 25:1-13) R2775:5**

## నవంబరు - 4

**"దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను" (ఫిలి. 2:7)**

ఏ మనుష్యుడు ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు, మరియు వారిద్దరిని తృప్తిపరచలేడు, మరియు వారిద్దరి అభిరుచులు విరుద్ధమైనప్పుడు, ఇద్దరికి న్యాయము చేకూర్చలేము. మనము దేవునికి, నీతికి సేవచేయుచూ, అదే సమయములో విరోధితో సంతోషముగా అంగీకారముగ నుండలేము మరియు ప్రస్తుత యుగములో ఈ లోకమును పరిపాలించుచున్న "ఈ లోక రాజు" తో ఎవరు శ్రవ్యముగా ఉన్నారో, వారు దేవునికి, నీతికిని సేవ చేయలేరు. దేవునితో సమర్పణ చేసుకొనిన ప్రజలందరు, అనగా ఎవరు దేవుని దగ్గర ధనవంతులుగా ఉంటూ పరలోకములో ధనము సమకూర్చుకుంటున్నవారు సమర్పణ చేసుకొనని వారి మధ్య ఏ కీర్తి లేనివాడిగా ఉండుటకు కోరవలెను మరియు సమర్పణ చేసుకొనని వారి పని ఏదైనప్పటికిని, వారు ప్రస్తుతజీవితము, స్వార్థమును, సిరికిని దాసులుగా నుందురు. మరియు పరలోక రాజ్యమును పొందుటకు ఏ మాత్రము వారి అభిరుచులను త్యాగము చేయరు. **(2 కొరి. 8:9; మత్త. 4:8-10) R2717:5**

## నవంబరు - 5

**"దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు. గనుకను, విశ్వాస విషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము"** (హెబ్రీ. 10:21-22)

ఎవరైతే మంచిపనిని మొదలుపెట్టారో, వారు ఎన్నటికి మారరు అను సంగతిని మనము గుర్తుంచుకొనవలెను. ఇంకను మన హృదయము ఆయనతో పొందిక కలిగియున్నచో, ప్రాయశ్చిత్తముతో ఇంకను మన విశ్వాసముగాను, దృఢముగా నున్నచో, ఇంకను మన సమర్పణ నిండుగాను, సంపూర్ణముగా నుండిన యెడల, అట్టి సమయములో మన వ్యహారముల యందు మన స్వంత చిత్తమును గాక ఆయన చిత్తమును మాత్రమే నెరవేర్చకోరుదుము అప్పుడు మనకు

నిజముగా పూర్తి హామీ గల విశ్వాసముండును, ఎందుకనగా దేవుడు మారనివాడని తెలియును, ఇంకను మనము ఆయన వాగ్దానములు, ఏర్పాట్ల యందు వున్నామని తెలియును. ఆయన కృపగల దైవసహాయములన్నియు మనకొరకే అభ్యసించబడుచున్నదని తెలియును. ఇది విశ్వాసమునందు పూర్తి హామీ – ప్రభువు నందు పూర్తి నమ్మకము కలిగియుండుట. **(హెబ్రీ. 9:11-15) R2643:1**

## <u>నవంబరు - 6</u>

**"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది." (రోమీయులకు 12: 1)**

మనకు కలిగియున్న సమస్తమును దేవుని సేవ కొఱకు సమర్పించుట యుక్తమైనది మాత్రమే గాక, అది చాలా తక్కువ అర్పణయై ఉన్నది – అనగా మన యెడల ఇట్టి జాలి కృప కనబరచిన వానికి మనము నిజముగా ఇవ్వలనుకున్న దానికంటె చాలా తక్కువ అర్పణయై ఉన్నది. మనకు చెందిన ఇట్టి సమర్పణకు పారితోషికములు జతచేయబడకపోయినను, మనము పై చెప్పిన విధముగా తెలిసికొనవలెను ఎందుచేతననగా దేవుడు ఎక్కువగా గొప్ప పారితోషికములు, ఆశీర్వాదములను చేర్చినప్పుడు, మనము వాటిని తిరస్కరించిన యెడల, అది దైవకృపను అగౌరపరచినట్లు, మరియు మన బుద్ధి, వివేచనల యొక్క బలహీనతకు సూచనగా ఉన్నది. అట్టి తిరస్కారము కొన్ని సంవత్సరములనుండి దేవుని ఐక్యమందున్న శాశ్వతమైన సంతోషము, ఆశీర్వాదము మరియు మహిమలతో, నిలకడలేని అల్పమైన స్వయ చితమును సమతౌల్యం చేయలేక పోవుచున్నది. **(లేవీ. 22:21-22; రోమీ. 6:8-13) R2642:5**

## <u>నవంబరు - 7</u>

**"యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము**

**నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడిన వారి ఆత్మలను చూచితిని" (ప్రకటన 20:4)**

ఈ శిర చ్ఛేదనము ఉన్నది ఉన్నట్లు కానిదై అలంకారముగా చెప్పబడినప్పటికి, దీనికి లోతైన భావము కలదు. అది స్వయ ఇచ్ఛ యొక్క మరణమును సూచించుటయే గాక, ఇతర శిరచ్ఛేదములను కూడ సూచించుచున్నది. అవేవనగా ప్రభుత్వములు, న్యాయ నిర్ణేతలు. యేసు తప్ప మరి ఏ ఇతర శిరస్సు ద్వారా గుర్తించబడరు, ఆయనే దేవుడు నియమించిన సంఘము యొక్క శిరస్సు, అదియే ఆయన శరీరము అధికారముల నుండి స్థాపనముల ఉన్నతాధికారుల నుండి వేరగుట మాత్రమే గాక, మన స్వయ చిత్తమును విడిచిపెట్టవలెను. దానికి బదులుగా మన ప్రభువైన యేసు యొక్క నాయకత్వమును, ఆయన చిత్తమును అంగీకరించవలెను. **రోమా 6:3లో** ఇదే ఆలోచనను అపొస్తలునిచే మన దృష్టికి తేబడెను, అపొస్తలుడు వాక్యము ద్వారా ఇలా ప్రకటించుచున్నాడు, మన క్రీస్తు శరీరములోనికి ఆ శరీర సభ్యులముగా, ఒక శిరస్సు క్రీస్తు క్రింద ఉన్నాము, క్రీస్తు ద్వారా మరణములోనికి కూడ బాప్తిస్మము పొందితిమి అనగా మన స్వయ చిత్తముల యొక్క పూర్తి సమర్పణను మరియు తుదకు మరణము వరకు నమ్మకముగా మన జీవితములను ఆయనకు సమర్పించుటయే. **(1 యోహా. 2:15-17) R2700:6**

## <u>నవంబరు - 8</u>

**"దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింప కూడదు" (నిర్గమ. 20:7)**

ఈ దేవాజ్ఞ ఆత్మీకమైన ఇశ్రాయేలీయులకు ఇవ్వకపోయినప్పటికి, అందులోని ఆత్మ మనకు ఏలాగు వచ్చునో వెనువెంటనే తెలుసుకొనినందువలన, మనము క్రీస్తు యొక్క శరీర అవయముగా ఎంచబడుచున్నాము. శరీర సభ్యులందరికిని ఆ శిరస్సు యొక్క పరిశుద్ధ నామము సొంతము. ఆయనతో వివాహము చేసికొనిన వారందరికిని వరుడు యొక్క కీర్తిగల నామము సొంతము. ఈ చింతన మనకు ఎంతో జాగరూకత ఇచ్చును మరియు ఇది ఎంత తగినదని

మనకు మనమే చెప్పవలెను “నేను దేవుని యొక్క నామమును వ్యర్థముగా పెట్టు కొనలేదని చెప్పిచూడవలెను”. ఈ లోకము ఆయన ప్రతినిధిగా మరియు దూతగా నా స్థితి యందున్న గౌరవము, ఘనత మరియు బాధ్యతలను నేను ప్రశంసించెదను. నావలన సాధ్యమైనంతవరకు ఆ నామమునకు అమర్యాద రాకుండ చూచుకొందును. మరియు దాని కొరకు నేను మేలకువతో నడచుకొందును. దానికి వ్యతిరేకముగా ప్రతి తలంపుతోను, మాటతోను, క్రియలోను, ఆయనకు గౌరము తెచ్చెదను. **(యెహే. 43:7-9; సామెత. 30:8-9) R3275:2**

## <u>నవంబరు - 9</u>

**“శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొక దానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరెవి చేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు.” (గలతి. 5:17)**

ఇక్కడ శరీరమునకు మరియు నూతన మనస్సుకు మధ్య ఎడతెగని గొప్ప పోరాటము జరుగుతూనే యున్నది. అయినను నూతన మనస్సు తనంతట అదే స్థిరముగా చేసుకొని, శరీరమును నూతన బుద్ధి క్రింద పెట్టును, నూతన బుద్ధికి లోబరుచుకొనుటకు బలవంతము చేయునప్పటికిని, మర్త్యమగు ఈ శరీరము, వాస్తవముగా మరణించలేదు, అది ఈ లోకముతో మరియు విరోధితో విడువకుండ సంగత్యము చేయుచున్నందువలన, అది నూతన మనస్సు లేదా చిత్తమునకు విరుద్ధముగా ఈ లోక సంబంధమైన చింతనను, అత్యాశలను, పద్ధతులను, ప్రయత్నములను, విరోధములను మరియు తిరుగుబాటును మరల ఎడతెగకుండ ఉత్సాహపరచును. ఏ పరిశుద్ధుడును యీ విధమైన బాహ్య మరియు అంతర్గత పోరాటముల అనుభవములు లేకుండ ఉండదు. అది అంతమువరకు పోరాటమై యుండవలెను, లేనిచో ఏ గొప్ప బహుమానము కొరకు మనము పోరాడుదుమో అది పొందలేము, నూతన సృష్టి మర్త్యమగు శరీరమును, ప్రభువు యొక్క కృప, బలము ద్వారా పలుమార్లు వశపరచుకొనినప్పటికిని మరణము వరకు యీ పోరాటము యొక్క నిలుపుదల ఉండదు. **(ఎఫె. 6:10-**

**18; 2 తిమో. 4:7-8) R3275:2**

## నవంబరు - 10

**"ప్రేమ దుర్నీతి విషయమై సంతోషపడక, సత్యమునందు సంతోషించును" (1 కొరింథి. 13:6)**

ఒప్పు, తప్పును గూర్చిన సూత్రములు, నా మనస్సులో దృఢముగా స్థిరపడి యున్నదా? మరియు నేను సరియైన దాని ప్రకారము నడిచి, తప్పును ప్రోత్సాహించక, పూర్తిగా వ్యతిరేకించుచున్నానా? తప్పు వలన నాకేదైనా లాభము కలిగినను, దానిని ఖండించుచున్నానా? నేను సరియైన దానిని, సత్యమును అంగీకరించినందువలన, భూసంబంధమైన ఆసక్తులు వ్యతరేకమైనప్పటికి లేదా నాకు ముందుగా తోచిన కొన్ని ఆలోచనలు తారుమారైనప్పటికిని దాని వృద్ధియందు ఆనందించుటకు మానలేను. ఇక్కడ, అపొస్తలుడు వివరించే దేవుని ప్రేమ, ప్రభువు యొక్క ప్రజల ఆత్మ శక్తియైయున్నది. ఇది మానవుని స్వార్థమునకు అతీతమైనది. ఇది నియమితమైన సూత్రములపై ఆధారపడి యున్నది. దినదినము, మరింత ఎక్కువగ, స్పష్టముగా అగుపడును మరియు పరిస్థితులు ఏమైనప్పటికి, వాటిని మనము ఎల్లవేళలా స్థిరముగా అనుసరించవలెను. **(మత్త. 22:37-40; 1 కొరి 13:1-8) R3151:3**

## నవంబరు - 11

**"మీ మట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును గలవారై యుండుడి " (2 పేతురు 1:5)**

ప్రభువు ప్రజలలో వచ్చిన ఒక గొప్ప చిక్కు ఏమనగా, సరియైన మార్గమును నిశ్చయించుకొని, ఆ ప్రకారముగా దురాకర్షణలను నిరోధించుచున్నప్పటికిని, వారు సరిపడిన విధముగా అనుకూలమైన క్రియ చేయరు. అనేకులు దురాకర్షణ చేయువానికి నేను ఇప్పుడు ఫలించకుండునట్లు నిశ్చయించుకొనియున్నానని చెప్పుదురు. కావున వారి వారి స్వంత బుద్ధిని

నిస్సహాయుని చేసి, దురాకర్షణ చేయువాడు తిరిగి వచ్చుటకు అవకాశము ఇత్తురు. మన ప్రభువు మార్గము సరియైనది, కావున దురాకర్షణ చేయువాడిని శాశ్వతముగా వెళ్ళగొట్టవలెను. మనము అనుకున్నదాని మీద స్థిరముగా నిలువబడి యుండవలెను. సాతానుతో ఈ రీతిగ చెప్పవలెను "సాతానా, నన్ను వదలిపో, నేను నా దేవుని మాత్రమే ఆరాధించి సేవింతును". **(1 పేతు. 5:6-10) R3299:6**

## నవంబరు - 12

**"అవిశ్వాసివి కాక, విశ్వాసివై యుండుము" (యోహాను 20:27)**

దేవుని యందు, ఆయన మంచితనము నందు, ఆయన శక్తియందు, ఆయన విజ్ఞానమునందు, ఆయన ప్రేమయందు, నమ్మకమును, విశ్వాసము అభ్యసించని యెడల, మనము ప్రభువు యొద్దకు వచ్చుట అసాధ్యము. విశ్వాసము అనునది అభివృద్ధి పొందవలెను, గలిలయ సముద్రముపై శిష్యులు యేసు ప్రభువు నావలో వెళ్ళుచుండగ తుఫాను కలుగగా, భయముతో కేకలు వేసిన క్రమ క్రమముగా విశ్వాసములోబలపడి, ప్రభువు లేకుండినను, ఆయన యొక్క జాడను ఎక్కడ కనుకొనకపోయినను ప్రభువును నమ్మినట్లు బైబిలు చెప్పుచున్నది. అదేవిధముగా ప్రభువు నందు విశ్వాసములో అభివృద్ధిపొందుటయే మన అనుదిన పాఠములో భాగమై యున్నది. మన పాత జీవితములలో జరిగిపోయిన అనుభవములను గూర్చి ఆలోచించు ఈ పాఠములన్నిటిని ఆయన వాక్యము మూలముగా కూడా ఆలోచించినప్పుడు, ఆయనలో మన విశ్వాసము వేరు పారి స్థాపితమగును. **(ఎఫె. 3:16-19; కొలస్సీ. 2:6-9) R3338:5**

## నవంబరు - 13

**"మీకు అక్కరగా నున్నవేవో మీ తండ్రికి తెలియును" (మత్తయి 6:8)**

దేవునికి మన విజ్ఞాపనములు, మన కోరికలు, మన మొర్రలు - హృదయ పరిశుద్ధత కొరకు, ఆయన ఆత్మతో నింపబడుట కొరకు, ఆత్మీయ ఆహారము

కొరకు, విశ్రాంతి కొరకు, బలము కొరకు ఉండవలెను. సహజమైన (శారీరక) విషయములలో, నూతన సృష్టిగా మన ఉత్తమ ప్రయోజనములు ఏమైయుండునో, మనము గైకొను మార్గము ఆయనకు తెలియును మనము ఈ విషయమును ఆయనకు వదలివేయవలెను.

ఆయన మనకు అనుగ్రహించని విషయముల కొరకు మనము ఆయనకు బలవంత పెట్టినప్పుడు, మనలను చూచి ఆనందించలేడు. ఏలయనగా ఆ విధముగా చేయుట ఆయన యందు విశ్వాసమునకు నిదర్శనము కాదు, గాని దానికి విరుద్ధముగా – మనకు అవసరమైన విషయములను అనుగ్రహించునట్లు చెప్పు ఆయన వాగ్దనముల యందు ఆయన మరచిపోయినట్లు లేదా నిర్లక్ష్యము చేయుచున్నట్లు, భయము స్పష్టపరచుచు, మన సందేహములకు నిదర్శనముగా ఉన్నది. **(మత్త. 6:26-34) R3338:6**

## <u>నవంబరు - 14</u>

**"మీమట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు." (అపో. 20:-30)**

దేవుని సంఘమునకు క్రమశిక్షణ, పరీక్ష ఆవశ్యకము. మరియు దేవుని సంఘము యొక్క చివరి ఆమోదము కొరకు ఈ ప్రాబల్యము ఆవశ్యకము. వాటిని జయించు వానికి గొప్ప బహుమానము యొక్క వాగ్ధానము ఇవ్వబడియున్నది. మనము క్రీస్తుతో రాజ్యపాలన చేయవలెనంటే, దేవుని భక్తికి చెందిన పరీక్షల ద్వారా, ఆయన వాక్యము పై విశ్వాసము ద్వారా, సత్యము కొరకు పట్టుదల ద్వారా, మరణము వరకు హింస మరియు దూషణను ఓర్పుతో సహించుట ద్వారా, రాజ్యపాలన చేయుటకు మనకు యోగ్యతను మనము తప్పక నిరూపించుకొనవలెను, మరియు తగిన కాలములో ఆయా సంఘమును ఉన్నత స్థితిలో బెట్టుటకు, రక్షించుటకు దేవుని ఉద్దేశ్యము బలమునందు సంకోచములేని

నమ్మకము ద్వారా కూడా నిరూపించుకొనవలెను. అటువంటి విశ్వాసముగల వారికి 91వ కీర్తనలో ఆశీర్వదించబడిన ఓదార్పు వచనములు గలవు. **(మత్త. 7:13-20) R3331:3**

## <u>నవంబరు - 15</u>

**"ఆయనయందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు." (1 యోహాను 2: 6)**

పై వాక్యములో తెలిపిన విధముగా అనగా, ఆయన యందు నిలిచియున్నవాడనని చెప్పుకొనువాడు ప్రభువగు యేసుక్రీస్తు వలె సహజమైన ప్రవర్తనతో మరియు ప్రతిఒక్కొక్క మంచి కార్యములతో మాత్రమే సంబంధం వుంచుకొని, దీనికి దుష్ట కార్యములను విసర్జించి ఆయన నడిచిన త్రోవలో నడవవలెను. అతడు సాధ్యమైనంతవరకు సమీపముగా యేసు అడుగుజాడల యందు నడువవలెను. శరీరములో కూడా సంపూర్ణిడిగా ఉన్న మనప్రభువు వలె మనము కూడా అన్ని విధముగా సంపూర్ణులుగా నడవవలెనని గాని, నడవగలమని అర్థము కాదు అయితే మన ప్రభువు నడిచిన అదే మార్గములో అదే దిశలో అదే లక్ష్యమువైపునకు మరియు ఆయన అంగీకరించిన, మరియు స్థాపించిన అదే మార్గములో మనము కూడ నడువవలెనని పై వాక్యము అర్థమిచ్చుచున్నది. **(యోహా. 15:4-11) R3237:5**

## <u>నవంబరు - 16</u>

**"ఈమె తన శక్తి కొలది చేసెను" (మార్కు 14:8)**

మన ప్రియమైన విమోచకునితో వ్యక్తిగత సంబంధము కలిగి యుండుట మనందరి భాగ్యము. అదిగాక, ప్రభువు యొక్క సహోదరులను ప్రేమ, కరుణ, సంతోషము, మరియు సమాధానమనే సువాసన గల పరిమల ద్రవ్యములతో అభిషేకించబడడము మన యొక్క భాగ్యము. ఇది మనలను మనము క్రీస్తు కొరకు

ఆత్మ త్యాగము చేయునంత అధిక గౌరవప్రదమైనది. మన పెద్ద సహోదరుడు (అన్న) యేసు ప్రభువు యొక్క అంచనాలో ఇది ఎంతో ప్రియమైనది, ఎందుకనగా ఆయన ఈలాగు సెలవిచ్చియున్నాడు.... నా సహోదరులకు ఉపకారము చేసినవారు నాకు చేసినట్లే లేదా వారికి చేయని వారు నాకు చేయనట్లే..." యని వారికి సంబంధపరచి తెలియజెప్పి యున్నాడు. మన హృదయము మన యొక్క చలువరాయి పెట్టె, అది మంచి ఇచ్ఛలను కనికరములను, మరియు ప్రేమను అన్ని వైపుల నుండి సమృద్ధిగా మరియు మధురమైన పరిమళ ద్రవ్యముతో నిండినదై వుండవలెను. ప్రత్యేకముగా క్రీస్తు వైపు, శిరస్సు వైపు, ఆయన శరీర భాగములన్నిటి వైపు, సంఘము వైపు ప్రత్యేకముగా ఇప్పుడు మనతో అడుగున (పాదము) యున్న సభ్యులవైపు, అంటె ఎవరిపైన మధురమైన సువాసన త్తైలము వంటి ప్రేమ మరియు సమర్పణను దేవుని యొక్క నామములో విశేష అధికారంతో కుమ్మరించగలమో వారిని గురించి ఇప్పుడు ప్రత్యేకముగా చెప్పబడి యున్నది. **(మార్కు 12:38-44; మత్త. 10:40-42) R2448:5, R2744:3**

## నవంబరు - 17

**"నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి, తనదూతలకు ఆజ్ఞాపించును." (కీర్తన 91:11)**

వాక్య భావమేమనగా, దేవుడు, కొందరు ఉపదేశకులను, ఉపాధ్యాయులను లేవనెత్తును. ఎందుకనగా వారు "మీ గురించి లెక్క అప్పగించుట కొరకు మీ ప్రాణములను కనిపెట్టుకొని యుందురు". నిజముగా అబద్ద బోధకులు కూడా లేతురు, వారు దేవుని వాక్యమును భ్రష్టుపట్టించెదరు, కపటమైన కుతర్కముల మన ఆత్మలను నాశనముచేయుటకు ఇష్టపడుదురు. కాని "మన ప్రభువు సెలవిచ్చునదేమనగా" దేవుని బిడ్డల యొక్క విశ్వాసము యొక్క ప్రతి మూలకమునకు నిరాడంబరమైన హృదయము ఆవశ్యకము మరియు వాక్యము ద్వారా అన్ని విషమములను జాగ్రత్తగా ఋజువు పరచుకొనవలెను. వారు నిజము నుండి అబద్ధమును సరిగా కనుగొనగలరు మరియు ఆలాగు చేసిన తరువాత, అపొస్తలుడైన పౌలు **(హెబ్రీ 13:17)** అను వాక్యము ద్వారా నమ్మికగా ఉండమని

సలహా చెప్పుచున్నాడు. మన ప్రభువు, మన కాపరి నిజమైన గొఱ్ఱెలను గూర్చి జాగ్రత్త వహించును. **(హెబ్రీ. 13:7-17) R3332:7**

## నవంబరు - 18

**"యెహోవా యందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన దూత కావలి యుండి వారిని రక్షించును" (కీర్తన 34:7)**

భూసంబంధమైన శక్తులు వ్యతిరేకముగా నున్నప్పుడు, సాతాను శక్తులను ఎదిరించుటకు శక్తిలేనప్పుడు, రక్తమాంసములలో నున్న శత్రువులతో ఉన్నతమైన స్థలములలోని ఆత్మీయ దుష్టత్వముతోను, సాతాను మరియు వాని దుష్ట సహచరులతో పోరాడుతున్నట్లు గ్రహించినప్పుడు, క్రైస్తవుని నమ్మకము ఎలా విస్తరించును. అయినను మరొకవైపు చుడాలి. మన పక్షము నున్నవాడు, మనకు వ్యతిరేకముగా నున్న వారందరికంటె గొప్పవాడు మరియు పరలోక సైన్యము దేవుని చిత్తమునకు లోబడియుండును, వారు దైవిక జ్ఞానము ప్రకారముగా, దైవ హేతువును అభివృద్ధి చేయుటకు ఏర్పాటు చేయబడియున్నారు. **(మత్త. 18:10; 4:3-11) R2140:6**

## నవంబరు - 19

**"నిద్రపోక, మెలకువగా ఉండి, మత్తులము కాక యుందము" (1 థెస్స. 5:6)**

ప్రభువు అంగీకరింపదగిన సేవ విషయమై, మనకు ప్రభువైన దేవుడు ఇచ్చు సూచలన్నిటిలో మనము ప్రకటనను జాగ్రతగా తీసికొనుటలో కనిపట్టుకొని ఉందుదుము. సాధ్యమైనంతవరకు మన ప్రధాన యాజకుని అడుగుజాడలలో నడుచుటకు శ్రమపడునప్పుడు మనలను మనము పరిశీలించుకుందాము. మనము నిరర్థకము కాకుండునట్లు మత్తులము కాక ఉందుము. అనగా ప్రభువు నందు ఆనందముగాను, సంతోషకరముగా వున్నప్పుడు, మనము లోక తాపత్రయముల నుండి విడుదల పొందగలము, ఇతరులు మన తండ్రి యొక్క గుణమును మరియు ప్రణాళికను అపార్థము చేసుకున్నందువలన మనవలే

ఉండలేకపోతున్నారు. అయినప్పటికిని, మనము ప్రభువు యొక్క సేవకు సంబంధించిన ప్రస్తుతము మనకు ఉన్న అవకాశములను మరియు ప్రత్యేక హక్కుల కొరకు మనఃపూర్వకముగా ప్రశంసించుటలో మత్తులము కాకుందుము. మనము మత్తులై ఉన్నప్పుడు ఆలోచన లేకుండ నిర్లక్ష్యము చేయుదుము. అవకాశములను, ప్రత్యేక హక్కులను మన చేతనుండి జారవిడుచుకొని తరువాత బాధపడుదుము. **(1పేతు. 5:8-10) R3056:5**

## నవంబరు - 20

**"మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు." (2 పేతురు 1:10)**

మన అతిక్రమములను మరుగు చేయుటకు మరియు మన అనుదిన అపరాధములకు పరిహారం చెల్లించు క్రీస్తుయొక్క నీతిని లక్ష్యపెట్టక, ఇట్టి క్రియలు సంపూర్ణముగా చేసినను ఇంద్రియ నిగ్రహము కలుగదు. అయితే మన విశ్వాసమును క్రీస్తు యొక్క నీతిలో పెట్టిన యెడల, మరియు మన సామర్థ్యము మట్టుకు ఈ కృపలను మనము అభివృద్ధి చేసుకొన్నట్లయితే, మనము తొట్రిల్లము. మనము చేయగలిగినవన్నియు మనము చేసినప్పటికిని, మనము ఇంకను మన నీతిని నమ్ముటకు ధైర్యము లేని యెడల నిష్ఫలమైన పనివారు గానే ఉన్నాము కాని క్రీస్తు నందు విశ్వాసము ద్వారా మనదైన సరిపోయిన దుస్తులలో స్థిరమైన శ్రద్ధ ద్వారా వ్యవహరించవలెను. క్రీస్తు యొక్క నీతి, పాపమును విడిచి పెట్టుటకు కోరుకొనినట్టి వారికే చెందునని, మరియు "పరిశుద్ధత లేకుండ, ఎవడును ప్రభువును చూడడు" అను లేఖనము ననుసరించి తెలిసికొనుచు మన సొంత రక్షణ కొఱకు భయముతోను, వణుకుతోను వ్యవహరించవలెను. **(హెబ్రీ. 3:1-6) R2155:6**

## నవంబరు - 21

**"మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచు కొనుడి." (యాకోబు 1:2)**

సందేహము లేకుండ పరీక్షలన్నియు ముగిసినవి, మనము జయించు

వారిలో స్థానమునకు అంగీకరించబడితిమని, అందరు మాటి మాటికి కోరుదురు కాని ఓర్పు, విశ్వాసము, నమ్మకము మన హృదయములో శుద్ధి పని చేసి, మనలను దేవునికి సాత్వికముగాను, ప్రియులుగాను, విధేయతగలవారిగాను నడుచుకొన చేయును. మంచి పని కొనసాగనిమ్ము. మన పరీక్షలు మనకు ప్రయోజనకరమైన పాఠములేమైనా తీసికొని వచ్చినచో మనము అనందించుదుము ఎందుకనగా, అది మనలను గుణములో, నీతి మరియు సత్యము కొరకు అధిక దృఢత్వము, మన సొంత బలహీనతల యందు అధికముగ సహాయము మరియు పరీక్షల యందు కాపుదలలో ఆ పోరాటములు ఆ పరీక్షలు ఉద్దేశించబడిన పాఠములు కొంతభాగము విజయము పలితముగా కలిగించినను, అవి కూడా మనకు ప్రయోజనకరముగా ఉన్నది. కొన్ని అంశములలో సంపూర్ణ ఒటమి ఉన్నప్పటికిని, ఒకవేళ దాని ఫలితము మన గుణము బలపరచును, ఎక్కువ ఉత్సాహము కొరకు స్పటికము వలె గట్టిగా ఉండు నిశ్చయము రావచ్చును మరియు ప్రార్థనలో దేవుని యెదుట సాత్వికమైన హృదయము పొందుము. **(1 పేతు. 1:5-7; రోమీ. 5:1-5) R3001:5**

## <u>నవంబరు - 22</u>

### "నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించియున్నది" (కీర్తన. 69:9)

మైత్రిలేని (ఉదాసీనమైన), అంచనా వేయు మనుష్యులలో వేరే మంచి గుణము లుండవచ్చును. ప్రభువు కృపగలవాడని రుచిచూచి వారిలో అశ్రద్ధ లేదా ఉదాసీనతకు స్థానం ఉండదు. అట్టివారిలో వెలిగించబడిన ప్రేమ, ఉత్సాహమును వినియోగించుకొనును. మన ప్రభువైన యేసుతో అది ఆవిధముగానే ఉండెను. తండ్రిచేత యేసు ప్రేమింపబడుటకు గల కారణములలో ఇది కూడా ఒకటి, దేవుని దృష్టిలో ప్రియముగా ఉండగోరు వారందరము సత్యము, నీతి కొరకు ఉత్సాహముతో కూడిన ఆత్మ శక్తితో నింపబడిన వారమగుదము. అది దేవుని బలిపీఠము మీద వారి సమర్పణలుగా వినియోగించును. కావున మనప్రభువైన యేసు ద్వారా వారు దేవునికి అంగీకరింపబడి, అత్యంత ప్రియమైనవారిగా ఉందురు. **(కీర్తన. 119:137-144; హెబ్రీ. 3:2-6) R2289:3**

## నవంబరు - 23

**"మీరు దేవుని చిత్తమును నెరవేర్చిన వారై, వాగ్ధానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమైయున్నది." (హెబ్రీ. 10:36)**

ఇక్కడ ఈ లేఖన భాగములో దేవుని చిత్తము నెరమేర్చుట మాత్రమే పరీక్ష కాదు కాని, అట్టి స్థితిని పొందిన తరువాత, గుణము యొక్క ఆనవాలు మన హృదయములోను, చిత్తములోను (కొంతమేర శరీరము) ఉండవలెను. ఓర్పుగా ఉండుట ద్వారా దేవుని నీతగల చిత్తమును మన హృదయము యొక్క నియమముగాను, అన్ని పరిస్థితులలోను, షరత్తులలోను జీవితము యొక్క సూత్రముగా స్థాపించవచ్చును. మీరు వాటిని చేసిన పిమ్మట దేవుని రాజ్యములో ప్రవేశించుటకు మీ యొక్క హృదయము అర్హతగలదై ఉండును. అపోస్తలుడైన యాకోబు ఈలాగు సెలవిచ్చియున్నాడు...''నా సహెూదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించును" **(యాకోబు 1:3)**. అనగా మన విశ్వాసము పరీక్షకు నిలిచి ఉండినట్లైతే, ఓర్పు అను స్వభావమును అది సాధించును. వేరొక విధముగా, మీరు ఒకవేళ ఓర్పుగా ఉండుటకు నేర్చుకొన లేదంటే, మన యొక్క విశ్వాసపు పరీక్ష తృప్తికరముగా లేదని అర్ధము మరియు దేవుని రాజ్యమునకు తగిన వారము కాదు అని భావించుకొనవలెను. **(యాకో. 1:2-4; హెబ్రీ. 12:1-3) R2792:1**

## నవంబరు - 24

**"ఈ విధముగ నేనును దేవుని యెడలను మనుష్యుల యెడలను ఎల్లప్పుడు నా మనసాక్షి నిర్దోషమైనదిగా ఉండునట్లు అభ్యాసము చేసికొనుచున్నాను" (అపో. 24:16)**

తన పడిపోయిన స్వభావము యొక్క ఇతర లక్షణములన్నిటిని సరి చేయుటకు, మన మనస్సాక్షిని నియంత్రించుట అవసరము. మన మనసాక్షిని నియంత్రించుచున్నప్పుడు, దానికి మనకు ఒక ప్రమాణము ఉండవలెను. మనస్సాక్షి ఒక గడియారం వంటిది. ఆ గడియారము పైని అంకెలు వేసియుండు బిళ్ళపై దాని

ముల్లు గంటలు సరిగా చూపునట్లు గుర్తించబడి యుండును. కాని సరిగ్గా కాలము తప్పకుండా తిరిగే గడియారము యొక్క ముల్లు సరిగ్గా సమయమును చూపుటకు ముఖ్యమైన విల్లు పై ఆధారపడియున్నది. అప్పుడు అది గంటలను సరిగ్గా చూపును. అలాగే మన మనస్సాక్షి కూడ, మనము చేయునది తప్పో ఒప్పో సూచించుటకు సిద్ధముగా ఉండును. నిజముగా ఏది ఒప్పో, ఏది తప్పో చెప్పాలంటే నూతన ముఖ్యమైన విల్లు అనగా నూతన హృదయము, పరిశుద్ధత, చిత్తము పై మాత్రమే ఆధారపడును. అది ప్రేమ యొక్క నియమము యందు, సంపూర్ణ పొందిక కలిగియుండును అని దేవుని వాక్యము చెప్పుచున్నది. **(రోమీ. 2:12-15; 1 యోహా. 3:18-22) R2735:1**

## <u>నవంబరు - 25</u>

**"దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడుబీ ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు నేను దేవుని చేత శోధింప బడుచున్నానని అనకూడదు." (యాకోబు 1: 13)**

మన తండ్రియైన దేవుడు సరియైనదిగా ఎంచు శోధనలకు మరియు మన విరోధి సాతానిచ్చే, శోధనల మధ్య గొప్ప వ్యత్యాసమున్నది. తండ్రి ఇచ్చే శోధన, ఆయన పై మరియు నీతి సూత్రములకు మన విధేయతను పరీక్షించుట కొరకు ఇచ్చును. అందులో ఎవరు నిలిచియుందురో వారికి, గొప్ప ఆశీర్వాదము మరియు సహాయము కలదు. ఆలాగున నీతి పట్ల వారి విధేయతను ఋజువుపరచుచున్నది దానికి విరుద్ధముగా సాతాను యొక్క శోధనలు దుష్ట మరియు చెడు చేయుట గొతిలోను, ఉచ్చులోను పడవేయును. వెలుగుకి చీకటి మరియు చీకటి వెలుగు చూపూట ద్వారా ఒప్పు తప్పుగాను, తప్పు ఒప్పుగాను చేసి శోధించును. చెడును ఈ విధముగ దేవుడు ఏ మనిషిని చిక్కించుకొని, శోధింపడు. **(మత్త. 4:1-11; 26:71; 1 కొరి. 10:13) R3297:5**

## <u>నవంబరు - 26</u>

**"యెహోవా నీ చేతిలోనిది ఏమిటి అని మోషేను అడిగెను." (నిర్గమ. 4: 2)**

ఏ మనిషియైనను ప్రభువు చేత ఆయన ఆశీర్వాదకరమైన సేవలో అత్యధికముగా, వాడుకొనినచో అతడు అందులో తగిన యోగ్యుడుగా నుండుటకు కోరవలెను. అట్టివారు ప్రియుడైన గౌరవింపదగిన సేవకుడైన మోషేను, ఆయనకున్న సాత్వికము, దీనత్వము, బలము, అలసిపోని ఉత్సాహము మరియు ప్రభువుకు తన్ను తాను త్యాగము చేసికొనునట్టి సేవను, అనుకరించవలెను. కాని తెలివిగల యోధుడు తనకున్న సహజమైన సామర్థ్యము ద్వారా అభివృద్ధి చేసుకొనుటకు, ఎల్లప్పుడు కోరును, కాని ప్రభువు యొక్క అద్భుతమైన క్రియలను తన అభివృద్ధికి ఆశించడు. తను సహజముగానే కలిగియున్న వాటి ద్వారా అభివృద్ధిని కోరిన యెడల, అది విలువైన సమయమును వృధా చేయుటగును.

కాబట్టి, మనలో ప్రతి ఒక్కరము ప్రభువు మరియు ఆయన చిత్తము కొరకు దీనత్వముతో, ఉత్సాహముతో, ప్రేమతో వెదుకుదము. ఆయన శక్తిపై నమ్మకము ద్వారా హృదయము మరియు మనస్సు ఆ స్థితిలోనే స్థిరముగానునప్పుడు, అది మనలను ఆయన సేవకు ఉపయోగకరముగా చేయును. ప్రభువు ఆయన సేవ చేయుటకు ప్రియముగా పిలుచునప్పుడు దైవిక సేవలో ఏ రంగమైనను, మనము ఉపయోగయుక్తముగా ఉండవలెను. **(మత్త. 25:14,15; రోమీ. 12:6-8) R1651:5, R2904:4**

## <u>నవంబరు - 27</u>

**“ఆత్మవలన ప్రతి సమయమునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపనచేయుచు మెలకువగా ఉండుడి.” (ఎఫెసీయులకు 6:18)**

మనము చెప్పు ప్రతి మాట మరియు చేయు క్రియలన్నిటిలో ప్రార్థన బలమును మనము తప్పక కలిగియుండలెను. అనగా జీవితపు ప్రతి వ్యవహారములలోని నడిపింపు కొరకు మన హృదయము ఎడతెగక దేవుని నొద్దకు వెళ్ళుచున్నదని మనము చెప్పినట్లే. అది మన చేతులు కనుగొను ప్రతి పనిని, ఒకవేళ మన శక్తి కొలది దేవుని అంగీకారమగు విధముగా చేయుచున్నాము. మరియు, మన సహనమునకు మించిన శోధన నుండి దేవుని చేత

కాపాడబడునట్లు పై చెప్పిన విధముగా చేయవలెను. అప్పుడు చివరికి దుష్టుని నుండి విడిపింపబడి మన దేవుని రాజ్యములో స్థానము పొందగలము. సహోదర, సహోదరీమణులారా! **(మార్కు 14:38) "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా నుండి ప్రార్థన చేయుడి"** మరి మరి ఎక్కువగా జ్ఞాపకముంచుకొనుచు ఆచరించుదము. **(కొలొస్స. 4:2-6) R2775:5**

## నవంబరు - 28

**"ఆయన సమాధానము కలుగజేసినయెడల శిక్ష విధింప గల వాడెవడు?" (యోబు 34: 29)**

సముద్రము మీద ఆకస్మికమైన తుఫానుల వలె ఆత్మ మీద లేచు కలతల నడుమ సమాధానమును అనుగ్రహించు "సమస్త సౌఖ్యమునకు దేవుడు" తప్ప ఎవరియ్యగలరు? అపాయముతో నున్న మహాసముద్రము మీద నావికుల వలె మనము కూడ మొరపెట్టుదుము. ఆయన మనము కోరుతున్న నివాసము - ఆశీర్వదించబడిన నివాసము - యొక్క దేవుని శాంతి సమాధానములను ఆయన తెచ్చును. శాంతి అను జావాబును ఏ మొర్ర లేదా ప్రార్థన తెచ్చును? అన్ని సమయముల యందు ప్రార్థన అలజడులను నివారించలేదు, ఎందుకనగా ఆ పద్ధతిలో మనుష్య ఆత్మకు సమాధానము ఇచ్చుట దేవుని చిత్తము కాదు, అది ఎప్పుడును ఉత్తమమైన పద్ధతి కాదు. కాని, ఏ ఒక్కరు శ్రమ కలిగించలేని సమాధానమును ఒక మొర్ర తప్పిపోకుండా తెచ్చును, అదియే దేవుని చిత్తములో నున్న ప్రేమపూర్వకమైన ఒప్పుదల గల తీయని, నమ్మకము కొరకు ప్రార్థన. **(కీర్త. 46) R2058:3**

## నవంబరు - 29

**"వాగ్దానము చేసినవాడు నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము." (హెబ్రీయులకు 10:23)**

మనము నిరీక్షించువాటన్నిటి కొరకు, అనగా గుణము లేదా రాబోవు

మహిమ దేవుని యొక్క వాగ్ధానము అను పునాది మీద కట్టబడినది. ఈ సత్యమును మనము గొప్పగా తలంచినప్పుడు మాత్రమే దీనికి సంబంధించిన వాటిలో రాజీ పడము. కాబట్టి మనము లిఖిత పూర్వకముగా కాదు కాని ఆత్మ ప్రకారముగా ప్రేమతో సత్యములో నిలిచియుండాలి. ఎందుకనగా ఆ సత్యము గొప్పది మాత్రమే కాదు కాని సుందరమైనది, దివ్యమైనది. మనము ఓర్పుతో ఉండుటలో గల ప్రాధాన్యతను ఎల్లవేళలా జ్ఞాపకమునందుచుకొనవలెను, ఎందుకనగా క్రైస్తవ కృపలో అభివృద్ధిపొందుటయే కాక వాటిని అభ్యసించవచ్చును. కాని ప్రభువు మనలను పరిక్షించుటకు మరియు గుణ అభివృద్ధికి అవసరమగు హింసలను, శోధనలను ఆయన అనుమతించునప్పుడు మనము సంతోషముగా స్వీకరించవలెను. అందుకే, ఆయన మనకు అత్యధిక ప్రాముఖ్యతతో ఇట్టి సంగతులను విశదపరచి యున్నాడు. అది లేకుండ సంపూర్ణ ప్రేమను సాధించలేము, నిర్వహించలేము. **(1 పేతు. 4:12-16;1:5-9) R2793:3**

## <u>నవంబరు - 30</u>

**"ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను." (మత్తయి 28:20)**

నిజముగా విత్తు పనిని ఎవరు జాగ్రత్తాగా పర్యవేక్షించుదురో, వారు తప్పక పంట కోయు పనికి సంబంధించి ఆసక్తి, జాగ్రత్త లేకుండా ఉండరు. కాబట్టి, మనము సత్యమనే కొడవలిని బలముతో, ధైర్యముతో త్రోయుదము, మనము ప్రభువైన యేసు క్రీస్తు సేవకులమని గుర్తించుకొనవలెను. మనము కోతకు బాధ్యులము కాము, కాని కనుగొనగలిగిన పండిన "గోధమలను" పోగు చేయుటలో మన శక్తి కొరకు మాత్రమే బాధ్యులము అని జ్ఞాపకముంచుకొనవలెను. పండిన కొన్ని గోధుమ గింజలను కనుగొనుట కొరకు కష్టము అధికమైనట్లైతే మనము కనుగొనిన వాటియందు బహుగా సంతోషించవలెను మరియు ఏవి అరుదైనవో, అమూల్యమైనవో, వాటి గుణము గ్రహించి ప్రేమింప నేర్చుకొనవలెను. ఈ సేవలో మనము ఉపయోగించగలిగిన జ్ఞానమంతటిని ఉపయోగించుచూ ఆయన పనిలో మనకు ఒక భాగము

ఇచ్చుటలో ప్రభువు యొక్క ఉద్దేశము మనకు శ్రమ తెచ్చు ఆశీర్వాదము వలె మనము సాధించగలిగినంత ఎక్కువ కాదని కూడ మనము జ్ఞాపకముంచుకొనవలెను. **(అపొ. 14:1-7) R2811:4**

## డిశంబరు - 1

**"నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను." (మత్తయి 22: 39)**

నీ పొరుగువాడు నీకు వ్యతిరేకముగా తన మెదడును నాలుకలో నీ కిష్టముగా ఊహించుటగాని, అపవాదు వేయుటగాని నీకిష్టముండదు. నీవు కూడ నీ పొరుగువాని విషయములో అదేవిధముగా ప్రవర్తింపవలెను. దేవునియొక్క శాసనము ఏవిధముగా శాసించుచున్నదనగా, ఆయన నిబంధనకు లోబడు ఒక్క అనుమానపు మాట కూడా పలుకరాదు. ఒకవేళ పరిస్థితుల ప్రభావము వలన నీకు తెలియకుండగను నీకు బలవంతముగ నీ పొరుగువాని మీద అనుమానమైనదేదైనా వచ్చినచో, క్రొత్తమనసుగల వారైనచో దయతో సానుభూతితో ఇంకొకదానితో సరిగాతూచి చూచి, ఒకవేళ తప్పుడు సమాచారము లేదా తప్పుడుగా దాని భావము గ్రహించామో, స్పష్టముగ గ్రహించి అనుమానమనే అపొరపాటును సరిచేసి కొనవలెను. **(1 కొరి. 13:1-7) R2445:3**

## డిశంబరు - 2

**"తడవు చేయుట ఎందుకు? లేచి బాప్తిస్మము పొంది నీ పాపము." (అపో. 22:16)**

అందరు అనుసరించుటకు యోగ్యమైనదానిని గురించి సరాసరి సూటిగ చెప్పబడుచున్నది. అట్టివారికి ఇతరులపై ప్రభావముండును. మరియు వారు ఇతరులను సరియైన మార్గములోనికి తీసికొనిరాగలరు. వారిని సకాలములో చేయుస్థితికిత్వరగా చేయవలెను. ప్రభువునకు, సత్యమునకు పూర్తి ఒప్పుదల కలిగియుండవలెను. వారి విశ్వాసనేత్రము తెరువబడి, ప్రభువును చూచిన తరువాత, వారి చెవులు ఆయన స్వరము వినిన తరువాత, వెంటనే వారు ప్రభువునకు లోబడనిచో, లోకము, శరీరము, సాతాను వారికి చెప్పును ఏమనగా మరీ అంతవెంటనే చేయనవసరము లేదు, మితముగా వుండు ప్రభువునకు పూర్తిగా సమర్పణ చేసిగొను అవసరము లేదని చెప్పును నీపొరుగువారు, అవుసరములేదని చెప్పును నీపొరుగువారు, నీ స్నేహితులు, నీ ప్రక్కనుండి

ఆలోచిస్తారు. నీ నిరీక్షణలో నీ అభివృద్ధిలో జోక్యముచేసికొందురు, నీస్నేహితులు విరోధులుగ మారుదురు. ఇది నీకు చాలా నష్టము నిదానముగా వెళ్ళుము. **(1 పేతు. 5:8-10) R2825:4**

## <u>డిశంబరు - 3</u>

**"నీవు నా ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూ నివాసులను శోధించుటకు లోకమంతటిమీదికి రాబోవు శోధన కాలములో (మూలభాషలో-శోధన గడియలో) నేను నిన్ను కాపాడెదను." (ప్రకటన 3: 10)**

లవొదికయ కాలములో, ప్రస్తుత కాలములో, ఎవరైతే ఓర్పుతో పరుగుపందెములో పాలు పొందుదురో అట్టివారికి ప్రత్యేక బహుమానము కలదు. శోధన కాలములో తప్పించు కొనుటకు, ఇదొక ప్రత్యేక అనుకూలత కాదు. ఇంకొక దానితో సరితూగుట ప్రత్యేక అశిర్వాదము. ప్రత్యేక అనుకూలత, ప్రభువు యొక్క సముఖములో వుండుట దానిఫలము. మనకు ఆయన సహవాసము ఉండవచ్చు. ఆయన ఉపదేశము, ఆత్మీయ అహారము ఇచ్చుట, ఆది ఇప్పుడు "తగిన సమయములో ఆహారము" ఇచ్చుట అగును. పురాతన కాలములో, విశ్వాసులు, ఇంతమేర, ఎవరూ అనందించలేదు. కాని మనము యీ గొప్ప అనుకూలతను పరీక్షలనెడి యీ శోధన కాలము లోకమంతటి మీదికి వచ్చినపుడు, ఎదురు చూడవచ్చును. ఓర్పుతో సహించుట అనేది ఎప్పుడూ అవసరమైనచో, అది ఇప్పుడు కూడా అవాసరము. **(యాకో. 1:12-15) R2792:3**

## <u>డిశంబరు - 4</u>

**"కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను." (లూకా 11: 12,13)**

దేవునికి సమర్పణ చేసికొనిన మనుష్యులందరు వారి ప్రార్థనల వారము బట్టి ముఖ్యమైన విషయము నొద్దకు తీసికొని రాబడినట్లైతే, ప్రభువు ఆత్మను,

పవిత్రతగల ఆత్మను, సత్యాత్మను, క్రీస్తు ఆత్మను, దృఢమైన మనస్సుకు చెందిన ఉత్సాహమును వారు గొప్ప పరిమాణాములో పొందవచ్చుననునది జీవితములో ముఖ్యమైనదై యున్నది. అది ఎంత ఆశీర్వాదము!

అప్పుడు వారు తెల్లవారు వరకు దేవునితో పెనగులాడినట్లైతే, ఆయనపై వారి పట్టు ఖచ్చితముగా ఆశించిన ఆశీర్వాదము తెచ్చును. ప్రభువు తన ప్రజలకు ఇట్టి ఆశీర్వాదము నిచ్చు ఉద్దేశముతోనే తన్ను తాను బయలుపరచుకొనెను. ఐనప్పటికిని వారు గుణాముగ్రహించుట నేర్చుకొను వరకు మనఃపూర్వకముగా కోరుకొనినంతవరకు ఆయాశీర్యాదము ఇవ్వకుండ ఆపు చేయును. **(లూకా 8:1-8) R2866:1**

## డిశంబరు - 5

**"మీరు ఎవని సేవించెదరో, నేడు మీరు కోరుకొనుడి...నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము." (యెహోషువ 24: 15)**

ఇతరులు వారి ఇష్టప్రకారము ఎవరియెడలనైన భక్తి కలిగి ఉండవచ్చును. దేవుడు కృపామయుడని రుచి చూచిన మనము జీవితము యొక్క క్రొత్తదనములోనికి తిరిగి జన్మించుట చేత అత్మశక్తి ద్వారా ఆయనను తెలిసి కొనిన మనము మన దేవునిని ఆరాధించుట కంటె వేరే పని ఏమియు కలిగిలేము.

దేవునిని ఆరాధించుచూ మనము ఆయనను దృఢముగా నమ్మవలెను. ఆయనను దృఢముగ నమ్ముచూ, ఆయన మనకు నిర్ధేశించిన ఏమార్గములోనైనను మనము సంతోషమగా నడిచెదము. ఆవిధముగా నమ్ముచూ మరియు నడుచుచు, మనము ఎటువంటి పరిస్ధితి నెదుర్కొనినను, మనము తృప్తి పొందుదుము. ఏలయనగా మనలను ఆయన బాహువే నడిపించెను.

ఈవిధముగ నిజమైన గొఱ్ఱెల కాపరిని వెంబడించుచూ తుదకు మనము పరలోక గొఱ్ఱెల దొడ్డికి చేరుదుమని నిశ్చయముగా చెప్పబడును. ఇటువంటి వాగ్ధానములందు సంతోషము, శాంతి మరియు హృదయాశీర్వాదము, మనము పరలోకనగరము చేరుటకు ముందు మనయాత్ర గృహములో కూడ మనకు ఉన్నవి. **(కీర్తన. 25:1-6) R2873:1**

## <u>డిశంబరు - 6</u>

**"ప్రాకారము లేక పాడైన పురము ఎంతో తన మనస్సును అణచుకొన లేనివాడును అంతే." (సామెతలు 25: 28)**

మనతో మనము యుద్ధము చేయుట గొప్ప యుద్ధము. మరియు దానికొరకు ప్రభువు యొక్క మాట మనకొకటి కలదు. పట్టణము పట్టుకొను వానికంటె తన మనస్సును స్వాధీన పరచుకొనువాడు శ్రేష్ఠుడు **(సామె. 16:32)**. ఎందుకనగా, ఆ విషయము మేర, ఆత్మ నిగ్రహము కలిగి, సరియైన మార్గములో నిజమైన గుణము కొరకు పోట్లాడుటకు అభ్యసించవలెను. మనము మనలోనున్న పాపముతోను, స్వార్థముతోను, మనకంట్లో వున్న దూలమును తీసివేసికొనుటలోను, కోపమును, క్రోధము, అసహ్యము, మన శరీరములోను, హృదయములో నున్న యుద్ధములను, సరియైన అనుభవముతో తీసివేస కొనవలెను. అప్పుడు తీవ్రమైన యుద్ధముతోను, అనుభవముతోను, మన సహోదరులకు సహాయము చేయుటకు సంసిద్ధులుగా నుండవలెను. మరియు మన పొరుగువారి కష్టములలో సహాయమును చేయవలెను. మరియు వారిని ఆవరించియున్న సోధనలలోను బలహీనతలలోను వారికి సహాయము చేయవలెను. **(సామె. 14:29; 1 కొరి. 6:12) R2878:1**

## <u>డిశంబరు - 7</u>

**"ఆయన దూషింప బడియు బదులు దూషింపలేదు" (1 పేతురు 2:23)**

ప్రభువు విరోధులు, ఆయనలో ఏదో కొంత దోషమును చూచి, సరియైన విధముగా, న్యాయముగా ఆయన దూషించి, చెడ్డమాటలు పలుకలేరు. లేదా ప్రభువు వారి ఏదోషము వారిని గూర్చి చెడు మాట్లాడుటకు, దూషించుటకు వీలు లేనంత పరిపూర్ణులు కాదు. కాని ఎందుకనగా ఆయన పూర్తిగా దైవ చిత్తమునకు లోబడినవాడై. ప్రజల పరిహాసములు, నిందాకరమైన మాటలను సహించుటకు సమర్థుడు. మరియు వాటిని దీనమనస్సుతో, ఓపికతో సహించుచున్నాడు. మరియు ఆయన ఇందుకే పిలువబడినాడు. సహనముతో భరించి, పాఠములను నేర్చుకొనెను. ఆయన విశ్వాసపాత్రుడిగ ఋజువు పరచుకొనెను. ఆయన నిజమైన

శీలమును అభివృద్ధి చేసికొని, దానిని చేసి క్రియల ద్వారా చూపెను. ప్రజల కొరకు ఆయన కనికరమును స్పష్టపరచెను. మరియు వారి గ్రుడ్డితనమునకు, మూర్ఖతలకు జాలిపడి, వారిని ప్రేమించెను. **(యోహా. 15:18-23) R2879:4**

## డిశంబరు - 8

**"లోకము మిమ్మును ద్వేషించినయెడల మీకంటె ముందుగా నన్ను ద్వేషించెనని మీరెరుగుదురు." (యోహాను 15:18)**

మన బోధకుడు కారణము లేకుండ ద్వేషింపబడినట్లు, సాధ్యమైనంతమేర మన విశయములో కూడ అదే జరుగవలెను. ద్వేషము, క్రోధము, అసూయ హత్యకు వ్యతిరేకముగా మన మీద క్రుమ్మరింపబడవచ్చు. అవి మనము చేయని నేరములై యుండవలెను. మన తలంపులు, మాటలు, క్రియలు, సాధ్యమైనంతవరకు, మన ప్రభువును స్తుతించుచున్నట్లు చూపవలెను. అందరిగురించి ప్రేమగా మాట్లాడవలెను, మరి ముఖ్యముగా విశ్వాసగృహము వారిపట్ల, ప్రేమ కలిగియుండవలెను. భవిష్యత్తులో, సంఘము, మహిమ పరచబడినపుడు, క్రొత్తయుగము ప్రారంభించబడినపుడు, మనలను ఇప్పుడు ద్వేషించినవారు, ముఖ్యముగా ఇందుకు కారణమేమనగా, సాతానుడు వారికండ్లకు గ్రుడ్డితనము కలుగజేసెను. వారు మన ఎదురుగా తలలు వంచెదరు. ప్రభువు యొక్క అభిషేకింపబడిన వారముగా మనము పంతోషముతో వారిని క్షమించెదము, వారు పూర్తిగ దేవుని స్వరూపములోనికి మార్చబడునట్లుగ వారికి సహాయము చేయుదుము. **(మత్త. 5:11-12) R2881:1**

## డిశంబరు - 9

**"శోధన సహించువాడు ధన్యుడుబీ అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును." (యాకోబు 1: 12)**

మనము గుర్తుంచుకొనవలసినది, ప్రతి పరీక్ష, ప్రతిశ్రమా, ప్రతికష్టము, జీవితములో ప్రభువుతో త్యాగము చేస్తామని, నిబంధన చేసికున్నవారి మీదికి

వచ్చును. అట్టివారు వాటిని నిరూపించుకొనవలసియున్నదని ఉద్దేశింపబడియున్నది. వారి ప్రేమ పరీక్షింపబడును. ఎందుకనగా వారి ప్రవర్తన స్థిరముగా నున్నదో లేదో, నీతి అను భూమిలో వ్రేళ్ళు పాతుకున్నదో లేదో అని చూచుటకును, మరియు ప్రేమలో కట్టబడుటకును, ఈపరీక్షలు, కష్టాలు, శోధనలు క్రొత్తవెలుగులో మనముందు పెట్టబడును. మరియు మంచి పోరాటము పోరాడుటకును, జయించుటకు సహాయము గొప్పగా చేయబడును. మనమంటాము, యీ చిన్న పరీక్షలవలన ప్రభువు నాప్రేమను, ఆయన యెడల నాధ్యానము ఋజువుపరచుచున్నని, అవి ఎంత అల్పమైనవైనను, ఎమ్త ప్రాముఖ్యమైనవైనను, వాటిని నేను ఎంతో విలువైన అవకాశములుగ ఉపయోగించుకుంటాను. నా ప్రభువునకు ఆయన సేవకొరకు వాపూర్ణప్రేమబీ ధ్యానము క్రియామూలకముగా చూపుదును. **(హెబ్రీ. 12:1-7) R2258:3**

## డిశంబరు - 10

**"నన్ను ఘనపరచువారిని నేను ఘనపరచుదును." (1 సమూయేలు 2:30)**

ప్రభువు యొక్క సేవలో అది ఏ విభాగములోనైను, ఆయన మనకు అవకాశమనే తలుపు తెరుచుటకు, ఇష్టపడుచున్నాడు. మనము ఆ అవకాశము సిద్ధమనసుతోను, శక్తితోను ఉపయోగించుకొనవలెను. మరియు ఏకారణముతో ఆయన మనలను పిలిచెనో, దానిని ఉత్సాహముతో చేయవలెను. ఆయన పిలుపును మనము అంగికరించినట్లు, ఇది ఒకషరతు మనము మనకీయబడిన అవకాశములను ఏమాత్రము సోమరితనముతోను, నిర్లక్ష్యముతోను వినియోగించుకొనినచో, ఆ అవకాశములు మన వద్దనుండి తొలగింపబడి, ఇతరులకు ఇచ్చివేయబడును. ఎందుకనగా, ప్రభువు ఆయన సేవనిమిత్తము ఒకరిని గాని మరొకరిగాని సమృద్ధిగా లేవనెత్తి, వారి జోలికివెళ్ళక, విపరీతముగా వారిని పరిపాలించక, వారి నైతిక విలువలలో జోక్యము కలిగించుకొనక, వారిని వాడుకొనగలడు. దేవునితో జతపనివారుగ, సంతోషముతో ఆయన సేవలో పాల్గొనుట ఎంతభాగ్యమో గమనించవలెను. దానిని గురించి అత్యధికముగా గ్రహించెదము, మరీముఖ్యముగా మన ప్రభువు మరియు మనబోధకుడైన

యేసుచేయు క్రియలకు సంబంధించి, ఆయన సహవాసమునకు ఆయన పెండ్లి కుమార్తెగ, సహవారసులుగ పిలువబడుట ఎంతో సంతోషము. **(హెబ్రీ. 5:4-10) R2888:6**

## డిశంబరు - 11

**"నా కుమారుడా, నీ హృదయమును నాకిమ్ము నా మార్గములు నీ కన్నులకు ఇంపుగా నుండనిమ్ము," (సామెతలు 23:26)**

హృదయము, చిత్తము ఆవిధముగా దేవునికిచ్చి, దేవుని చిత్తమును తెలిసికొనుటకు వెదకువారు దైవ ఆలోచనలను గ్రహించగలిగినవారు మాటలోను, క్రియలోను ఆయనకు విధేయులగుదురు. ఇట్టినూతన మనసు ఎట్టి పరిమాణము పొందగలిగిరో, అంత పరిమాణములో, ప్రతి విషయములోను జీవితములో క్రొత్తధనము మొదలగును. అనగా కోర్కెలలోను, ఉద్దేశములలోను, ప్రయత్నములో, క్రొత్తదనము మొదలగును. అనగా కోర్కెలలోను, నిరీక్షణలోను, ఉద్దేశములలోను, ప్రయత్నములో, క్రొత్తకనము మొదలగును. ఈ కారణము మూలముగా దేవుని చిత్తము, దైవ ప్రణాళిక విశ్వాసులకు బయలుపరచబడెను. ఈ జ్ఞానములో పెరుగుటద్వారా, ఈ విషయములను గురించి ఆలోచించుట ద్వారా, మన మనసును దైవప్రణాళిక, దైవచిత్తముతో నింపుకొనుట ద్వారా రూపాంతర ప్రభావము, మనజీవితములో అన్ని విధములుగ వ్యాపించును. **(1 యోహా. 3:18-22) R2891:1**

## డిశంబరు - 12

**"అట్టివాడు తన ఆంతర్యములో లెక్కలు చూచుకొను వాడు." (సామెత. 23:7)**

దేవునికి సమర్పణ చేసికొనిన మనుష్యులు కల్మషములను జాగ్రత్తగా ఎక్కువ శ్రమతో తొలగించుకొనుటకు మరియు అవి మన హృదయములలో, తలంపులలో ప్రవేశింపకుండునట్లు ప్రయత్నించుటకు పై లేఖనము తగియున్నది. ఆ మాలిన్యములు లోనికి ప్రవేశించినచో, దాని ఫలితము ఎక్కువ పరిమాణములో

అవి మన భ్రష్టతకు పనిచేయునని గ్రహించుటకు ఈ లేఖనము తగియున్నది.

తలంపులందు పవిత్రతను ఎవరు కాపాడుకొందురో, అట్టివారు మాటలు, క్రియల యందు పవిత్రతను కాపాడుకొనుటకు మరియొకప్పటికంటె తక్కువ ప్రయత్నము గలవారై యుందురు. లోకము, శరీరము, సాతాను నుండి లేక మరి యేదిక్కునుండి అపవిత్రత వచ్చినను మొట్టమొదట దానియొక్క దాడి మనసుపైనే ఉండును. దానిని ఎదిరించినట్లైతే జయము గెలవబడును. దానిని ఎదిరించలేకపోయినచో, పర్యవసానము లెట్లుండునో మనము తెలిసికొనలేము. అపొస్తలుడగు యాకోబు తెలియజేసిన విధముగా దురాశ (ఏ రకమైన స్వార్ధమగు కోరికయైనను) గర్భము ధరించి (మనస్సులో) పాపమును కనగా (పాపపుమాటలు, క్రియలు) పాపము పరిపక్వమై మరణమును కనును". యాకోబు 1:15 (యోబు 11:11-20) %=2891:5

## <u>డిశంబరు - 13</u>

**"వారిమీద ఈ పాపము మోపకుము." (అపో. 7: 60)**

ఆత్మీయ ఇశ్రాయేలీయులందరు బాగుగా ఈ పాఠమును నేర్చుకొనినచో, ఎంత గొప్పదీవెన. మనము ఏవిషయమైనను, దాని ఫలితము మంచిదై మనము అంగీకరించినచో, మరియు మనము దైవకృపవలన నడిపింపబడినది ఆఫలితము వైపునకని గ్రహించినచో, మనము ఉదాత్తముగా, అత్యధికమైన దయతో ఆలోచించవలెను. ఎవరిపట్లనగా, కృపతో వాడబడిన పరికరములపట్ల పహించరాని విషయమేమనగా వారు ఉపదేశకులుగా నుండుటకు ఇష్టపడని వారు. లేదా యోసేపు సహోదరులవంటివారు వ్యతిరేక ఫలితములను ఉద్దేశించినవారు. అలాంటి అభిప్రాయములు కలిగినవారు. మరియు వారి దిన జీవితములో బలవంతముగా చేయువారు, అపొస్తలుడు వెప్పినట్లు, "ప్రభువు ద్వారా ఎల్లవేళల జయము" పొందాలని ఆశింతురు. అట్టివారు చేయు విషయములకుగాని, లేదా నిందాకరమైన విషయములకు గాని చోటులేదు. లేదా సాతానుకు వ్యతిరేకముగగాని, లేదా ఆయని సేవకులకు వ్యతిరేకముగగాని, తావులేదు. **(మత్త. 5:43-48) R2896:1**

## డిశంబరు - 14

**"కనికరముగలవారు ధన్యులుబీ వారు కనికరము పొందుదురు." (మత్తయి 5: 7)**

అందరకు ఇది తెలియదు. కాని ఇది యదార్థమానవుడు. అభ్యసించగలిగే గొప్ప గుణము మరియు దాని వలన వచ్చు దయ, జాలి చూపగలుగుట ప్రభువు ఈ కనికరమనే లక్షణమును గూర్చి నొక్కిపలుకుచున్నాడు. మనము ఇతర విషయములైన జ్ఞానమును లేదా కృపపొందవచ్చును. కాని మనకు ఈకనికరమనే గుణము లేనిచో, ప్రభువునకు మనము అందీకారముగ నుండమని, ఆయనే ప్రకటించుచున్నాడు. ఇతరులపై మనకు కనికరములేనిచో, మనపరలోకపు విషయమును ఈ విధముగ వివరించుచున్నాడు. **"మీరు ఒకవేళ ఒకరినొకరు హృదయపూర్వకముగా క్షమించుకొనక పోయినచో, మీ పరలోకపు తండ్రియు మిమ్ములను క్షమించడు".** కనికరముగలవారు మాత్రమే కనికరము పొందు దురు. మరియు మనము కనికరములేనిచో ప్రభువు చేతులనుండి అంతయు పోగొట్టుకొందుము. ప్రకృతిసిద్ధముగా మనము తీప్రకోపముగల పిల్లలము, ఇతరులపలె, శిక్ష క్రిందనున్నాము. **(లూకా 6:35-38) R2896:3, R2587:1**

## డిశంబరు - 15

**"యెహోవా నా కాపరి." (కీర్తనలు 23:1)**

ప్రభువు తన ప్రజలను ఆయన గొఱ్ఱెలని పిలుచుటలో గుర్తింపతగిన గుణముల గల చిహ్నాము వారియందు స్పష్టపరచెను. గొఱ్ఱెలలో గమనించదగిన చాలా ముఖ్యమైన లక్షణములు, సాత్వికము, లోబడుట, విధేయత, తమ్మునుతాము సంపూర్ణముగా అంకితం చేసికున్న కాపరియెడల కలిగి యుండవలెను. నిజమైన గొఱ్ఱెలు కాపరియొక్క మెల్లనైన స్వరమును జాగ్రత్తగా వినును. అనగా ప్రభువు మాటలు తన హృదయములో భద్రపరచు కొనును. అతడు ఆయన కృపలను గురించి అభ్యసించును. అతడు ప్రభువుతో సహవాసము వృద్ధిచేసికొనును. అట్లు చేయుట అతని ప్రత్యేక అనుకూలత, ఆ రీతెగ ఎవరైతే ఆయునలో నిలిచియుందురో, వారెన్నటికి దూరముగా పోరు. **"వారు వారి మార్గమును ఎన్నటెన్నటికి తప్పిపోరు". (యోహా. 10:1-5; 14-15) R3116:2**

## డిశంబరు - 16

**"యెన్నాళ్ల మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడ బడుచుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుస రించుడి, బయలు దేవుడైతే వాని ననుసరించు." (1 రాజులు 18: 21)**

మనకు ఒక నిర్ణయించిన ప్రమాణము అవుసరము దానివలన ఒక విషయమును నిర్ణయించుటకు తోడ్పడును, అది మన మనసు ఒక నిర్ణయమునకు త్వరగా వచ్చుటకు తోడ్పడును. ఈ నిర్ణయించిన ప్రమాణము దేవునియొక్క చిత్తమైయుండవలెను. ఏ ప్రశ్న విషయములో నైనను, ఒక తీర్మానమునకు వచ్చుటకు, అది దేవుని యొక్క చిత్తమును గ్రహించుటకు తోడ్పడును. ఎంతత్వరగా కనుక్కొగలవో అంత త్వరగా కనుగొనగలము త్వరగా తీర్మానించగలము. మరియు ఆతీర్మానించుట జరుగును. ప్రభువు యొక్క చిత్తము ఏమైయున్నదో, దానికి కొంత అనుభవము, క్రమశిక్షణ అవుసరము కాని ఎంతత్వరగా మనము మొదలుపెట్టినచో, అంత త్వరగా, మనము అంత ప్రవీణతగల వారము అగుదుము. మనము అధికశక్తితో, ప్రభువుయొక్క చిత్తమును తెలిసికొనుటకు ఆశక్తి చూపుదుమో, అంతగా ఆచిత్తమును నెరవేర్చవలెను మరియు మనము సిద్ధమనసుతో ఆయన చిత్తమును చేయుటకు చాలా సంతోషించుచున్నామని ఆయనకు చూపవలెను అప్పుడు మన శీలము సరియైన పద్ధతిలో, అంత ఉత్తమముగ, త్వరగా ఏర్పడును. **(యెహా. 24:12-18) R2950:5**

## డిశంబరు - 17

**"నా ప్రియులారా, మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము, నాయెదుట ఉన్నప్పుడు మాత్రమే గాక మరి యెక్కువగా నేను మీతో లేని యీ కాలమందును, భయముతోను వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించు కొనుడి, ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయా సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే." (ఫిలిప్పీయులకు 2: 12,13)**

క్రీస్తు యేసుద్వారా, దేవుడే మనకు విమోచన కలుగుజేసెను. మరియు దేవుడే మనలను ఆయన వైపునకు నడిపించెను. మరియు ఆయనే మనకు నీతి మార్గములలో నడుచుటకు కావలపిన కృపను ఆయనే వాగ్ధానము చేసెను. మరియు స్వ-త్యాగముతో యేసు అడుగు జాడలను వెంబడించుటకు ఆయన తోడ్పడుచుండెను. కాబట్టి అట్టి పరిస్థితులలో, వణకుతోను, భయముతోను గొప్ప జాగ్రత్తతోను మనస్వంత రక్షణను కాపాడుకొనవలెను. ఆవుసరమైన సమయములలో ఆయన వాగ్దానము చేసిన కృప మనకు సహాయము, చేయుచున్నట్లు గ్రహించుట మన ప్రత్యేక అనుకూలత. క్రీస్తు నీతిద్వారా విశ్వాసము ద్వారా మనకు ఆరోపింపబడిన నీతి, దేవుని కి అంగీకారముగ నుండును అని నమ్మకము, మన ఉత్తమమైన కృషి ద్వారా జరుగును. **(హెబ్రీ. 13:20-21) R2154:6**

## <u>డిశంబరు - 18</u>

**"ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు?." (హెబ్రీయులకు 13: 6)**

జీవితములో సరియైన మార్గము కలిగియుండుటకు మనకు వచ్చు జీవితమునకు చెందిన పరీక్షలు, కష్టముల నెదుర్కొన గలుగుటకు, ప్రభువు సూచించినట్టు దుఃఖము నందు సంతోషించు ధైర్యముతో వాటిని యుక్తమైన శక్తితో ఎదుర్కొనుటకు అటువంటి అనుభవములన్నియు ఆనందమే అని ఎంచుచు, వల లేక బోనును తీసికొనివచ్చు నరుని వలన భయమంతయు తొలగించబడవలెను.

మనము మర్త్యులము అనగా చనిపొయెడి మన సాటివారికి భయపడక, యెహోవాకు భయపడవలెనని మన ప్రభువు ఆజ్ఞ నీతిమంతులు సింహమువలె ధైర్యముగ, పావురము వలె సాధువుగ, గొఱ్ఱెపిల్లవలె సాత్వికముగ ఉన్నారు. ఈ విశేషమైన కలయిక ప్రతి క్రైస్తవునిలోను కనుగొనబడవలెను. వేరొకస్థలములో అదికనిపించునా అనునది సందేహమే. **(కీర్తనలు 118:4-9) R2953:1**

## డిశంబరు - 19

**"అందుకు ఇశ్రాయేలురాజు-తన ఆయుధమును నడుమున బిగించుకొను వాడు దానివిప్పి తీసి వేసినవానివలె అతిశయపడకూడదని చెప్పుడనెను." (1 రాజులు 20:11)**

విశ్వాసము యొక్క అతి కఠినమైన పరీక్షలలో ఓర్పునకు చెందిన పరీక్ష ఒకటి. ఆపరీక్షకు క్రీస్తు శరీరమగు ఎన్నిక కాబడిన పంఘము లోబడియున్నది. ప్రతి ఇతర సద్గుణము మరియు దయయొక్క బలమును తనలో చేర్చుకొని, పరిమాణమును కాపాడునది ఈ పరీక్షయే. ఇట్టి పరీక్షకు నిలువలేని సిలువ సైనికుడు విజయము యొక్క గౌరవ ప్రభావములతో పట్టాభిషిక్తుడు కాలేడు.

అన్ని ఇతర పోరాటములవలె ఈనాటి పోరాటములో ప్రభువు ప్రజలను సంభ్రమము నకు గురిచేసి, హఠాత్తుగా పైబడి, జయించుట శత్రువు పని. అందుచేత అటువంటి అత్యవసర పరిస్థితులలో సత్యము యొక్క ఆత్మను, సత్యమును, దేవుని సర్వాంగ కవచమును ధరించుకొని, నిరంతరము మెలకువగా నుండి ఎడతెగక ప్రార్థించుట ఒక్కటే పూర్తి సిద్ధపాటు అగును. **(యాకో. 1:2-4; 5:7-8) R1656:1**

## డిశంబరు - 20

**"దేవునియెదుట యోగ్యునిగాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను (సరిగా విభజించు వానిగాను) నిన్ను నీవే దేవునికి కనుపరచు కొనుటకు జాగ్రత్తపడుము." (2 తిమోతికి 2:15)**

"అభ్యసన" అనే ఆ మాటలో ఎంతో ప్రాముఖ్యత కలదు. మరియు వివేకముగల వారు మాత్రమే దైవిక అంగీకారమునకు అనుకూలమగు ఇరుకు మార్గము కనుగొందురు. నీకు నీవే అంగీకరముగ కనుపరచుటకు అభ్యసించుము. సిద్ధాంతమును అభ్యసించుము. నీ ప్రవర్తనను నీవు చదివి అది సిద్ధా తమునకు అనుకూలముగా నుండునట్లు చూచుకొనవలెను. సియోను యొక్క శాంతి, అభివృద్ధిని ఏవిధముగా వృద్ధి చేయువలెనో అభ్యసించుము.

శత్రుబాణములు అనే పొరపాట్లనుండి నిన్నును, ఇతరులను ఏరీతిగా కాపాడుకొనవలెనో అభ్యసించుము. లోకాత్మ అను దుష్టత్వము అనేవిషయమునుండి ఎట్లు తప్పించుకొనవలెనో అభ్యసించుము. సిలువ యోధుడు నిర్వహించవలసిన విధులేమిటో అభ్యసించుము. మరి ముఖ్యముగా ప్రాముఖ్యం లేని విషయములే కాక ధైర్యము, గొప్పవైన పనులు చేయుటాకు అభ్యసించుము. **(యెహో. 1:8; 2 థిమో. 4:2,5) R3097:1**

## <u>డిశంబరు - 21</u>

### "యోగ్యుడెవరు"? (ప్రకటన 5:2)

దేవుడు మనలను ఆయన ప్రణాళిక అనే కాగితపు చుట్టలో చూచి, మనలను యోగ్యులుగా ఎంచుకొనునని, ప్రియమైన వారలారా, మనము గ్రహించవలెను. యూదా గోత్రపు సింహమైన ధన్యుడగు మన ప్రభువైన ఏసు, ఆ ప్రణాళిక యొక్క ముద్రలను మన కొరకు విప్పును. మన యోగ్యతను ఋజవు పరచును. ఆ ప్రణాళిక చుట్టలో ఎడతెగక మనపేర్లు కనబడునట్లు చూచును. మరియు శాసనములోని ఆశ్చర్యకమైన సంగతులను విశ్వాస సహితమైన విధేయ తతోను అన్ని విషయములలో నమ్మకముగా నుండుట ద్వారా, చదువు నట్లు చూచును. మనకున్న గొప్ప హక్కును తక్కువగా అంచనా వేయవద్దు. దేనిలోననగా ఆశీర్వాదకరమైన సేవలో కొంత భాగము మనము పాల్గొనవలెను. అలా సేవలో పాల్గొనుట ద్వారా దైవిక సత్యము యొక్క వెలుగును ప్రతిబింబ చేయుదము. చాలా అరుదైన విలువగల ఆభరణముగ మనలను మనము ఋజువు పరచుకుందాము. నిజముగా డైమండ్సుగా ఋజువు పరచుకుందాము. హృదయపూర్వకముగా సత్యమును స్వీకరించుదము. మరియు ఆ సత్యము యొక్క వెలుగును ఇతరులకు ప్రకటిద్దాము. మరియు దేవుడు మనపైకి వచ్చుటకు అనుమతిచ్చిన తీవ్రమైన ఒత్తిడులను విశ్వాసములో సహిద్దాము. ఎందుకనగా ఈ చిన్న విషయములలో మనము నమ్మకముగా నున్నయెడల తగిన సమయములో శక్తిలోను, గొప్ప మహిమలోను, క్రిస్తుతో పరిపాలించుటకు కూడ అర్హులముగా లెక్కింపబడుదుము. **(అపో. 5:40-42) R3104:4**

## డిశంబరు - 22

**"ఎవడైనను వీటిలో చేరక తన్నుతాను పవిత్ర పరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయైయుండును." (2 తిమోతికి 2:21)**

ఏ మనుష్యుడైనను, దేవుని వద్దనుండి ఘనత కోరికయెడల, అతడు దేవునియొక్క నియమిత మార్గములోనే దానిని వెదుకవలెను. దీన మనసు అను మార్గములో వెదుకవలెను. ఎందుకనగా ప్రభువు ఆయన కృప దీనులకు మాత్రమే ఇచ్చును. బోధకునియొక్క ఉపయోగము కొరకు నీవు ఒక పాత్రకు తగియున్న యెడల మరియు ఘనమైన పాత్రగ, ఉపయోగపడదలచినచో, దేవుని బలమైన హస్తము క్రింద దీనమనస్కులై యుండుడి. మరియు ఆయన తగిన సమయమునందు నిన్ను ఘనపరచును. ఈ విషయమై నీ వెట్టి పరిస్థితులలోను తొందర పడవద్దు. కాని నీచేయి ఏమి చేయ కనుగొనునో, దానిని నీ బలముతో చేయుము. నీ భూసంబంధమైన నీ శరీరమును మొదట శుద్ధీకరించుకొనుము. నిత్యము శుద్ధీకరించుకొనుము. అదిబోధకుని యొక్క ఉపయోగమునకు తగినట్లుగ శుద్ధీకరించుము. **(మత్త. 20:25-28; 1 కొరి. 6:9-20) R3097:5**

## డిశంబరు - 23

**"సమయోచితమైన మాట యెంత మనోహరము! సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్లెములలో నుంచబడిన బంగారు పండ్లవంటిది." ( సామెతలు 15:23, 25:11)**

మనము ఒక విషయమును, గుర్తించుకొనవలసియున్నది. ముఖ్యముగా ఎప్పుడనగా, వినగల చెవి ఉన్నవానితో మాట్లాడునప్పుడు, వారు ప్రభువు వద్దకు మార్గమును గురించి, అడిగినప్పుడు, మనము గుర్తుంచుకొనవలెను. ఎందుకనగా మానవుల జీవితములలో ఎన్నో గొప్ప ఆపదలు వచ్చును. ఒక్కొక్కసారి కొన్ని క్షణములలోనే ఏదైనా శ్రమ వచ్చిన సమయములో, అట్టి వారికి ఒక్క చిన్నమాట ఎంతో విలువైనదిగా నుండును. చాలా బలము నిచ్చును. ఈ మాటలు, మరొక

సమయములో వచ్చినప్పుడు కూడ ఒక్కమాట విలువగ నుండును. మనము ప్రభువు యొక్క సేవలో తక్షణమే పాల్గొను నట్లుండవలెను. అది సమయమైనను అసమయమైనను, ఆయన సేవలో పాల్గొనుటకు సంసిద్ధులమై యుండవలెను. సహోదరుల కొరకు ప్రాణము పెట్టుటకైనను సంసిద్ధులముగ నుండవలెను. ఏమైనసరే మనకు సమయము కాకపోవుట, ఇతరులకు సమయము లేకపోవుట అను రెండు విషయముల మధ్య బేధమును మనము కనుగొనవలెను. ఒకవేళ అది అనుకూల సమయమైనచో సహోదరుల కొరకు ఆ అవకాశమును వినియోగించుకొన వలెను. ఆ సమయములందు కూడ సువార్త కొరకు అ వకాశమును ఏర్పరచుకొనవలెను. మరియు ఆ సందర్భము మనకు ఏమాత్రము అనుకూలముగ నున్నను అట్టి అవకాశమును సద్వినియోగపరచుకొనవలెను. **(కొల. 4:2-6; 2 తిమో. 4:1-5) R3124:1**

## <u>డిశంబరు - 24</u>

**"తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు(యేసు అను శబ్దమునకు రక్షకుడని అర్థము) అను పేరు పెట్టుదువనెను." (మత్తయి 1:21)**

మనరక్షకునియొక్క పుట్టుక కొరకు దైవకటాక్షము ఎట్లు సిద్ధపరచ బడినదో, మనము చిన్నచిన్న సంభ్వములు గమనించిన తెలియును. మరయు ఆయన పంపిన క్రీస్తు బోధించిన సువార్త, ప్రభువు యొక్క ప్రజల విశ్వాసమును బలపరచును. దేవుని యొక్క జాగ్రత్త, జరిగిపోయిన చిన్న చిన్న విషయాలు గమనించి గ్రహించిన తెలియును. ఈ చిన్న విషమాలె మన నమ్మిక్కు పునాది వంటిది. దానినిబట్టి ఆయన జ్ఞానము నందును, దైవ కటాక్షము నందు ఆయన ప్రణాళికా రూపమును, ఇంకా భవిష్యత్తులో జరుగవలసినవి గ్రహించగలము. ఆయనయందు కేంద్రీకిరింపబడిన అద్భుతమైన గొప్ప విలువైన వాగ్దానములు అన్నియు బెత్లెహేమునందు పుట్టిన వానియందు నెరవేరును. పెద్దపెద్ద విషయములో కూడ దైవకటాక్షమును గ్రహించగలము. ఆ దైవ ప్రణాళిక దైవ కటాక్షమునందు కూడ విశ్వాసమును రేకెత్తించును. వ్యక్తిగతముగను, రహస్య

విషయములు, ఆయన ప్రజలను గౌరవింతురు. **(2 పెతు. 1:1-10) R2556:2**

## డిశంబరు - 25

**"భయపడకుడి, ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహాసంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నానుబీ దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు" (లూకా 2: 10)**

మన ప్రియమైన విమోచకుని యొక్క పుట్టుక ఆచరించుటకు ఇది సరియైన దినమని మనము అంగీకరించక పోయినప్పటికిని, ఇది ఇంచుమించు అక్టోబరు ఒకటని మనము నొక్క చెప్పవలెను. **(వాల్యూమ్ 2, పి.54)** అయిన ప్పటికిని ఆయన పుట్టిన దినము మనము ఆచరించవలెనని ఆయన కోరికను తెలియజేయలేదు. ఆ సంఘటన ఏ దినమైనది అంత అవశ్యకమైనది కాదు. ఆ సంఘటన ఏ దినమైనది అంత అవశ్యకమైనది కాదు. అందరకు చాలా ప్రాముఖ్యమైనదని అందరు ఆచరించుచున్నారు. ఈ రోజున సాధారణముగ ఆచరించెదరు. మనము, ఎవరి హృదయములు దేవునిని, మన రక్షకుని హృదయ పూర్వకముగా ప్రేమించి ఆనందించుచున్న వారితో కలిసి ఆనందించుట సమంజసముగా నున్నది. ఒకరికొకరము చిన్న జ్ఞాపికలు ఇచ్చుకొనుట అనునది ప్రత్యేకముగా సరియైనది. దేవుడు ప్రతిమంచి పరిపూర్ణబహుమానము ఇచ్చువాడైయున్నాడు. ఆయన ఎడతెగక ఇచ్చుచున్నాడు. మనము ఆయన యొద్దనుండి ఎడతెగక పుచ్చుకొనుచున్నాము. అయితే ఆయన బహుమానము లన్నిటిలో మనకు ప్రాముఖ్యమైన బహుమానము ఆయన తన కుమారుని మనకు రక్షకునిగా ఇచ్చుట అయియున్నది. **(యోహా. 1:9; 12:32) R3290:4**

## డిశంబరు - 26

**"నీవు నిబ్బరము గలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగా నుండుము." (యెహోషువ 1:7)**

నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. వేర్వేరు రకములైన ధైర్యములు ఉన్నవి.

అహంకారమును, స్వశక్తిని నమ్ముకొనుట ద్వారా కలుగుధైర్యము ఒక రకము. పరిస్థితి యొక్క బాధలను తెలిసికొనకుండా అజాగ్రత్త వలన కలుగుధైర్యము మరొకరకము. కాని దేవుడు ఉపదేశించిన మరియు ఆత్మీయ ఇశ్రాయేలీయులందరు కిలిగియుండుటకు వెదకు మార్గముయొక్క పరీక్షలు, కష్టములు నెమ్మదిగా, శాంతముగా తెలిసికొను ధైర్యము మంచిది.

సమయమునకు చాలకుండుటను వినయముగా గ్రహించుచుండగా దేవుని యందు విశ్వాసము ద్వారా ధైర్యము కాపాడబడుచున్నది.

దేవునియందు దృఢముగా నుండుటకు మరియు ఆయన శక్తి యొక్క బలము నందు సమర్థత నిచ్చు నమ్మకము ధైర్యమే. **(ద్వితియో. 31:6-8; కీర్తనలు 31:21-24) R3079:6**

## <u>డిశంబరు - 27</u>

**"చిన్న పిల్లలారా, విగ్రహముల జోలికి పోకుండ జాగ్రత్తగా ఉండుడి." (1 యోహాను 5: 21)**

మనము మన విశ్వాసమును నాయకుల యందుంచక ప్రభువునందుంచ వలెను. మనము నాయకులను నమ్మరాదని ఇది సూచించుట లేదు. వారిని ఒప్పుకొన వద్దని కాదు. ఎందుకనగా ప్రభువు యొక్క ప్రమేయము అంతము ఆయన ప్రజలతోనే అనగా శారీరక, ఆత్మీయ ఇశ్రాయేలీయులతోనే దీనినిబట్టి మనము గ్రహించేది ఆయన మానవ ప్రతినిధులనే ఆయన ప్రతినిధులనే ఆయన ప్రతినిధులుగ ఉపయోగించుకొనుటకు ఇష్టపడుచున్నాడు ఆ ప్రతినిధులను, బోధించుటలోను, ఆయన ప్రజలను కృపనుండి కృపకు, జ్ఞానమునుండి జ్ఞానమునకు నడిపించుటకు, ఉపయోగించుకొనును. ఇక్కడనేర్చుకొనవలసిన పాఠమేదనగా ప్రభువు ఆయన స్వంత పనిని సమర్థవంతముగా చేయగలడు మనము మానవ ప్రతినిధుల ద్వారా ఆయన నడిపింపు కొరకు చూడవలెను. మన నమ్మిక వారియందు కాదు. వారి జ్ఞానమందు, వారి బలమందు కాదు. కాని ప్రభువుయొక్క జ్ఞానమునందును, బలమునందును, వారిని నడిపించును. మరియు మనలను ఆ మానవ ప్రతినిధుల ద్వారా నడిపించును. **(కీర్తనలు**

**118:4-9; 146:3-7) R3078:5**

## డిశంబరు - 28

**"మార్గమున ఏటి నీళ్లు పానముచేసి ఆయన తల యెత్తును." (కీర్తనలు 110:7)**

మనకు శిరస్సు బోధకుడైన ప్రభువు మనలను మరింత ఎక్కువగ ఆశీర్వదించ వలెనని అడుగవలెనని కోరుచున్నాడు. జీవితముయొక్క అనుభవములను అను ఏటి నీళ్ళు త్రాగి, నూతన ఉత్సాహముతో విశ్వాసముతో, కృషి చేయాలని, సంతోషించుటకు త్రాగవలెను. దాని ద్వారా జ్ఞానమును సంపాదించిన, అది సరియైన పరికరముగ మనము ఆయన సేవ దినదినము చేయుటకు సిద్ధపరచును. మరియు ఇంకను సరిపడునట్లుగ ప్రస్తుత కాలములో ఆయన సేవ చేయుటకు మనలను సిద్ధపరచును. మరియు ఆయన కృపవలన అన్ని పరీక్ష సమయ పరిస్థితులలోను మరియు జీవితము యొక్క మార్పులోను, ఆయునను స్తుతించుచు, మన శరీరములోను, మనము ఆయునను మహిమపరచవలెను. ఎందుకనగా మన శరీరము ఆత్మ ఆయనిని, మనము ఆ ఏటినీళ్లు త్రాగుచున్నపుడు మనము చిన్న పక్షులనుండి పాఠము నేర్చుకుందాము. అలా త్రాగుతూ ఉన్నపుడు ఆ చిన్నపక్షులు మాటి మాటికి తలెత్తి, దేవునికి స్తుతి చెల్లించును. మనము, ఎడతెగక, ప్రతి జీవితపు అనుభవము కొరకు, ప్రతి పాఠము కొరకు, ప్రతి పరీక్ష కొరకు, ప్రభువు నకు, వందనములు చెప్పుదుము. ఇవన్నియు కూడ మన ఆత్మీయ జీవితపు అభివృద్ధి కొరకు చేయవలెను. **(1పేతు. 4:12-16) R2936:5**

## డిశంబరు - 29

**"ఉదయమందు విత్తనమును విత్తుము, అస్తమయమందును నీ చేయి వెనుక తియ్యక విత్తుము, అది ఫలించునో యిది ఫలించునో లేక రెండును సరిసమానముగా ఎదుగునో నీ వెరుగవు." (ప్రసంగి 11:6)**

ప్రభువు యొక్క ప్రజలందరు, సత్యమునకు సేవకులుగ నుండ గోరినచో,

దానికి తగినట్లుగ, ఎడతెగక, అట్టి సేవ చేయుటకు, మెళకువ కలిగి దానికొరకు అవకాశమును గమనించవలెను. మరియు ప్రభువు నడిపింపు, ఆయనసేవ కొరకు ఉపయోగపడునట్లు ఎదురుచూడవలెను. ఎక్కడైన ప్రభువుకు, ఆయన వాక్యమునకు సమర్పణ కలిగిన ఋజువులున్నచో, మనము మెళకువ కలిగి అట్టి ఆసక్తి గలవారిక సహాయము చేయవలెను. మనము పొందిన ఆశీర్వాదములను అట్టివారికి అందజేయుటలో మెళకువ ముఖ్యమైన కార్యక్రమముగ నెంచవలెను. జీవితములో రాజాధిరాజునకు సేవ చేయుటకు సంపూర్ణ సమర్పణ చేసికున్న వారికి మన ఆశీర్వాదములు పంచవలెను. **(కీర్తనలు 126:5-6; 1 కీర్తనల 3:5-8) R2965:3**

## డిశంబరు - 30

**"సంవత్సరమును నీ దయాకిరీటము ధరింపజేసియున్నావు." (కీర్తనలు 65:11)**

గడచిన సంవత్సరములో దైవకృప మనలను ఏరీతిగ నడిపినదో ఆలోచించి నప్పుడు దేవునియొక్క మంచితనము మరియు ఆయన దయ ఆయనయందు మన నిశ్వాసమును, సమ్మిక ఉజ్జీవింపచేయవలెను. ఏలయనగా రాబోవు, నూతన సంవత్సర సందర్భముగా ఉజ్జీవము కలుగవలెను. దేవుని చిత్తానుసారముగా నడిచే దేవునిబిడ్డ. జరిగిపోయిన సంవత్సరమంతయు, వెనుక జరిగినవి జ్ఞాపకము చేసికొని, దేవునికి వందనములు చెప్పుటయే గాక, తలెత్తి, పైకి చూచినచో, మనమొదట నమ్మినదానికంటె, ఇప్పుడు మన విడుదల చాలా సమీపముగ నున్నదని గ్రహించగలము. మనలో మంచిపనిని మొదలుపెట్టిన ప్రభువు, నమర్థుడు, మరియు పూర్తిచేయుటకు ఇష్టపడుచున్నాడు. కాని మనము మన ఇష్టాన్ని, ఎడతెగక ఆయనకు సమర్పించినచో, మరియు మన జీవితమును, మన అన్నింటిని ఆయన జ్ఞానమునకు మరియు, ఆయన ప్రేమగల జాగ్రత్తకు సమర్పించి నచో ఆయన పూర్తి చేయును. **(కీర్తనల103) R2738:1**

## డిశంబరు - 31

**"యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి**

**చెల్లించుదును? రక్షణపాత్రను చేత పుచ్చుకొని యెహోవా నామమున ప్రార్థన చేసెదను. యెహోవాకు నా మ్రొక్కుబళ్లు చెల్లించెదను. ఆయన ప్రజలందరి యెదుటనే చెల్లించెదను" (కీర్తనలు 116:12)**

రాబోవు సంవత్సరమునకు, క్రొత్త సంవత్సరపు తీర్మానములు చేసికొనుటకు సంవత్సరాంతము మిక్కిలి శ్రేష్ఠమైన సమయము, ప్రియ సహోదరులారా మనము నూతన సంవత్సరములో ఏలాగున ఉండవలెనో ఏమి చేయవలెనో ఎట్టి శ్ర మపడవలెనో మన ప్రభువుతో ఎట్లు సహవాసము చేయవలెనో, ఇవన్ని ఆయన కృపవలన, ఆ తీర్మానములన్ని ఆచరణలో పెట్టి నూతన సంవత్సరమును, మన జీవితములకు ఉత్తమ సంవత్సరముగ తీర్చిదిద్దుకుందాము. అధిక నిరీక్షణలు గల సంవత్సరముగను గొప్ప ప్రయత్నములు చేయు సంవత్సరముగను, ఆత్మ త్యాగములోను, లోకమును దాని దురాత్మను జయించుట లోను, స్వచిత్తమును ఓడించుటలోను, మరియు శరీర కోర్కెలు జయించుటలో, సాతానును ఎదిరించుటలో మరియు మన ప్రభువును మహిమపరచుటలో, ఆయన ప్రజల దీవించుటలో నూతన సంవత్సరమును ఉత్తమ సంవత్సరముగా చేసికుందాము. **(కీర్తనలు 150) R2551:5**

# లేఖనాల సూచిక


## నిర్గమకాండము

4:2 నవంబర్ 26
20:7 నవంబర్ 8
33:14 సెప్టెంబర్ 18

## ద్వితీయోపదేశకాండము

13:3 ఫిబ్రవరి 18

## యెహోషువ

1:7 డిసెంబర్ 26
24:15 డిసెంబర్ 5

## 1 సమూయేలు

2:30 డిసెంబర్ 10
3:18 నవంబర్ 2
15:22 మే 13
16:7 మే 4

## 1 రాజులు

18:21 డిసెంబర్ 16
20:11 డిసెంబర్ 19

## 2 దినవృత్తాంతములు

19:11 అక్టోబర్ 25

## ఎజ్రా

10:11 ఆగస్టు 3

## కీర్తనలు

16:8 జూలై 3
16:11 జూన్ 18
17:15 జూన్ 13
19:1-4 జూన్ 3
19:12-14 ఆగస్టు 13
23:1 డిసెంబర్ 15
23:4 సెప్టెంబర్ 21
23:5 మే 10
23:6 సెప్టెంబర్ 22
25:9 జనవరి 31
25:12 జూలై 6
27:14 జనవరి 31
29:11 సెప్టెంబర్ 16
31:1 జూన్ 5
31:3 ఫిబ్రవరి 21
31:15 అక్టోబర్ 27
31:24 జనవరి 22
32:8 ఫిబ్రవరి 23
34:7 నవంబర్ 18
34:18,19 జూలై 22
39:1 అక్టోబర్ 1
44:22 మే 11
50:16,17 అక్టోబర్ 11

| | |
|---|---|
| 61:4,3,5 | అక్టోబర్ 17 |
| 63:3 | అక్టోబర్ 31 |
| 63:5,6 | ఏప్రిల్ 5 |
| 65:11 | డిసెంబర్ 30 |
| 66:8,9 | జనవరి 1 |
| 69:9 | నవంబర్ 22 |
| 75:6,7 | ఫిబ్రవరి 6 |
| 90:12 | జనవరి 6 |
| 91:1-16 | నవంబర్ 14 |
| 91:4 | డిసెంబర్ 17 |
| 91:10 | సెప్టెంబర్ 6 |
| 91:11 | నవంబర్ 17 |
| 91:15 | ఏప్రిల్ 29 |
| 95:6 | ఆగస్టు 2 |
| 97:11 | జూన్ 19 |
| 107:29 | అక్టోబర్ 16 |
| 110:7 | డిసెంబర్ 28 |
| 111:10 | జనవరి 29 |
| 116:7 | ఫిబ్రవరి 9 |
| 116:12-14 | డిసెంబర్ 31 |
| 119:97 | జనవరి 19 |
| 119:165 | అక్టోబర్ 3 |
| 133:1 | సెప్టెంబర్ 13 |
| 141:3 | నవంబర్ 1 |


**సామెతలు**


| | |
|---|---|
| 3:3 | జనవరి 24 |
| 3:7 | జూన్ 28 |
| 4:20,22 | ఫిబ్రవరి 3 |
| 4:23 | జనవరి 27 |
| 15:23 | డిసెంబర్ 23 |
| 16:5 | సెప్టెంబర్ 29 |
| 16:32 | మార్చి 14 |
| 18:9 | అక్టోబర్ 18 |
| 18:21 | ఆగస్టు 1 |
| 21:3 | అక్టోబర్ 14 |
| 23:7 | డిసెంబర్ 12 |
| 23:26 | డిసెంబర్ 11 |
| 24:16 | జూలై 22 |
| 25:11 | డిసెంబర్ 23 |
| 25:28 | డిసెంబర్ 6 |


**ప్రసంగి**


| | |
|---|---|
| 11:6 | డిసెంబర్ 29 |


**పరమగీతము**


| | |
|---|---|
| 2:15 | జూలై 30 |
| 8:6 | సెప్టెంబర్ 5 |


**యెషయా**


| | |
|---|---|
| 26:3 | జూలై 17 |
| 30:21 | ఫిబ్రవరి 1 |
| 42:2 | ఆగస్టు 7 |
| 52:11 | అక్టోబర్ 11 |
| 53:1 | జూలై 4 |

53:12 ఏప్రిల్ 14
55:3 జూన్ 15
57:15 సెప్టెంబర్ 20
61:1-3 అక్టోబర్ 28
62:2,3 మే 16

యిర్మీయా

20:9 జనవరి 11

దానియేలు

3:17 జూలై 29
3:17,18 ఆగస్టు 31
6:5 జూలై 27

హోషేయ

6:6 సెప్టెంబర్ 3

మీకా

6:8 జనవరి 15

హబక్కూకు

3:17,18 మే 15

మాలాకి

3:2,3 జూన్ 17
3:17 ఏప్రిల్ 16

మత్తయి

1:21 డిసెంబర్ 24
4:4 ఫిబ్రవరి 25
4:7 సెప్టెంబర్ 27
4:19 అక్టోబర్ 4
5:7 డిసెంబర్ 14
5:8 జూన్ 29
5:11,12 ఫిబ్రవరి 11
5:16 ఆగస్టు 30
5:44 మార్చి 21
5:48 జూన్ 29
6:8 నవంబర్ 13
6:16 జనవరి 26
6:23 ఆగస్టు 9
6:24 అక్టోబర్ 30
6:28 అక్టోబర్ 12
6:33 ఆగస్టు 21
6:34 జనవరి 25
7:26 అక్టోబర్ 7
8:26 అక్టోబర్ 9
10:8 అక్టోబర్ 19
10:16 అక్టోబర్ 20
10:25 ఆగస్టు 14
11:29 జూన్ 21
11:29,30 ఫిబ్రవరి 17
12:34,35 ఏప్రిల్ 19
12:36 ఏప్రిల్ 22
12:37 ఫిబ్రవరి 14
13:23 జూన్ 23
13:30 జనవరి 30

| | |
|---|---|
| 14:31 | ఫిబ్రవరి 8 |
| 16:24 | జనవరి 21 |
| 18:6 | మే 31 |
| 20:22 | అక్టోబర్ 22 |
| 20:27 | అక్టోబర్ 23 |
| 20:28 | మే 1 |
| 22:39 | డిసెంబర్ 1 |
| 22:15 | జూన్ 22 |
| 25:28,29 | మార్చి 17 |
| 26:41 | నవంబర్ 3 |
| 28:20 | నవంబర్ 30 |

## మార్కు

| | |
|---|---|
| 11:22 | అక్టోబర్ 15 |
| 14:8 | నవంబర్ 16 |
| 14:38 | ఏప్రిల్ 1 |

## లూకా

| | |
|---|---|
| 2:10,11 | డిసెంబర్ 25 |
| 2:49 | ఆగస్టు 22 |
| 4:22 | జూలై 10 |
| 8:15 | ఏప్రిల్ 23 |
| 9:55,56 | అక్టోబర్ 6 |
| 10:5,6 | ఆగస్టు 8 |
| 11:1 | జూన్ 10 |
| 11:12 | అక్టోబర్ 21 |
| 11:13 | డిసెంబర్ 4 |
| 14:27 | సెప్టెంబర్ 11 |
| 16:10 | ఏప్రిల్ 20 |
| 18:1 | జనవరి 30 |
| 21:19 | సెప్టెంబర్ 12 |
| 21:34 | జూన్ 6 |
| 23:26 | అక్టోబర్ 24 |
| 23:46 | ఏప్రిల్ 15 |

## యోహాను

| | |
|---|---|
| 1:36 | జూలై 7 |
| 6:53 | ఏప్రిల్ 13 |
| 8:31,32 | మార్చి 20 |
| 8:36 | జూలై 12 |
| 10:4 | జూలై 9 |
| 13:14 | మే 23 |
| 14:21 | జూన్ 1 |
| 14:27 | మే 29 |
| 15:1,2 | జూలై 20 |
| 15:18 | డిసెంబర్ 8 |
| 16:2 | మే 17 |
| 16:22 | మే 29 |
| 16:24 | జనవరి 3 |
| 16:33 | జూన్ 9 |
| 17:11 | ఆగస్టు 24 |
| 17:17 | సెప్టెంబర్ 19 |
| 17:20-23 | మార్చి 27 |
| 18:11 | జూన్ 19 |
| 18:37 | జూలై 21 |

20:27 నవంబర్ 12

## అపొస్తలులు

7:60 డిసెంబర్ 13
9:15 సెప్టెంబర్ 1
17:23 ఆగస్టు 20
20:28–30 నవంబర్ 14
22:16 డిసెంబర్ 2
24:16 నవంబర్ 24

## రోమా

5:3–5 ఏప్రిల్ 28
6:3 నవంబర్ 7
8:3,4 ఫిబ్రవరి 24
8:13 ఫిబ్రవరి 2
8:13 మే 5
8:14 మే 6
8:17 జూన్ 24
8:28 ఆగస్టు 5
12:1 నవంబర్ 6
12:11 జనవరి 18
12:12 జనవరి 16
12:12 మే 30
12:21 మే 25
13:10 ఫిబ్రవరి 7
13:12 ఏప్రిల్ 3
13:13 ఏప్రిల్ 4
13:13 ఏప్రిల్ 11
14:21 మే 31
15:1 మే 19
15:2 ఏప్రిల్ 24
15:3 జనవరి 5

## 1 కొరింథీయులకు

1:30 సెప్టెంబర్ 25
2:2 జూన్ 2
3:13 జూలై 31
4:2 జూన్ 22
4:3 జూలై 25
4:7 జనవరి 9
4:12 జూలై 2
6:19,20 జనవరి 2
7:24 జనవరి 23
8:1 మే 26
9:16 మే 7
9:24 ఏప్రిల్ 9
9:26 జనవరి 14
9:27 సెప్టెంబర్ 24
10:16,17 ఏప్రిల్ 12
11:1 ఫిబ్రవరి 10
11:31,32 మార్చి 22
12:18 మార్చి 8
13:3 జూలై 15
13:4 ఆగస్టు 26
13:4,5 మే 24

| | |
|---|---|
| 13:4,6 | నవంబర్ 10 |
| 13:5 | ఫిబ్రవరి 13 |
| 13:13 | ఆగస్టు 23 |

## 2 కొరింథీయులకు

| | |
|---|---|
| 1:21,22 | జూన్ 27 |
| 4:8-10 | అక్టోబర్ 29 |
| 5:6,7 | మే 28 |
| 5:14 | సెప్టెంబర్ 30 |
| 5:16 | ఆగస్టు 27 |
| 5:17 | సెప్టెంబర్ 7 |
| 5:20 | ఆగస్టు 13 |
| 6:8,3 | ఫిబ్రవరి 16 |
| 6:17 | సెప్టెంబర్ 15 |
| 7:1 | మే 12 |
| 10:4,5 | జూలై 5 |
| 11:14,15 | జూలై 13 |

## గలతీయులకు

| | |
|---|---|
| 1:8 | సెప్టెంబర్ 17 |
| 2:5,11 | మే 19 |
| 5:17 | నవంబర్ 9 |
| 6:1 | జనవరి 12 |
| 6:7,8 | అక్టోబర్ 8 |
| 6:10 | ఏప్రిల్ 2 |

## ఎఫెసీయులకు

| | |
|---|---|
| 2:8 | మార్చి 29 |
| 2:20-22 | సెప్టెంబర్ 26 |
| 4:15 | మే 14 |
| 4:29 | సెప్టెంబర్ 10 |
| 4:31 | జూలై 14 |
| 5:8,10 | జూలై 1 |
| 5:18 | జూలై 16 |
| 6:18 | నవంబర్ 27 |

## ఫిలిప్పీయులకు

| | |
|---|---|
| 2:1,2 | ఆగస్టు 10 |
| 2:3 | మే 27 |
| 2:5 | ఏప్రిల్ 27 |
| 2:7 | నవంబర్ 4 |
| 2:12,13 | డిసెంబర్ 17 |
| 2:15,16 | సెప్టెంబర్ 9 |
| 3:13 | జూన్ 11 |
| 3:13 | జూన్ 12 |
| 3:13 | అక్టోబర్ 2 |
| 3:15,16 | మార్చి 13 |
| 4:4 | ఫిబ్రవరి 26 |
| 4:5 | ఫిబ్రవరి 27 |
| 4:6 | ఫిబ్రవరి 28 |
| 4:7 | మార్చి 1 |
| 4:8 | మార్చి 2 |
| 4:8 | మార్చి 3 |
| 4:8 | మార్చి 4 |
| 4:8 | మార్చి 5 |

| | |
|---|---|
| 4:11,12 | మార్చి 6 |
| 4:19 | ఏప్రిల్ 7 |

## కొలస్సయులకు

| | |
|---|---|
| 1:27 | సెప్టెంబర్ 17 |
| 2:6,7 | మే 9 |
| 3:9,10 | అక్టోబర్ 10 |
| 4:2 | జూన్ 25 |

## 1 థెస్సలోనీకయులకు

| | |
|---|---|
| 4:3 | ఫిబ్రవరి 5 |
| 5:5,6 | మార్చి 26 |
| 5:6 | నవంబర్ 19 |
| 5:14 | ఆగస్టు 15 |
| 5:15 | జనవరి 8 |
| 5:17 | జనవరి 3 |
| 5:18 | ఆగస్టు 16 |
| 5:19 | ఆగస్టు 17 |
| 5:21 | ఆగస్టు 18 |
| 5:22 | ఆగస్టు 19 |

## 2 థెస్సలోనీకయులకు

| | |
|---|---|
| 2:10-12 | జనవరి 1 |

## 1 తిమోతికి

| | |
|---|---|
| 1:5 | మార్చి 12 |
| 3:15 | జూలై 8 |
| 4:12 | ఫిబ్రవరి 10 |
| 5:8 | జూలై 23 |
| 6:12 | మార్చి 31 |

## 2 తిమోతికి

| | |
|---|---|
| 1:7 | మే 22 |
| 2:3 | మార్చి 28 |
| 2:5 | ఆగస్టు 7 |
| 2:15 | డిసెంబర్ 20 |
| 2:21 | డిసెంబర్ 22 |
| 2:24,25 | ఆగస్టు 4 |
| 3:4 | జూలై 18 |
| 3:12 | మే 2 |
| 3:16,17 | మే 21 |
| 4:2 | ఆగస్టు 28 |

## తీతుకు

| | |
|---|---|
| 1:15,16 | ఫిబ్రవరి 19 |
| 2:14 | మే 20 |
| 3:2 | జనవరి 7 |

## హెబ్రీయులకు

| | |
|---|---|
| 3:1 | జూన్ 26 |
| 3:13 | మార్చి 10 |
| 3:14 | మార్చి 10 |
| 4:3 | మే 18 |
| 4:9-11 | మే 18 |
| 4:10 | ఏప్రిల్ 26 |
| 4:15,16 | ఏప్రిల్ 21 |
| 4:16 | జనవరి 13 |

| | |
|---|---|
| 5:14 | మే 3 |
| 6:4-6 | సెప్టెంబర్ 17 |
| 6:10 | మార్చి 9 |
| 10:21,22 | నవంబర్ 5 |
| 10:23 | నవంబర్ 29 |
| 10:32,33 | మార్చి 23 |
| 10:36 | నవంబర్ 23 |
| 10:38 | మార్చి 15 |
| 10:38 | ఏప్రిల్ 8 |
| 11:6 | ఏప్రిల్ 25 |
| 12:1 | మార్చి 11 |
| 12:3 | అక్టోబర్ 5 |
| 12:7 | జనవరి 20 |
| 12:11 | జూన్ 16 |
| 12:23 | జూలై 8 |
| 13:5 | ఫిబ్రవరి 22 |
| 13:5 | మార్చి 24 |
| 13:6 | డిసెంబర్ 18 |
| 13:7 | నవంబర్ 17 |


## యాకోబు


| | |
|---|---|
| 1:2 | నవంబర్ 21 |
| 1:4 | ఫిబ్రవరి 12 |
| 1:12 | డిసెంబర్ 9 |
| 1:13 | నవంబర్ 25 |
| 1:26 | ఫిబ్రవరి 20 |
| 2:18 | అక్టోబర్ 13 |
| 3:2 | నవంబర్ 1 |
| 4:3 | ఆగస్టు 29 |
| 4:4 | సెప్టెంబర్ 8 |
| 4:7 | ఆగస్టు 6 |
| 4:8 | జూన్ 18 |
| 4:12 | జూలై 25 |
| 5:10 | జనవరి 10 |
| 5:16 | జూలై 24 |
| 5:20 | జూన్ 8 |


## 1 పేతురు


| | |
|---|---|
| 1:7 | జూన్ 4 |
| 1:13 | మార్చి 18 |
| 1:14,15 | మార్చి 19 |
| 1:22 | సెప్టెంబర్ 2 |
| 2:9 | ఏప్రిల్ 30 |
| 2:12,19 | సెప్టెంబర్ 14 |
| 2:23 | డిసెంబర్ 7 |
| 3:14 | జూలై 28 |
| 4:12,13 | ఏప్రిల్ 18 |
| 4:16 | ఏప్రిల్ 6 |
| 5:5 | జూన్ 14 |
| 5:6 | ఏప్రిల్ 10 |
| 5:7 | అక్టోబర్ 26 |
| 5:8,9 | సెప్టెంబర్ 28 |
| 5:10 | జూన్ 7 |

## 2 పేతురు

| | |
|---|---|
| 1:5 | నవంబర్ 11 |
| 1:10 | నవంబర్ 20 |
| 3:11 | మార్చి 30 |
| 3:17,18 | మార్చి 25 |

## 1 యోహాను

| | |
|---|---|
| 2:1 | జనవరి 13 |
| 2:5 | ఫిబ్రవరి 15 |
| 2:6 | నవంబర్ 15 |
| 2:15 | జూన్ 20 |
| 2:25 | మే 8 |
| 2:27 | ఏప్రిల్ 17 |
| 3:2 | ఆగస్టు 25 |
| 3:14,16 | మార్చి 16 |
| 4:12 | మార్చి 7 |
| 4:16 | ఫిబ్రవరి 29 |
| 4:18 | సెప్టెంబర్ 4 |
| 5:18 | జూలై 11 |
| 5:21 | డిసెంబర్ 27 |

## యూదా

| | |
|---|---|
| 3 | సెప్టెంబర్ 23 |
| 21 | జనవరి 17 |
| 21 | ఏప్రిల్ 9 |

## ప్రకటన

| | |
|---|---|
| 2:10 | ఆగస్టు 11 |
| 2:17 | జూలై 26 |
| 3:5 | జనవరి 28 |
| 3:10 | డిసెంబర్ 3 |
| 5:2 | డిసెంబర్ 21 |
| 18:4 | ఫిబ్రవరి 4 |
| 20:4 | నవంబర్ 7 |